



కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

స్త్రీల పాటలు









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018787

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

స్త్రీల పాటలు.

మూడవ భాగము.

ప్రకాశకులు

నందిరాజు చలపతిరావుగారు

మంజువాణీ ముద్రాక్షరశాల,

ఏలూరు.

వెల రు 1.

1922

శ్రీరస్తు.

స్త్రీలపాటలు—మూడవభాగము.

విషయసూచిక.

దైవప్రార్థనాదికములు.

నోములకథలు-

శ్రీరస్తు.

శ్రీపరమాత్మనే నమః

25 సంవత్సరముల క్రిందట స్త్రీలు పాడుకొనుటకు అనుకూలములగు పాటలను ప్రచురింపవలయునని తలపెట్టి మేము సమకూర్చిన పాటలనేకములు 3 భాగములుగా ముద్రించినారము. అప్పటినుండియు మఱికొన్ని ముఖ్యములైన పాటలు మా దగ్గరకు వచ్చుచున్నవి. కాని యవి ఒక భాగముగా ముద్రించదగినన్ని లేకుండుట చేత కొంతకాలమును, ప్రపంచము నట్టూతలూపి, కాకితము ప్రియముచేసి, ఆంధ్ర వాఙ్మయ ప్రచారమున కంతరాయము గలిగించిన మహాయుద్ధము వలన కొంత కాలమును వానిని ప్రచురింపకుంటిమి. ఈలోగా కొందఱు గుజిలీ ముద్రాపకులు మేము ప్రచురించిన భాగములలో కొన్ని కొన్ని భాగములను విడివిడిగా ముద్రించిరి. అందు ప్రాచీనములేవియో మేము స్వయముగ రచించిన వేవియో గుర్తెఱుంగక యన్నియు బ్రచురించినారు. గ్రంథకర్తయనుమతిలేనిదే యట్టివి చేయరాదు. ఈ భాగములో కొన్నిపాటలు సంపూర్ణముగా, కొన్ని చాలవరకు, కొన్ని విస్తార సంస్కార యుతముగా మేమె వ్రాసి ప్రచురించినవి యున్నవి. గుజిలీ ముద్రాపకులు, కడుపు కక్కూఱితికై పుస్తకవ్యాపారము చేయు సామాన్యజనులు, మమ్ము నడిగి గాని యట్టి సాహసమునకు జొరకుందురుగాక! వెనుక మేము ప్రచురించిన మూడవ భాగమును, నాలుగవ భాగముగా ముద్రించినారము.

ఈభాగమున, స్త్రీలకు నిత్యతులసి వ్రతమును, వేంకటేశ్వర దీపరాధన వ్రతమును చేర్చినారము. ఇప్పుడు సనాతన

ఘాతమేమైన కొంచెమున్నదనిన, అది యింటనే, గృహలక్ష్ముల యెడనే యున్నది. వారేవాస్తవముగా భారతభూమి కర్మభూమి యను మాట నిప్పటికి సార్థకము చేయుచున్నవారు

భారతకులాంగనలారా! ఈవ్రతములను ఒక్కసారి ఉచ్చారణ సౌష్ఠవముగలవారిచేత చెప్పించుకొని, మీరే వ్రతాచరణమును జేసికొనుడు. విఘ్నేశ్వరపూజ గూడ స్త్రీలపాటలు రెండవభాగమునం జేర్చబడియున్నవి. ఈభాగమున విస్తారముగా స్త్రీలుపట్టునోములు చేర్చబడమైనది. ఇంకను స్త్రీలునోచుకొను చిట్టిచిట్టి నోములనేకములు, నాలుగవభాగమున ముద్రింపబడినవి.

ఈసారి స్త్రీలపాటలు చక్కగా ముద్రింపబడి, మనోహముగా బైండు చేయబడినవి. ఇవి ప్రతియింటను తాండవమాడుచు సనాతన ధర్మపునః ప్రతిష్ఠాపన కార్యమున కుపయోగించుగాక!

ఓం తత్ సత్.

ఏలూరు.
ది 1-3-1922

సజ్జన విధేయుడు,
నందిరాజు చలపతిరావు.



శ్రీరస్తు.

స్త్రీలపాటలు-మూడవభాగము.

శ్రీ పరమాత్మనేనమః.

శ్రీ శుభమస్తు- అవిఘ్నమస్తు.

శ్రీ

పరమహంసపూజిత విశిష్టగుణప్రతిబద్ధరాగరై।
యాపృథివీధరాత్మజ సురావళి మెచ్చ శతన్వరింపగా।
నేపున నామె కేళిలు గ్రహియించిన యిందుకళావతంస దు
ద్దీపిత పుష్కలార్థముల దేఱ్చుమిముంగలిదోషహారియై॥

ఉ॥ శ్రీమదుమామహేశ్వరులు-చిన్మయరూపులు సత్కటాక్షవీ
క్షామృతవృష్టిభక్త సుజ-నాళిపయింవెదజల్లుచుం గదుం।
బ్రేమ మెలర్పనేలుమహి-భృత్కులదీపములైనవారు మ।
మ్మోమచుమంత్రధుగావుత స-ముచ్ఛ్రితకాంక్షిత కార్యసిద్ధులన్॥

1 కృష్ణస్తుతి, జంఝూటిరాగము-ఆదితాళము.

శ్రీలామునిజన-పాలాభవభయ, వేలానతసుర-పాలాసుశీలా॥
రామాకలుష విరామాజగదభి। రామాఘనసుఖ ధామాసుధామా॥ శ్రీలా॥
ధీరామహిమ గభీరామహితవి। చారాసదవన సారావతారా॥ శ్రీలా॥
గోపాలకకుల దీపాయితఖల। పాపాసురహర చాపాధిరోపా॥ శ్రీలా॥
శృంగారసురుచిరాంగాపరసభు। జంగాధిపమద భంగానుషంగా॥ శ్రీలా॥

2 ఆపద్బాంధవునిమీద కాంభోజి-త్రిపుట.

ఎంతవేడినమాపై నేలరాదయరాదు ఏమినేరముచెపుమా॥
సంతసమునమాసామి యనుచునిన్ను శరణుజొచ్చిన వెనుక శ్రమపెట్టదగునో॥ ఎం॥
చింతలువదలి మాచిత్తములనునీదు చెంతఁజేర్చితిమిరా।
సంతతముమామనోబ్జమ్ములనినుఁదక్కనంతరంగమున్నాదుఁడన్యదెవ్వడు॥
ఆపద్బాంధవనమ్ము నాదరింపుమటన్నఁ గోపముచేయకురా।
పాపిపునీవేయని ప్రార్థించుచుండఁగమాపయినీకిటుమఱపాయెనిదిమేరా॥ ఎం॥
దోసకారులిట్లు ఘోషింపుచుండ విశ్వాసమునుంచవేరా।
దోసములనుబాపు దొరనీవైయుండఁగ వానిగవానినివారింపనేరవే॥ ఎంత॥

నీవెదిక్కని మేము నెరనమ్మియుండఁగఁ గావఁదలంపవేరా।
కావనిమొఱల నో కారుణ్యమయమూర్తి నేఁడు చేకొని రొలమిఁ బ్రోవగ
వేర్చు॥ ఎంత॥

3 కమాజురాగము-ఆదితాళము.

ప॥ వేగరారాయిందు భోగిభోగశయన॥
అ॥ బాగుజేసేవదేరజలనిధిగంభీరధీర వేగ॥
చ॥ పంకజచరణ నేనింక నోర్వఁగజాల।
శంక సేయక నావంక కిటు రారశౌరి॥ వేగ॥
శ్యామసుందరాకారస్వామీపరాకేల।
నీమముతో డుక నేనిన్నె నమ్మియున్నవాఁడ॥ వేగ॥
దంతిభూధరవాసయెంతో నమ్మియున్నా।
చింతదీర్చరాదా సాంతారంగశుభాంగ॥ వేగ॥

4 కమాజురాగము-ఆటతాళము.

ప॥ నను బ్రోవర శ్రీమన్నారాయణ వేగ॥
అ॥ నిను సెరనమ్మితి నీలవర్ణ వేగ॥నను॥
చ॥ అనుదినమును నాకనులు పండుగగాను!
గనగోను టెన్నఁడో గరుడగమన వేగ॥నను॥
మునవనజనక సాహ్లాదయుకములమందు।
పడయూషవని నిన్నుచాలనమ్మితి వేగ॥నను॥
కాంచినగరమందు గరుణతో నెలకొన్న।
చంచల నిభచేల జాలమేల వేగ॥నను॥

5 కమాజురాగము-ఆదితాళము.

ప॥ గతినీవనినమ్మితి సీతాపతి।
అ॥ పతితపావననామభక్తకుముదసోమ॥ గతి॥
చ॥ కపటచిత్తుని కాకాసురుని గాచినట్టి।
కృపగలదొరవని కోరి వేడితినా॥ గతి॥
పగవానితమ్ముని బట్టముగట్టిన।
అగణితకల్యాణసుగుణసాగరనా॥ గతి॥
సారంగశైలనివాస శ్రీశయతి।
కూరిమితో నిన్నుకొలిచియున్నానా॥ గతి॥

6 శ్రీరాగము-ఆదితాళము.

ప॥ రఘువీరా రావదేరా।
అ॥ అఘుమారా యనుపముకూరా॥రఘు॥
చ॥ చిన్నియన్నా చేరరావా।
నాకన్నులకరువెల్ల దీరరయ్యా॥రఘు॥
నీరదశరీరనిన్నె।
కోరియున్నా గురిగమున్నేరయ్యా॥రఘు॥
కుంజరాభూధరవిహారా।
పదకంజములెనమ్మినా రారయ్యా॥రఘు॥

త్యాగయ్యగారి కృతులు.

7 భైరవిరాగము-రూపకతాళము.

ప॥ ఉపచారిముజేసేవా రున్నారని మరువకురా॥
అ॥ కృపగావలెనని నే కీర్తనని బలుకుచునుండగ॥
వాకిట నేపదిలముగావా। తాత్మజుడున్నాడని
శ్రీకరులగు నీతమ్ములు। జేసియున్నారని
యేకాంతమునసుజానకి। యేపట్టియున్నదని
శ్రీకాంతపరులెవ్వరు। శ్రీత్యాగరాజవినుత॥ ఉ॥

8 బిలహరిరాగము-అటతాళము.

ప॥ దొరకునా యిటువంటిసేవ॥
అ॥ దొరకునాయల్పతపమునరించిన భూదేవతలకునైన సురులకైన॥
తుంబురునారదులుసుగుణ సంకీర్తనములనాలాపముజేయుగా।
అంబరీషముఖ్యులు నామముజేయుచు జాలులుపైజల్లగా।
బింబాధరలగు సురవరవిరిబోణులు నాట్యములాడగ।
అంబుజభవపాకారులు లెరుగడల నన్వయుబిరుదావళినిపొగడ।
అంబరవాసచెలులు కరకంకణంబులు ఘల్లనివిసరగ।
మణిహారంబులుగదలగయూచెఘణితల్పంబున నెలకొన్న హరినికమగొన॥
మరకతమణిసన్నిభదేహంబున మెరుగుకనకచేలముశోభిల్లగ।
చరణయుగనఖావళి కాంతులు చెందురుపిల్లలనేలేరా।
వరనూపురములో విలుగగ గని రాజవజ్రపుభూషణము మెరయా।
యురమునముక్తాహారములుమెరయ నుచితమైన మకరకుండనమ్ములు।

చిరునవ్వులుగలవదనంబులుముంగురులందవుకపోలముముద్దులగురియగా
దివ్యఫాలమ్మున తిలకముమెరసే దివిలావణ్యనిధికనుగొన॥ దొ॥
తామసగుణరహితమునులకుపొగడ తరముగాకనిత్యమురచి।
శ్రీమత్కాంచనతొట్లపైని చెలువొందగొలువుండగ।
కామితఫలదాయకి యాసీతాకాంతునికని యుప్పొంగగా।
రామబ్రహ్మతనయుడౌ త్యాగ రాజనుతునితో పాడుచునాచగా।
రామునిజగదోద్ధాముని సురరిపుభీముని చిన్మయారూపుని।
పూర్ణకాముని త్రిగుణాతీతుని సద్గుణధాముని కనులారమదిగొన॥ దొ॥

9 నాగవరాళిరాగము- ఆదితాళము.

ప॥ నగుమోముగనలేని నాజాడదెలిసి రఘువరనన్బ్రోవరాదానీ॥
అ॥ నగరాజధరనీదుపరివారలెల్ల వగబోధనజేసేవారలుగారె।
అటులుండదురాన॥ న॥
ఖగరాజనీయానతి వినివేగిచనలేదో।
ఖగానిలకుబహుదూరంబనినాడో।
జగమేలేపరమాత్మ యెవరితోమొరలిడుదు।
వగజూపకుతాళను నన్నేలుకోరా త్యాగరాజనుతనీ॥ న॥

10 తోడిరాగము-రూపకతాళము.

ప॥ వినువిదాసుఖముగాన నీరజనయనా॥
అ॥ మనసుకెంతో ఆనందమై పులకరించగ॥
రూపముప్రతాపము సరససల్లాపముగల॥ వి॥
కరుణారసపరిపూర్ణ వరదమృదువాకగల॥ వి॥
రాగరసికరాగరహిత త్యాగరాజభాగధేయ॥ వి॥

11 సురటరాగము- రూపకతాళము.

ప॥ భజనపరులకేలగలుగు దండపాణిభయము రామ॥
అ॥ అజరుద్రసురేశులకై యాస్థానమొసగురామ॥
అండకోట్లునిండిన కోదండపాణిముఖమున।
హృత్పుండరీకమునుజూపి పూజసల్పుచు।
నిండుప్రేమతో కరంగు నిష్కారణములకువరదా।
దండపాణిదాసుడైన త్యాగరాజసేయరామ॥ భ॥

రాఘవకల్యాణము.

హరువిల్లువిరవను । ఆరామచంద్రులువచ్చినారు
సీతామహాదేవితో శ్రీరాములచెలువమ్ము । చెలియలందరుచెప్పరె
మన్మధునికన్నమరి హరిహరాదులకన్న ।
అతడుచంద్రునికన్న అతిరూపుకలవాడే ।
రమణీయలావణ్యము । శౌర్యపరాక్రమంబులతోడను
శ్రీరామచంద్రులుక్షీరాబ్ధిశయనులై । భువినిజన్మించినారు
ఆదిలక్ష్మివోలెటి । సీతనీవర్ధాంగివౌదువమ్మ
అతడునీవిభుడుగా నడుగుకొనుదైవాల । అతిప్రార్థనములచేత
ఆపల్కులనువినుచు అతివఆనందమున । హర్షించుచూడాచెను
అందుచూ బొందుచూ విరహాగ్నినొందుచూ । నప్పటప్పటినుద్దులు
వినుకొనుచునన్నుకొనుచువిరహాగ్నియెక్కుడై । తనుతానుమరచిపోయి
మేడదిగియటుయిటుమేకొనిజూచుచు ।
పొలుపుగాశ్రీరామునులపాడయైనగానవుండ ।
శృంగారవనమునకు చెలులతోగూడుకొని । తరుణులుతానేగెను
చిలుకలుపలుకగా కోయిలలుకుయ్యగా । హంసలందందాడగా
ఆచెలియయందుండి వినజాలకా । వినియూ మనజాలకా
ఇంతిబయలుచూచియేమేమికారాయనుచు । భ్రమతోడమరుగునుండె
చిలుకలు హంసలు పలుమారుజలక్రీడ । లాడుచున్నవిచూడుమూ
చిలుకలకాహారమిడకుండనుండిన । పలుకనేరకయుండును.
కోయిలస్వరములుకుదియుంచిపట్టితే । నాదమ్ము లేకయుండు
అనిచెలుపల్కగానట్టట్టైతలయూచి । ఇట్లుచేయగగూడునా
చెలుకువింటివాడుచేవగలవాడని । చెప్ప గావింటివినుము
సన్నజాజులశయ్యసైయుంచుపవళించి । తలకొనుచుతల్లడించి
పవళించితనలోన బాధలుపడుచును । తారుమారుగపలుకును
ఇంతికీఅణిముత్యపుపేరులవా । ఇంతికీసన్నంపుపేరులారె
పొనుపువిరులెల్లమిసమిసలుతగ్గుండె । కాకుండెనీమేనను
యిసుకతిన్నెలమీదను యింతితా । పలుమారుపవళింపుచు
బైలుచూచిబ్రమసిపరగంగ తనలోన । తామరలగానుదోడగా
ఇంతయుగ్రముతోడను యీనూర్య । రస్మల్లకాయగాను

ఇందేల పూఁబోన్ప యీగతిగానమర్చిరి । చెలులారయింతమత్సరమేటికే
రవిరశ్మికాదోయమ్మా । రమణీయమగువెన్నెలా
నిండుపున్నమచంద్రుఁడు । పండు వెన్నెలగాసెను
నన్నింతవేచెటియా మన్మథునిబట్టి । సంకెళ్ళువేయింతమా
యీచంద్రునీబట్టియింపొందరో హితకి । పట్టిబలవంతాను పట్టప్పగించండి
అనగానెచెలులంత త్రైలోక్యసంచారానకు ।
పన్నీరుచల్లిరిబాలకనితెచ్చిరి అమృతంపుఫలములను॥
కరములడ్డములొగ్గుచు మేలైనవస్త్రులు । కన్నెత్తిచూడకుండ
శ్రీరామసుద్దులు యేమనివింటివో । ఆరాముజాడదమ్మా
తెండుచుక్కల్లార నీరేజనాభుని । గొండిసాకిపుడువేగ
మింటనేమీరుఅంటివుండైతి । అందందనానాథుని
వెదకితీసికురండి వేడుకలూజేతు । పెళ్ళిపాండిపుడువేగ
పక్షిజాతుల్లారమీరు నాపరమాత్మ గనిపిస్తిరా ,
మీవంటిరెక్కలూ నాకేలలేవ రయె । ఎగిరిపోయిచూతును
నీలమేఘము చెప్పవే నీవేగి । కలియుగశ్రీరాముని
మారువిల్లువిరిచినన్ గొనుమంచునూ
తుమ్మెదారో చెప్పవేనీవేగి । కలియుగశ్రీరాముని
మారువిల్లువిరిచినన్ । గొనమంచును
ఆదిదేవుడచెప్పవేనీవేగి । కలియుగశ్రీరాముని
మారువిల్లువిరిచినన్ । వరియించిపెళ్ళాడగా
ఆకాశఅంతరిక్ష భూకాంతరమూలతో కూడుచు
మీశక్తులన్నియిచ్చి మేలుగాశ్రీరామమూర్తినేలి
ఆరాముతో జెప్పుడీ మారివిల్లు । విలయముగవిరచును
నన్ను వరియించివేగ పెండ్లాడి । నాయూర్తిదీర్చమనుచు
అష్టదిగ్గజములారా మీరతివి । కాధారమై యుండుడీ
కలికిచిలుకా జెప్పవే । కాకుత్స్థవిభునితోడ
మారునివిల్లువిరిచి ఆరామచంద్రులు । తన్నుపెళ్ళాడగాను
రతికాంతరో జెప్పవే మా । రజీవవిభునితోను
మారువిల్లువిరచి ఆరామచంద్రులు । నన్నుపెళ్ళాడగాను
అనిసీతతల్లపోయగా నంతట । నరుణోదయంబాయెను.
అకుక్కుటములుగూసె అకమలములువిరిసె అర్కుండుదయించెను।
స్వయంవరములచాటి సరగున శుభలేఖలంపించగా।

జనకేశ లౌకాలు లిద్దరువచ్చిరీ సూర్యవంశపురాజులు।
కోటియసురులగెలిచియు కౌశికునియాగంబు నటులగాచీ।
అహల్యశాపంబాపిహరువిల్లు । జూడంగ వచ్చినారు
ఉదయకాలముకొలనిలో । సంధ్యనీమములు దీర్చుకొని
అర్కుడుదయమ్మొ అయనోలేదని । ఆశ్చర్యపడుచుండిరి।
ఆబాలురాజాచిరా । అప్పటిబట్టితినకూ
అందంది చెక్కిలినొక్కుదునో । యనుచు ఆనందమగుచున్నదీ
ఆకాశమంటోడనూ । అరామలక్ష్మణులు
తమయిష్టనీమములు తీర్చుకొని । యాకోలఁపురు టానికేవచ్చిరీ
ఆరామలక్ష్మణులకు । అజనకుడెదురునడచీ
శీఘ్రముగ శ్రీపాదపద్మములు । గడిగితాసింహాసనాలిచ్చెను
కౌసల్యసుతులకపుడు జనకుండు । గంధమక్షంతలిచ్చి
కట్టవగాకానిచ్చిబ । హుమానములుఁజేసెను
సంతోషమునజనకుడు రామునితో । భాషింపుచూనుండగా
జగతిరాజులెల్ల చెక్కుటాచెయిబూని చింతించియుండిరీ
మేటిరాజులకెల్లనీయొచ్చోటస్థమేరు పడజూపకా
ఉరుతబాలురకిట్లు సింహాసనాలియ్యనా । సిరియెంతదొడ్డదనిరీ
ఆకాశసంపన్నుడే । అజానబాహుడితడు
ధిక్కరించున్నాడు రాజులందరిని । చుక్కలచంద్రుడేమో
అతనియాకారానికి రాజులు । అరికాలునేబోలరు
అనిరాజులందరును తమతమపదిలాను । శంపోసీయుట్లనిరీ
ఒతనిరూపముగని జనకుడు । ఇయ్యవమ్మునుకన్యను
అనిరాజులందరు తమతమమనలోన । తలబోయుచుండిరీ
కార్యమ్ముచేతనయితే । ఖండించిపత్తుధనసు
కార్యముగాకున్న కడువేగపోవలెను । గాండీవమెదరెను
పరమాత్మపలుకులకును జనకుండు । పరమానందమునను
తనయిష్టదైవములనుతలచుకొని । యావిల్లుతలిగించుకొనివచ్చెను
వెయ్యిన్ని యేనూరుజనమెత్తి । దెచ్చినారపుడువారు
శ్రీరామదేవరా మందరయుంచితే । చిరినవ్వుతో బలికిరీ
చివుకవిల్లూఉదీ మీరుకొమానిబాగడెదరు
పిడికిటఅందుకుని విల్లువిరవంగ । యిదియెంతహద్దునాకు
జాంచిరాలక్ష్మనా । సుదతిజానకిదేవినీ

రూపలావణ్యములు సరిగానుయిప్రేమను । శీఘ్రేవజూచిరమ్మా
దేశేరిరాజుప్పకున్న సౌమిత్రిదినమెల్ల । వ్యర్థముగను
అలిరాయిప్పాకున్న జన్మమెల్ల । వృథాజూచిరాలక్ష్మణా
జూచిరమ్మాలక్ష్మణా । అనువతిజానకీదేవిపుడు
భూమిలోబుట్టినా భూకాంతచూచి । పరుగునరమ్మానెను
నడుముసన్నముజూడుమీ ఆయింతి । చిన పాదముజూడుమీ
చిన్నపాదముజూడుమీ అయింతి । కన్నులుజూడుమయ్యా
జూచిరమ్మాలక్ష్మణా ఆసుందరిరూపమంత చక్కగా
కడువేగిరమరుగేగి । కదలిరమ్మనిబలికెను
అనితన్నుబంపినా పాదమని మొక్కుచు।
జనకునిమందిరంబులకేగి । సౌమిత్రి జనులందరుమెచ్చగా
రామునితలపురాయేగి । జనకుడుబ్రీతివాలగా బెట్టంపెను
వాకిలిద్వారపాలకులతో నాతండు । రాణివాసము జొచ్చెను
శృంగారవతికన్యకా । చెలియలుశృంగార మమర జేసి
బంగారుసింహాసనమ్మీద । సీతాంగననుంచిరి
సౌమిత్రిరాకతెలిసి । ఆచెలియలాసీతకిట్లనిచెప్పిరి
నిండుపున్నమచంద్రుని । పోలేటిరామునితమ్ముడు నినుజూడవచ్చినారు
ఆసీతవినిపొంగుచునవ్వుచు । నవరత్న సింహాసమున
ఒప్పుచునుండగాను । లక్ష్మణు లక్షణమ్ములుజూచెను
సోమకళబోలేటిసీత । పాదపద్మములుజూచి
తిగుననుచుసంతోషచిత్తాన పొంగుచు । చదురులోకతెంచెను
చూచివస్తినిదేవరా । మీసువతి జానకిదేవినిపుడు
హరిహరాదులుపొగడ । మాకలవిగాదయ్య అబ్రిహ్మకయినగాని
జూచివస్తివలక్ష్మణా । మనసువతి జానకిదేవినిపుడు
అనుమానంలేకవిరవనా యీవిల్లు । అదినాకు నిజముచెప్పు
అన్నరాఘవజూస్తిని । మీచేతజానకిదేవినిపుడు
హరిహరాదులుపొగడ । మాకలవిగాదయ్య అబ్రిహ్మకయినగాని
అనితమ్ముడుపలుకగా । రాములు కనుసంజ్ఞ జేసినప్పుడు
అంగుష్టమునలీలనందుకుని । యావిల్లువిట్లించె శ్రీరాములు
పెళ్ళుపెళ్ళుమనగను । యీమూడులోకాలవారలెల్ల
మూడచిత్రముగాను । శ్రీరాముతెవిరచిరీ
దుందుభులుమ్రోయగా । సురులందరు పొగడగను

నానావిధమ్ముల పుష్పాలవానలు । రాముపయిగురిపించిరీ
యెన్నెన్నివిధములను రాముణ్ని । జనకుడు కొనియాడగా
కమలనేత్రియనియేటి । సీతాంగనను దెచ్చి శ్రీరాములకునిచ్చెను
ఎల్లుండిలగ్నమనుచు । శ్రీరామచంద్రుల పెండ్లియనుచు
కడమవారిపెండ్లిండ్లు యిక్కడనెకాగలవు । కాంతలతో రమ్మనెను
శ్రీరామచంద్రులకు । మాసీతాంగనను యిస్తును
అతనితమ్ముడులక్ష్మణా । దేవరకు ఊర్మిళను నేనిస్తును
భరతశత్రుఘ్నులకును । భరతునికి మాళవి నేనిస్తును
కడసారపుకాంత శతకీర్తిని దెచ్చి । శత్రుఘ్ననికి యిస్తును
ఒక్కలగ్నమందున । మీసుతులు నలుగురికి కళ్యాణము
కాంతలానలుగురిని కన్యధారాబోతు । గయికొనిరక్షించుమి
అప్పుడుశుభలేఖలు । అయోధ్యపురికంపగా
తనరేఖచదువుకుని తనరకులపరాక్రమువిని । తలయూచిహర్షించెను
దశరథులువచ్చి యపుడు । దేవులతో యిట్లనియెను
సుతులకల్యాణమని సుతులనుదోడ్కొని । జనకపట్టమువచ్చెను
దేవతలువచ్చినారు । దేవదేవుని పెండ్లికనుచు
మహామునీశ్వరులంత పొగడుతువచ్చిరి । మహాత్ముని పెండ్లికనుచు
గౌరిపార్వతివచ్చెను । కలకంఠునితో కలసి
లోకలక్ష్మివచ్చె శ్రీరాముపెండ్లికని । లోకమంతా వెలుగగా
అరుంధతీదేవివచ్చె అనసూయ । అహల్యదేవివచ్చె
దేవతాస్త్రీలంత చెలువమ్ముచేయుచు । దేవుణ్ణిచూడవచ్చి
సాటికితడొకడేయని చిత్తమున । చాలంగనుప్పొంగుచు
విల్లువిరచినరాముడు ఇహపరాకర్తయుజూడ । జనులెల్ల మెచ్చగాను
సంపెంగతయిలమునను తరుణులు । సంపతుల శిరసంటిరీ
గంధమ్ములుదెచ్చిరి కాంతలంపరును । పన్నీటజలకమార్చి
నాతికురులుచిక్కుదీసి ఒకచెలియ । నేర్పుతో జడలల్లెను
పట్టుచీరలుదెచ్చియూ ఒకచెలియ । పణతులకుగట్టించెను
ఆభరణములుసొమ్ములు అతివలకు । అందముగ అలంకరించిరి
అతివలనుతోడుకొని ఆకాంతలందరు । అతివేగమునవచ్చిరీ
మేటిపుటికలనుంచియూ నల్గురును । జలదారలనునుంచిరీ
ఆరామచంద్రులకాళ్లుకడిగి తాను । కన్యధారయుబోసెను
కాంతలనలుగూరినీ జనకుడు । ధారబోసీ యిచ్చెను

తెరచీరదీసితే శ్రీరాముల జూచి । దేవితా నుప్పొంగెను
మంగళసూత్రమ్ములు దెచ్చి । రామచంద్రులు వేడుకతో
నవ్వుచు శ్రీరామచంద్రులు । సీతమెడను గట్టెను
ఆణిముత్యపు బ్రాలను । ఆరామచంద్రులు వేడుకతో
నవ్వుచు శ్రీరామచంద్రులు । తాను సీతశిరమున బోసెను
చిటికెన్న బట్టుకని సీతతో । శ్రీరాములు
వైవాహికపువేదికకు చనదెంచి । దేవితో గూర్చుండెను
సప్తపాదమ్ములప్పుడు తొక్కించి । అరుంధతిని జూపించిరి
మూడోరోజునా పాకెన్న జేసి । నాగవల్లీ దీర్చిరి
బంగారుపళ్లెరములో తమరప్పుడు । పాలు నెయ్యి బోసియుం
సీతహస్తముంచీ జనకుడు । శ్రీరాముకప్పగించె
బాలహస్తమ్ముముంచీ జనకుడు । పణతులకునొప్పగించి
రాజుకప్పగించె జనకుడు । రమణులను తానప్పుడు
దశరథులు పొంగుచును జనకునితో । సంతోషమున బలికెను
కల్యాణమున నేడు కాంతను యిప్పుడు । ఘనముగా మాకిస్తిరి
సంతోషింబాయెను మేమిప్పుడు । పురికివేగా బోవలె
కాంతను నలుగురినిపంపుడీ । మీరిప్పుడు అయోధ్యపోవలెను
అనిరాజు యడుగగాను జనకుడు । కన్నీరు దెచ్చుకొనుచు
తన సతితోను తరుణులనంపుచుని । వేడుకతో జెప్పెను
కౌగిటజేర్చుకొని తనతల్లి కన్నీరు దెచ్చుకొనుచు
కాంతలానలుగురికి వడిబియ్యము బెట్టి । కౌసల్యకొప్పగించే
భేరిరవములు మ్రోయగా దశరథులు । చేడెలను దోడుకొనుచు
కాంతలతో పుత్రులతో । అయోధ్యకువచ్చెను
పరశురామునిశాపముగను కొని । పట్నానికేతెంచెను
యింతిని తోడలపయి నుంచుకొని । కురులు నున్నగా దువ్వుతు
అలకబంతులు జుట్టియు కస్తూరి । తిలకమప్పుడు దిద్దెను
నాతికి నయనముల సిన్నంఘ । కాటుక లేదీర్చెను
దేవికిశృంగారముతాను । నేరుపుతో జేయుచు
అంతట శ్రీరాములు తనసతితో గూడి । సంతోషమున యుండెను
అంతటఒక్కనాడు । ఆరామచంద్రులు వేడుకతో
నవ్వుచు శ్రీరామచంద్రులు అద్దమ్ము । నాతిచూడుమనెను
ఆచీయద్దములోపల ఆదేవిత । తనరూపు తెలియలేక

యెంతమాయలుగలవు శ్రీరామచంద్రుడాలు । పరసతినితేతగునా
చేనుగాకుండగాను పరసతిని । యిందులోనిలిపినావా
యేకపత్నీవ్రతుడవని మాకండ్రియిచ్చెను । మాటలరాయెరుగడాయె
యెంతమాయలుగలవయా ఓరామచంద్రుడ మీకిప్పుడు
చాలుచాలూరామ మీతొ చెన్నేహంబు । సరసంబువిరసమాయె
అనిసీతపలుకగాను శ్రీరామచంద్రులు । నవ్వుకొనుచు మా
టాసీతముద్దరాలనిబాగసమ్మనలోను । నవ్వుచు యిట్లాగెను
పతిలేనిసతినిజూచి ఓసీతఅడలోను । కోపిస్తివి
పతిజూపితేఆలక బాయునికిప్పుడు । పద్మాక్షిరోచెప్పవే
నిలువుటద్దముదెచ్చియు శ్రీరామచంద్రులు । సీతచిటికెనపైని
అతివమనమిద్దరమ్ము ఈ అద్దముజూడగాను ।
పతిలేనిసతిజూపించగలె యనిజానకినీవానెను
సీతచిటికెనబట్టియు శ్రీరామచంద్రులు । చూడగాను
యిద్దరిరూపులాయిందు ఒంపర్య । ముకురరీతిగనుండెను
వారిరువ్వురురఘువ నాథు । వివరముగదెలుపుమనెను
అనిసీతయడుగగా చిరునవ్వునవ్వుచు । శ్రీరాములిట్లనిరి
శ్రీరాముడు సీతా నీవు నద్దములోను । తెరుగవటవే
సీతముగ్ధాయాని మదిలోన తెలుసుకుని । నవ్వుచుతానిలచెను
పతిమాటలకు సతియును సిగ్గుపడె । శిరసువంచుకునిలచెను
సిగ్గుబడినిలచున్న సతిని గాంచియు । శ్రీరాములుపలికిరీ
నీకునాకుభేదమా ఓసీత । యింక నీకుతగదు
నన్నుగూడినీవు సంతోషమున । రాజ్యమేలుమీ యీపట్టమున
రాఘవులకళ్యాణము యెవరైన । పాడినా విన్నగాని
అష్టయిశ్వర్యములిచ్చి సంపదలిచ్చు । ఈరాజ్యపదవిచ్చును
కన్యలెవ్వరుపాడినా వరక । కల్యాణమాననుచును
శ్రీరాములాసీత పరగనైనపతినము । తానిచ్చిరక్షించును॥

ధర్మరాజు జూదము.

శ్రీమంతులై యుండురి శూరులై యుండురి ।
సామంతులై యుండురి సరసులై యుండురి ।
సత్యమ్ము దప్పరే ధర్మనందనులు । పుత్రులు పౌత్రులు భ్రాతలు ప్రజలు
కోటి వేలయేండ్లు రాజ్యములు సేయ । అంతట నరసింహదేవు ప్రార్థించ
మేడలు మహాలు లేమంచి సావిళ్ళు । మాణిక్యమయమైన సింహాసనము వ
ఆచ్చోట నిలిచిరే ధర్మనందనులు । తల్లికి కడసారి గారాబు పట్టి
చావుపుట్టుక దెలియు సహదేవుడుండే । పాడి వస్త్రము గట్ట జేతడి వస్త్రము గాని
అంతట తన అన్న డాయంగ వచ్చి । విన్నపము ధర్మజాలు వినియాదరించు
వింబిలీ కార్యములు చేయబోకయ్యా । ఆడకుమి జూదములు వోడబోకయ్యా
ఓ యన్న యెటులయిన నామాట వినుము । పతులు చూడగ మనసతి చెరను బడగ
ఈడ్చుకుపోగురు సుమ్మి ఎల్ల రాజులలో । అనియిట్లు సహదేవుడాడంగ వినుచు
చిరునవ్వు నవ్విరే తా ధర్మజాలు । చిన్నవాడవు నీవు యేమెరుగుదువు
పాటివారు బిలచితే వెళ్ళంగ మాన । హస్తినాపురములో అంగళ్ళలోను
ప్రిధమమే నడచినవి బళ్ళారి బళ్ళు । గామ్ములగట్టినవి కోటి ఏనుగులు
అవియన్ని నడచెనే హస్తినాపురము । కుంచెలు గట్టినవి గుర్రాలు అన్ని
అవియన్ని నడచెనే హస్తినాపురము । తలలంటి పుంచేటి తరుణులందరును
వారెల్ల నడిచిరే హస్తినాపురము । నీళ్లోసి పెంచేటి చెలతలందరును
వారెల్ల నడచిరే హస్తినాపురము । ఉగ్గోసి పెంచేటి యువిదలందరును
వారెల్ల నడచిరే హస్తినాపురము । పాలిచ్చి పెంచిన పణతులందరును
యేవురు గాపరసగు రాళ్ళకెక్కి । యేవురు వేసేటి హారములు వేసి
యేవురు బట్టేటి గొడుగులు బట్టి । యేవురు బట్టేటి ఆయుధములు బట్టి
ధర్మరాజేతెంచె హస్తినాపురము । అల్లంత ధర్మజాల రాకలు జూచి
యెదురు లేచి వెళ్ళె ఆ రాజు యపుడు । సింహాసనము వేసి కూర్చుండబెట్టి
లోహాసనం మీద కాళ్ళు గడిగించి । పచ్చివిపోకలు పండుటాకులును
ఘమిడి పళ్ళెరాల తాంబూలమిచ్చె । ఆ హస్తినాపురములో అంగళ్ళలోను
పలకయు సారెయు పెలయు దెప్పించి । ఈవల వేయించె సింహాసనమ్ము
సింహాసనంమీద ధర్మరాజుండే । లోహాసనంమీద రాజు గూర్చుండి
వరసల్లాప జూదమ్ము వరుసగా నాడి । క్రమ్మర పాచికలు కడు చేతనంది
వరుసల జూదమ్ము వరుసతో నాడ । ధర్మరాజు కుడి కెక్కె కనకమ్ము సేదు

రాజాచేతజిక్క బలపమ్ము లేదు । అస్తినాపురములో అంగళ్ళలోను
తనచేతిపాచికలు తకుంచేతికిచ్చె । తావెళ్ళి పెద్దన్న నగరికేతెంచె
అతివనప్పుడుగాంధి అతిభక్తితోను , సాష్టాంగదండనమస్కారములు జేసి
చేతులుముడుచుకొని చేసెవిన్నపము । ధర్మరాజాతోను జూదమ్ములాడి
అడిలిని నేనుకలలెల్లరోడి। వస్తినే నేడు నినుశరణమ్ము వేడ
అనియిట్లు రారాజు అడంగ వినుచు । చిరునవ్వుతో లికజ్యేష్టమహాదేవి
ధర్మరాజాతోను జూదమ్ములాడ । వద్దనుచు నీకెంతకైన చెప్పనేలేదా
అప్పుడే జెప్పరాయెల్ల వాళ్లల్ల। ధర్మజాడు దేవుండు ధర్మజాడు తండ్రి
అటుగాక ధర్మజాలు శరధిగాదనుచు । అయినాను తననేర్పు చేసెదననుచు
క్షీరాబ్ధికడకేగ చెల్లెలను వేడా । అల్లంతటను అక్క రాకల్లుజూచి
గుండెఝల్లుమనియె మహాలక్ష్మికపుడు । యెవ్వరిని చెరచగా వచ్చెనోయక్క
పాట్టుకుదాలవే పెట్టెడుకెల్లు । అరచేతికలమాంబు పెంచుకొనివచ్చె
యెవ్వరిని పొందనువచ్చెనోయక్క । అల్లంతతను అక్క రాకలుజూచి
ఎదురులేచి వెళ్ళి మహాలక్ష్మియపుడు । పలగొనిముమ్మారు ప్రదక్షిణము జేసి
సాష్టాంగ దండనమస్కారములు జేసి । చేతులుముడుచుకొని చేసెవిన్నపము
యేమెవోయక్క నీవొచ్చినపనులు । అనతిమ్మనుచును పలికె మహాలక్ష్మి
యనియిట్లు మహాలక్ష్మి యడుగగానపుడు । యిట్లని బలికె నేజ్యేష్టమహాదేవి
రారాజు ధర్మజాలు జూదమ్మునాడ । ఓడెను రారాజు వరుసతో దలను
తనరాజ్యములు నోడి తనకడకు వచ్చె । శరణుజొచ్చినవాని చెడగొట్టుటకును
మనసు వొప్పదునాకు మహాలక్ష్మి వినుమీ । అబ్రహ్మవిప్రులు చేసేటి వేడ్క
రాజసూయయాగమ్ము చేసినవాడు । వీధివీధులుగట్టి విస్తళ్ళువెయ్య
ఆయజ్ఞశాలలో పలికిబోతి । కూతుళ్ళు తానును కుడబోవవంగా
ఆకులువేసుకుని మేముకూర్చుండ । కూతుళ్ళతో జూచి కోపించె భీముడు
ఆపదానవు నీవు యిదినీతిగాదు । మగవారిలో కుడువ పాటిలేదనుచు
ఆకులుదీయించి పారవేయించె । అభిమానస్త్రీనే శాపమ్ము నేను
చాటలో పలవడ్లు నెరపిన్నవాడు । నాడునినుగొలుతునని పలికితీ నేను
కుంచమ్ము ఓరగా పెట్టిన్నవాడు । నాడు నినుగొలుతునని పలికితిన నేను
అరికాలు నవ్వుగింజ రిడవన్నవాడు । నాడునినుగొలుతునని పలికితిన నేను
నాటికార్యము లేదు సమకూడెననుచు । నిన్ను వేడగ వస్తి చెల్లెలా కావు
సౌభాగ్యదీర్ఘవే నలినాయతాక్షి । యేమెమహాలక్ష్మి యేమెనా చెలియ
నీకేగి ధర్మనందనుల నేపాపి । రారాజును పొందవే రమణిరో నీవు
అనియిట్ల తమ అక్క అడుగగానప్పుడు । ఇట్లని పలికెనే మహాలక్ష్మి తాను

అలికివిడచినగడపదాటడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
దివ్వెలేనిగృహము చూడడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
వాల్చినరోకలి దాటడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
యింటముగ్గులేక నడువడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
నీరాడులేనింట నిలువడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
కురాడులేనింట కుడువడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
ఆడమిగిలినజలకము లాడడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
కట్టివిడచినవస్త్రములు కట్టడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
సానమీదచందనంబలదడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
సభలోనుపక్షమ్ము పలుకడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
పాళ్ళల్లోభేదమ్ము పంచడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
జట్టీపెండ్లిండ్లు చెయ్యడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
మునిమాపుముంగూరు దువ్వడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
ముత్తయిదుని ముండయనిపెట్టడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
వడిలోనపుష్పములు పొయ్యడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
మునిపడ్డమునిపళ్ళుకొరకడేరాజు । నేధర్మనందనుని యెడబాయలేను
అలికివిడిచినగడపదాటినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
దివ్వెలేనిగృహము చూచినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
దూలములేనింటమూసినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
నట్టింటచిట్టూకమెట్టినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
ఆడమిగిలినజలకములాడినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
కట్టివిడచినవస్త్రముకట్టినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
సానమీదచందనంబలదినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
నీరాడులేనింట నిలచినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
పురాములేనింట నిలచినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
సభలోనుపక్షమ్ముపలికినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
పాళ్ళల్లోభేదంబుపంచినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
మునిపడ్డ మునిపళ్ళుకొరికినవాడు । ఆపాపకర్ముని నేఁబొందలేను
అని యిటులన్నమాలక్ష్మిపలుకగానపుడు । ఆగ్రహము చెందెనే జ్యేష్ఠమహాదేవి
లక్ష్మివచ్చిరారాజు పొందుటాదెలసి । శకునిచేతి పాచికలు సంధిల్లబడెను
ఆ హస్తినాపురములో అంగళ్ళలోను । పలకయు సారె నెలవెలకు దెప్పించి
ఈవలవేయించె సింహాసనమ్ము । సింహాసనముమీద రాజు కూర్చుండి

-హాసనముమీద ధర్మరాజుండి । వరసలజూదమ్మువరుసతోనాడి
తమ్మరపాచికలు కడుచేతనాడ । రాజుచేతికిజిక్కె కనకమ్మునేడు
ధర్మరాజునుజిక్కె బలపమ్మునేడు । ఆస్తినాపురములోఅంగళ్ళలోను
ప్రథముమునవడచినవి బళ్లొకబళ్ళు ।ధర్మజునిబాసెను ధర్మంబునే
తప్పకనుధర్మజులు తమరోడిరపుడు । తలలంటి పెంచిన తరుణులందరిని
తప్పకనుధర్మజులు తమరోడిరపుడు । నీళ్ళోసి పెంచిన నెలతలందరిని
తప్పకనుధర్మజులు తమరోడిరపుడు । పాలిచ్చిపెంచేటి పణతులందరిని
తప్పలేకధర్మజులు తమరోడిరపుడు । ఉగ్గోసిపెంచిన యువిదలందరిని
తప్పకనుధర్మజులు తమరోడిరపుడు । ఏవురుయెక్కినా అశ్వాలనోడె
ఏవురువేసిన హారములునోడె । ఏవురుపట్టిన ఆయుధములోడె
ఏవురుగట్టినవస్త్రములనోడె । ఏవురుకిల్లాలు పాంచాలినోడె
సింహాసనముమీద రాజుగూర్చుండి । ప్రేమతోతమ్ములను బిలువనంపించి
గాంధారినిబిలువరే పాంచాలినితేను । కర్ణునిబిలువరే పాంచాలినితేను
చందానబిలువరే పాంచాలినితేను । అన్నకెదురుగవచ్చి అతిభక్తితోను
చేతులుముడుచుకొని చేసెవిన్నపము । గాంధారియీపనులు కావుమాచేత
చందానయీపనులుసరిపడవుననెను । కర్ణుండు యీపనులుకారాదుయనెను
యిందరిపలుకులు యిట్లుపలుకగను । కోపముతో పలికెనే రారాజుయపుడు
యేమోయిగాంధార నీవోయికొమార । పోయి పాంచాలిని దోడుకొనిరాగా
ధర్మరాజుగట్టినా వస్త్రములుగట్టి । ధర్మరాజువేసినా హారములువేసి
ధర్మరాజుబట్టినా ఆయుధములుబట్టి । ధర్మరాజెక్కిన అశ్వాన్నియెక్కి
హాస్తినాపురముకు వెళ్ళినాడపుడు । అప్పుడటగాంధారు రాణిల్లజూచి
యెదురుగాచేవెళ్ళి పాంచాలియపుడు । యేమోయిగాంధారనీవోయికొమారా
జూదంపుసాలలో వార్తలేమయ్యు । మాయన్నగెలిచెను మీరాజావోడె
ముఖ్యముగపాంచాలి నిన్నురమ్మనెను । వదినగారినిసుమా పరసతినిసుమ్మీ
వదినగారవుకావు వరుసలేలేవు । నిక్కముగపాంచాలి నిన్నుపమనెను.
తలలంటిపసుపూసి జాజాల్లుముడిచి । అంగుష్టవాంఛిని గ్నానముయనెను
అన్నకెదురుగవెళ్ళి అతిభక్తితోను । చేతులుముడుచుకొనిచేసెవిన్నపము
పాంచాలిమహాదేవి రాలేదుయనెను । యేమోయిగాంధారుడ నీవేగికుమారా
జూదంపుశాలలోవార్తలేమియ్యె । మాయన్నగెలిచెను మీరాజావోడె
నిక్కముగపాంచాలినిన్నురమ్మనెను । వదినగారినిసుమ్మ పరసతినిసుమ్మ
వావిదప్పగరాదు వరపుత్రివినుమా । వదినగారవుకావు వరుసలు లేవు
నిక్కముగపాంచాలి నీవురావేగ ।। తలలంటిపసుపూసి జాజాల్లుముడిచి

అంగుష్ఠవారధినిరారాదుచునెను । వెండికాగులతోను వెన్నెల్లుగాచి
ధమిడికాగులతోను చన్నీళ్లదెచ్చి । వేన్నీళ్లచన్నీళ్లు సమముగాతోరిపి
పాపకర్ముడుబోసెపాంచాలిమీద । పాంచాలికొప్పుబట్టి దుశ్శాసనుడీడ్చె
ముత్యాలవాలీలు ముందరాబడెను । ముట్టుకోగాబోవమూకలోద్రోసి
రొదరొదగనిలుచున్న పాంచాలిజూచి । మూగిమూకాల్లరె మూగియిట్లనిరి
కూడిమూకాలెల్లకూడుకొనిరపుడు । మూడువేల గుఱ్ఱాలుమూడువేలమూక
మూడువేలఆవులాపాడిగలవారు । నాల్గువేలగుర్రాలు నాల్గువేలమూక
నాలుగువేలయావులాపాడిగలవారు । అయిదువేలగుర్రాలు ఐదువేలమూక
అయిదువేలయావులాపాడిగలవారు । ఆరువేలగుర్రాలు ఆరువేలమూక
ఆరువేలయావులపాడిగలవారు । అచ్చుతాఅక్షోహిణీఆరువేలబలము
దయగలధర్మరాజులుయొందుండిరారో । బింకముగలభీముడులేచెపార్థునకు
కవలవారిద్దరుకారువారైరి । అనిచెప్పిదుఃఖంచెపాంచాలియపుడు
తొయ్యలిఅపర్ణకాలవాకిటకి । పదుగురుజూడగాభంగంబుగాను
ఏవురుపురుషులతోడగూడుకొని । కుఱ్రాలపాలలుబాగుజేసేను
తొయ్యలిఅపర్ణకాలవాకిటికి । పదుగురుజూడగాభంగమ్ముజేయరా
మేడలుమహలులుమల్లెపావిర్పు । సరిసనురయొక్కవేసఖియవాతోడ
నీయొక్కతోడలపైసుధేష్ణయొక్క । పరిమంచమెక్కరాతల్లిగాంధారి
తొయ్యరాఅపర్ణకాలవాకిటికి । పదుగురుజూడగాభంగమ్ముజేయరా
కుండలోనీకూడుతిననికాకుల్లు । ఒక్కనీవురాజ్యంబునేలితినటర
గాజామెరిసితేమకనకంబువున । గ్రాసమెరసితేనుపుష్యరాగమున
మాణిక్యమునలుపైనమసిఖుండయగున । గాడిదయిరొంతగజమానటోరి
కాలువలెన్నయినకలసిపారినసు । గంగానదీతోటిపాటియగునట్రి
ఏరులెన్నయినరొత్తిపొంగితేను । సముద్రముతోసరియానచవిటిబుట్టలు
పాములమనితమరుపడగలెత్తితె । శేషునితోసరిగాపునచెదుగుపురుగులెల్ల
పక్షులమనితమనువృక్షమెక్కినను । గరుత్మంతునితోసరియగునసకలపక్షులును
కోతులమనితమరుకొమ్మలెక్కినను । హనుమంతునితోసరియగునఆకోతులెల్ల
కరణాలమనితమరు కవిలిబట్టినను । శ్రీరాముతోసరియగునసృష్టికరణాలు
రాజాలమనితమరుకచ్చకెక్కినను । ధర్మరాజాతోసరియగున కలరాజాలెల్ల
భూచక్రపాలకులు సవ్యపాండ్రులును । మారాజకుంతికొమాళ్ళతోసరిరా
తొయ్యరాఅపర్ణకాలవాకిటికి । పదుగురుజూడగాభంగంబుజేయరా
కృష్ణకృష్ణకృష్ణమ్మశరణు । కృష్ణుడానీవునాకుసహాయముగమ్మి
క్షీరాబ్ధిలోపలాసరిపాన్పుపైని । శ్రీలక్ష్మితోడను జూదమ్ములాడి

ఆడేటిపాచికలు ఆటునిశ్చయించి । అక్షయమనివేసె అప్పుడుపాచికలు
అదవలెఓడవలెగెలువవలెగానీ । అక్షయమనియేటివికలవేపాచికలు
మనకులగోత్రిజ మనభక్తురాలు । మనవామమే గాని మగువదన్నటి॥
పగవారుతనుబట్టి బాధింపగాను । అక్షయమనివే స్త్రీ అతివరోసేదం
తూర్పుగా బడ్డవీతొంబదిజేలకోట్లు । పడమరాబడ్డవీ పదిజేలకోట్లు
ఉత్తరమునబడ్డవీపూళ్ళంతపాడవు । దక్షిణమునబడ్డవీతాళ్ళంతపాడవు
చేళ్ళన్నివిరగను గోళ్ళన్నిమణగ । ఓపలేకవారుకూర్చుండబడిరి.
ఏమినోమునో స్త్రీశపాంచాలినీవు । ఈసభజూడగా ఇందరిలోను
పాండుగకుంతెమ్మచలిమెళ్ళజెయ్య । భీముడుంపిడికెడు పోకలందియ్యా
అర్జానుడుఅరచేతుల అకులందియ్యా । కవలిద్దరుగూడి ఉల్లభమూబట్ట
విఘ్నశాంతినో స్త్రీనివినుడిమీరిపుడు । బ్రాహ్మణ వీధుల పణతులందరును
భావించిగట్టరే పట్టుచీరేలు । వెలమవారీయిండ్ల వెలదులందరు
అంచుదీర్చిగట్టిరే అంచుచీరలును । పట్టుచీరలురేండు పట్టుకొనివచ్చి
మదిలముగదాచుమని పలికెనారాజా । పెట్టరనివారికిపెద్దలమనెల్లా
కట్టదగువారికి కళవృదీరగను । పత్తులైచీరెలేకుండచెంగుకట్టగను·
హాస్తినాపురమున అంగళ్ళలోను ।యూగినవి పట్టుచీరలును
అమ్మగీతలకుఱుంగ ముడుచుకొమ్మనెను । తనుతొక్కుమన్న రారాజుతోడను
తొడలుచీరించరా తలముడువననెను । నాశినుఖబట్టినదుశ్శాసనునిచేతులను
తోరణాలుగుచ్చకతిలముడువననెను । ధర్మజునితో జూదమ్ముఆడితిగాని
తనతోటిజూదమ్ముఆడునవిబలికె । పాంచాలితోటిఆడెదననుచు
ఉల్లాసమునవుండెరాజులరాజు । హస్తినాపురములోఅంగళ్ళలోను
పలకయూనుసారెయూనుతెప్పించిరపుడు । ఈవలవేయించెసింహాసనమ్ము
అవలవేయించెకూర్మాసనమ్ము । సింహాసనముమీదరాజుగూర్చుండి
కూర్మాసనముమీదపాంచాలియుండె । పాపకర్మునిముఖముతోజూదనకుకు
నడుమునవేయించెగండభేరమ్ము । రారాజుతనచేతవేసెపాచికలు
పాంచాలితనకాళ్ళత్రోసెపాచికలు । ఒక్కపలకకువస్త్రములుగలచె॥
తనపలకగెలుచుకొనితలఒగ్గుకొనెను । రారాజుతనచేతవేసెపాచికలు
పాంచాలితనకాళ్ళతోత్రిసెపాచికలు । రెండోపలకకుహారాలుగలచె
తనపలకగెలుచుకొనికలవడ్డుకొనెను । రారాజుతనచేతవేసెపాచికలు
పాంచాలితనకాళ్ళతోత్రిసెపాచికలు । మూడోపలకకుఆభరణములుగలచె
తనపలకగెలచుకొనితలఒగ్గుకొనెను । రారాజుతనచేతవేసెపాచికలు
పాంచాలితనకాళ్ళత్రోసెపాచికలు । నాలుగోపలకకుగొడుగులనుగలచె

తనపలకగెలుచుకొని తలవద్దుకొనెను । రారాజు తన చేత వేసె పాచికలు
పాంచాలి తన కాళ్ళతో త్రోసె పాచికలు। రారాజు తన చేత వేసె పాచికలు
అయిదవపలకకె అంతరినిగెలచె। తనపలకగెలుచుకొని తలఒద్దుకొనెను
రారాజు తన చేత వేసె పాచికలు । పాంచాలి తన కాళ్ళ దన్నె పాచికలు
ఆరవపలకకే రాజ్యాలుగెలచె । తనపలకగెలుచుకొని తలఒద్దుకొనెను
రారాజు తన చేత వేసె పాచికలు । పాంచాలి తన కాళ్ళ త్రోసె పాచికలు
ఏడవపలకకె యేవురిని గెలచె । తనపలకగెలుచుకొని తలఒద్దుకొనెను
రారాజు తన చేత వేసె పాచికలు । పాంచాలి తన కాళ్ళ ద్రోసె పాచికలు
అంతలోనే వచ్చి ఆమాయశకుని । ఆడవారితో జూదమ్ము ఆడితివ నీవు
అటుగాక పాంచాలితోను యాడితివ । ఆడవారే కారఅతివలే కార
ఆడవారికి యుగ్మి సహాయమే కాద । ఉడికేటి అన్నములతో నిక జేసేరు
మండేటి మంటకు మారుమసలేరు । కాలేటి కొరువులు కాళ్ళ దన్నేరు
అటుగాక పాంచాలితోనుయాడితివ । ఆడవారే గారఅనుఘులె గార
అటుగాక పాంచాలి పతివ్రతే గాద । అనియిట్లుఆశకుని ఆనుమాటలకు
ఆటచాలించెనే రాజుల రాజు । ఆమాటవిని యపుడు ధృతరాష్ట్రుడొచ్చి
సభలోను ఆశ్చర్యమున తానుజూచి । ధృతరాష్ట్రుడప్పుడు కోపించిపలికె
ఇదియేమి జూదములు యిట్టుఆడుదురా । రావమ్మపాంచాలివరములిచ్చెదను
నీ నేనరాజ్యములు నీవుగైకొనుము । పతులదీసుకనీ వుపదిలాన వెళ్ళు
అనియిట్లుఆరాజుఆనుమాటలకు । ఆమాటధర్మజులు వినియాదరించె
ఆడవారివాజ్యంబు ఏలంగతగునా । సతిగూడివనములకు పోయెదననుచు
పాంచాలి కోరనే వరుల నేగునిని । తప్పకను ధృతరాష్ట్రుడు గాంధారతోను
పతులను గూడుకొని పాంచాలితాను । అరణ్యవాసముకు అతివేగజనెను
పంద్రెండుయేండ్లును పదిలమునమండి । అజ్ఞాతవాసమునకతి వేగవచ్చి
విరటుపట్నముజొచ్చి వీరశేఖరులు । ధర్మరాజుజూదమ్ము పాడినవిన్న
అష్టఆయుశ్వర్యములు ఆరాజాయిచ్చు । సంపూర్ణవిజయుంబు సంతోషమబ్బు

14 కీచకవధ.

శ్రీమంతులయియుందురి । శూరులయియుందురి
సామంతులయియుంద్రు । సరసులయియుందురి
సజ్జనులయియుందురి । సుమతులయియుందురి
ధర్మంబుతప్పడె తానుధర్మజులు । తనపాలిసర్వంబు తగిలిపడగొట్టి
తలచిధరణిపుత్రోటి జూదమ్ములాడి । దుర్యోధనుడనువాడుపాపకర్ముండు
కల్పించివాడొకటి కపటజూదమ్ము । మాయతల్లసికాదు ఆడెజూదమ్ము
ధర్మశీతల్లసగాను ఓడెజూదమ్ము । కొలువెల్లఓడుచు గుర్రాలనోడే
ఆయింవారినివోడె అందనాలోడె । సమరధులనోడె విష్ణుభక్తులనోడె
ఏనుగులనోడేను సానువులనోడె । ద్రౌపతిసహితముగతమ్ములనునోడె
తనవారినిఓడగా తనభూమి నోడె । అడవిపండ్రెండేండ్లు ఆహారములను
పన్నెండుయేండ్ల పన్నిదముండి । యేడాది అజ్ఞాతవాసమ్ముజేయ
విరటునిగొలచిరీ వీరశేఖరులు । కులధర్మమువప్పి కొలచెధర్మజులు
నాట్యగురువై యుండెనగరఅర్జునుడు । వంటకొరకైయుండె నొనరభీముండు
గుర్రములకాతునని కొలచెనకులుండు। గోవులనుగాతునని కొలచెసహదేవుడు
ఈపనులుదేవికి శృంగారమునజేయ । కోరివిరటులదేవిఁ గొలచెపాంచాలి
ఈరూపు ఈరేఖ ఈచక్కదనము । ఎమ్మండియూ మూడు కేతెస్తివమ్మ
మొగవారుజూపితే మనసునిలుపుదురా । చూడడాకృష్ణుడు మాడడానిన్ను
చూచినకృష్ణుడుచూడకంటేను । కాకయినుముతుయోగమునురునాచెప్పుమా
నిప్పురెవలంటునా నీవురొయుగవా । సముద్రముకడముట్టనీదునారొంఽడు
గంధర్వులేవురు కలరునాపతులు । వారేవురైనాను లేరుయిచ్చటను
రొయుగక అంటినే రొయిలనాగనేను । తప్పులేదేమిటికి చంద్రముఖి యనుచు
అనుచువిరటులదేవి ఆదరింపుచును । నీవుచేయుపనులు తెలతరోయేవి
అనతివ్వమనుచును అతివబల్కగను । చెడెపాంచాలితా జెప్పంగదొడగ
ఎంగిళ్ళుముట్టను సంగతికిరాను । పాదంబులొత్తుటకు పడతినేనోప
బాలలంగులునైన నొత్తనేరాము । అంగనలువనులైన నాచేత గావు
ఇంతఝుడిఽుగనేఽ యీమాటలేల । అతివసీసునాను అరమరలుయేల
అప్పచెల్లెళ్ళవలె భావింతుననెను । అనుచువిరటులదేవి ఆదరింపగను
కోరివిరటునిదేవిఁ గొలచెపాంచాలి । కొన్నాళ్ళుయీరీతి గొలచియుండగను
తిరుముళ్ళగజముల తీయగలవాడు । మదమత్సరముతోటి మత్స్యపతిమరది
వచ్చివాకిటనిలచె వలకీచకుండు.। కుంతికోడలజూచి గునిసెనుర్ధనుడు

కుంతికోడలనుజూచి మోహించెబలుడు । చింతలదిక్కుచుసింహబలుడుగా
అక్కనీదగ్గర నిలుచున్నచేడె । దానిపూర్వపూరు దానికేరవర
దానిమగడెవ్వరో చెప్పవుసామీ । అమ్మరోయేరాజు కూతురేసామి
చెయ్యవలసినపనులు చేయునానీకు । వెలదికస్తురినామ మలదగ జూచి
మేలుముత్యముసరులు మెడవేసుక్యజూచి అక్కచెప్పు యికయెవరామె సామీ
ఈచీరకువొళ్ళు బట్టున్నవిధము । ఏయన్ననీకేల దానిమాటలు
కపిడిబొమ్మవుగదే పరికించిచూడ । మగువరోనీవొళ్ళుమయిలలెక్కడిదె
పుట్టరాఆడపుట్టుకలునీతోడ । ఇట్టిదోషపుపలుకు లెట్లుపలికితివి
రాముసతిగోరియు రావణుడుచెడెను । చెడ్డమాటలన్ని చెప్పంగదోషగ
పరస్త్రీపరధనము సంబరముగాదు । తేరతెల్లడిగాను యేలచెడియెదవు
అక్కనీవద్దన నిలుచున్నచేడె । హంసనడకలదాని అడుగులనుబోలు
పద్మదళములుదాని పాదములబోలు । పోకబోదెలుదాని పిక్కలనుబోలు
అరటిబోదెలుదాని పెందొడలబోలు । కలబందబోలునే కాంతపిరుదులు
వడ్డాణమమరినట్లున్నదానడుము । చెరుకుగోలలుదాని చేతులంబోలు
తమలపాకులుబోలు దానిహస్తములు । శంఖచక్రముల భుజములంబోలు
చక్రాకారములు కుచములంబోలు । పొద్దునసూర్యుడు ఉదయించినట్లు
పడతిదానిముఖము పద్మమునుబోలు । కలువరేకులుదాని కన్నులంబోలు
చేమరేకులుదాని చెక్కిళ్ళబోలు । సంపెంగపువ్వుబోలు సొంపునాసికము
దంతములుదానిమ్మ గింజలనుబోలు । మల్లెమొగ్గలుదాని పలువరుసబోలు
పగడతీగలబోలు దానిపెదవులును । కొదమతుమ్మెదబోలుదానికురులనును
కొదమమ్మెదాని కొప్పునుబోలు । శశిముఖియాడుచు నాట్యమాడగను
అతివయాకారాన జలధిలోమునిగి । అంకుశంబైనట్టి ఆమొసలిచేత
పట్టుబడియున్నను బ్రతుకుతెరవేమి । సర్వేశ్వరదేవి తాబొందకున్న
గారపండగుదాన్ని గడియించుకున్న । పొలతిబొందక నాకు పోవుప్రాణాలు
బ్రతుకనుమిఅక్కనుమ పాదములబడెను । పాదములపైబడ్డతమ్మునియెత్తి
అక్కనదేర్చుకొని అతివయిట్లనెను । రారసింహబలుడ రాజరత్నంగా
ఏలసింహబలుడయిటువంటిపనులు । నాతిక్రైతికగుటమాని నాబుద్ధివినుము
ఆడదానిచిత్తము అరటాకుమెవ్వ । యెవ్వరేమన్నాను యముడుబాధించు
సర్వేశ్వరులువిన దండించునిన్ను । ఇల్లాలిగోరితే యిదిఒక్కనింద
పతివ్రతనుగోరితే పోవుప్రాణములు । గంధర్వులైదురు కలరుదానిపతులు
వారేవురైనాను తెరుయిచ్చుటను । వారువింటేనిన్ను తలలుగొట్టుదురు
కుప్పాంటిగవలె పొంతులున్నారు । కుందనపుబొమ్మవలె కాంతలున్నారు

పొగడబొమ్మలవలె పణతులున్నారు । వజ్రంపుబొమ్మవలె వనితలున్నారు
అనగానుకీచకుడు అప్పుకిట్లనిరి । నీరజాక్షినిబోలు నెలతేదిచెప్పుమ
జాణలువువారంత నాకెందుకనెను । రతిభాదులయినను రమణిసరిరారె
రొంభరయినాయింతి గోరుబోలుదురె । చూడగూడదుతండ్రి దిటచెడవుసుమ్మి
ముట్టగూడదుతండ్రి మాటైవపుస్కు । ముందుఒకనాడునే ముచ్చటాడితె
వనితకోపించితే వణకితినినేను । అనియిట్లుతనయక్క ఆడుమాటలను
తల్లడింపుచుదాని పాదములబడెను । నిలువవుప్రాణములు నిజముగానమ్మ
అనికీచకుడుబలుక అతివభీతిల్లి । నాకన్ననీబుద్ధి కడమట్టదన్న
సురపేరుజెప్పి ఆసుదతినంపేను । అటుమీదనీవాలసినట్లుండుమన్న
అక్కపలుకులువిని ఆసింహబలుడు । అధికసంభ్రముతోను నగరికేతెంచె
మహారాజువచ్చెనని మంగళహారతులు। ముత్యాలహారతులుముదమొప్పదెచ్చిరి
మగువలుదెచ్చిన మంగళహారతులు । ఉల్లమలరగజేసి ఊర్మిళసఖియ
సంపెంగతైలాన శిరసొప్పనంటి । మంచితైలముతోను మురినలుగుపెట్టి
సుగంధిగంధమునఘటకళ్లుగాచి । పెంచికాగులతోను వేనీళ్లుగాచి
భమిడికాగులతోను చన్నీళ్లుతోడి । చన్నీళ్లువేణీళ్లుసమముగాతోలిపి
ముత్యాలముంతల మాగుదలందియ్య । పసిడిముంతలతోను పణతులందియ్య
మహిమతోమహారాజు మజ్జనమాడె । పగడాలముంతల పణతులందియ్య
మహిమతోమహారాజు మజ్జనమాడె । మెత్తివస్త్రములమేనుతళ్ళొత్తి
పట్టువస్త్రంబులే కట్టదస్తురు । రత్నాలసొమ్ములే రాజుమదికెవి
పొహెచ్చినచెవుల ముత్యాలపోగులును । అణిముత్యపుసరులు హారములువేసె
మకరమాణిక్యాలు ఆసింహబలుడు । గంధకస్తురి పరిమళద్రవ్యములు
బాగుగాధరియించె ఆసింహబలుడు । ఏడునిలువులధమిడి మేడలోపలను
బంగారుతరికోళ్ళ పట్టెమంచంబు । పట్టెమంచముజాల్చి పొన్నమురించి
యురుగడలతలగడలు యిమ్ముగనుంచి । నేత్రవపట్టుపచ్చడమొప్పబరచి
తొడిమెలబూసినవి పారిజాతములు । ఆమంచిపానుపున అవిచాలబరచె
జాజాయిబూసినవి జాజిపువ్వులును । ఆమంచిపానుపున అవిచాలబరచి
మాపోయిబూసినవి మల్లెపువ్వులును । ఆమంచిపానుపున అవిచాలబరచి
పొన్నలుబొగడలెబొడ్డుమల్లెలును । ఆమంచిపానుపునఅవిచాలబరచి
నాలుదిక్కులకడదివ్వెవెలుగా । నఖమపసిడిమహాలు చిలుకలగద్దె
కస్తూరిరొంకకుడకగంధమొకకుడక । చాలవన్నెలనిండపోకలాకులును
చిన్నారిగోలుసులదినునన్నపుకాయు । గరితతోనుదకంబుచిలుకలపక్రి
సకలాభరణముల చాలపళ్ళెములా। యిన్నిఱుంపిచెనే తమ్మునకెతాను

త మరచుంచలేలణీవ్రజములు । ప్రతిష్ఠశ్రీకృష్ణప్రతిబింబము రాయి
ముగువవిరటునిదేవి వారిపుఫులుమదచే । నా గుణము జూచియా సుదేష్ణ బలికె
ముగువనాకయి నింట మంచినూరగలదు । కోరలో బోయించి గొబ్బున న తెమ్మి
నుదతి నేసరయిల్లు చూచిరా రగదువ । అంగన బంపకే అణిగున్న దాన్ని
ఒరులు గొలచినవారు ఓకలచెడిరి । పరుగొలచిన వారు పాపభోగ నడ చెడిరి
పతుల దగ్గర లేని సతులు గెల్లాను । ఆడరా నీమాట లాడుదురు జనులు
సతులమాసిగౌరవక తప్పలాడెదరు । తేవమ్మ సుదేష్ణ నూర దెచ్చెదాను
ఉవిద కోరిటు దమ్మి పద్మదళనేత్రీ । అకోరబట్టుకొని అతిశీఘ్రమునను
వెరచుచునపి చెసె పాంచాలి యపుడు । ఓయాకాశమా ఓ అంతరిక్షమా
ఓ భూమి దైవమ్ము తోడుగా నమ్మ । కృష్ణ జేకృష్ణ జేకృష్ణ నమ్మ జేజే
కష్టమా నీవు నా కుపాయమ్ము మిమ్ము । అదలు తగా వెళ్ళి నేవాని నగరికిని
వంచుతునా కాలు కైట నేవేసే । అన్నమనల అక్క నూర నడుగ బంపింది
కోరలో బోయించ కొంచబోయెదను । అన్నయ నిలిచేవు అతి గర్వి నీవు
జావక సిపిలునా వేపద్మాయత కృష్ణ । వారదు కోరన యిల్లు వారియిల్లు
పాసక యినీవు పలికించుమా గెను । వెరచుచు పాంచాలి వెనుకకు బోయె
దయ లేక నాగ్ర దైతలంబట్టియీడ్చె । పాపకర్ముడు వాడ పొందు ఫుల సతిని
పిడుగక న్నా చెయ్యి విడిపించుకొనుచు । సుర్యుడు బంపిన రాక్షసుడు డగ్గె
వానిమక్కున నోట వసక కడలో లోలికె । ఆపాల వాల్లలు అందరు జూడ
శృంగారు కన్య యిక్కడి కేల వచ్చె । అకోల పువారంచె నాశ్చర్యపడుచు
అంత్యకాలము వీనికాసన్నమాయె । తెరవుగా నకచే డేవచ్చెనా సభకు
ఒకబ్రమా నచెయి బట్టి ఉగ్రభీముండు । కట్టెలకు ఈమ్రాను ఖండింతునను
కచ్చితి యామ్రాను పాటిగాదనుచు । వద్దనుచు ధర్మజలువాదించి పలికె
అడదాన వు నీవు సభనదుమాటలువ । తగదు నీకని బలికె తా ధర్మజాలు
ఏగుము సుదేష్ణ నగరిలో పలికి । ఒక్కడుము గడ గుణవనితలకు సెల్ల
ఏవురు మగలుండి తనకు ఈపాట్లువచ్చె । ననిపలికె పాంచాలి తానువటవటను
ఏగుము సుదేష్ణ నగరికి పలికె । పాంచాలి యప్పుడు పరుగున బోవ
పాంచాలి నిజూచియా సుదేష్ణ బలికె । నొప్పి పినీమనసు నొచ్చె నేయనుచు
నా మాటరచ్చలకు పాలాయె నేడు । అంత్యకాలము వాని కాసన్నమాయె
సురమట్టుదు వేసుసుదతి రో ఆనెను । నా మాట రచ్చలకు పాలాయె నేడు
అవంలకాలో నా భీముడపుడు । పవళించియుండగా పాంచాలి వెళ్ళి
తెద్దుల క్రిందుంచి పవళించి జూచి । పవళించిన పతిని జూచి పలికె దుఃఖించె
కంటికి మాళ్ళికై యుడుములను బడగా । గాంధారి తనయులు పట్టంబుగట్టా

అడవిలోనలుఁడుదమయంతిబాసి । దమయంతియిడుములనుబడినట్లయుండె
ఆలాగునకన్నీరుఅరచేతఁబట్టి । యీచేతబొబ్బలకునిక తెరవులేదు.
కురులుఁదీసినగంధముల్లదటచేడె । తానుదీస్తేగాని యొప్పదటతరుణి
ఈడీవుండఁగానిచారమేలే । ధర్మజాలుయుండఁగా తలపోతలేలే
నేనీకునుండఁగా నేరమేమిటికి । వనితనీవద్దకు వచ్చితేవాఁడు
వచ్చేదననిచెప్పు వనితరోనీవు । ఆరాత్రిగడపించి అటుతెల్లవారె
అబలయొక్కడికిబోకఁఅక్కడికెబొమ్మి । భానుడిక్కుఁజూచిపద్మములుఁజూచి
పట్నములోపలికిపాంచాలివచ్చె । గట్టిగాపట్టుఁడలపట్టె కీచకుడు
కాంతయున్నచోటికేతెంచియపుడు । వనితనినుఁజేఁబట్టి వచ్చితినేను
వనితరోనాయొడలు పణకినదియేమే । కలకంఠినీతోడ కలయవచ్చితే
కాంతరోనాకెంత కంపుఁబుట్టె । యువిదరోనీతోడనుండవచ్చితే
పణతిరోనాకెంతభయమాయెనేమే । పసిడిబొమ్మవునీవుపరికించితేను
పణతినీతోడయిన స్త్రీలువున్నారే । ఇంతినీతోడయిన యింతులున్నారే
దనజీరోనీపతుల రప్పించకోవే । ఏవురుపతులునీ యొద్దనుండగనీవు
పదివండిపతులుండిన పణతివా కెదుర । నీకుగెఁవాంతో నీవుచెప్పకోవే
యిట్టిపలుకులుపలిక యేట్టికెబ్బట్టి । రాజలకల్లను రాజానేను
వాడుకల్లానువిన్న నేడనువానిము । నిన్నుగూడగనిత్తు ఈరాత్రినేను
నిన్నుప్రేలాపించి నీవంతజేసి । నేడుపస్థానంటె నెనవ్వరేనే
నమ్మకుండగనేల నామాటనీవు । గరియుపదేశంబు కొంగునీమురే
విన్నజంపునతిండు నేడుఈరాత్రి । నాటకపుశాలలో నాట్యశాలలో
నాటకపుశాలలో రంగమధ్యమున । నినుజంపినీకాత్రి బొట్టెట్టకుండు
అనియిట్లుపాంచాలి యాడుమాటలకు । అధికసంభ్రమతో ను నగరికేతెంచె
నవారాజవచ్చెనని మంగళహారతులు । ముత్యాలహారతులు మదిరలుదెచ్చి
మగువలుదెచ్చినా మంగళహారతులు । ఉల్లంకపడిరాజా అవిపరదన్న
రత్నసింహాసనము రత్నంపుగద్దె । రాజువేసిరి పనసనీడ
సంపెంగతైలాన కిసాపునంటి । సుగంధిగంధమున ఆటకళ్లుదెచ్చి
కుండికాగులోనుపన్నీళ్లుగాచి । తమిడికాగులోనుచన్నీళ్లుతోడి
చన్నీళ్లుకేకీళ్లు సవముగాజేసి । ముత్యాలముంగిలాముగుదలందియ్య
పగడాలమంచలాపలకలందియ్య । మహిమతోమహారాజమజ్జనమాడె
పట్టుపవస్త్రములమేనుఒళ్లొత్తి । పట్టువస్త్రంబులేకట్టినిసురు
రత్నాలసొమ్ములేరాజమరికదిని । హెచ్చయినపువ్వులముత్యాలపోగులను
అణిముత్యపుసరులువానికేయుమారె । మకరమాణిక్యాలఅసింహాబలుడు

గంధకస్తురిపరిమెళద్రివ్యములు । బాగుగాధరియించెనసింహబలుడు
పీడునిలువులధమిడిమేడలోపలను । సన్నబియ్యముమంచిచాయపప్పులును
కందపెండలముకాయగూరలును । సానబాలుపాయసముఆవులనెయ్యి
భక్తితోనారగించెనాసింహబలుడు । గంగజలములుదెచ్చిహస్తములుగడిగి
పచ్చివిపోకచేవందుటాకులును । పచ్చకర్పూరానతాంబూలమిచ్చె
తాంబూలమునువేసెసేనాపతితమ్ముడు । ప్రొద్దుపుచ్చాలేకపాలతితమ్ముడు
కీచకుడుపోయెకేళివనములకు । దానిమ్మవనముచేదబ్బవనములును
నారింజవనములేనిమ్మవనములును । చామంతివనములేజలధికాలువలు
ఖానువంకనుజూచిపద్మములజూచి । గ్రుంగెటిభానుడూ గుర్తింకకున్నాడు
విల్లంబుబుచ్చుకొని మండపమ్మునను । మండలాపతికెదుగుమహిమతోనిలచి
గ్రుంకకున్నానిన్ను కొట్టేదనను । అనియిట్లుకీచకుడు ఆడుమాటలకు
సూర్యుడుమండిట్లు శాపంబుబెట్టె । పావనుడ నీజిహ్వపడునుయీరాత్రి
గడగడవణకుచు గ్రుంకెసూర్యుండు । పడమరభానుడుగ్రుంకెనంతట్లో
అక్కడభీముండు వంటశాలలలోను । పావకుడనీవునాకుబంధుడవైతే
శాకపాకమ్ములతక్షణములోజేతు । అనియిట్లుభీముండు వంటచేయగను
వీరశేఖరులొచ్చి విస్తర్లువేసె । అవిరటుకొలువుల వారినందరినివేసి
పత్తివారికెల్ల పరగవడ్డించి । తానారగించెనేభక్ష్యభోజ్యములు
సంతుష్టిగాగుడిచి సరయూనదినీళ్ళు । వాంఛతీరగత్రాగివనుసభీముండు
పసుపుఖూసిధమిడి చెంగులచీరగట్టి । అగుష్ఠములవీరమద్దులనుబెట్టి
గట్టిముట్టెలుబెట్టి కడియములుబెట్టి । పరగనాభీముతాపతకములువేసి
ఉరమున అవికెందుభరణాలంబెట్టె । కుచములమర్చెనే వాయునందనుడు
ద్రౌపదినితోడుకొని వెళ్ళెభీముండు । ఇదియేమిచోద్యమేచిత్రపుత్రిక
విరహాననినుగోరి వీడేలచెడెనే । వీడిలక్ష్మిరాజ్యమునేలపాలాయె
భక్తితోతనసతి ఆకుచట్టియ్య । వీడెమ్ముచేయూచు వేడుకలతోను
కలసిమెచ్చటగ్రాలు కాంతతోనుండ । అల్లంతటవచ్చెటి యాసింహబలుని
రాకలుజూచిరి రాజ్యాధిపతులు । సింహబలుడొచ్చెనని దీపంబులార్పె
వెలుగేల ఆర్పితివె వెలదిరోనీవు । అనియిట్లు కీచకుడుఆడుమాటలకు
మాయద్రౌపదిబల్కె మాయతోడుతను । దీపంబులుంతురా లోకంబులోను
రేపురమొగులాలినయియుండనేను । దీపంబులుంతునాలోకంబులోను
దివ్వెలమాపితివె దేవెనేరాగ । బింబంబుపోలునే దేవినీముఖము
వెలుగునమాణిక్యముదీప్తిలుచుండె । యేపాటిమాణిక్యమురొయిందుండుచెపుమా
అనుచుదానిగొమ్ము ఆదుగడటవేసి । బలువుకుచాలకాపట్టెమంచంబు

జరిగినయంతలో విమలాక్షిబలికె । కుంచము విరిగితేమరణమందురు
పురుషులకువీలుగాదు బుద్ధిమిచెప్పుచు । మెల్ల నేగాయుబట్టి మెల్ల నేదీసి
చందమామనుబోలు సఖియనీమోము । కళదప్పియున్న దేకాంతిరో నేడు
పగలుజూచితేచిగురుటాకులనుబోలు । మాపుజూచిన మద్దిమ్రాకులనుబోలు
ఆడకట్టుగాదనుచుఅనినిశ్చయించి । మనసులోపలచింత మరిదిగులుపడెను
ఆడదెబ్బగాదనుచుఅవరిపడితేవా । చెంపపెట్లూబెట్టెతానుభీముండు
కదలకతన్నె నేకన్నూడిపడెను । ఆచితన్నితెయూడె ఆదంతములును
భీముండుసింహబలుడు యుద్ధంబుసేయ । మూడులోకంబులు ముందరవణకె
గడగడభూదేవిఅప్పుడేవణకె । కాళ్లనుచ్రేళ్లనుఅన్ని యును విరచె
పొట్టచించిబురపిట్టలోపెట్టి । యువిదవీడీనెత్తుర్బొట్లెట్లకోవె
అనిచెప్పిభీముడు అక్కడగదలి । ఒప్పేటిగుండములో స్నానములుచేసి
కాంతయొక్కడికిబోక నింటికిబొమ్ము । అనిచెప్పిభీముడు అక్కడవెడలి
తనకోలువుచోటికితానేగుదెంచె । అప్పుడుపాంచాలియక్కడవెడలి
కీచకులవీధిలోతాకేకవేసె । మీకీచకునిజంపగంధర్వులొచ్చి
యేరాజుజంపెనో చూతామురారె । రారేచూతామురాచవారల్లా
తమఅన్నజంపిందియీపాపకర్మి । తమఅన్నచిరిప్రక్కను దీన్నెనిగట్టరే
అంతలోనేవచ్చిరి వానితమ్ములును । నూరుగురు కీచకులునిముషానవచ్చిరి
అంతటయీమాట వినివిరటరాజు । కంకయ్యతో జెప్పెకీచకునిచావు
ఈమాటరారాజువిన్నానయపుడు మనపట్నముగెలుచుకొనిపోయెదరునమ్మ
యెవరికితెలియకుండకవాన్ని పంపించు । అనియిట్లుధర్మజాలులనతియ్యగను
ఆట్లేనేయుమనెను ఆవిరాట్రాజు । ఆతనిప్రక్కనుదేవి దాప్రపదనిగట్టి
ప్రేతభూములలోకికొంచబోయిరిగ । ప్రేతభూములలోను పతివ్రతాతాను
అన్నపానముతేక అపలుకుబలికె । ధర్మమ్ముదలిపేటి ధర్మజాలుతమరు
పతివ్రతపాంచాలినిజూచి పొండయ్య । గోవులనుగాసేటిగోపాలమీరు
పతివ్రతాపాంచాలినిజూచి పొండయ్యా । ఆవంటకాలలోఆభీముడుండ
ఆదేవిపలుకులుకర్ణములబడెను । కోపగించీలేచి తానుభీముండు
ఉగ్రుడైతావెళ్లెతె నుభీముండు । నూరుగురుకీచకులనిముషానజంపి
నూరుగురకీచకుల నొక్కనిముషాన । అగ్నిహోత్రునికితానాహుతులుచేసె
లక్కటికొయ్యముద్రుక్కతీరెనోయనుచు । సంతోషమునసందెకవళాయతాను
స్నానంబుజేసుకునితరుణితావచ్చె । మొగలనుదాచుకొంద్రునుగులంవరును
పోదసులను దాచుకొందురుసఖియలంవరును । యింటెంటజాతర్లుకేతుమేతల్లి
ఈయేటిబిడ్డలు నీకేరసుమ్మి । పాంచాలిరాకజూచి సుదేష్ణయపుడు

సుధేష్ణతాపెద్దగా శోకింపదొణాక । విరటునింటికి నేడు రావంగనేల
వచ్చినదాని జాలిమోహించనేల । నీని రాజ్యముశవముపాలాయె
యింక నెవ్వరి జంప నేతెంచినావె । యికనునీపురముకు జనుదెంచుమనెను
అనియిట్లు సుధేష్ణ యాడుమాటలకు । నేనేమి జేసితి నెలతలరో నేడు
నీవల్ల నేరమే నిజముగానమ్మ । దక్షిణగోవులేతరిమిపట్టగను
తాబోయి విడిపించె తానుధర్మజులు । ఉత్తరాన గోవులు వురిమిగట్టగను
తాబోయి విడిపించె తానుఅర్జునులు । యేవరుచెనిమిట్లు మధ్యపాంచాలి
విరటుపాదట్లోను కొలువుగూర్చుండ । చూచివిరటులరాజ సాష్టాంగమొరి
జూచివిరటులదేవి సాష్టాంగమొరిగె । చూచిపురజనులంత సాష్టాంగమొరిగ
సంతోషమున నుండె ధర్మరాజపుడు । యీ పాట యెవ్వైన పాడినా విన్నా .
ధర్మంబుగలదని ధర్మజులు అనిరి । నిత్యకల్యాణములు సత్యముగ గూడ॥

15 శాంతా కల్యాణము.

శ్రీరామమహిమంబు సృష్టిలోపల వెలయ భేరీలు మ్రోగుచుండె ।
సంతానములేదనితండ్రి చేసినతపస్సు ధరణిపై మ్రోగుచుండె ।
భరతసౌమిత్రియానందముగా శ్రీలక్ష్మి రగాపలికరచన ।
శాంతను తెచ్చిరయా ఋషులు దెచ్చినరీతి జగతిలో మ్రోగుచుండె ।
శాంతనుపెంచరయా దశరథపుత్రికయనిరి ।
కౌసల్యకూతురు గారాలపట్టియనిరి ।
పసిడిబొమ్మల్లు కుందనపు తలుపులనిరి ।
పదికోట్లమాణిక్యాలు ఆపణికిసొమ్ములనిరి ।
భమిడినీళ్ళమూంచిన జలతారు చీరలనిరి ।
పదికోట్లచెలికత్తెలు ఆపణతినిగొలుచుచుండె ।
చెలికత్తెలతో ఆశాంతఆడుచుండె
కూతురునిపరీక్షించి కుందనపు ప్రతిమఆనెను ।
బాలనుపరీక్షించి బంగారుబొమ్మ ఆనెను ।
మాతల్లిరమ్మని ఆరాజు తొడలనుంచె ।
ఆడివస్త్రీవమ్మ మేనెల్ల చెమటబట్టె ।
ముద్దుగనిలచెనుబాల ముడిసవరించుకొనెను ।
తండ్రిచాటునబాల కిలకిలనవ్వెను ।

పెళ్ళిప్రియము కాంతకు ప్రేమతో చేతామనెను ।
తనయ పెళ్ళిచేయ తండ్రిమనస్సున దలచెను ।
పట్టిదీర్చి ఆరాజా పణతులతో ఆడుమనెను ।
ప్రాణపతినిదలచి ప్రాణేశుడు వచ్చెవేగ ।
సతియెదురుగవచ్చి పతిపూజజేసె దేవి ।
హంసతూలికాశయ్య నారాజు కూర్చుండెను ।
కనకపళ్ళెములోన కర్పూరపువిడియమిచ్చె ।
కౌసల్యచేవిడియంబు ఘనమున అందుకొనె రాజా।
పరిమళవస్తువులు సతిపతులు స్వీకరించిరి।
సతినికౌగిటజేర్చుకొని సంతోషమున బలికెను।
కౌసల్యతో రాజా సుతపెళ్ళి చేతమనెను।
పతివాక్యములువిని పణతిఆనందపడెను।
మనవిగలదనిసతి మొక్కి నిలచి పలికె।
లక్షణంగల కాంత లక్ష్మినిమించి యున్నది।
శుభలక్షణమ్ములు గలవిభువరు జేర్చ వలెను।
సూర్యచంద్రులకన్న సుప్రకాశత మించియుండె।
వనములన్ని తిరిగి దేవఋషిని తెస్తుననెను।
కళ్యాణకట్నాలు కాంతకు యొరిగింపుమా।
సుతాభరణాలు సుదతివర్ణింపదొడగె।
ఏబదికోట్లబంగారము ఆ వెలదిసొమ్ములనెను।
నలభయికోట్లబంగారము నానతో సూత్రమనెను।
కోటిమాణిక్యాలు కొలికితో సూత్రమనెను
వెలలేనివేవేలు గజకంఠమాలలనెను ।
యింపైననీలాల సొంపైన సొమ్ములనెను ।
గోమేధికమ్ములు పలకసరుపేటలనెను ।
ఏబదికోట్లసరములు ముత్యాలహారమనెను ।
నలభయికోట్ల నెలబాలవంక చంద్రహారమనెను ।
దొడ్డదొడ్డముత్యాల సారంపుతోడుగులనెను ।
యింద్రనీలంపుసరులు జవననాది గొలుసులనెను ।
శుద్ధసువర్ణపుసరులు సుదతిశృంగారమనెను ।
యొచ్చైనపచ్చలు మెడబన్న సరములనెను ।
అచ్చమాణిక్యాలు పచ్చలాపతకమనెను ।

శౌపాణిముత్యాలు సూడిగమ్ములనెను ।
ముద్దులుగొలుసులు పోచిలుఅందమనెను ।
కనకగాజులనడుమ ఘనకంకణములనెను ।
మొగలిపువ్వుకడియాలు ముందర మురుగులనెను ।
సన్నంపుకెంపులు సందిటీదండలనెను ।
సన్నంపుకెంపులు జవనాభిపట్టెడనెను ।
సన్నంపుకెంపులు ముత్యాలహారమనెను ।
బాజిబందులుగట్టి పైనభుజకీర్తులనెను ।
అందమైనబావిలీలు అరివేణిరేఖలనెను ।
తమిడికొప్పుగొలుసులు జడచాలందుమనెను ।
నలభయికోట్లబంగారము రాగిడీబిళ్ళ లనెను ।
సూర్యచంద్రికాంతి చూపుగలవజ్రమనెను ।
చేరుచుక్కబొట్టు శతకోటివజ్రమనెను ।
పదికోట్లబంగారు పణతివడ్డాణమనెను ।
వన్నెగలనడుములు వజ్రాలుకట్టుమనెను ।
కనకకంఠమాల కడుమంచి పోద్యమనెను ।
పంచనవరత్నాల పాదాలఅందె లగెను ।
పాముపట్టంబున పాద ల గొలుసులనెను ।
పాదఅంగుళ్యాల రంగైనమట్టెలనెను ।
కోటానకోట్లు బ్రిహ్మతోడుగులనెను ।
ఇంద్రగోపలపట్టు యింపైన రవికెలనెను ।
చంద్రకాంతిపట్టు జడతాబందులనెను ।
పదికోట్లఏనుగులు పణతికిఅరణమనెను ।
అరవైకోట్లఅశ్వాలు అగివను అరణమనెను ।
పచ్చలపల్లకీలు పణతికి అరణమనెను ।
అరవైకోట్ల అందలాలురాణువ శాంతకుఅరణమనెను ।
పదికోట్లపెట్టెలు పణతికి అరణమనెను ।
వెయ్యికోట్లచెంబులు కేయింతామనెను ।
రాజ్యంబులోసగము రాజ్యముశాంతకనెను ।
నీమమేటికిఅయోధ్యరే అరణమనెను ।
తినుటమాత్రమెగాని సవతులుంగలిగుండగా ।
సవతులమీదను సుదతికి రాజ్యమేమియ్యాగలము ।

ఒకటిరెంటామూడు ముగుదలవికూడుకుంటి ।
యీమూడుజగములు ఏతెంచిపోషించెను ।
వలసితె స్త్రీనికసుక పణతినిపోషిస్త్రివి ।
ఆత్మగూడుకసతికి అతివయిట్లని పలికెను ।
లీలవినోదపుకాంతులు దేవినిమించుచుండె ।
నీదిరాజ్యముదేవునిక్రృపను పాలించుచుండు ।
సుతులుంగలిగినరీతి కాకంటపతికెను
సుతులుంగలిగిమీదటసుతకుడొక రాజ్యమిస్తు
పతిపతులుభాషించు నెడతెల్లవారె।
అప్పుడుపరవాయిద్యంబులు చేయుచుందురు గోకులుశేగ।
బిలచిరాజ్యమంత్రినివారాజు కాంతకాల్యాణమునెను
కడుసంభ్రమునఆరాజు గణపతినిపూజించెను
దేవకన్యలందరినిబిలచి దేవఋషి తేబంపెను
దేవఋషి తల్లివచ్చినతరువాత దశరథేశ్వరులు ఎదుర్కొనిరి
మంగళస్నానాలు కాంతకు జలకమాడించిరి
చలువపువ్వుంచీర సఖియకు తళ్ళొత్తించిరి
దివ్యాంబరపుచీర దీప్తిల్లగట్టె
దివ్యాంబరపురవిక కాంతిల్లదొడగదేవి
దశరథులుఏతెంచి కాంతచేఫలముంచిరి
కాంతకోరికలువున చెదరిజాచెరాజా
కోటిధనమును ఆరాజావిప్రులకు విడియంబోసంగ
దశరథులదేవిదమ్మని దేవదుందుబులుమ్రోయు
దేవతలుచేమొక్కి పలికెనపుడు
దేవఋషిపాదాలు దశరథులుగడిగిరి
కౌశల్యదశరథులు కన్యధారోసిరప్పుడు
మరతెల్లదీవించి శుభసూత్రముగట్టిరి
ముత్యాల తలంబ్రాలు వనితపస్ని శిరసునసుంచిరి।
వజ్రాలతలంబ్రాలువనితపస్ను శిరస్సునసుంచిరి ।
మాణిక్యాల తలంబ్రాలు కాంతమహాలక్ష్మి తలబోసిరి,
పతిపతులుతలంబ్రాలు చెండుబంతాడిరప్పుడు।
సఖిసుతలంబ్రాలుపొయ్య సప్తమహాఋషులునవ్విరి।
తనసుతలంబ్రాలుపొయ్య తల్లులానందపడిరి।

దేవఋషిచెయ్యనుంచి మాపట్టి బాల యనెను।
మహారాజాపలుకులకు మహామునిశిరస్సొంచెను।
అంతలో వాల్మీకి కడవలపొంగిపలికెమదిలో ।
మహారాజతనయ మహాఋషులా దేవియనెను ।
కౌసల్యసుతజాణ తగుమీకు కాంతయనెను ।
అయిదుదినములపెండ్లి అతి యుత్సాహముగ జేసిరి ।
పారిగందు గౌరిపోలన్న వారాదేవి।
నల్లపూసలు కుత్తిగంటునాతి మెడనుగట్టిరి ।
పందిళ్ళు మెరయగా పణతివివండాశించిరి ।
సకలదేవతులకెల్ల దశరధుఁ కట్నాలిచ్చిరి ।
దశరధులకట్నాలు అందుకొని దేవతులిట్లనిరి ।
కూర్మిగలఋషి మేడలకీనూతుగనంపించమనిరి ।
మళ్ళిపంపుదాము మాకేమీపలకవలదు ।
అంతలో వాల్మీకుడువలపొంగి పలికెమదిలో ।
ఋశ్యశృంగుడు శాంతను ఋషిఁల్లెకుపంపమనెను ।
మళ్ళిపంపుదాము మహారాజాన తెగవలెను ।
వాల్మీకి పలుకులకు వంపొంగుగాజామదిలో ।
యింతమునికివ్వగా మగువయొగవాయెమాకు ।
సంతానములేదన్న చింతేలనానవ్వులోన ।
మహిమీదగలిగితె మాతల్లిభాగ్యమనెను ।
వినవయ్యా వాల్మీకుడ వినయముచేయనేల।
అర్ధాంగసుతపంప అధికారమెవరిదనెను ।
తాపంపదలచితె తనదేవియొప్పదనెను ।
సుతకొరకై పతిమమ్మొసెదురాము నేమోను ।
అర్ధాంగినేఅడగ మాటదలిగ రాదు ।
సుతమందిరములోపల మసలాడికరగివలెను ।
ఋష్యశృంగుడు మానగరపతిపశిసిరమనెను ।
పుత్రికయింతాయె పుత్రుబుదయించెను ।
దేవలోకంజొచ్చి దేవతులసాధింపరాదు ।
తండ్రిచాటునబాల తనయశిరస్సొంచుకొనెను ।
చీనచీనాంబరాల సుతనేత్రములొత్తెను ।
వగపనేటికిఅమ్మ మళ్ళిపంపన నెను ।

మూలధనమునీవు ముద్దుపాపవమ్మ ।
ధర్మకర్తవునీవు మముగన్నతల్లివైనను ।
తనప్రాణవల్లభుని దండెత్తిభాషింపగా ।
తప్పచేయకఆముని తప్పకసతినిజూచె ।
మునిఅభిమతము ఆరాజువిన్నవించె ।
కనకమేడఋషిని కడుశీఘ్రమునసుంచవలెను ।
అంతలోవాల్మీకి వలపొందిపలికెమదిలో ।
సుతుపయిభోగములు వేడుకలుజూడవలెను ।
ప్రాణసతినితలతువని ప్రాణసఖుడువచ్చెవేగ ।
సతియెదురుగావచ్చి పతిపూజచేసెదేవి ।
హంసతూలికశయ్య ఆరాజుకూర్చుండెను ।
కనకపళ్ళెరాల కర్పూరపువిడియమిచ్చె ।
కౌసల్యచేవిడియము గగనముగ అందుకొనెరాజు ।
పరిమళవస్తువులు పతిసతులు స్వీకరించిరి ।
పతినికౌగిటజేర్చుకొని సంతోషమునబలికెను ।
సుతువేడుకలు చూడవలెననిపట్టెబాలను ।
రాజాపణతినెట్టుగాతాను వనతపస్వికిప్రాణతెట్టగానేరుచును ।
అతివగూడి అతిరంతులేజేసెను ।
పంజరమ్ములుజూపి జంములేఆరగించు ।
పతిసేవచెయ్య పణతియొంతకలదురాజ ।
పతివచనమునకు కౌసల్య మతిసమ్మతించదాయె ।
స్త్రీధర్మముచేత చిత్తమునస్పర్శించెఋషి ।
స్త్రీలవిలాసమున చిత్తమునస్పర్శించెఋషి ।
కౌసల్యకరముపట్టుకొని రాజు కాదునామాటవినుము ।
వగవనామాటకు యెన్నడుమారుగొని పలుకవైతి ।
చనువుచేసినన్ను చవకచేసిపలికితివి ।
ఋషిస్త్రీయౌవనములకుచనుదెంచినవనతపస్విని కావలేము ।
నాఋషిసేవకు ఋషిశాంతనుబంపితె పునయించుననిరిఘ్రమలు ।
శుభస్వీకృతము సుదతిఆనతియ్యవేగ ।
రాజేంద్రనీయాజ్ఞవిని యుకనికియింతినిస్తి ।
లిపంచితెమా కేమిపలుకవలదు ,
వికలదేజీవి వారిముక్కు మాటవినుము ।

లలాటవిరుదముని ఉగ్రతపస్విసుమ్మూ ।
ఋషిసంహారాలు మానాపతినిప్రార్థించుదేవి ।
రంభశృంగారించిన నవరత్నమేడనుంచి ।
సతినిఅనుమతిపలికి నదరులోకేగెరాజా ।
దేవతలుపిలిపిలిపించి దేవఋషులే వేల్చిరి ।
సకలఫలములు దేవఋషి మేపనుంచిరి ।
సంపూర్ణజాఫలములు సతిపతులుదానమిచ్చిరి ।
కోటానకోట్లుబ్రహ్మసభకు వేగచేయించె ।
యత్నమామునీంద్రుల సప్తమహాఋషులుఆరగించిరి ।
పంచభక్ష్యాన్నములుపెట్టి ఆరగించబెట్టి ।
వింతవింతలువేషలు నీటుగాశృంగారించిరి ।
భమిడితరగోళ్ళ అండజములువేసిరి ।
మేలిమితలగుడ్డలు మెరపుటేక్కలుఅమర్చిరి ।
పూబోణులాబొమ్మన పుష్పజాతులుఅమర్చిరి ।
అండంపానుపున నవరత్నగొలుసులు అమర్చిరి ।
కనకకస్తూరిదీపాలు కడువేడ్కతోనుంచిరి ।
కర్పూరపుతాంబూలంతో కౌసల్యసుతనునగరికిపంపించెదేవి ।
దశరథులువిచ్చేంచి నవరత్నశయ్యచూచి ।
సుతసుందరమ్మునుజూచి వైకుంఠమనిరి ।
మునికాంతలేతెంచి ముదితకిట్లనిపలికిరి ।
కొడుకుచూచువిభుడువేగచనియమ్మనిరి ।
కాంతలందరుగూడి కౌసల్యకిట్లనిరి ।
మూర్ఖంగలఋషిమేడకు కూతురినంపించుమనిరి ।
తల్లిచాటుబాల తనశిరస్సొంచుకొనెను ।
చీనిచీనాంబరాల నుదినేత్రములొత్తెను ।
కాటుకలుఅంటెనని కన్నీరువత్తెతల్లి ।
రోదనంచేసితే ముఖమెల్ల చెదురునమ్మా ।
మగువనిమత్కోకలు మహారాజా మీతండ్రిచూడగలిగె ।
అనిపల్కికౌసల్య శృంగారంచేయగద్దె ।
వైశ్యాగ్రగాములు పన్నీటజలకమార్చితల్లి ।
దివ్యాంబరపుచీర దీప్తిల్లగట్టెనుతకు ।
తాంబూలపూలరవిక తాంతిల్లదొడగదేవి ।

పసిడిజిలుగులబాగయిన పట్టుచవికె దొడగిరి ।
పంచవరత్నాల బాగుగావలపోసిరి ।
వెరవిప్పనార్చి నెలబాలజడయల్లిరి ।
కురులుజక్కగాదువ్వి పారిజాతములుముడిచిరి ।
ముఖముకైవడిదీర్చి మొగమోహనాంగివనిరి ।
నుదుటతిలకమొప్పుగాదీర్చి కొలుకులపన్నంపు కాటుకిడిరి ।
దొడ్డదొడ్డతొడుగులు దేవికాంతకుదొడిగిరి ।
ఘనమైనతొడుగులు దేవికాంతకుదొడిగిరి ।
ఆకులుచుట్టితల్లి మడుపులేఅందిచ్చెను ।
సుతకుతాంబూలంబిచ్చిచూచి కౌసల్య పలికె।
సుతతాంబూలంచాయ సూర్యునిమించియుండె ।
యీమురియెంతపుణ్యాత్ముడో యీముగుదనుపొందగలిగె ।
కనుసోద్యమాయెను కనుదిష్టితగిలిసన్న ।
నీలాంజనముకని నిత్యతాంబూలముంచిరి ।
మేన మయిజారుకొంగున బంగారుముడిచికాంతకిచ్చె ।
పచ్చలపావాలు పట్టెపాదాలకిచ్చె ।
రంతుచేయకమ్మ రతికేళిగృహముకరుగు ।
మహాఋషిచిత్తాన మనస్సెరిగిమసలవమ్మ ।
వసంతఋతువునతపసికి మనసెరిగిమసలవమ్మ।
ఋషినీకుపతి యగుట నీజన్మసఫలమమ్మ ।
మాతల్లినిన్నుపంపినందుకు మాకోర్కెలీడేర ।
పరమపతివ్రతవమ్మ పతిపూజచేయవమ్మ ।
కవుగలిమ్మనీవిభుడు గగనపడిఅడుగునమ్మ ।
వెల్లపాన్పుమీద విభుడెల్లు వినయమునకవుగలిమ్మ ।
సురటివిసురునువిభుడు చిరునగవులునవ్వవమ్మ ।
పతిని మెప్పించుకొని రతికేళిమేలమాడు ।
హంసతూలికాశయ్య అతిసరసాలాడవమ్మ ।
పాదములొత్తవమ్మ పానములొత్తినీవు పతినిఒప్పించవమ్మ ।
యేకాంతమందివిభుడు ఎవరికిఎరిగింపరాదు ।
మాతకుఎరిగింపవమ్మ మముగన్నతల్లివనెను ।
అడుగడుగునుఆతల్లి సుతకునవరత్నాలోసి ।
సుతనుమేడలకంపి నిట్టూర్పుబుచ్చెతల్లి ।

పట్టచాలకబక్క పణతిరొయ్యాతాళునా ।
తలచినేధరణిపతి తగుసీకుచెల్లవనుచు ।
మహారాజాపలుకులకు మారాడవెరచితపుడు ।
శాంత అత్తంటికేగి శాంతముతోనుండి అచట ।
పసిడిగొలుసులతిలాఫు కుందనపుగడియవేసె ।
మహారాజసుత వెళ్ళి మహామునియెదుట నిలచె ।
అస్కుడుదయించెనని ఆమునిభ్రాంతిగొనెను ।
తేటచూపులయింతి ధరణిపైనిలచె నపుడు ।
సముద్రుడుడగుశాంతాపతి తనళయ్యలోడల గొనెను ।
వచ్చునోరాదోయని మతిల్లడించె విభుడు ।
చిరునవ్వులనవ్వుచు శృంగారవతిని బిలచె ।
పతియాజ్ఞాపూజించి బన్నస్వరములు కదలగా ।
అడుగుఅడుగునసతికి అందెలుమ్రోయగాను ।
హంసనడకలఆశాంతను అందుకొని తొడలనుంచె
కర్పూరతాంబూలం కడుభక్తితోడనిచ్చె
సఖముకొఅడుచుపతికి స్నేహమున అందించెను ।
బన్నస్వరములపైట పతిజారదీయుచుండె ।
అభరణములన్నియు అటుతొలగదీయుచుండె ।
పరిమిళమ్ములుపెక్కు భామపైజేయుచుండె ।
పరిమెళమ్ముదరగా పణితిశిరస్సాంచుకొనెను ।
తపస్సులన్నిమాని ధనశాయసేతిరివిఘమా ।
మమతతోనామనసునను మరియాదగానుగొనుమా ।
చిత్తమునసీకొరకు రాణివాసమునకొస్తి ।
శాంతావిలాసమునకు మహారాజానగరుకొస్తి।
దేవతలుబొగడదేవి నినుపెళ్ళాడితి ।
పంచభక్ష్యపరమాన్నములు కౌసల్యవడ్డింప ఆరగిస్తి।
ఋషిపల్లెఅనగాను యీసడింపేల యింతినీకు ।
కలికిచిలుకలకొలికి ప్రేమించిపలుకునాతో ।
విభునిప్రార్థనవిని యింతిశీఘ్రానలేచె ।
కౌసల్యంలికనరీతి శాంతతాపతియెదుటనిలచె।
బాలపచ్చాలపువ్వుల సురటిచాలగవిసరె మునిపతికి ।
అతివసురటిబట్టగా అత్మలోనవ్వుకొనెను ।

సుందరేలబట్టేవు సుదతినీచెయ్యి కందదటవే ।
నాకరముకందగా నీకరముకందదటవే ।
నీకరముకందితే కౌసల్యనినుజూచి ఓర్చదటను ।
అను మనోచ్చకంటు విభునితొడపైజేర్చుకొనెను ।
బంతులాడుదామని పతిబంతులందుకొనెను ।
బంతులేలందుకొని పంజరమ్ములో అడ్డుకొనెను ।
దేవఋషిచెలి దగ్గర వేసి గెలిపించె కాంతవిభుని ।
తనకర్పూరతాంబూలం యా కాంతపుక్కిళ్ళనుంచె ।
తెల్లవారగవచ్చె గేవిజుకళలనింతనుని చెప్పెను ।
అరుణోదయమాయె తపమ్ము మోపు మొచ్చె ।
దశరథులకడకేగి తల్లితగ దేవతులిట్లనిరి ।
తెలివిచాలనుఋషికి వేరుదెబ్బము మావరా ।
శృంగారపుమోహాన చిక్కుకొన్నాడు శీఘ్రానలేపుమనిరి ।
దేవతులపలుకులు దశరథులు నవ్వుకొనిరి ।
వాట్యాకన్యలుబెట్టి భృగరు మోగించెనపుడు ।
తుంబురునారదులు పాడమంగళములు మోగుచుగాను ।
అంతలోదేవఋషి అంతలో మేలుగాంచె ।
యెదుకొమ్ముపైబూనిన కాంతచెయి మెల్లంగదించె ।
ఋషివరా వికలనను మాతప్పుగాయనెను ।
మదినిపూరు దయబూని మన్నికరుణించుమనెను ।
ఋష్యశృంగు కాకలకు ఋషులుచేతులొగ్గిరంత ।
నవరత్నపీఠములు మహారాజు పరిపించిరి ।
అంతవృష్టపువర్షములు తరువులు దించిరి కొలనుకు ।
యేతెంతునని గొబ్బునవడిచెఋషిమహాఋషి ।
వెంటనే మహామునులు వారికో పనుదెంచిరి ।
అంతటమహారాజు మనములు తెలుసుకొనిరి ।
మూడుదినములుమున మొప్ప మజ్జనముగావించుము ।
యాండినారు ఋషిని యమునతీరమ్ముమీద ।
ఏతెంచ రాజా ఆసంగతులే గాని గతిమాకు గావరాదు ।
అను మవల్కుచువారు అంతతీరమునకు జనిరి ।
కొమరొప్పగాఋషి కొలువులో కూర్చుండెను ।
కాలాగడియలు జపములు శీఘ్రానతాను జేసి ।

ఋషిసతీతలపులతో మదిని సంతోచిత్తుడాయె ।
తల్లులేతెంచి బాలను పరీక్షించివారు ।
తలవచేరులుచూచి వారిలోవారునవ్వుకొనిరి ।
మహాఋషిమక్కువలు మగువచెల్లించెన నెడు ।
వారిపలుకులువిని శాంతతనశిరస్వాంచుకొనెను
మాతల్లి సిగ్గేల నమ్ముకరుణించవమ్మ ।
అల్లునికి గూతురికి ఆదేవితొట్టమర్చెను ।
పసిడితొట్టెలోను పణతిపవళింపపెట్టె ।
తల్లినిద్రించుమని తల్లిచేయూచి పాడెనపుడు ।
పరిమళమ్ములు పైజల్లుచుండెతల్లి ।
సురటిచేతబట్టి సుపుత్రివిసరుచుండె ।
నగరికియెప్పుడునరుగును పరమఋషి ।
నేత్రములుభావించి చెప్పుడుజాతు ।
వేడుకజాముకాని వెన్నడుధర్మసంతానములకు ।
డాళలేనని మోహాములజిక్కి మిగిలిమేడలోనుకలు ।
హంసశయ్యపైని వేదఋషిగూర్చుండ వెంటిరమ్మనిపిలచెను ।
హారములుకదలగ హర్షమునసేవించుటకును ।
బన్నసరముపైట పతిజారదీయుచుండెను ।
యాభరణముఃన్నియును అటులే లగతోర్ఫియుచుండెను ।
పరిమళమ్ములుపెక్కు పాలిళ్ళపైనలుగుచుండెను ।
పరిమళమ్ములు అందుగావించిసీఃస్నాంచుచు ।
తాశిరస్నాంచగాతప శాంతవేడుకొనును ।
శాఃవారాలని గర్భికువశాంతనాను ।
యింతివిరహాగ్ని పొందవిభుడుదలపోయుచుండె ।
భామదుగ్గ్వంకెను మహారాజు కొలువ్వచాలించివచ్చి ।
స్నానసంధ్యాలువార్చి సరగునఆరగించెశాంతాపతి ।
పంచభక్ష్యాన్నములు పళ్లెమునవుంచగాను ।
అరగించుమనితల్లి అతివకు యిట్లనిపలికెను ।
పట్టతనముపహించుకొని దీక్షయౌనిలుపవమ్మ ।
పట్టతనములు వహించుకొనికూడును శాంతాభుజించెను ।
మేడకుపులిశాపుచేయించి సుతకళ్యాణముచేయుగలిగ ।
[illegible]ర్యేర్యరుగా బులుపక్నిటజలఃమార్చితల్లి ।

పంచనవరత్నాలు బాగుగజడవేసిరి ।
కురులునొప్పనవార్చి నెలబాలజడలల్లిరి ।
విరులుచక్కగదువ్వి పారిజాతములుముడిచిరి ।
ముఖముకై వడిదీర్చి మొగమోహనాంగియనిరి ।
నుదుటతిలకమొప్పగదీర్చి కొలికలసన్నంపు కాటుకిడిరి ।
దొడ్డదొడ్డతొడుగులు తనయకాంతకిడిరి ।
తేజమయినతొడుగులు దేవికాంతకిడిరి ।
ఘనమయినతొడుగులు కౌసల్యసుతకాంతదేవితొడిగె ।
అక్షలుచుట్టియిచ్చి తల్లిమడుపులందించెను ।
సుదతితాంబూలమియ్యిచ్చి చూచికౌసల్యపలికె ।
చదరపుంపగవిడియము నేర్పుతో చేయుమమ్మ ।
అడుగుముందరివేసి అతివగొబ్బుననడిచెను ।
సుత మేడలోనడవగాజూచి తల్లులునవ్విరి ।
కొంత కాలముదాక చెలులారఋషియింట వెరచుచుందురు ।
దాక్షిణ్యంపుతీవమ్మపెద్ద యూరమునవుంచిరి ।
నేడుయేమొసుదతి పతిమతిని మెచ్చుకొంటు ।
మనకాంతకివియేమివింతనిపలికిరి రాముడునూచుచువిభుడు ।
వేగమె వెళ్ళుమని కాంతలందరుగూడి కౌసల్యకిటనిరి ।
కౌసల్యవేగమెఋషిమేడకు కూతునంపించమనిరి ।
సమ్మతిని పతివున్నతములుజేయు ।
పువ్వులుమేడలువదలి పూబోణిఅతివనాకొరకు ।
ఆరగించను వెరస్త్రివా నెలతవావిరహాగ్ని ।
బాధకోడితి నీసన్నిధినేనిప్పలేను ।
చలువపువ్వులవలువపై సతిమహాముని వెళ్ళెను ।
అంతలోదశరధులు అర్ధాంగి మేడకొచ్చె ।
సతియెదురుగావచ్చి పతిపూజజేసెదేవి ।
హంసతూలికాశయ్య ఆరాజు కూర్చుండెను ।
కనకపళ్ళేరాల కర్పూరవిడియమిచ్చి ।
కౌసల్యవిడియములుగనముగ అందుకొనిరాజు ।
పరిమళవస్తువులు సతిపతులుస్వీకరించిరి
సతినికౌగిటజేర్చుకొని సంతోషమునబలికెను ।
సుతవేళభోగములు వేడుకలుదప్పవలెను ।

బహుకాలతపసిద్ధోగములవించుచుండెను ।
మహాఋషిమత్కృపలు మగువచెల్లించెకేడ ।
రాత్రింగల ఋషిని తనకమేఘంబనంచుకౌను ।
తనువేడుఋషిని నిలిపెటమాత్రముసీవంతెగదు ।
మాత్రిధారపల్లగడి మాతిర్మించుచుండె ।
కాంతకళ్యాణము జగతిపై మోగ్రియుచుండె
ఇదియెవరు వ్రాసినా చదివినా యెప్పుడు కల్యాణముగను ॥

16 కామేశ్వరిపాట.

"మనవాడు పాలకొలను"

శివశివాదేవర శివనందికెక్కి । కదలెకైలాసగిరిపర్వతమునను
పుణ్యతీర్థములాని పొలబొందగాను । పుణ్యములుకనెను పొందగాక్రొక్కి
పురుషోత్తమునియందు బుద్ధికేనుంచి । పుణ్యమై యుండు పుడమిలోపలను
కామేశ్వరికల్పమ్మ ఘనముగాకెప్పుడ । మనవాడ పాలకొలను
శుకపికశారికా బకపంక్తితోను । సరసిరమైనట్టి సుందరులతోను
ఫలపుష్పములనొప్పు పాదములతోను । చిగురుటాకులు తేజము శోభ్యగమితోను
మల్లెచేమంతులు మొల్లలతోను । వెల్లివిరిసియున్న కిరజాజులతోను
నల్లకల్లిగనున్న ద్రాక్షలతోను । యుల్లసమైనట్టి యుయ్యాలలతోను
అరటితోటలతోను పెనచకనున్నట్టి । గంధపుతీవెల పొదగిళ్ళతోను
కలహంసలున్నట్టి కొలనులతోను । పాలుపొందు పక్షులపంక్తితోను
వలనొప్పుకపాయవస్త్రములతోను । చెలగుచుండెడికేద మంత్రములతోను
నీలకృష్ణాంజననిచయములతోను । ఆజ్యధారలుగల్గు యజ్ఞాలతోను
పూర్ణమై పెంపొందుపురుషలతోను । తెలగుచుండెడి నైమికారణ్యమందు
ఈశకన్నిదగునైమికారణ్యమందు । కపిలభార్గవశాత్యాకాత్యాల
కాణాదివాల్మీకి వసిష్ఠమైత్రేయ । పరశర్యభాగవభద్రకర్ణాట
బాహుళ్యబాహ్లికాబాదరాట । శాండిల్యభృగుగాత్రి మాండవ్యమందా
కౌండిన్యకాపాలకా గాణాపత్య । మనవాడ పాలకొలను
అతికారులము సహితమైరైన । మాతనిలాకాదిఖ్యాతునిగాంచి
అడిగిరిమునులెల్ల ఆనందముగను । ప్రీతములోను మాప్రీతిమాగుచుబాల
ధనకనకవస్తువాహన శుభములను । ధాన్యాదివాసు సంతానములను
కలుగజేసేశ్వర్య కదయొద్దయనిన । కష్టమంతెల్ల గలిగిపోవగను

చెప్పుమన్ననుసూతుడపుడుపలికె । మనవాడుపాలకొలను॥
వినుడిఓమునులార వీనులలరగను । వినుతికెక్కినట్టు విస్తారముగను
సర్వజనులకునెల్ల సౌఖ్యంబుగాను । బూర్వయుగంబందు పూజితమైన
పార్వతీకధలెల్ల బ్రణుతికెక్కగను । బ్రహ్మనారదుల సంవాదమేగల్గు
బ్రాహ్మణులకు హితవైన నాఖ్యానమొకటి । మనవాడుపాలకొలను
నిత్యమైవెలుగొందు సత్యలోకమున । ముత్యాలగద్దియను ముదముతోనుండి
వానితోపలుమారు వ్రాక్కుచ్చుచుండి । మునుదనమిగులవినయమునబొగడ
సనకాదులెల్లను సన్నుతింపగను । వారికధానాకు మరివర్ణింపుమనిన మన॥
నారదువిద్యావిశారదుగాంచి । పరమరహస్యమై బరగునీకధయు
విరివిగచెప్పెద వినుమనిపలికె । మనవాడుపాలకొలను॥
దెలియుడీదేవాశివనందినెక్కి । దేవమార్గముబట్టిదివ్యమైనట్టి
దివ్యమైవెంపొందు రత్నములతోను । దివ్యమైనక్రీడాభవనములతోను
యక్షకిన్నరుల విమానములతోను । నక్షత్రపర్యంత శిఖరములతోను
పక్షులరొదగల్గు వృక్షములతోను । నాగకన్యలయొక్క నాట్యములతోను
బాగయినసురపొన్న పంక్తులతోను । బెదరిబాగుకేళ్కకదుపులతోను
సుదతులశోభనగణములతోను । మలయుచుదిరుగు దివ్యమునులతోను
నెమిళ్లతోగూడు మామిళ్లతోను । రానానామములబల్కు రాచిల్కతోను
చంపకాశోకపున్నాగములతోను । సుందునవరత్న రాసులతోను
విలసిల్లు విరజాజి మొగ్గలతోను । లలిమీరు తామరకొలనులతోను
నిర్మలిన్యమంగానట్టిహర్మ్యములతోను । ధర్మనిర్మితమయినబాణములతోను
వేదాంతములుబల్కువిద్వాంసులతోను । వాదులాడెడిసూరివర్గములతోను
కూడియున్నకులాచములకుసాగ । కదలిరికైలాస పర్వతమ్ములకును॥
ఇహామందుపోయిపోయియికపోయిపోయి।భోగవతికన్నెలాపాగడగంటిదేవ
మాంశాలియొక్కరైమాధవియొక్కరై । అపసరమోహామునయెదురున్నవారు
దివ్యరేహన్నలా దివ్యకన్యకలు । బరచిచెప్పకరార విశ్వేశమారు॥ మ॥
అంతటాకైలాసగిరిపైకినేగి । హర్మ్యమధ్యమునందు హానవొప్పగాను
తామరలవాసనలతోడనుగూడి । ప్రేంకదప్పెడియునటి పాదలతోగూడి
వాకుప్పుక్కలహంసవితతితోగూడి । వీకరత్నాలతో విలసిల్లుచున్న
రాకేందుముఖులతో రంజిల్లుచుండ । మల్లెలతోగూడుమంటపమ్ములకు
మహాదేవిశివునితో మరివేగవచ్చి । ప్రమదులనుముట్టితాప్రార్థింపుచుండ
కనకనిత్యమైనట్టి గద్దియపైని । సురలుపూలవానలుగురియుచుండ
వందుందుభులువు వాయింపుచునుండ । రంభపూర్వనినాట్యమాడుచునుండ

జంభారిస్తోత్రములు సలుపుచునుండ । జయజయధ్వనులతో జలగుచునుండ
రయమున వింజామరలు వీచుచునుండ॥ మ॥
అంతటదేవికి దాహంబాయెను । జన చేతకొలాన తవ్విరి చెకొలను మ॥
ముత్యంపుకొలనాయె శ్రీపర్వతాన । వజ్రంపుచాయలదెకొలనుకుదకమ్ము
వజ్రంపుకొలనాయె శ్రీపర్వతాన । కస్తూరిచాయలదె కొలనికుదకమ్ము
నీలంపుకొలనాయె శ్రీపర్వతాన । నీలంపుచాయలదె కొలనికుదకమ్ము
పగడంపుకొలనాయె శ్రీపర్వతాన । పగడంపుచాయలదె కొలనికుదకమ్ము
రత్నాలకొలనాయె శ్రీపర్వతాన । రత్నంపుచాయలదె కొలనికుదకమ్ము
గంధంపుకొలనాయె శ్రీపర్వతాన । గంధంపుచాయలదెకొలనికుదకమ్ము॥మ॥
ముంచిఆరగించె మూడుదోసిళ్లు । ముంచ కారగించె మూడుదోసిళ్లు
ముంచిఆరగించె యేడుదోసిళ్ళు । ముంచ నారగించె యేడుదోసిళ్ళు
ఏడుదోసిళ్ళకు ఏకగర్భమ్ము । యొకొక్కగర్భము తొమ్మిదిగుసియులు॥గా॥
చిరితొడలబుట్టింది చిరివేణితాను । చిరివేణితాగోరె చిక్కుపుట్టమ్ము
పెందొడనుబుట్టింది పేర్వేణితాను । పేర్వేణితాగోరె పెద్దరంగమ్ము
వీపునబుట్టెను వీరభద్రుండు । వీరభద్రుడుతాగోరె వింజామరములు । మ॥
అరికాళ్ళుబుట్టింది అసకమ్మతాను । అసకమ్మతాగోరె యిసకల్లుపుట్ట
మడమలపుట్టింది మాంకాళితాను । మాంకాళితాగోరె మంచివల్లెల్లు
ముణుకున్నబుట్టింది ముద్దరాలుతాను । ముద్దరాలుతాగోరె ముత్యాలపేరు
కటియందబుట్టింది కనకమ్మతాను । కనకమ్మతాగోరె కమలపత్రములు
బొడ్డునబుట్టింది పోతన్నతాను । పోతన్నతాగోరె బొండుమల్లెల్లు
పేరురమునబుట్టింది పేరిందేవితాను । పేరిందేవితాగోరె పెక్కుజననమ్ము
జంఘానబుట్టింది జక్కులమ్మతాను । జక్కులమ్మతాగోరె సన్నవలిపెమ్ము
కొనలందుబుట్టింది కొండవేణితాను । కొండవేణియాగోరెకొలకుల్లపట్టు
వెన్నునబుట్టింది యెన్నమ్మతాను । యెన్నమ్మతాగోరె యెఱ్ఱబాణమ్ము
రొమ్మునబుట్టింది రత్నమ్మతాను । రత్నమ్మత గోరె రమ్యంపుపట్టు
చెక్కులబుట్టింది చేమంతితాను । చేమంతితాగోరె చిత్రంపురవిక
కన్నులబుట్టిందెకలికిరామన్న । కామన్నతాగోరె కనకాంబరాలు మన॥
ఏడుగురుఅక్కలుఆరుగురుచెలులు । యెంతో మోహముతోనుతమ్ములిద్దరును
ప్రేమతో నానాటపెరుగుచునుండ । కామన్నఅందరిలోకలికితా మురసి
పెరుగుచుకామన్న పువుపాదలనెక్కె । పాదలనుపువ్వులావడినిండగోసె
యాపువ్వులు ఈశ్వరుని నేత్రములజల్లె॥ మ॥
కనుదృష్టిమధ్యమూయెకానరాదాయె । కానగా కాశివుడు కాపాడుచుండె

దోసెడురత్నాలు తాదోసితెచ్చి । మొగునడిగితె కాదన్న తాను
సుతులనుఅడిగితెసుదతి కాదన్న । సుతులనుగృహమున పెంపొందుచుండ్రు
వారంతమనసులో యేమికావీరు । పప్పుపంచదారలెల్ల కోరేరు
ఒప్పుగానడపప్పు పళ్ళుకోరేరు॥ మ॥
వనముకో వెలగూసె వాసంతమొకవె । వలరాచ అక్కలు రంగమ్మపాసగె
మునుగుచుతొలిఆటిమునుమాపుపొద్దు । శ్రీలక్ష్మిఅక్కలు శృంగారవతులు
శ్రీలక్ష్మిబాలలు శివునిపంపునను । శ్రీపురపట్నానికి వచ్చిరందరును
కొలపవలెకా మేళ్వరినిజాలసేర్పరించి । పెట్టవలెచిత్రింపుసిరిపట్టుచీర
మనముగొల్చురామునుహీనివెలయంగను। ముందుగొలుచుదామమున మొప్పగాను
అనిపలుక-సఖులతో కైలాసనగరికి । మునుతూర్పుభాగమునవనిర్మించెబ్రహ్మ
అరుదయినవారికిఅమృతంపుకోలను । ఆకోణమునుప్యమున అపురి నాకోలను
వెండివుయ్యాలలతో వెలసినాకోలను । భమిడివుయ్యాలలతో బ్రబలినకోలను
రత్నాలయుయ్యాలతో రంజిల్లుకోలన । పచ్చలుయ్యాలలతో బ్రబలున్నకోలను
వజ్రాలయుయ్యాలతో వనగైనకోలను॥ మనవాడు సాలకోలను॥
అంటినీడలదాక అమిరించెకోలను । దబ్బనీడలదాక దాపించెకోలను
యిప్పనీడలదాక యిమిడించెకోలను । వటంతిప్పులదాక వచ్చిందెకోలను ॥
చిలుకలుచెలరేగిఆడేటికోలను । హంసప్రతినశకలునడిపించెకోలను
తుమ్మెదఝుంకారాలు సూపినకోలను । రత్నాలతాగేస్పురాజిల్లుకోలను
మంచిముత్యము తో మహిమాన్వకోలను। చక్రవాకములతో చెన్నొందుకోలను
నామకుల్లలతో నాడెమయినకోలను । నీటివాసనములునిండున్నకోలను
తామరపువ్వులతో తనుచైవకోలను॥ మనవాడు సాలకోలను॥
చిటిచిట్టిముత్యాలకుంచ చేబట్టి । చీరవేశికోలనాడవేంచేయురమ్మ
పెదపెద్దముత్యాల కుంచ చేబట్టి । చీరవేణికోలనాడ వేంచేయురమ్మ
అనేకముత్యాల కుంచ చేబట్టి । అపర్ణమ్మకోలనాడవేంచేయురమ్మ
మరకతముత్యాలకుంచ చేబట్టి । మూంకాళికోలనాడవేంచేయురమ్మ
ముదమొప్పరత్నాలకుంచ చేబట్టి । ముదురాలుకోలనాడవేంచేయురమ్మ
కనకంపుకుంచ రాయకమందుబట్టి । కనకంపుకోలనాడవేంచేయురమ్మ
జాజిమొగ్గలకుంచ చేత నేబట్టి । కందువేణికోలనాడవే చేయురమ్మ మన॥
కోరిపగడపుకుంచ చేత నేబట్టి । కందువేణికోలనాడవేంచేయురమ్మ॥
యొరుపుధాతుకుంచ చేత నేబట్టి । జాన్నెమ్మకోలనాడవేంచేయురమ్మ
రత్నాలదాపినకుండ చేబట్టి । రత్నంపుకోలనాడవేంచేయురమ్మ
చారడుముత్యాలకుంచ చేబట్టి । చామంతికోలనాడ వేంచేయురమ్మ

ముద్దపసుపులోప్పచేతనేబట్టి । ముత్తయిదులకొలనాడవేంచేయరమ్మ
కొట్టుపసుపులొప్పచేతనేబట్టి । గొంతులుకొలనాడవేంచేయరమ్మ
అనుపుపసులొప్పచేతనేబట్టి । అక్కలూకొలనాడవేంచేయరమ్మ
చాకలిమడతలుచంకబెట్టుకొని । చాకలియిసకమ్మకొలనాడరమ్మ
మూకోటిదేవతలుకొలనాడారమ్మి । మునిరాగులందరుకొలనాడరండి
సంరెన్నవారందరకొలనాడరండి । నాతులందరుగూడికొలనాడరండి
వీరింటపేరంటాల్లుకొలనాడరండి । వీరింటకామన్నకొలనాడిరమ్మ మన॥
కొట్టుపసుపాకచేతకుంకుమొకచేత । వెళ్ళిరేఅక్కల్లుకొలనువిడనాడి
కట్టుకొన్నచీరెల్లుగట్టుకొన్నబెట్టె । వొకవంకకన్నెల్లువాలలాడేరు మ॥
అందరుఅక్కల్లలొమెలికేటితమ్ముడు । పోతన్నతావచ్చిఘడియలువేసె
ఘంటలఅఘడియఘల్లునావేసె । కెంపులఅఘడియకుదురుగావేసె
పచ్చలఅఘడియపరుగునావేసె॥ మనవాడుపాలకొలను॥
తూరుపు మాదికా కలితుమ్మిపువ్వల్లా । మాచేతపువ్వల్లమీరుగొల్తురయ్యా
గిలిగిలిముత్యాలకొండకాచాలా । ఈరాత్రివాకిళ్ళవుంచరఘడియా
దక్షిణామాదివాకిలితామరపువ్వల్లూ । మాచేతిపువ్వలూగొల్చురయ్యా
గిలిగిముత్యాలుకొండకాచాలా । యీరాత్రివాకిళ్ళవుంచారేఘడియా ॥మన॥
చాకలిమడతలుచక్కగాపరచి । ఏడుగురుఅక్కలకొనాడబెట్టె
పాదాలచక్కగాపసుపురాసి । వరిపెళకుంకమ్ముపారాణిబెట్టె మ॥
వారింటఅక్కల్లయేమికోరేరు । చలిమిడిపడపప్పుచాలకోరేరు
బంగారుకలశకుపరిమెళమద్ది । బంగారుకలశకుముత్యాలుఅద్ది
బంగారుకలశలొపానకంబోసి । పట్టుచీరదెచ్చిపైనొప్పగప్పి
తమలపాకలమీదకామన్ననుంచి । మల్లెపువ్వులునుతెల్లపువ్వలును
తంగేడిపువ్వల్లతోనుయీకామునిపూజింత్రు।మహిసాక్షిగుగ్గిలధూపమ్మువేసి
బంగారుపళ్ళెములొపాలునెయిబోసి । బంగారుకడియముపాలలోవేసి
వారింటఅక్కలుకొలనాడరండి । వారింటపేరంటాండ్ల్రుకొలనాడరండి
వారింటదేవతలుకొలనాడరండి । వారింటకామన్నకొలనాడరమ్మ॥ మన॥

స్నానకాలు,

గంగస్నానానవెలకొన్నయట్టి । సాగరసంగంపుకాముకొలనాడామ్మి
కూర్మపుసానవానెలకొన్నయట్టి । కూర్మగుండికకామూకొలనాడరమ్మి
అరసావెల్లిస్నానానావెలకొన్నయట్టి । అంచగొరుకాముకొలనాడరమ్మిమ॥
ముఖలింగస్నానానావెలకొన్నయట్టి । జక్కులకామునీవుకొలనాడరమ్మి

జగన్నాథస్థానాన నెలకొన్నయట్టి । వేసాగుండిగలకాముకొలనాడరమ్మా
గయాక్షేత్రపుస్థానాన నెలకొన్నయట్టి । గరుడవాహనకాముకొలనాడరమ్మా
కాశీపురస్థానకాన నెలకొన్నయట్టిగంగాభాగీరధికాముకొలనాడరమ్మా
ప్రియాగస్థానన నెలకొన్నయట్టి । పుణ్యతీర్థపుకాముకొలనాడరమ్మ
చిత్రకూటపుస్థానాన నెలకొన్నయట్టి । చిత్రింపుకామేశ్వరికొలనాడరమ్మ
ద్వారకాస్థానాన నెలకొన్నయట్టి । దూర్వగాకామేశ్వరికొలనాడరమ్మ
మధురాపుర స్థానాన నెలకొన్నయట్టి । మహాలక్ష్మికాముకొలనాడరమ్మ
హరిద్వారపుస్థానకాన నెలకొన్నయట్టి । అందలకామేశ్వరికొలనాడరమ్మ
ఉజ్జయినిస్థానన నెలకొనినయట్టి । పుత్రికామేశ్వరికొలనాడరమ్మ
గంగోత్రిస్థానన నెలకొననయట్టిగంగయమున । కొలనాడరమ్మ
కేదారిస్థానాన నెలకొనినయట్టి । కనకఘంటలకాముకొలనాడరమ్మ।
గౌరిమాయూరపుస్థానాన నెకొలనియట్టి।గురుతయినకామేశ్వరికొలనాడ
బదరినారాయణస్థానాన నెలకొనినయట్టి।బంగారపుకామేశ్వరికొల
నాడరమ్మా
కుండలేశ్వరపుస్థానాన నెలకొనినయట్టి । కనకహారపుకాముకొలనాడరమ్మ
సోమనాధపుస్థానాన నెలకొనినయట్టి। సౌభాగ్యపుకామేశ్వరికొలనాడరమ్మ
నీలకంఠపుస్థానాన నెలకొనినయట్టి । నవరత్నాలకాముకొలనాడరమ్మ
భరద్వాజపుస్థానాన నెలకొనినయట్టి । భోగవతికాముకొలనాడరమ్మ
కురుక్షేత్రపుస్థానాన నెలకొనినయట్టి । కోమలికామేశ్వరికొలనాడరమ్మ
నర్మదాస్థానాన నెలకొనినయట్టి । నిర్మలకామేశ్వరికొలనాడరమ్మ
మహేశ్వరస్థానాన నెలకొనినయట్టి । మంగళకామేశ్వరికొలనాడరమ్మ
కైలాసస్థానాన నెలకొనినయట్టి । కమలాంగజకాముకొలనాడరమ్మ॥మ॥
సింహాచలస్థానాన నెలకొనినయట్టి సంకాకొప్పులకామికొలనాడరమ్మ
పిఠాపురపుస్థానాన నెలకొనినయట్టి । పరమాహ్లాదపుకామకొలనాడరమ్మ
కోటిపల్లిస్థానాన నెలకొనినయట్టి । సప్తగోదావరి కామకొలనాడరమ్మ
రాజమహేంద్రపుస్థానాన నెలకొనినయట్టి। అఖండగోదావరికామకొలనాడ
చెల్లూరిస్థానాన నెలకొనినయట్టి । ముత్యాలకామేశ్వరి కొలనాడరమ్మ
పేరూరుస్థానాన నెలకొనినయట్ట । పెంపొందుచున్న కామకొలనాడరమ్మ
బెజవాడస్థానాన నెలకొనినయట్టి । భీమాకామేశ్వరికొలనాడరమ్మ॥మన॥
కంచెల్లిస్థానాన నెలకొనినయట్టి । కంచుమేడలకామ కొలనాడరమ్మ
కాళహస్తిస్థానాన నెలకొన్నయట్టి। కంచుఘంటలకాముకొలనాడరమ్మ
కాంచీపురస్థానాన నెలకొన్నయట్టి । తిమలపాకులకామ కొలనాడరమ్మ

శ్రీరంగస్థానాన నెలకొన్నయట్టి । దివ్యకామేశ్వరి కొలువాదరమ్మి
కావేరిస్థానాన నెలకొన్నయట్టి । కళ్యాణకామేశ్వరి కొలువాదరమ్మి
కుంభకోణస్థానాన నెలకొన్నయట్టి । కనకాఘంటకామ కొలువాదరమ్మి
చంద్రపుష్కరణిస్థానాన నెలకొన్నయట్టి । రామాగళ్లికామకొలువాదరమ్మి
సుబ్రహ్మణ్యస్థానాన నెలకొన్నయట్టి । సౌభాగ్యపుకామేశ్వరికొలువాదరమ్మి
అనంతశయనస్థానాన నెలకొన్నయట్టి । ఆరామములకామ కొలువాదరమ్మి
దర్భశయనస్థానాన నెలకొన్నయట్టి । ధమ్మిళ్ళకామేశ్వరి కొలువాదరమ్మి
మనవాసాలశాంతీశ్వరస్థానాన నెలకొన్నయట్టి । శృంగారపుకామేశ్వరి
శ్రీశైలస్థానాన నెలకొన్నయట్టి । చిత్రినూకామేశ్వరి కొలువాదరమ్మి
భద్రాద్రిచలస్థానాన నెలకొన్నయట్టి । భద్రంపుకామేశ్వరి కొలువాదరమ్మి
ఈపురస్థానాన నెలకొన్నయట్టి । వాడైనకామేశ్వరి కొలువాదరమ్మి॥మ॥
ముట్టరమ్మ యీకొలను మూడువేలు । చేసుకట్టరమ్మ యీకొలనుబదివేలు
రెయుత్తరమ్మ ఈకొలనూరేడువేలౌను । దిగించరమ్మ ఈకొలనుదీర్ఘాయువౌను
ఈశరణీ జేసిరి కామేశ్వరిపూజ నాగమ్మదేవతలు లేకమైదనరా
చేసినపూజలు శృంగారమొప్ప । పూచినకల్పకముపొలుపుగన గారగను
లోకములోజనులకు ప్రాకటంబుగను । లోకములోవిలసిల్లురూఢికెక్కినన
ఆయురారోగ్యములధనధాన్యములును । ఆచంద్రతారకమందుసంతానములను
యిచ్చునమ్మనుచునుచెప్పె బ్రహ్మనారదుతో । మనవాడుపాలకొలను॥
ఈకొలనుకొలిచినవారి పేరేమి । కామన్నకల్పవృక్షమ్మ
ఈకొలనుగొలిచిన అతివపేరేమి । అతివపేరుశీతమ్మ అడానేర్చుదువా॥మ॥

17 సత్యభామసరసము.

వసుదేవదేవకీ వరపుత్రుడనగ । వర్ధిలించుగోపికా వల్లభుచరిత్రి
అరవిందనాభుడికి అర్ధాంగిలక్ష్మి । సత్యభామాదేవి సరసముగనాడె
పిలిపించిచిరినవ్వు తిలుకుమొగమునకు । పనులాపతిచ్చెనేపరమాత్మదేవి
అలకలేపుయ్యారె అరుగులమీద । కులకలేకస్తూరి శ్రీఘంబుగాను
మన్నగాపసుపూడ్చి పన్నీరుచల్లి । కనకంపుగడపలా కస్తూరిజల్లి
ముత్యాలముగ్గులు పెట్టేటివారు । రత్నానరంగవల్లి రాసేటివారు
మాణిక్యము దివ్య పెట్టేటివారు । మకరతోరణాలు కట్టేటివారు
మూత్రాన్నసున్నంబు ధవళించువారు । పచ్చాకుతుండిళ్ళు వేసేటివారు

పసుపుటాకులుదళ్ళు కట్టేటివారు । కట్టాణిపాచేరులు కట్టేటివారు
పాలుపైనపూతలూ పూసేటివారు । యెన్నికతెలనాకులిచ్చేటివారు
పచ్చనిపాదాలు వొత్తేటివారు । రత్నాల స్తంభాలుయొత్తేటివారు
కస్తూరివాసనలు కలిపేటివారు । చిప్పల్ల శ్రీగంధంతీసేటివారు
వారిజలోచనుడు వారిళ్ళకడకు । వలసగినములవారు వచ్చుటయుతెరిగి
పచ్చంగవేసినా పందిళ్ళుమెరయ । నిలువుటద్దముదెచ్చి మెరుగుతుడిపించి
మేలయినకస్తూరి మెదిపేటివారు । యేడునిలువులభమిడి మేడలోపలను
భమిడితానిళోళ్ళదేపట్టెమంచమ్ము । హంసతూలికాపాన్పుపట్టుజాలరులు
అచ్చుతులుగూర్చుండ నమరినపాన్పు । శృంగారరాయుడీచంగల్వపాన్పు
బంగారుజనపోత పాన్పునపరచి పొన్నలుబొగడులు బొండుమల్లెలను
అమంచిపాన్పున అవిచాలపరచె పొద్దున్నపూచినాపొన్నపువ్వులను
అమంచిపాన్పున అవిచాలపరచి ఝామాయపూసినా జాజిపువ్వులను
అమంచిపాన్పున అవిచాలపరచి అప్పుడేపూసేయిఅచ్చమల్లెలను
అమంచిపాన్పున అవిచాలబరచె ఘడియలోపూసినవి కనకాంబరాలు
అమంచిపాన్పునంఅవిచాలబరచి నీళ్ళోయిపూశాయినీలాంబరాలు
అమంచిపాన్పునఅవిచాలబరచె । నాగలోకాననున్నసల్లకలువలును
అమంచిపానుపునయవిచాలబరచి । పొద్దోయిపూసేవిబొండుమల్లెల్లు
అమంచిపాన్పునయవిచాలబరచి । మధ్యాన్నయిపూసేది మంకెనపువులు
అమంచిపాన్పునఅవిచాలబరచి । ఝామాయెపూసేవిసన్నజాజాలును
అమంచిపాన్పునఅవిచాలబరచి । తొడిమెలపూసినవి కేతకీపువ్వులు
అమంచిపాన్పునఅవిచాలబరచి । పందిళ్ళపూసేవి బంతిపువ్వులును
అమంచిపాన్పున అవిచాలబరచి । నిత్యయూపూసేవినిత్యమల్లెలు
అమంచిపాన్పునఅవిచాలబరచి । జాజివిరజాజిసంహాస్రిమల్లెలను
పారిజాతమ్ములుబాగుగాపూచె । ఘనముగా పూచినవిగన్నేరుపువులు
అమంచిపానుపున యవిచాలబరచి । బాగుగాపూసినవిచేమబంతిపువులు
అమంచిపాన్పునయవిచాలబరచి । పండిటపూసినవిసీతపురజాతములు
అమంచిపాన్పునయవిచాలబరచి । వాసనగలమంచిఅపువులు
అమంచిపాన్పునయవిచాలబరచి । ఘుమ్ముఘుమ్మనియేటిగులాబిపువులు
అమంచిపానుపునయవిచాలబరచి । పరిమళముగలమంచిపచ్చచామంతి
అమంచిపాన్పునను అవిచాలబరచి । యెన్నికయైనట్టియెర్రచామంతి
అమంచిపాన్పున యవిచాలబరచి । తేటైనరేకులతెల్లచామంతి
అమంచిపాన్పునయవిచాలబరచి । వరుసతో పూసినవివకుళపుష్పములు

యీమంచిపాన్పున యవిచాలబరచి । వట్టివేళ్ళాసురటి ముత్యాలసురటి
యీమంచిపాన్పున యవిచాలబరచి । పన్నుగులయట్టి భమిడికప్పెలను
యీమంచిపాన్పున యవిచాలబరచి । పచ్చిపోకలుమంచిపండుటాకులను
యీమంచిపాన్పున యవిచాలబరచి । అత్తరువ్వపన్నీరుఅనురంగపరచి
చేడులకెల్లా పనులు చెప్పిచేయించి । చీరశృంగారంబు చేయంగదలచి
సంపెంగనూనెతో శిరసాప్పనంటె । జవ్వాజికస్తూరినలుగొప్పపెట్టి
గంధమాటకాలులిడెకమలాక్షికపుడు । వెండిగాబులతోటివేణ్ణీళ్ళతోడి
భమిడిగాబులతోటిచలినీళ్లతోడి । చలినీళ్లువేణ్ణీళ్ళుసమముగాతోడి
ముత్యాలచెంబులతో ముదితలందియ్య । జలకంబులాడెనే సర్వేశ్వరీదేవి
పట్టువస్త్రముచేత దేవితలయొత్తె । హంసదూదిపాన్పున అవిశలగడాలు
అచ్యుతులుకూర్చొనుటకమనపాన్పు । శృంగారరాయలకుచంగల్వపాన్పు
కడువేగవేయించి యలరాచదేవి । గంధకస్తూరికర్పూరజవ్వాది
పన్నీరుచందనం బాగుగాజేసి । చేడియకుయీపనులు చెప్పిచేయించి
పచ్చిపసుపుపన్నీరు జలకంబులాడి । పచ్చపట్టుచీరబాగుగాకట్టి
నల్లపట్టురవికె నాతితాతొడిగి । అన్నిఅలంకారాలు అతివకుబెట్టి
గజదంతచిక్కట్ల తిలచిక్కుదీసి । మూశ్యపుకురులెల్ల ముడివిగదువ్వి
పొగడంపుకురులన్ని బాగుగాదువ్వి । నీలంపుకురులన్ని పాపిటలుతీసి
చెంపకొప్పునదుర్మిమైచామంతిపువులు । ముగదపాపిటనడుమముత్యాలుకూర్చి
వెంగలిరేకులుదుర్మిమల్లెలనుదుర్మె । చుక్కబొట్టునునుమటకక్కంగదీర్చి
చిటికనబొట్టును చెలియతాబెట్టె । బొబ్బరికాయలుపొందుతో బెట్టె
మూడువేలు విలగలముక్కర యిబెట్టె । ముదితముత్యాలనత్తునరబెట్టె
వాల్గువేల్వాలు వగలునానుమెడవేసె । పదివేలచేయునస్నస్వరములువేసె
పణతితనపద్మాల భమిరెపెట్టింది । వెయివేలువిలువగలఆహారంబు
కోటివెల్వాలువగల గొలుసుమెడవేసె । కొక్కంపుతారమ్మ కొప్పుపవరమ్మ
నానుసలిపదుగుపెట్టె కనుగామకాక్షి । తనకమ్మలనుపెట్టెనపూగోశకప్రము
విడిముత్యాలు విడనేవలాలు । పుత్తండాలపేరె వొప్పుతో బెట్టె
పడివేలుచేవేటిపాంజేబులుపెట్టె । పణతితనపద్మాలపట్టెడెట్టింది
నీలాలుస్థాపించు కీలుకడియములు । నవిరుక్మిణీదేవి కంకంబుపెట్టె
అరగించివెళ్ళ అచ్యుతుడుదేవి । పచ్చన్నబాగాలు పుక్కిటనుబోసి
పండుతెల్లనిఆకులు పిడికిటనుట్టి । పొద్దుపోయెనుయేమిపాండువోవాదినా
ఝూముపోయెను రెండుజాములయిపోయె । వేళదురాడాయెనీలవర్ణుడు
గోపస్త్రీలలతోటి కూడినవ్వాడును । మరచెనేనామీద మక్కువలుఅన్ని

రాజీవలోచనుడు రాకతో జూచి । గడియగ్రిక్కున బెట్టి కంకణాలుకదల
అంతలో వచ్చెను శ్రీకృష్ణుండు । గరుడవాహనమయిన గరుడాద్రి నెక్కి
కోమరయిన ముత్యాల గొడుగులు బట్టి। బడిచెంబు దళముల పాదములు గడిగి
పనిచేయ వచ్చిన పరిచారకులకు । బాగాలు ఇప్పించి పంపి నారాత్రి
చామరలు విసరేటి సఖియ లిద్దరకు । తాంబూలమిచ్చి తా తా వేసుకొనెను
తలుపు మేడల మీదయెవ్వరో గాని । పేరు చెప్పక మీరు రారాదయ్య నేను
పేరుల మీద నీకు ప్రేమాయె నేమో వనితరో గోపికా వల్లభుడ నేను
గోపికుడవైతేను గొల్లపల్లెనుండు । ముద్దురాళ్ళకడ ప్రొద్దున్న పొమ్మి
జలధరుడందురే చెలియ నా పేరు । జలధరుడు అయితేను జలములనిగేవా
నరహరియైనట్టి నరసింహుడందురు । నాతనికేమిగావలె నయముతో చెప్పు
నరసింహమైతే మామానగరికేశుండు । వెంకటేశ్వర్లందురే వెలదినా పేరు
వెంకటేశ్వర్లైతేను తిరుపతియుండు గోవిందుడందురే గోపినా పేరు
గొండవో గొందివో నిన్ను నే నెరుగ । అచ్యుతుడందురే అతివనా పేరు
అచ్యుతుడవో మచ్చువో నిన్ను నే నెరుగ । బలభద్రుడందురే పణతినా పేరు
భావవో మరిదివో నిన్ను నే నెరుగ । శ్రీకృష్ణుడందురే చెలియనా పేరు
చీరవో రవికవో నిన్ను నే నెరుగ । చేదసములు పలుకచేతగాదేమొ
పద్మాక్షినీకాళ్లు పట్టేదాననేను । ఆమాట విని సత్యభామ తా వేగ
పాన్పు నదిగ్గున దిగి తీసెనా ఘడియ । శయ్యపైకూర్చుండె శ్రీకృష్ణుడపుడు
ముత్యాల చెంగుతో ముసుకు తెదీసి । అలుకలేటికి నీకు అంభోజగంధి
కోపమేటికి నీకు కుసుమసుందరి । నామీద కోపమా నలినాక్షి నీకు
కొంగుమెత్తి చూడవే శుకవాణి నన్ను । కట్టుకుపోయిరాకగ తడవుంటి గాని
కాంత నిన్ను విడిచి ఘడియ యుండగలనా। నామనసు యెరుగవా నలినాయతాక్షి
నీమనసు బ్రహ్మరుద్రాదులెరుగుదురు । మనసులోపలకల్ల మనసులేనాక్షి
మాయదారి వియ్యాకొట్టరెరుగుదు మేము । నిన్ను కమలాక్షి మావల్ల తప్పుకలదింకా
తప్పులన్నిటికిని దయయుదయ చూడవలెను । తప్పులన్నియు మాకవొప్పులే కావా
కమలాక్షి తనవిభుని తలయెత్తి చూచె । చెక్కిళ్ళకాటుకలు చక్రధరుననుచు
కస్తూరినలుపులే కమలాయతాక్షి । మెడలు పరిమళమేమి వో కృష్ణ చెప్పుమా
వలపనూపు పరిమళము వో నీరజాక్షి । చీనిచీనాంబ్రాలు బరిపసుపులాయె
శ్రీకృష్ణ నీవున్న చెలువేమి చెప్పుమా । వలతోటి పసుపులో వాలాడగాను
వొళ్ళంత పసుపాయె వో సత్యభామ । మాటమాటకు బొంకు లాడక నీవు
నూరుమాటలకెల్ల వొకమాట బొంకు నాడు జెప్పిన। మాటనేటి కాడితివి
పరమాత్మని పెదవి పగిలున్నదేమొ । దోరమామిడి తేనె లారగించగ నాపెదవి

పగిలించి పత్నులారగించేవిపతులారగింతురా। పరమాత్మనీవునిర్బట్టబయలాయె
చిటిచిట్టిగడ్డంబువాడినవి పరమాత్మ। మీహారపతకమ్ములేవీచూడగను
చేటకళ్ళిరాగ వినికిఅలసితిని। వొళ్ళుబంగారుటలయ్యె ఓ మోహనాంగి
చేబట్టికంఠమ్ము మకరకుండలములు। యేయింతిపెట్టెనే యెవ్వరికితెలుసు
అదియన్నియేయింతికి పెట్టించితివో। చిటికిన వ్రేలి జేథ మిడిముద్రి
ఆముద్రికలకు పేరయినము ద్రి। మార్గంబ్రికాకమై వెలిగేటిముద్రి
రుక్మిణివ్రేళ్ళసందనాముద్రి। రుక్మిణిసతినీకు పట్టంపుదేవి
యెంతబలగాయెనో నాతండ్రికిపుడు। చిన్నదాదేవిషముపానిడంపడాయె
అంతకన్నామాతపడకాస్యాడాయె। యింపగుసవతులమీదతన్ను వెదకితెచ్చిన
అలంపడిముద్రిలనడిగితివారి। యన్నియడిగినముద్రివివ్వరయితిరి
యీయింతియీ పూసుయేల చెప్పితివే। యీముద్రికీయింతిరోతగదు
మనసుమనస్సుకలిపినిచలువుడపుడు। తగువుగా పమ్మాటఆడితిరిగాని
యింతవలపత్నమాయిందేవరత్తి। వలపత్నములు మావద్దనేలేవు
పత్నవారితనంబు భాగ్యమేనెరుగ। మీయుద్దను రెండుకస్నులేనాకు
మీతండ్రివదనే మాణిక్యముండు। మణిక్యములపోగె మా మీదకొచ్చె
జాంబవంతుడుతోడ యుద్ధంబుచేసి। ...
అదియెరుసుగాయించు ఉన్నావోనేను। ఏవిధముననిన్ను తెమ్మంటే మీ
యంతచేసినమెచ్చి యింతిరోతన్న। యంతయింతలమాట నమ్మనేనీవు
దేవేంద్రుడాదియౌ దేవతలుగొట్ట। పారిజాతమ్ము తెచ్చినిపేరటికిస్త్రీ
పారిజాతమునాకు పంకివచ్చిందా। అయినపువ్వులు మీసతికడనువుంచి
వాదములన్ని మీవద్దనుండు। మాయవాదమునేమి లేవుమావద్ద
నాతల్లనైతేను లేదునేనమ్మ। చక్రిసిదానవని సఖియరో నీవు
వల్లనివాడవని కల్లనేనన్న। కమలా గుడయేల కరుకుమాటలును
అదియేమినామీద యింతిపక్షరము। మిగులవల్లనినారి కదిచక్రధనమా
యెంగదుచేపట్టిందిఆదిచక్రధనమే। మేమంనలపులయుక్మణింపగాను
కాలదిసినోటికి వరచిరిగాని। రుక్మిణిమాట నీకేటికిపుమా
చనకిచి అరిదిచన పుప్పుచ్చుకున్నట్టు। నీచమువుప్పుచ్చుకొని యవ్వనితిత్తు
వనజాక్షుడు నీపత్నమునన్న। పరమాత్మనీవద్ద దేవికి సివిగ
సవతులందరుగూడి ఎలట్టినన్న। పాణివల్లభకృష్ణ పాదారిరిగ
యికనైనయీ పట్ల యేలకోరాదా। జాంబవతినీపట్ల నేయింతిలేదు
యేలినాకచేత అరయెట్టబ్రితుకు। యేమియెరుగనివిభుని యేలనేర్పరమ్మ
అల్లరిచేయగా అదిమంచిదౌనా। తోడిగూడియుండగాచూడచాలరమ్మ

గొల్లవారితల గోలి వెలిగెరమ్మ । వారాడినపంతాలు ఈడేరెనమ్మా
నేడుమాదైవమ్ము వారికూడెనమ్మా । ఏమిచేయగవచ్చు యిపుడునాగతికి
మత్సరవాలుకెగుణం మానేనురమ్మ । అచ్చగామావేడుకలువచ్చుటయులేదు
రుక్మిణిపతియేమొ పోబోకుమనెను । తాలిమిసతియింట వుండకపోతె
యిచ్చోటకుమిమ్ము రావగరమ్మనిరి । పచ్చినుమింతవుడికించనేల
పద్మనాభునే పిలిపించవలెనా । నామీదభక్తికిచాలనమ్మితినినలినాక్షి
నామీదప్రేమ నీకింతనిలోచలేదు । నేనెగడలోకదొక్కినపాము
మిట్టిపడ్డట్టు అంతకోపముతోను । ఆయింతియూడేగ అరచురలేని
మాటమ్ములోపలను అరవపడితన్ను । నేటివున్నవిభుడితో నేడుమీబుద్ధంత
యేయింతియొరుగుఅనుచునుకనులనీళ్లు । వోనేడ్చుచునుండెనునాసత్యయపుడు
తలవంచిపట్టుకొని సఖియుతానుండె । చెడెరోనీవద్ద చెలికత్తెలెల్ల
సఖియరోనాతప్పు లడగవేవారిని । చెలియలునీవును యొక్కటేగాదా
చెలియనీవద్ద తింగురులంచమ్ము । ముగుదరోనిను చూడకుండెనునాకు
ఒక్కనిమిషము ఒక్క యేడయితోచు । కమలాక్షిఅరఘడియు కానరాకున్న
కాంతనాకన్నుల కట్టినట్టుండు । పువ్వులబోణిరో నీవుచెప్పినబుద్ధి
చిగురుబోణిరో నేనుయొవరికోసమ్మే । యింతపదార్థంబు చెప్పినీయింటపెడుదు
మునుపుమజ్జనభోజనంబులు నీయింట । యింకనిద్రలుకాసేవలంనీయింట
నీమాటముందరా నామాటవెనుకా । రుక్మిణిచెప్పినా నీవుచెప్పినను
వినుదునేరాధికా విననునేచెలియా । భామరోనీకునేపాలివాడానా
పద్మగంధిగొన్నన్న యేలుకొమ్మనెను । పళ్లెంబుచిన్నెలు యీపట్టుపగులు
వన్నెలుమాటలు యెన్నడాడితివో । ఒకనాడురాధికాగృహములోపలను
శీతజలమాలవాలలాడున్నవాడు । చెప్పిపంపించినపనులు చేయరయితిరి
ఆవేళభామనేను వచ్చిందియెరుగ । యొతిగితేమాతండ్రి వసుదేవుడాన
ఒట్టుమీకున్నదా పురుషోత్తముడా । సత్యంబుమీకున్న చామర్లగంధీ
అగ్నిసతిఅయితేను అంటనివ్వనుగా । మిత్రిసతిఅయితేను పొందనివ్వనుగా
తయణాలకనకడకు రాకుండచేసి । తనకైనకాపురంలేకుండచేసి
యికవెక్కుడిబ్రికుతుమన్నారుతనను । యెన్నడుయిరుగిళ్ళవెళ్ళనివాడవు
ఏపొద్దుయిరుగిళ్ళ ఏలెంచనేర్చితి । యెన్నడుకాపురం ఎరుగనాటింది
కాపురంకేనినాడుకాగలదేది । యీచీరెలీరవికలీసొమ్ములన్ని
మేడలుమదుగులు సాల్లెసాలల్లు । పట్టుమంచముపరుపులివెక్కడివె
బరిచారికలునెల్ల నెవరుతెచ్చిరు । యిన్నాళ్లుయెవరితో భోగించినావు
యిన్నాళ్ళుయెవరితో వరించినావె । యిన్నాళ్ళుయెవరితో కూడివున్నావె

వారిరూపు పేరు చెప్పవే నాతో । శ్రీకృష్ణు చెప్పేను లెస్సతో వినుము
మాయదారివాడు మరితంత్రిగొట్టు । మరితంత్రిగొట్టయి నటవటవాడు
అబద్ధాలకోరు అఁకటకోటుండు । అఁకటికియైన అటుమాటలవాడు
నల్లనివాడైన సుందరుఁడే వాడు । కళలుగలిగినవాఁడు కాంతిగలవాఁడు
భార్యలుగలవాఁడు పరమపావనుఁడు । ఉరువున శ్రీదేవి నుంచుకున్నాఁడు
తిలకమ్మునబోలు అతని పలువరస । అతని చెక్కులిమించుటద్దములుబోలు
మకరకుండలములు పెట్టినవాఁడు । పిల్లనగ్రోవి చేత బట్టుకున్నాఁడు
అతని పద్మంబులు శంఖచక్రములు । అతనితో పోరాడ ఓపదుగ మీఁకు
పంతపు గిపసరులు అవుట నేసె   ందుకొరకే నోరు మూసుకొని యుంటి
నాతినీకేమైన యెదురాడినానా । చెలులు తైతో చనువుచేసె కృష్ణుండు
అంతిలో చెలికతెలిట్లనిరప్పుడు । పోయి పాలకులవిభుని కొనితేరమ్మా
కొలువు తప్పిన మాట నేటికి ఁడితివి । ఇన్నాళ్ళు లాగున యవినీతులమ్మా
సవతులమీఁద బ్రతుకు సఖి యెరోతనిరి । నడివికని న్నవరు పిలిపించినారు
భూతాలవలె మీరు బుద్ధి చెప్పేరు । రాక్షసులవలె మీరు తగవు తీర్చేరు
మందలావులవలె మీరు మనవి చెప్పేరు । అతని పాడుకు నా పాడుగురుంచు మాస్తావో
సత్రాజిత్తిన గను లోకప్రఖ్యాతి । లోకప్రఖ్యాతైన రాజకుమారుత్ని
గుణము రొయ్య గనివానిని తెచ్చుకుంటిని । పశులకాపరి వేవొ కారి వేమొ
గొల్లబోయిడవగుచు యున్నవాడవు । ఆదియేల పొమ్మని అదిగొల్లబుద్ధి
రొమ్ముర నివాడిని పాదుగుగలవాడివి । చక్కని వోరిభుని తెప్పించుకోవవె
గూర్పుంప తీరదే కుసుమ సుగంధి । గొల్లభామలయెదుట చూచుచున్నారు
సిగ్గునత లేచి శ్రీకృష్ణుఁ డప్పుడు । మురళీధరుఁడు వెంగపాలముందర నిలచె
ప్రార్థించి యాసత్యభామా తాలేచి । పీతాంబర చెంగు పిగులగా గొట్టి
పట్టంగ తవిలి శిరసు తా వంచుకొనియె । యింత చేసిన పతిమీఁద లేదు కోపమ్ము
గుండు పెట్టిగాని గోపికరో చూడు । కొండ గోడుగట్టిగా గుండెంత బరువు
నీరుపట్టెగాని నెలతరో చూడు । నీరు మోసే వారికినీ కెంత పరువు
పాముపట్టెగాని పణతిరో చూడు । పాముమీఁదను నిద్ర పవ్వళించేరూ
చిల్లరకాదునుమ శ్రీకృష్ణగుణము । చెల్లంగనోకభాష చేసి పంపించె
అప్పుడు సత్రాజిత్తు పంపేటివాఁడు । ఆడబడు మలబుద్ధి యేమని జెప్పె
యేమని చెప్పుకుంటె వినసఖ్యమారా । మిమ్ము శిక్షింపుమ నీవిన్నపముగానా
అట్టె శిక్షించుమని అచ్యుతుఁడు పలికె । కొట్టుమని బంగారపు కోల చేతికిచ్చె
బంగారపుకోల తానుపార వేసుకుని । అక్కడ అయింత అట్టైనిలచె
యొక్కువలు తక్కువలు ఏమి ఆడితినా । పట్టుకొని విభునికి పాదాల వ్రాలె

శౌడుకులకనుకోరవె కుసుమసిరిగంధి। మనువృత్తిరొయొత్తవేమనసుసరిగంధి
సత్యభామసరసమ్ముపాడినావిన్న । సతిపతిదంపతులు రొయిబాయకుండురు
యీపాటరొయెవ్వరు పాడినాగాని । జొందితో కైలాసం పొందుదురువారు

18 రుక్మిణి చిలుకరాయబారము.

పాద్రిజాపదంబైనపంచవన్నెలచిలుకరావే । నావిభునితోడితేవే
నన్నాడినట్టిమాటలన్నీ వింటివా ।
మేనమామకొడుకు కీతిగా గాతనుపంతమాడెను ।
తన్నేగాని పెండ్లిఆడననుచు పట్టుబట్టేనే ।
విప్రునిబంపితి కబురుతెలిగుదాయె చిలుకరో ।
ఏవిధమ్ముకైన తనవిభునితోడితేవే ।
భీష్మకకొమారుడు పంతముతో బట్టుబట్టె ।
శిశుపాలునకిచ్చి పెండ్లిచేతుననుచు బలికెనే ।
తాపెద్దకొడుకు కాని యొరుగనిలిచి లికెను ।
తాబట్టినాకుందేటికి మూడేకాళ్ళనును ।
కమలనాభునిపొందు యెన్నడు కన్నులగందును ।
కరుణాకటాక్షులు యెన్నడుతన్ను మోహించునో ।
పరమదయాళూడువచ్చి తనయెదుటనిలచుని ।
కరుణతో నన్ను పెండ్లాడునా । గారవించునా
గౌరిదేవినితానుపూజించి నగరికిరాగాను ।
కనకరత్నమువలెతాళిపట్టెడగట్టేనా ।
మునులెల్లదీవించి ముత్యాలతలంబ్రాలుబోసెనా ।
సురలెల్లదీవించి మంగళసూత్రముగట్టేరా ।
ఘనులెల్లదీవించి కంకణమ్ము చేతగట్టేరా ।
విదర్భదేశమువారు విచిత్రముపడితిన్నుజూతురా ।
సిగ్గుపాడిశిశుపాలుడు తనతలవంచునా।
వెరవకుమనిచెప్పి వెన్నుడునను చెట్టబట్టూనా ।
రుక్మాంగునిపంతాము నిన్నేవడివాసికెక్కునా ।
కరుణతో శౌరిపెండ్లాడునా ।
వగవకేవోయక్క వైకుంఠధారుల్మువచ్చును ।

వచ్చినక్షణములో మెచ్చైనవరములు యిచ్చేవా ।
మెచ్చినాకంఠేలుగట్టేవా ।
అలాగేఆదిశేషులు మర్యాదరించితె ।
ఘనమైనవావజ్రాలాయందెలు కాళ్ళకుగట్టెను ।
ఎఱ్ఱనిముక్కుకి వెండిపమిడిపొదిగేను ।
పచ్చనిరెక్కలకు హెచ్చైనముత్యాలగుచ్చేను ।
పుట్టించిపట్టాభద్రులకిల్లాడసేయావె ।
ఇంకొక్కజన్మాన రాజాధిరాజులపట్టివి ।
కొడుకులు కోడండ్లు అల్లుళ్ళు ఆడబిగెలు ।
మనమలు సకలసంపదలుకలుగాకోరవె ।
అదియేమెఓయక్క అందుకువె వాసిస్తినా ।
గట్టిగా వైకుంఠపురమందు తనకిల్లుగట్టవె ।
ఎన్నడు తన్నాడబాయకు । మనిచెప్పెను
అక్కరో జూడుమని జెప్పి గోపురామెక్కెనూ ।
దిక్కులూదీములు నాలుగురాజ్యాలు జూచేను ।
దక్షిణభూమంత తప్పకతలయెత్తిజూసేను ।
ద్వారకాపురమందు కనకగోపురాలజూచెను ।
అభిషేకపూజలు చేసేటివారినిజూచేసెను ।
నవ్వుచువచ్చేటి నల్లవారినిజూసెను ।
బాగుగవచ్చేటి పచ్చబిళ్ళనువారినిజూసెను ।
బలరాముడుమొదలగు ఘనమైనదొరలాలుజూసెను ।
ఆవెనుకచ్చేటిద్వారపాలకులనుజూసెను ।
ఈవెనుకవచ్చేటి విప్రపాలకులనుజూసెను ।
ఎక్కువగుర్రాలు యేనుగులకదుపులుజూసెను ।
శృంగారవనములు శ్రీకృష్ణుపొగడజూసెను ।
వేగమెగోపురము దిగిచిలుక తావచ్చెను ।
ప్రదక్షిణములుజేసి పాదపద్మములకొరిగేను ।
వసుదేవనందనుడు పచ్చరముణిని చేకొనును ।
చేరువలగ్నముర్వ్యనికృష్ణునితో జెప్పేను ।
వేగమెగోపురము దిగిచిలుకతాచ్చేను ।
అక్కరో నాకింత పుక్కెరబెట్టవా జెప్పేను ।
వీణాటకధారుడూ యేవంకవచ్చునో జూచితి ।

చక్కెరబెట్టెను పుక్కెరబెట్టెను చిలుకరో ।
చల్లన్నినాప్రాణనాథుణ్ని పొడగంటివా ।
అందేలుంగట్టెను చిలుకారో । అరటిపండు పెట్టెద
అవంగదక్రృష్ణున్ని ముచ్చటలన్ని వింటివ ।
గంధము బూసేను పువ్వులుముడచేను చిలుకారో ।
పుండరీకాక్షులు యేవంకవొచ్చేరో జెప్పవె ।
అక్కారో జెప్పమని నేజెప్పికోపూరమెక్కితీ ।
దిక్కులుదీపులు నాలుగురాజ్యాలుజూచితీ ।
దక్షిణభూమికప్పక తలయెత్తిజూచితీ ।
ద్వారకాపురములో కనకగోపురమెక్కితీ ।
అభిషేకపూజాలు చేసేటివారిజూచితీ ।
నవ్వుచువచ్చె నల్లబిళ్ళవారిని జూచితీ ।
బారుగావచ్చేటి పచ్చబిళ్ళవారిని చూచితీ ।
బలరాముహూ మెందిలాయిన సమయాయినదొరలుచూచితీ ।
అవెనుకవచ్చేటి ద్వారపాలకులను చూచితీ ।
ఈవెనుకవచ్చేటి విప్రపాలకులను చూచితీ ।
శృంగారవనములు శ్రీకృష్ణునిపొగడగా చూచితీ ।
తేగమె గోపురముదిగి అక్కారొవచ్చితీ ।
వసుదేవనందనుడ వచ్చిరమణి చేతొనును ।
చేరువలగ్నమురమ్మనికృష్ణునితో జెప్పితీ ।
రూపించినీవిభుని రూపమంతా నేనుచెప్పేనూ ।
అలిచుకసొలియక భక్తితో గూర్చుండివినవే మే ।
అందమయినామంచినీలవర్ణునిశిఖపైని ।
పొందూగజుట్టేను పారిజాతపూలబంతులు ।
మంచికిరీటము మకరకుండలములుబెట్టేను ।
వెలలేనివజ్రాల పోగులుబెట్టెను ।
వెన్నుడుబావిలి ముత్యాలనీలాల పోగులునీటుగాను ।
కట్టెనుపీతాంబరము వల్లెవాటుగాకృష్ణులు ।
అద్దంపుచెక్కిళ్ళు ముద్దులుగారును అక్కారో ।
కలువరేకులువంటి కన్నులతీరేఅక్కారో ।
మన్మథునిచేతిసింగిణీవిల్లే కనుబొమ్మలు ।
మంచిరత్నములవంటి బంతులతీరే పలువరుస ।

అరటిబోదెలవంటి చక్కనితొడలే అక్కరో ।
చెరుకుగోలలవంటి చక్కనితొడలెఅక్కరో ।
ఎగుభుజమ్ములతీరు ఎంతవింతలగాదెఅక్కరో
ఘుమఘుమమని యేటికుంకుమపరిమళముదీరి ।
సందిటిదండలు జతలతావేజాలుమెరయగా ।
పచ్చలకడియాలు ముందరముత్యాలమురుగులు ।
చిత్తజాదండ్రికి ముత్యాలకంఠము లందమాను ।
ఘంటలమొలత్రాడు జమిలిగంటలుమ్రోయుగా ।
చందమామతోను సరసములాడుచుకదలెనూ
ఆడుచుపాడుచునిరువంక చామరలివ్వగా ।
ఆకులుపోకలు అతివలుమణచియియ్యగా ।
మణులందికొలువులో చిన్నారినవ్వులునవ్వుచు ।
వాసవాదులకయిన వర్ణించిపొగడవశమటే ।
హరివాసుదేవుడో యెవ్వరోగాని తెలియదు ।
వాకన్నులకుజాడ వెన్నెలవలెనున్నాడు ।
రూపించినీవిభుని రూపమెంచమాతరమటే ।
చిలుకపలుకగ రుక్మిణిచూచి చిలుకాకిలకిలనవ్వెను ।
అక్కరో యిటువంటి మాటలకెవరయినభ్రమసేర ।
చెలికత్తెలందరు గుంపులుగూడుకునవ్వరా ।
కన్నవిన్నవారందరు కేకలువేస్యారా ।
ననుగన్నతల్లి యిదినీకుబుద్ధిగాదమ్మరో ।
చిలుకరో యేమానిచెప్పదు యికనేతాళలేను ।
శ్రీకృష్ణరాయలుకోటవాకిలి దాటివచ్చెరా ।
రుక్మాంగునినగరిలో విడుదులువిడుతుర ।
పప్పుపాలుఒప్పుగ కూరలునేతులు ।
అప్పాలుగావావిభునికి పుల్పాలుదెత్తురా ।
అంతటగోపాలకృష్ణము వాకిటనిలచెను ।
కళ్యాణివగడకె నీప్రాణనాథుడువచ్చెను ।
ప్రతిములుతపములు పణతిరో నీకుచేకూడెను ।
వారిజనాభులుపనితరో నీసొమ్ములాయెను ।
కలకంతుడునీగుణములు మెల్లగావచ్చెను ।
పీతాంగనా నా డుఅశోకవృక్షముక్రిందను

చింతింపుచుండగ హనుమంతరాయలువచ్చిరి ।
ఆనవాలుదెచ్చి అతివశోకముతామాన్పెను ।
అలాగేతనవిభునితెచ్చి తనప్రాణమిస్తిని ।
చిలుకరమ్మని అక్కునముక్కునచేర్చెను ।
చిలుకారమ్మని భమిడిపంజరములోనుంచెను ।
చెరుకులఃఫలములుదెచ్చి చిలుకకిచ్చెను ।
భీష్మకమహారాజు అంతఃపురములోకొచ్చెను ।
పేరంటాళ్ళల్లార కన్యనుశృంగారించండి ।
సంపెంగతైలాన సాంపుతోశిగసుప్పుఅంటిరి ।
గంధాముఅటకతిబెట్టి జలకములార్చిరి ।
పోగకన్నులమంచి తీరుగాకాటుకదీర్చిరి ।
తీరుగాకస్తూరి తిలకమునుదుటదీర్చిరి ।
ఘుమఘుమని యొటికుంకుమపరిమళములలదిరి ।
పసిడిపువ్వులచీరమొలబోసి వేగగట్టిరి ।
చిత్రజాతల్లికి ముత్యాలరవికదొడగిరి ।
ముత్యాలముడిమీదరత్నాలరవ్వదాపిరి ।
ఎక్కువయినమంచియేడువారపుసొమ్ములుంచిరి ।
శృంగారించుకు రుక్మిణికోడుకుకదలిరి ।
గౌరిదేవిపూజఘనముగచేయ రుక్మిణీ ।
శ్రీకృష్ణమూర్తినివలచుచు పార్వతికిమ్రొక్కుచు ।
దేశాధిరాజులు చూడగతోవెలకు వెలదిపల్కె ।
గౌరిదేవినిదెచ్చికనకంబుగద్దెపైనుంచిరి ।
ప్రతిభతోదేవిని పూజింపదొణగెను ।

ఉ॥ నమ్మితినామనంబున సనాతనులైన యుమామహేశులన్
మిమ్ముబురాణదంపతుల మేలుభజింతుగదమ్మ మేటిపె
ద్దమ్మదయాంబురాశివిగదమ్మ హరిన్పతిసేయుమమ్మ నిన్
నమ్మినవారికెన్నటికి నాశములేదుగదమ్మ యీశ్వరీ.

ఆకులుపోకలు రుక్మిణినోటబోసిరి ।
మల్లెలమొల్లలా రుక్మిణిదేవి పూజించెను ।
భక్తితోసాష్టాంగదండము గౌరికిబెట్టెను ।
తిరిగిమళ్ళనుకలరాజా నందరినిజూచుచు ।
శ్రీకృష్ణరాయలు కానరాకపోయె చిలుకరో ।

ఈక్షణముతప్పితె శిశుపాలుని పాలుఅగుదునే ।
అనిరుక్మిణితాను చింతించుచురాగాను ।
దేశాధిరాజులు చూచిమూర్ఛలుజెందిరి ।
పొంగుచును శిశుపాలుడు నవ్వుచునిలచేను ।
దేశాధిరాజులకువర్ణించ తరముగాదు ।
భీష్మకమహారాజు రుక్మాంగుదుజూచుచుండగా ।
శ్రీకృష్ణరాయులుయేతెంచి దేవినిగొనుచూ ।
బంగారురథముపయిరుక్మిణినుంచి కదలెను ।
రథముజూచిశిశుపాలుడు తనతలవంచేను ।
శంఖముపూరించి శ్రీకృష్ణరాయలు కదలిరి ।
వెనుకముందరపదివేల రాజులుండగాను ।
అంచలచాలఅడుగులు బెట్టుచునడుచుచు ।
రాజులవాహనములు గుచ్చిరుక్మిణితో చెప్పుచు ।
కంచురథముయెక్కి కాంతరోమీయన్నవచ్చెనే ।
వాడిమీసమునేను గొరిగింపకతునుజూడుమీ ।
వెండిరథముయెక్కి శిశుపాలుడువచ్చెజూడుమీ ।
దేశాధిరాజామూడగ వీడితలలువంతును ।
దశదిశలుగెలువలేక వారునిలచిరి ।
అర్థణముగౌరుగగ రుక్మాంగులు తానడచెను ।
బలరాముడువచ్చి సేనలందరపారదోలెను ।
సభరాజులజూచి శిశుపాలుడుతానుబలికెను ।

కీర్తనలు.

ఏమయ్యసఖులారమిమునమ్మిజవరాలిగోలుపోతి॥
నాభామనుదెచ్చి నాకియ్యకున్నాను ప్రాణములునిలుపలేమా॥
సతినియీడీప్రాణధారణముకంటేను భూమిపైవ్రాలుటమేలా॥
నాసతినియెత్తుకనిపోవుచున్నాడు వీడెంతసామంతుడో దైవమా॥
చుట్టుకునిమీరుండ గొల్లవాడెచటుండి యెత్తుకొనిపోయెనో॥
మితిలేనిగోపకాంతలుయుండగతాను క్రొవ్వెనేగోపాలుడు॥
కలకాలంబూని యొకపండుపండితె చిలుకవిధంబాయెను॥
ఏమయ్యసఖులార మిమునమ్మి జవరాలిగోలుపోతి॥
అనిశిశుపాలుడు దుఃఖించుచుతానుమళ్లేను ।

అప్సరసలాడగ పువ్వులవానగురిసేను ।
ద్వారకాపురమందునగరివాకిటానిలచిరి ।
ఎదురునేసలుజల్లిరిహారతులిచ్చిరి ।
రుక్మిణిదేవినిఅంతఃపురములోనుంచి ।
దిక్కులవారినిదేవుల పెండ్లికిరమ్మనీ।
ఎల్లుండిలగ్నమురమ్మని శుభలేఖవ్రాసిరి ।
కరకంఠుడప్పుడుగౌరితోగూడివచ్చెను ।
పద్మసంభవుడుసరస్వతితో గూడివచ్చెను ।
చెలికతెలందరుపేరోలుపుస్తకంబులు ।
కొల్లాలుగావెల్లధనములుబట్టుకవచ్చిరి ।
చక్కగద్వారకాపురమంత రాజులునిండిరి ।
భీష్మకమహారాజు తనసతితోగూడవచ్చెను ।
అంతఃపురములోకాంతలందరుగూడుక ।
సంపెంగతైలాన సొంపుతోశిరస్సుఅంటిరి ।
గంధము అటకలిపిపన్నీటజలకములార్చిరి ।
కురులంచిక్కులుదీసి పువ్వులుమల్లెలుముడిచిరి ।
సోగకన్నులమంచి తీరయినకాటుకదీర్చిరి ।
తీరయిన కస్తూరితిలకము నొదుటదిద్దిరి ।
పట్టుపీతాంబరము మొలకుబోసివేగ కట్టిరి।
వైభోగపుచెలికుకు వైడూర్యపు రవిక దొడిగిరి ।
ముత్యాలముడిమీద రత్నాల రవ్వలుదాపిరి ।
ఎక్కువైనఏడువారముల సొమ్ములుంచిరి ।
ఘనఘనమనియేటి కుంకుమపరిమళములందిరి ।
గౌరిదేవినితెచ్చి కనకంపుగద్దెపైనుంచిరి ।
ఆకులు పోకలు రుక్మిణిదోసిటబోసిరి ।
మల్లెలుమొల్లలు రుక్మిణి పూజింపుచుండెను ।
నాడు అచ్యుతుని విభునిగా నేనుగోరితి ।
కొడుకులకూతుళ్ళనిమ్మని గౌరికి మ్రొక్కెను ।
నవ్వుముసరస్వతి రుక్మిణితోడబలికెను ।
విప్రునిబంపి యీమకృష్ణుని చేరగొంటివి ।
అనివారుబలుకగ నవ్వుచు తలవంచెను ।
భీష్మకమహారాజు అంతఃపురములోకి వచ్చెను ।

కన్యసహోదరుడు రుక్మి వారితో జెప్పెను ।
పజ్జాబ్రాలుబోసి కన్యను గంపలోనుంచిరి ।
భీష్మకమహారాజు తనసతిగూడినిలచెను ।
శ్రీకృష్ణమూర్తికి కాళ్ళుకడిగి ధారబోసెను ।
రుక్మిణీదేవిని ప్రీతిగా సమర్పించెను ।
అప్సరసలాడగ దుందుభులు మ్రోయగకృష్ణుడు ।
రుక్మిణీదేవిని కళ్యాణమాడె ఘనముగా ।
వచ్చినవారికి వరుసతో కట్నాలిచ్చిరి ।
సతులనుగూడుక సంతోషమునవారు వెళ్ళిరి ।
శిగ్గుపడిశిశుపాలుడు తన తలవంచెను ।
వెరవకుమనిచెప్పి గట్టిగ తనచెట్టపట్టెను ।
రుక్మాంగుడిపంతములన్ని వడిగాసాక్కెను ।
గుంపులుగూడుక పేరంటాండ్రు సొంపుతో ।
పాడుతువచ్చి రోకళ్ళుచేతబట్టుక ।
పంకజనాభులమీద సుంకులుచెరగిరి ।
అచ్చటనాగవల్లి యనురారజేసిరి ।
నాగవల్లిబొత్తిగంటు మెడనుగట్టిరి ।
తల్లికి దండ్రికి రుక్మిణీదేవి మ్రొక్కెను ।
కన్నీరుదెచ్చుకొని కౌగలించి వారుబలికిరి ।
కన్నతల్లివినీవు వగవాగనేటికమ్మారో ।
మేముధన్యులమయితిమి కృష్ణుడల్లుడుకాగాను ।
కన్నతల్లికిమ్రొక్కి కన్నీరుదెచ్చుక వగచెను ।
కన్నతల్లివినీవు వగవక ధన్యులమయితిమి ।
అన్నిచెప్పికన్యకు తమరు తమపట్నముకువెళ్ళిరి ।
రుక్మిణిగూడుక సంతోషమునయుండిరి ।
ఈపాటయెవరయిన పాడినావ్రాసినను కృష్ణులా
అష్టఐశ్వర్యములు అష్టసంపదలు యిచ్చును ।
కన్యకలుయీపాట పాడిన విన్నవారికి ।
కళ్యాణమానని రుక్మిణితానుబలికెను॥

19 రుక్మిణీదేవి ముచ్చట.

ఆటకూటంబులోను । రుక్మిణినాటకపుశాలలోను
పారిజాతపుశయ్యపై । రుక్మిణీవలించిరాయెఁ గ్రుసాడూ
కలికిశ్రీగోపాలుఁడు । రుక్మిణికౌగిటాచేర్చుకొనెను
మూగునకుచములనదుమును । ముత్యాలసరులుగుంపిసలాడగ
సిరులునాట్యముచేయగా । పైటచెరగుజీరాడగాను
సొలమితోడుకరుక్మిణి । తనవిభునివద్దనేకూడుండగా
సరసమునసాయింటికి । చొచ్చితారానేమిపనియున్నది
యిదియేడసవతితనకు । కోమలీయిదియెవ్వతెతనకును
యింతదుండగతనములు । కోమలీయేయింటికేచెల్లును
ఏయింటికేచెల్లునేకోమలీ । యీయింటికేచెల్లును
పిలిచినాపలుకదమ్మా । దానిబడాయియేమొకాని
నిలిచిననిలువదమ్మ । దానిఅహంకారమేమొగాని
పంచినావంగదమ్మ । దానివయ్యారమేమొకాని
చూచినాచూడదమ్మ దానికండ్లు । మింటనేఅంటున్నవి
సొలమితోశ్రీకృష్ణుడు । దానికియింతచనువిచ్చినాడె
యేమిజాచీతలచెనే కోమలీ । అదియెంతసుందరమ్మా
పాలిశృజాచివలచె । దానిమంచిపలువరుసజూచివలచె
వలదితేవలచెగాని । విభునితనవశము జేసుకపోయెను
సత్యభామయుండుగాని । ఎన్నడూతనమేళ్ళకపడరాదు
చూడసైతేచిన్నది । ఆభామపంతమేఅటువంటిది
చెలువంపుకుందనములు । దానిమించి చెక్కుటద్దములబోలు
చక్కదనంబెమిగుల । విధినమరిసఖియచిగురాకుబోణి
కొలుకనవ్వులకృష్ణుడు । అతగాణిని మోహించకతీరదమ్మ
కలికిశ్రీగోపాలుడు । దానికౌగిటజేర్చుకొనెను
కురులునున్నగకురిమిరాయె । శిరసుపైగొప్పగా బెట్టితురుము-
పొగసైనదానినొదట । కస్తూరిపోగచక్కగదిద్దెను
అమగువచనుగవలపై । ప్రేమతో అందనేశ్రీగంధము
కోడివచ్చినవారికి । యింతేసికూమములుగలిగెనమ్మ
జారస్త్రీలకుహితవుడై । అదిమొదలుకేరదేతనయింటికి

పుట్టుమొదలాయిమ్మారె । పశులతోబోయడైతిరిగినాడె
కొమరపాప్రియపుస్త్రీలను । పట్టుకొనికోడిగంబులుచేయుచు
పలుగాకుతెల్లగూడి । ఆగొల్లపణతులను మరగినాడు
పదహారువేలస్త్రీలు । ఎనమండ్రుపట్టపుదేవులమ్మ
వారుయిందరుచాలరే । యిప్పటివారకాంతలుచాలరే
ఎందరైననుచాలరే । పణతిగోవిందునికౌటకు
నలినాక్షివినగదమ్మ । అదియైననాకైన తెలిసరాదు
బాలప్రియమునకైన । అదిమొదలుభావించితెలియరాదు
అతిఃరోవినగదమ్మ । తనవిభునిరాధాంగికౌగిస్తి
కౌగిటనున్నవిభుని । రాధాంగివచ్చితీసుకుపోయెను
పరుపుపైనున్నవిభుని । అదియెంతపాపితీసుకుపోయెను
అట్టిచెట్టలుబట్టుకపోగాను । చూచుచుంటినికోమలి
ఆవేళతనదేహము । పరవశములైయుండెనేకోమలి
ఆయింతితనమీదను । ఆతియేమొతెచ్చిచల్లెనెమందులు
అచ్యుతుడుదానింటికి । పోయినప్పటివేళనుంచి
యింతిరోతనకన్నులనీళ్ళు । కుప్పలై కురిసినవి
కుప్పలైకురిసినీళ్ళు । కోమలీకురిసిపొర్లించినవి
తరుణిరోవగవకమ్మ । నీసోగకన్నులేరెత్తివారె
మొన్నరాతిరివేళను । అతనిపాతున అరగించినఅన్నము
పెట్టినాయిష్టాన్నమ్ములు । ఆయింతిముట్టలేదేకోమలి
ముడువబోయినపువ్వులు । తనకంతయిచ్ఛలేదేకోమలి
పూయబోయినగంధము । తనకళ్ళనున్నంబులైతోచును
పరుపుమీదపరుండబోగా । తనకింతబుద్ధిపుట్టదేఓకోమలి
అతివరోతాంబూలము । తనకెంతో అసహ్యమైతోచును
చూస్తివాఓకోమలీ । యిందొక్కమాటకలదుచెప్పెద
లక్షవేలాడేసెడి తనమెడను । పచ్చలాపతకముండె
అచ్యుతునికంఠమాలపగులుకొని । అదిదిక్కుబడియుండెను
అదిక్కుదీసికొను । పరుపుపైబెట్టుంటిని
ఎంతఒలుపేకోమలి । దానిముఖముచూచుచుసెలోలుడారె
చూచుచుసెలోలుడారె । దానిమెడనువేసెనేఅపతకము
నాదిగాదేపతకము । ఆసత్యభామదేఆపతకము
అచ్యుతునిపెండ్లినాడు । అల్లునికివారణమిచ్చినపతకము

అంతలోకే కోమలీ । అభాగ ఆసగబంపెను కోమలీ
పతకంబు తీరుగాను । పతకంబు చేయించ వేసినాను
ఎల్లుండి యీపాటికి నీవొచ్చి । కొంచుబోవే పతకము
అనియిట్లు అయింతికి । అయింతి ఒప్పగా చెప్పంపెను
నారదుడు ఒక్కనాడు । పేరిమతో పువ్వుదెచ్చెను కోమలీ
తెచ్చి నీలావర్ణుడు । అపువ్వు తనకు యిచ్చెనె కోమలీ
యిచ్చి నీలావర్ణుడు । తనలోను తాను తాపంబొందెను
ఆవేళ అస్తగించి । అపారుజాత మికొంచుపోయె
దానికాళ్లు బట్టుకు । దాని పెరట నేసె నేల అచెట్టును
ఇంద్రుడు మెచ్చడాయె । నాతండ్రి చంద్రుడు మెచ్చడాయె
వారుడికి తెచ్చిచ్చెనే । తమతండ్రి చోగుడికి తెచ్చిచ్చెనే
తండ్రేమి చేసెనమ్మా । తన్నిచ్చి తానె తెచ్చుకుంటిమి
రుక్మాంగుడన్న మాట । అదియెల్ల తానుకానాలాయెను
రెంత పాద్రూపోయునా । తననువిడచి యుండదే శ్రీకృష్ణుడు
అటువంటి శ్రీకృష్ణుడు । దానివలతగిలిపోయెనె కోమలి
ప్రేమవచ్చెనె కోమలి । తనమీద ప్రేమచాలించెగదవే
యశోదశ్రీకృష్ణుడు । తనతోను యెంతకూడీయుండునే
ఎంతకూడియుండునే కోమలీ । ఏలాగు కూడుండునే
చెప్పవమ్మా రుక్మిణి । చెవులకు సంతోషమై యుండును
సరసంబులాడుచుండు । తనతోను సయ్యాటలాడుచుండు
కేళింపుచుండునే । తనతోను క్రీడకల్పుచునుండును
అద్దంబు జూపుచుండు । తనకు తడు ఆకు మణచీ యిచ్చును
ఆభరణములు సొమ్ములు । తనకు తడలంకరించుచుండును
మాణిక్యాలకోలుకులు । తనమెడను చక్కగావత్తుచుండు
తేనెతో అరటిపండ్లు । తెప్పించి తన కారగింపుచుండు
కలియావది వెలభక్తితో । బంగారు వింజామరలు విసరును
ఏమి చెప్పకుందునే । కోమలీ విభుడు చేసిన మన్నన
మొన్న రాతిరి వేళను । అతనిపొత్తున ఆరగించిన యన్నము
పెట్టినాయిష్టాన్నము । తానింతముట్టలేదే కోమలీ
చిలుకకూ పద్యంబులు । తానింత చెప్పలేదే కోమలీ
చిలుకలు పలుకవాయె । కోమలీ అవి చిన్నబోయున్నవి
తాచిన్నబోయుండగా । కోమలీ అవి చిన్నబోయున్నవి

హంసలుఆడవాయె । కోమలీఅవిచిన్నబోయున్నవి
తాచిన్నబోయుండగా । కోమలీఅవిచిన్నబోయున్నవి
రతిహంసపడువదాయె । కోమలీఅవిచిన్నబోయున్నవి
తాచిన్నబోయుండగా । కోమలీఅవిచిన్నబోయున్నవి
ఆటకూటంబులన్నీ కోమలీఅవిచిన్నబోయున్నవి
తాచిన్నబోయుండగా । కోమలీఅవిచిన్నబోయున్నవి
నాటకప్రశాలలన్నీ । కోమలీఅవిచిన్నబోయున్నవి
తాచిన్నబోయుండగా । కోమలీ అవిచిన్నబోయున్నవి
అచ్యుతుడుకూర్చుండెడి । రత్నాలమేడచిన్నబోయెను
తాచిన్నబోయుండగా । కోమలీ అవిచిన్నబోయున్నవి
నారదుడు కూర్చుండెడి । భోజనప్రసాల చిన్నబోయెను
తాచిన్నబోయుండగా । కోమలీఅవిచిన్నబోయున్నవి
చిత్తరపుపవికలోన । రత్నాలటూగుటుయ్యాలవుండు
యేవేళతానురిద్దుడు । యెప్పుడువూగుచుందుకోమలీ
నడుపలేనిరుక్మిణికన్నతీపు । చంకబెట్టుకుతిరుగునె
చంకబెట్టుకుతిరుగునే । శృంగారవరములను విహరించునే
మల్లెపూవులుకోయనే । నెలతరోమరులుకొల్పుచుపల్కునే
వానిపరికేగినీవు నెలతరో । వర్ణించినాకష్టము
విభునిమనముమద్రిపుచు । శేషుతో నాధుడొక్కనివేగమె
వచ్చినాపేరిములంది । కైకొమ్మివనితరోసౌఖ్యములను

20 శాంతగోవింద నామములు.

ప్రథమచరణముచివర గోవిందారామయనియు, రెండవ చరణము
చివర గోవింద అనియు పాడవలెను.

పాలసముద్రముమీద గోవిందారామ భద్రాద్రిశయనులు గోవిందా। శేషపానుపుమీద గోవిందారామ లక్ష్మితోపవళించె గోవిందా । ఆదిలక్ష్మి దేవి । శిరసుచక్రగబెట్టి । హస్తములుబట్టెను । రావణునిచెరలన్ని । చెరలొచ్చివున్నవని । అష్టదిక్పాలకులం । ఆదిదేవతలెల్ల । విష్ణుతో చెప్పిరి । చెరలనుభవించిరయా । వారిచెరలు విడిపింతునని । నోటివట్టపు చేడె । సీత

ఈబుద్ధి కో చెసా । మనభక్తులువారు । మరి క్లేశపడుతారు । మననామ
మేగాని । మాయనామమెత్తరు । గర్భవరంమిాకు । యేకైవం వారి-
భూమిమిాఁగపుడుదు । భూమిస్మారపెరుగుదును । జనకునింటనుబుట్టి జాతకం
వ్రాయింతు । మరిప న్నెండేండ్లకు ।మిమ్మునకలసెదను । హరిచేత సెలవొంది।
ఆదిలక్ష్మిదేవి । అంతఃపురము వెడలి । తామరకొలనుకో । తానుమజ్జనమాడి।
కన్నతల్లి వలెను । కమలములో ప్రవేశించె । నాఁడ రెండుఝాళ్ళు । సుదతు
లకుచాలవు । అంతటరావణుడు । నవకోటిలింగములు । కోమరొప్పపూజిం
చి । అప్పుడురావణుడు । సేవకులబిలిపించి । పుష్పములు దెమ్మనెను । రా
క్షసులయేగిరి । కొలనులోపలజొచ్చి । పువ్వులుకోసిరి । మొగ్గడీ నళుల
య్యె । నాసరసముక్షైరు । మీాలకలోజొచ్చి । మిమ్ము సాధింతునన ।
రక్కసులుభీతులయి । రావణునితో జెప్పె । రావణుండుమునినిచూ । నవుక
లజాన దలించె । పసిశిసజ్జాపట్టి । సరసునకు తాఁజొచ్చె । సూసుములు కోసెను ।
మొగ్గడీనరుడవుర । నాశిరసుముట్టితివి । నిన్నునీబలగముతో । తెగటార్తు
నని బలికె । రావణునుభీతిల్లి । భూమివంక చూచె । ఆకాశము చూచె ।
యిదియేమి యుక్తిణో । నాకుప్రత్యక్షమయి । నాతోను బలికింది । బలువా
యుచేతులను । బాహువుల లేవవా । శోధించి చూతునని
సతికిఅందిచ్చె । శోధించిచూచితే । ఒకబాలకనుపించె । కనని పెంచనిబాల ।
కన్నులకు అగపడెను । చేడెనుపెంచిరి । జాతకంవ్రాయించె । మండోదరి
పొంగి । రావణునితో జెప్పె । దశకంఠనకుకువచ్చి । కన్యకనుజూచెరు । ఆ
బాలనునాకు । రెండవభార్యగా । పెళ్లిచేయుమనెను । మండోదరిదేవి ।
అదరిపడితామండె । సురరాజసభకేగి । విప్రులనుబిలిపించు । వచ్చిరివిప్రు
లు । తివాసులుపరచిరి । బ్రాహ్మణులుగూర్చుండె । పంచాంగములు చూచె
లగ్నమునుగట్టిరి । కేళ్లుయుడిచివారు । ఒకప్రశ్నజూచిరి । అష్టమిశనివా
రం । అయిదుఘడియలప్రొద్దెక్కి । చిత్తనక్షత్రమున । సీతపుట్టినదినము ।
విచ్ఛత్తుఅయిపోను । చిన్నమెత్తునిలువదు । రాక్షసరాజొచ్చి । కనకరా
సులుపంచె । తరుణిని నేనిపుడు । కల్యాణమందుదును । అతివయావ్వట
వుండె । మీాలంకపాడగును । ఆశివనుముట్టిన । అగడియ శిరసులగులు ।
జనకుని యింటను । చేడిపెరుగవలెను । నిమిషంలోకుడు । జనకమహారాజు ।
అతివపుట్టినవెనుక । మరిముగురుడుకొరు । ఆదివిష్ణుసతి । అవుతారమెత్తిం
ది । అపుడుమండోదరి । విభీషణునిపిలిచి । మరదితో జెప్పెను । ఆదివిష్ణుని
సతి । అవుతారమెత్తింది । లంకపాడుఅగును । రాముసతిపుట్టింది । మన
లంకపోగొట్ట । మహాలక్ష్మిపుట్టింది । మందసంతెప్పించి । పట్టుచీరెలుదెచ్చి।

ప్రక్కనపరచిరి । కల్పపంచదార । పనిబాలకిచ్చిరి । ధూపములుదీపములా
నయివేద్యములుయిచ్చె । తల్లికిసమర్పించి । బాలునెత్తుకొని । పవళించ
బెట్టిరి । మండోదరీదేవి । చేతులెత్తిమ్రొక్క । వెరిరావణుడునుమి । సం
తునివలెజూడుమని । చల్లగారక్షించు । లంకరక్షించుమీ । అంతటవిప్రు
లు । వికవికనునవ్విరీ । లంకరక్షించుటకు । పన్నెండుయేండ్లకును । మగుడి
వచ్చునులక్ష్మి । తాళములువేసిరి । సముద్రమునవిడచిరి । సముద్రుడు మూ
డేళ్లు । చక్కంగపెంచెను । తనకు బరువైనట్లు । పాలసముద్రునకిచ్చె ।
సమస్తదేవతాసప్తమహాఋషులు । బ్రహ్మరుద్రులుఅష్టవసువులును
గరుడగంధర్వులుఅప్సరస్త్రీలు । కొలువుననుండిరికొమరొప్పగాను
వచ్చినపరమాత్మవారెల్లజూచి । సాష్టాంగదండంబుసరగుననుజేసి
అర్ఘ్యపాద్యంబిచ్చిఆసనంబిచ్చి । శంకరుడొవిష్ణువో వాయుదేవుండో
ఇంద్రుడోచంద్రుడో యాతుచేయుండొ । యజ్ఞనారాయణుడొవేంచేసెననుచు
చెలిగిపూజలుచేసిప్రస్తుతించిరి । యిచ్చెమంత్రాక్షతలారాక్షసేశునకు
మేలిమిలో అక్షింతలుశిరసందుదాల్చి । దేవదేవునిచేతదీవనలుగొనెను
ఓరాజదేవేంద్రఓకీర్తిసాంద్ర । పరమధార్మికుడవనిప్రజలుచెప్పంగ
అష్టదిక్కులకీర్తివిఃసిల్లుచుండ । వేదవిప్రుడనేనుబాలుండనగుట
దానంబునిన్నడుగవస్తినిచ్చటికి । వినియురాక్షసరాజువడుగుతోబలికె
బాలుడవుజూడబుద్ధులుపెక్కునీకు । తల్లెవరుతండ్రియెవరుపూరేదితెల్పు
నీపేరుయెవరోనునిజముగాదెల్పు । అనగ నాహా విని విప్రుసురరాజుతోను
పెక్కుదేశంబులుఒక్కలోకంబు । నిక్కముగనేనుండునిర్మలభూమి
భూమిఆకాశంబునాతల్లిదండ్రి । చుట్టాలుబంధువులుపృథ్విలోలేరు
వారలునాకుగారు నేనొకలకొదు । శరధియందునుందు చోటొందులేదు
దశదిక్కులానుందు తరముగానుండ । విశదంబుగానన్ను వివరింపలేరు
కనిచూచినాఘనులెవ్వరులేరు । కనుపిస్తునానిజము ఘనముగానీకు
మనుజమాత్రునిగాను మదిసెంచవలదు । తత్వమార్గంబెల్లదనుజపతితెలసి
మందరగిరిధరుడో మధుసూదనుండో । కాకుంటెఒకచిన్నబాలునివలెను
యాచకుండుకోరయుట వచ్చువాడే । యిస్తునువిప్రునికిఅఖిలభాగ్యములు
అనుచుమదిలోదలచి ఆవడుగుబిలచి । దానమడుగుమునీవు పాయుదానువిశ
పృథివిమూడడుగులు దానమ్మోయిమ్ము । తడవుసేయగవలదు త్వరగానుబంపు
అనవినిబాలని యావనముజూచి । బారుడవుబాలుడవు కష్టమెరుగవుగ
సతిసుతసంపదలు నీవెరుగవయ్యా । భూములుపురములు కనకసౌధముల
సింహాసనంబులు గజఅశ్వములు । యిన్నిసంపదలు ఇంటనిండియును
కోటిఒకవెఱ్ఱిదానంబుయిపుడు । మూడడుగులభూమి నీకేమిచాలు
సభవారునవ్వరా ఓవిప్రవరుడ । అనియిట్లుదనుజేశుడా సభలోనపల్క
చిరునవ్వునవ్వుచు శ్రీవిష్ణుమూర్తి । అధికదానంబడుగ ఇలపాటిగాదు

భూములుపురములు మేలందలములు । నవరత్నసొమ్ములు ధాన్యరాసులును
నాకేమికొరగావు ఓయిసురరాజ। నేనడిగినదిచాలు నాకను మునపుడు
పృథివిమూడడుగులు దానంబుఇమ్మి । ఇచ్చేటివాడవిన్నడుగనేటికిని
వేదంబులందున శాస్త్రంబులందు । తర్కమీమాంసల తగపరీక్షించు
చప్పన్నవిద్యలు యొల్లశాస్త్రములు । నేర్చితిపిఒకటయినదిగబడకుండ
జగములోపలపుట్టి విప్రబృందమునను । తడయక నేనిస్తు తగినపరీక్ష
దానంబునాకిమ్ము దనుజేంద్ర యనిన । సుకలగురువగు ఆశుక్రాచార్యుండు
సభలోకిరాగరాజాతాజూచి । చేసెను వందంబు చెయ్యెత్తి అపుడు
మొక్కులుగైకొని మునియుదీవించి । ఓదానవాధీశ ఓధర్మరాజా.
తాతసేశ్వరాఓబలిచక్రవర్తి । నామాటవినవయ్య నాకనివాసా
బాలుడుబ్రాహ్మణుడుబహుతంత్రవాది। మాయలుమంత్రములుబహునేర్చినాడు
ఆదివిష్ణునాథుడవుతారమూర్తి । మాత్స్యమైసోమకునిమర్దించివాడు
కూర్మమైకుధరమును కుదురుగానిల్పె । వరహావతారమై హిరణ్యాక్షునిజంపె
నారసింహుండై ప్రహ్లాదుగాచె । వామనరూపమై వసుధజన్మించి
నిన్నువంచనజేయ యిటకొచ్చినాడు । పొట్టివానిగాపుట్టెడుబుద్ధి
దిట్టతనమునవీని రుజుపించివిడువు । గిట్టిగాయితనికిడుపులోపలను
సృష్టించెసుమిబ్రహ్మచపలబుద్ధులును । నినుబట్టి పాతాళమునుబెట్టుటకును
వామనుండైపుట్టె వనజనాభుండు । దానంబుఅతనికినీవివ్వవలదు
వట్టియుక్తులుచెప్పి పంపుమీవాని । గట్టిగానీపాలికాలకింకగుడు
ఆచార్యపలుకులు ఆరాజువినియు । తపసితోయిట్లని తా జెప్పదొడగు
వోవిప్రపుంగవా ఓమునిచంద్ర । నీవుచెప్పనసుద్దులు హితముగావయ్య
లోకాలకర్తగు శ్రీవిష్ణుమూర్తి । ఆదినారాయణుడు అఖిలరక్షకుడు
కోరిదానంబడుగ నేనిస్తునంటి । యిచ్చటపావముల మూడుఅడుగులు
సత్యంబుగాయిస్తినో తాపసేంద్రింక । యిచ్చెదననివొప్పి మారుమాటాడ
సత్యంబుదప్పితేబల్కపాడగునే । నారాయణుడుక్రిందు నేనుమీదాయె
పాపుపక్షుల ప్రబలదానంబు । శ్రీవిష్ణునిచ్చిసిద్ధిబొందెదను
అనిపల్కరాజామాటాలించి । గురువుమెల్లగా వెంచేసె మేడలోకి
రత్నాలగద్దెయరంగుగావేసి । ముద్దులబాలుని కూర్చుండబెట్టి
సభలోనందరుచూడ సంతోషమునను । బంగారుపళ్ళెములో పాదుకలనుంచి
కనకకలశంబుతో వుదకంబుదెచ్చి । తనసతిచేతితో పదగవడ్డింప
భక్తితోగలిగనా పార్థివోత్తముడు । కృష్ణార్పణమని వటువుబల్కగను
సభవారునవ్వితి సామాన్యుడనుచు । మూడడుగులాయిచ్చె దానశేఖరుడు

పుచ్చుక శ్రీహరి పెరిగెనాకాశ వీధి । ఆకాశమొక అడుగు భూమి యొక్కడుగు
మూడవ అడుగ కీ చోటియ్యర బా । బ్రహ్మరుద్రులు దెల్ల దేవతలు
మూర్తిఁ జూచి దద్రిదలు అబ్బురపడుచును । సంభ్రమంబున సర్వంబుగూడ
గరుడగంధర్వులు రక్కసులు వనలు । మెచ్చి పొగడిరి అప్పుడయనందు
కాలాగ్నిరుద్రుని పగిది పెరిగెను । విష్ణుకథ కృష్ణదేవో ప్రేముడు
బలియు మెగ బలిపరి వనవ ద్రాక్ష । ప్రహ్లాదుడు వచ్చి వందనంజేసి
శరణాగతుల నీవు రక్షింతువనిల్లా । రక్షసేయు నిపుడు దయతోడ మిగుల
అడిగినది యిచ్చెను పదరడిపా । నీ యమృతేశ్వర జగదీశ
మూడవది మాదిలతు వరలోన నెఫుడు । అనిపల్క బాలుని మాటలు విని నవ్వి
పరమాత్ముండని నలుతో పలికె । భువిపై ముదిడుగలు దాన చోటెంగి
ఒక్కడుగ కాచోటు ఇవ్వకన్నాడు । ఇదె వెంతొధాత్రి విశ్వంబులోన
ఇదయున్నాయించె నిమ్మంబు తద । వారివారల అసురుఁడు ఆదివాని
కాలనీవచ్చి పైనుండె పాదములు । అలాంటి కల్యాణంబు పాదములు
మున్ను గంగ డిగిన ముదుపాదములు । నాఁడు ప్రత్యక్షమై యుంచి నన్ను రక్షించి
నాలోన చిమిమీనలినాయత తు । అనికబ్బగా నినవ వనుండు
మూడవ పాదంబు వలికి సనగ । ముంచియుచు నాయంచె మురవైరియ పుడు
సురలు మేలు మేలని కూరించెదరి । గంగ ఉదకంబులు కడు వేగ తెచ్చి
పరిషగ మునులెల్ల అశీర్వదింప । పట్టంబు తాఁగట్టె దేవేంద్రునకును
ప్రహ్లాదుని పోచి వారలబలికె । మీరు తలబలియు సీస్వర్గ లోకమున
యేలాది కొకతూరి మూడు దినములను । మా సన్నిధిని యుండ వెలసి స్త్రీ మయ్య
అని పల్కె వామనుడు వైకుంఠపురిక । ప్రహ్లాదుడొదుగాని తెంచేయ గాను
ఋషులు తపసి పడిదలకు తర్లె వెళ్ళిరి । లోకపావనమగు శ్రీవిష్ణుకథలు
పాటలుగా వించె ఎంతులకెల్ల । ఆయురారోగ్యంబు అఖిలసంపదలు
బూనుగా పొందెదరు మహిలోన జనులు ।

34 లక్ష్మీదేవి సొగటాలాట.

శ్రీవేంకటగిరిని చిత్తమునదలతు । శ్రీలక్ష్మినినే మనసున దలతు
చేతులు మడుచుచు సరస్వతిని దలతు । వనజోదర పాదములను మదిదలతు
వీరరాఘవనిధ కల్యాణా । వాక్కుతో సరస్వతి నే వర్ణింతు
జయతు జయతు శ్రీవెంకటపతికి । జయతూము మేల్మలినస్వామికి

పంచశరుడ నీకే జయము । పరగంగా మత్స్యమూర్తివిస్వామి
కుబ్జరూపున వెసబోయి । ముదముతో మూడడుగులనడిగి
బలిశిరస్సున పాదములిడిన । పరమాత్మ నీకే జయము
జనకునికూతురు జానకిదేవి । దేశాయీలు మిమ్మున బొగడ
నిముషమ్మున పెండ్లియాడిన । నీలవర్ణుడా నీకే జయము
కలికికాంతల అభిమానమ్మున । ఘనముగమీరటు కొల్లలుగొంటిరి
కలికావతారుడ మముకరుణించు । కలకలనవ్వుచు కమలనాభుండు
అంబుజాక్షితో నిట్లనిబల్కె । పొడచిన ప్రొద్దుపోవలెవనకు
వేడుకజూదం బాడుదురమ్మ । అనుచును తననాథుడు బిలువ
వార్షించెనుగా లక్ష్మీదేవి । గజవరదుని కరములుబట్టి
వగరాంగణపు నగరికిజనిరీ । చతురంగపు శాలలలోను
చిటిచాపలు శ్రీహర్షమునబరచిరి । దలపడియింతట సంతోషమ్మున
కూర్చుండిరిగా పరువులమీద । కొండితో జేసిన సొగటాలేమొ
వెన్నుడు తాను దెప్పించె । రత్నాలసొగటాలేమో లక్ష్మీ తెప్పించె
బంగారుసొగటాల్పాళి పద్మనాభుడుబరపించె ।
మూందరపందెము వాదీయనుచును । మురియుచు శ్రీవిష్ణుడుబల్కె
అతివతోను ఆడగవచ్చి । ఆభరణమ్ములు సొమ్ములుబెట్టె
చేర్పుతో కొలనూళ్ళుబెట్టె । మేలయినా పతకంబుబెట్టె
యురమునయుత్తర జంధ్యంవేసే । కొలనూళ్లు మ్రోయుచునుండే
మోహనాకారువికపుడు । అతియగుదేవుండపుడు అందెలుపాదములబెట్టె
వక్షస్థలమున వనమాల । అచ్యుతుడుతా ధరియించె
చెక్కుటకుండలములు । ధగధగలాడుచును మెరయగను
ధగధగలాడే ముత్యపుపోగులు । చెలువులను మెరయగాను
ముద్దుముఖమ్మున ముత్యపుతిరుమణి చక్కగతాను ధరియించె
కొలవంకబోలు వెన్నదురువిాదను । చంద్రవంకాతిలకందీర్చె
పిగిలిపింఛలతలకూజుట్టి పీతాంబరముపైనిగప్పె । వన్నెకాడేకల్కి విష్ణుండు
వల్లెవాటొప్పగ వేసితాను । పొక్కుచుపోలుచు వేణునాదం
చక్కగానువారిడుబట్టె । కన్నులుగీటుచు సన్నలుజేయుచు
పారిజతాండవమాడుచును । దేవేంద్రాదిదేవతలెల్లా దేవదేవునిచూడవత్తురు
అత్రియుడుమొదలగు । హరిదాసులెల్లాగూడి
భక్తితో భోగపద్దులు । పద్మనాభుని జూడవత్తురు
నాతులారా సాధువిల్యాడు । నవ్వుచురారే కొమ్మలారా

యిట్టిదేవునిహోయలుఅంతా । అప్పుడయిన జూచితిరిమీరు
అంతటనూ అలక్ష్మిదేవి । ఆభరణములు సొమ్ములు పెట్టె
నేర్పుతో మొలనూళ్ళుబెట్టె । మేలయినా పతకంబెట్టె
పచ్చలకెంపుల బన్నసరములు । మెడనిండా దిగవేసెనుచాలా
మిన్ననియానుచములనడుమను । చెన్నమరిన చంద్రహారంబెట్టె
రత్నాలుదాపిన రవికాదొడిగె । ఆభరణమ్ములు సొమ్ములుబెట్టె
నాతినాసికమ్మున ముక్కెరబెట్టె । నవరత్నములగీలించిన
వడ్డాణం నడుమునబెట్టె । సొగసుభూషణాలువుంచె
పద్మనాభులదేవికనుక । కంకణములుతూటిగాజాలుమురుగులయిన
కరములమంచె । చక్కనగుసందటిదండలుబెట్టె
సర్వేశ్వరులదేవికనుకా । సంపెంగ తైలంశిరసునబెట్టికొప్పుదిద్దె
కొప్పుమీదరత్నాల । కొప్పుగొలుసులుంచిబెట్టె
ముద్దుమోమున్మనముత్యపుతిరుమణి । ముద్దులుగుల్కగతానుబెట్టె
చక్కనగునుదుటిమీసను । చంద్రవంకన తిలకందీర్చె
పణతీతనపాపిటయందున । బంగారంపుమాముకముంచె
కలికీతనకన్నులమీదను । నిగనిగకాటుక మెరయగను
యిత్తిగతీవంచా ఆదిమక్కాపగడా । అద్భుతకఅచ్చొగ అతిశాయనుచు
జవ్వనుచూ జూడనుచూ । సారికపలుమారు
బలువైనపందెములను । పద్మనాభులదేవివేసె
ఆటలతో వారూ । ప్రొద్దుబుచ్చుచుండగను
పాపకర్ముడు । పాండురాజులఘాతకుడు
ప్రజలద్రోహుడు దుశ్శాసనుడు । ద్రౌపదివిసభలోన
వలువలిమ్మనివిప్పగాను । అన్ననీవేదిక్కు అనుచుఆద్రౌపదిఆర్తుదుబల్కె
ద్రౌపదిపల్కులు కృష్ణుడికంతో । వాదంవలెవినగావచ్చె
అక్షయమనుచూపాచికలేయా । కోట్లపోడుగునా చీరలుపడెను
మేట్లకొలది రవికెలుపడెను । కట్టలేకను ద్రౌపదిదేవి
విప్పలేకను దుశ్శాసనుడు । స్వామిమహిమయిది యనిదలచి
ఇచ్చేటివాడు విశ్వంబరుడుండగ । విప్పగనెవరితరమయ్యా
చుక్కలపోడుగున రానులంచీరలు । చొక్కమైనరవికెలతోడ్కు
కొలువుకూటమున కలవారెల్లా । పట్టుచీరలు బంగరురవికెలు
కట్టుకొనిరేసీరజాక్షులు । పంకజనాభుండైన శ్రీకృష్ణుడుపక్కనవ్వె
సాధుసనీల్లా నవ్వినవిధము । నాకెరిగించుమిశ్రీకృష్ణ

నీరజనాభుడనవ్వినవిధము । నీతితోడుత నెరిగింతూ
కమలనాభుడనీతోడబొంకి పాచికవైచితి నా
భువననాభుడనవ్వినవిధమూ । బొంకకనాతో నెరిగించు
నాతీరూపువల్లని గాని । నాకూతగదనినవ్వితిరా
వనితాతవంతవచ్చినదాని । వలచుటతగదని నవ్వితిరా
పదహార్వేలనుగువలగోపల । పణతితగదని నవ్వితిరా
రుక్మిణిమొదలగు పట్నవుదేవికి । పొంకముగాపువ్వుదెచ్చిస్తే
పంకజాక్షి సత్యభామా । పల్కానిఅందుకునవ్వితిరా
పారిమీగుఅప్పటికేగి । ఆభామకోపంకిర్చి
కోరికతో నేవృక్షముదెచ్చి । వేసినందుకునవ్వితిరా
యెల్లపతులలోకెక్కువైన । రుక్మిణికివరములిచ్చ్యా
పెక్కువినమ్ముల సిరిమునబొందిన । మక్కువలకు నవ్వితిరా
(దిమ్మరిగాడవునీవుపతులను । దిట్టవయిచేపట్టి
చెంగాబిడ్డల చెలువముతో తెచ్చి । నీచందం గాదునుమ్మీ
హెచ్చవునానీతులను । తచ్చనసేయకువోకృష్ణా
తచ్చనగాడవునీవూకృష్ణా । హెచ్చులుకాయక నేబుదువా
యెన్ని నేర్పుకుంటేవివ్వు । యింతులనెల్లచేపట్టి
లోకమ్ములఅన్నీ సాదునబట్టి । మోహిరుగునా
జారగుణంబులు చోరతనంబులు । యెన్ని నేర్చెనోమీయన్న
అనామాఅలక్ష్మీదేవి అచ్యుతులను । దాయగవచ్చి
చిరునవ్వులునవ్వుచును । మురయమ్మ శ్రీకృష్ణునికొంగుబట్టె
ముత్యాలహారం మెరయా । మురహరుడుముదితతోనవ్వె
పతికొంగుబట్టినవారికి । తప్పులేదాధరణిలోన
నాకొంగుబడితే యేమి । నేరములు యేమియునాగలవా
నేడుగాదేవికొంగుబట్టి । బహుగాకాలం ఆయె నేలక్ష్మీ
తరుణ్ణీనాచిటికెనాబట్టి । తరుణులచేతా పూజలుగొంటివి
గోవిందాలక్ష్మీవని । కోరికలన్నీ యడుగుదుమూ
పురుషోత్తములాదేవీ నానిభూజనమెల్లా। కేశవకొనుమురుచిక్కిలినీచేతయునుచూ
చిరునవ్వులునవ్వుచును । పక్కనహరి చెక్కిలినొక్కి
మరియుచుమునితను ముద్దిడగా । నవ్వినపురుషుని బంటనబెనుదూర
యేలోకమునందయినస్త్రీలు । నాతిరోనన్నూ బందవబెడితివి
నేడునాకుకానువచ్చు । నాతిరో నేను నవ్వినవిధమూ

కోమలివీ కరిగించెదవనవే । నాగసహోదరి పరమపావనీ
బహుపతివ్రతా ద్రౌపదిదేవి । రాజసభలో నుండాగాను
కరవద్రోహుడు దశ్శాసనుడు । వలువవిప్పగా దుఃఖించెంది
అక్షయముగా వలువలివ్వుని । ఆద్రౌపదియు మానమ్మునదలచే
అక్షయముగా వలువలిచ్చెడు । అసలిట్టిచ్చేనన్నిటిమి
యింతేగాని ఇంకెరోనాహై । నె. ముతెంచగాతిగునానీకు
సుఖముగా నపోదమువనము । అంతిపురమునకనుచు లేచెఆదిలక్ష్మి
శ్రీకృష్ణము రిపరమానందమముగా నుండిరి। యీపాటపాడినవిద్వాంసులకు
సంపదలను అష్టసంపదలుగల్గి । యిష్టసంపదలుగల్గి
పరమాత్ముని వైభోగమ్మునకును । యీశ్వరపాడినవిద్వా
యీహపరసౌఖ్యం కృష్ణుండిచ్చు । సిద్ధచరిత్రుడు శ్రీకృష్ణుడు

35 యశోద కొంగపాట.

శ్రీకృష్ణ శ్రీపతీ శ్రీపురుషోత్తమా । శ్రీనారసింహాయ శ్రీరాధానాథా
శ్రీధరా శ్రీకృష్ణ శ్రీవాసుదేవరా । బాలముద్దులపట్టి యశోదలకు
పాకేర్ప్రధమనా నిన్నుస్తుతియింతూ । వినరయ్య గోపాల లీలలనగాను
మొలనూళ్ళు మ్రోగగా ముద్దుపాపడు । తల్లికొంగునుబట్టి పెయ్యలావిప్పుదు
మొదవులామేపుతూ యశోదఅన్నరాకుమి । కొంగగద్దూ
రములవచ్చేవు కృష్ణ పాలిడవచ్చెదను । పంచశరరాజ్యపరమపురుష
పాలిచ్చెదాదిచే వినిచ్చివచ్చేను । నెన్నుడరాకమీ వెనువెంటదూ
రాపంపగాదలతు కరుణాకరనిన్ను । రాకుమీనా వెంటరామచంద్రా
అచ్యుతా మందలకు వచ్చినా బాలుడను । కొంగయెత్తుకుపోయెరా
విన్నసమందలో యిద్దరిబాలుర । యెత్తుకపోయెను గోవులానడిగిచూడు
అనగవినికృష్ణమ్మ తనతల్లికిట్లనెను । కొంగనగరెట్టిదో గోపిదేవి
మత్స్యావతారమై ముచ్చుసోమకుద్రుంచి । తెచ్చియా వేదములు బ్రహ్మకిచ్చితి
అర్థిలోపలకొంగ అనగవినవు ।
కూర్మావతారమున కొండవీపున మోసి । దండిగా అమృతముతరచియిచ్చితిగాని
కొంగజాడాయెరుగనవే ।
వరహావతారమున వోటిలోమ్ముదాల్చి । ధరణిగ్రుచ్చినహిరణ్యాక్షుజంపితిగాని
కొంగజాడాయెరుగనవె ।
నరసింహావతారమున ప్రహ్లాదుని గాంచి । కశ్యపుజంపితిగాని కొంగనెరుగ

వామనావతారమున బలిని మూడడుగులడిగి । త్రిభువనమాక్రమించితి గాని
గోపిదేవి నేను కొంగనెరుగ ।
పరశురామవతారమున వసుధరాజులనెల్ల । యిరవై యొకమారు బరిమార్చి
పృథివియేలితి గాని గోపిదేవి నేను । కొంగజూడా
శ్రీరామావతారమున సిరులు అనుభవించి। దురాత్ము రావణుద్రుంచియేలితి గాని
గోపిదేవి నేను కొంగనెరుగ ।
బలరామావతారమున పుడమి నాగటి నెత్తి ।
క్రూర దైత్యులదునిమి ధరణియేలితి గాని । గోపిదేవీ నేను కొంగనెరుగ
బుద్ధావతారమున ముద్దులు జూపించి । గొల్లముద్దియలతో ఆటలాడితి గాని
గోపిదేవి నేను కొంగనెరుగ
విల్లానువిరచితిని మల్లాలజంపితి । రణయుద్ధములోన కంసుజంపి
కాళింగిమడుగొచ్చి కలికి నాగులయొక్క । కన్నులా విషములు పిక్కటిలగా
పడగమీద పాదాలు పరగమోపియు నేను । తాండవం చేసితి తరుణి అప్పుడు
కొంగయొట్టిదొరుక్కగ గోపిదేవి
యేడు సముద్రమ్ములూ యేకమయి పారగా । అక్కడా అమ్రియాకుమీద
వటపత్రశాయినై బవ్వళించితి గాని । మగువరో కొంగ నేనెరుగమ్మ
నన్ను వెరపించేవు నలినాక్షి కొంగనుచు । కొంగజూపవె తల్లి కొంగజూపు
అని నోరు దెరవగా అఖిల బ్రహ్మాండములు । తనయుని కుక్షిలోనిండియుండెను
పారేటి కాల్వలు పర్వతమ్ములు చెట్లు । పాతాళములు పెక్కు బ్రహ్మనదులు
చంద్రసూర్యులు సప్త సాగరమ్ములును । త్రిభువనంబులు జూచి యాయశోదా
భయమంది వెరచియు తనసుతునకిట్లనెను ।
నా యన్న నీమహిమ బ్రహ్మాదులెరుగరు । వెన్న దానిన్ను నేకన్న బలిమి
కొంగంటె వెరతునని మరచి పల్కితి గాని । మురవైరి మూయుమీ మ్రొక్కెదాను
తనతల్లి వెరచుటకు తననోరు మూసుకొని । మందకును గొంపోకుమువనన్ను
అని పల్కుమాటలకు వద్దుకృష్ణమ్మ వద్దు పురుషోత్తమా వద్దు వద్దని తల్లి మళ్ళిచెప్పె
మూగుద శ్రీకృష్ణమ్మ నుయ్యాలలో వుంచి । భమిడి వుయ్యాల చేరుపరగబట్టి
జోజో మత్స్యావ జోజో కూర్మావ । జోజో అచ్యుతా జో అనంతా
శంఖుచక్రధరా అనియిట్లు యశోద । అంకించిపాడగా అతివలొచ్చి
పెరుగుడు పెరుగిడి యిరుగిళ్ళకుపోయినాను । తరికడవతా పెరుగుతాగిపోరా
అనియిట్లు యశోద అంకించిపాడగ । పొరుగింటి వనితతా బోరునవచ్చి
పాలిడి పాలిడి యిరుగిళ్ళకుబోయినాను । యీడ ముంతల పాలు తాగిపోరా

యేమిసేయుదుమమ్మ యచ్చటికిబోదుము । పందుంనేతికివున్న వెన్నదినెను
అంతటఒకచెలియు అతివేగిరంవచ్చి । చెప్పెనుడిగోపెదేవి చెవినిజెట్టదుగా
మనమెంతపిలిచినా మాధవునిచరియలు । పానుపేలేదమ్మగోపిదేవి
పోదాముందరమ్మ ఆసామితోచూనకు । రారాపుశేలయిక వనయిళ్ళకు
యీరీరుజలజాక్షులందరునుజెప్పగా । వినిగోపిదేవినాకొడుకుముచ్చటెదరా
వారిజాక్షులార మీయిళ్ళగలమంచి । నెయిపెరుగులుబోసిబాలుపెంచు
కొడుకుమంచిదాదుటను అచ్యుతులకు । కాపుంచిగొల్లకజకెను గోపిదేవి
తనతల్లితోనిపలు తనయుడుగుకెరిగి । వారికంటెనుముందుతానుబోయి
యేయిల్లుజూచిన పాయిసపుకడవలూ । యేయిల్లుజూచినా పాలునెయ్యి
యేయిల్లుజూచినా పెరుగులూమీగడలు । వెన్నజాట్లతోను నిండియుండె
ఈరీతిగానుండి గోపికేవిమూర్ఛిల్లి । గొల్లవాడలుదిరిగెను
గలకుంభములన్ని కలశలన్నియునిండె । దండిక్షీరములతోను
కలశతో ఒకవనిత జలకంబుచేబూని । యశోదకాళ్ళకడుగుటకివ్వగా
కలశలోనిరంత క్షీరంబులయిపోయి । సిగ్గుపడియాచేడె శిరసువంచె
వెన్నదిన్నాగుర్తులా కళ్ళజూపారమ్మ । పాల్దాగినదుత్తలాజాడలేవె
యేపాలుయేనెయ్యి యేర్పడకదిన్నాడు । నాకొడుకుముచ్చెనైనిచ్చెదను
నీకొడుకుముచ్చుగాదచ్యుతుల.యోగ్యుడూ । ముచ్చులముమేమాదిముగుదలనిరీ
కాంతలంతాగూడి కట్నాలయిచ్చిరీ । మళ్ళినగరికిజనెను గోపిదేవి
పులికాలుపులికత పాంబాళిగుగ్గిలం । అగరుధూపములచే దృష్టిదీసి
ముద్దాడిపాలిచ్చి సతులచేతికివిచ్చె । గొల్లచేడియలెల్ల ముద్దుగానిరీ
ఆదిత్యవారమున అష్టమిదినమందు । బాయకను ఈపాటపాడినావిన్నా
భక్తిముక్తులుగల్గు పరమాములుగల్గును । పాటచెప్పేదుమీరుబాయకండి

36 సీతాదేవి వామనగుంటాలాట.

వామనగుంటాలాడుదాము వనితజానకీ ।
పామజవరదారావయ్య నాస్వామిరాఘవా ।
ముత్యాలవామనగుంటాల పీటలుంచూకూని ।
మాగుదపీత మనమిద్దరమాడుదామటే ।
వజ్రాలవామనగుంటాల పీటలుంచూకూని ।
వనితమనమిద్దరమాడుదామటే ।
కెంపులావామనగుంటాల పీటలుంచుకొని ।

సొంపుతో మనమిద్దర మాడుదామటే ।
రత్నాలవామనగుంటాల పీటలుంచుకొని ।
రమణిసీతా మనమిద్దర మాడుదామటే ।
పచ్చాలవామనగుంటాల పీటలుంచుకొని ।
పణతీ మనమిద్దర మాడుదామటే ।
నీలాలవామనగుంటాల పీటలుంచుకొని ।
నీలవేణి మనమాడుదామటె ।
రాముడుకదలెను రత్నంపుచవికెకు రమణిసీతన గూడుకొని।
కర్ణకుండలములు కదులుచుండగాను కాకుత్స్థతిలకుడాడెను ।
పచ్చలబావిలీలుగదల పణతిజానకియాడెను ।
రెంచామమంచాము అవులనూ సీతదీసెను ।
పసిడిదబ్బీలన్ని పందెములుగెల్చి పరమాత్ముడేదీసెను ।
చిన్నబోనుయేలనీవు చెలియజానకీ ।
విభుడుయిళ్ళమన్న నందాలన్ని తానేదీసెను ।
అఖిలబ్రహ్మాండములే ఆటపీటములా ।
పలుధర్మములచేత ప్రజలరక్షించూటె పసిడిదబ్బులా ।
సఖియనీతో ఆటనేడుసంభ్రమాయెనే ।
ఆటచాలానికనూచెలియ పీటగట్టువిగా ।
పీటగట్టుమనిబొంకి పారిపోదురా ।
ఆటకరువై వేలుయివ్వవలె కలిగున్నవోలిః ట్టక అడుగుదాటికదలనివ్వనూ ।
విలువునిలువుమనుచు సీతఆజ్ఞ చేసెనూ ।
స్వామిపైవోణిఅయిన పట్టుకుఅసెను ।
పుడమిలో నెవరయినా ఆటవోడితె ।
కానుకీసమిత్తురుగావి వేలుయిత్తురా ।
నేనుగెలిచినా వోడినానీసొమ్ముగాదటే ।
నీవుగెలిచితేను నాసొమ్ముగాదటే ।
భరతలక్ష్మణాలువింటె నిన్నుగేలిచేతురే ।
నావారంతావింటే నవ్వుకొందురే ।
నాలుచాలుసఖియ జాణవందురే ।
దొడ్డనేర్పరివందురే ।
అయితేసీతా నాచేతిలో యేమివున్నదే ।
ముప్పదికోలాదిముత్యాలుపతకాము ముగుదపుచ్చుకో ।

పదివేళ్ళనున్నవి బంగారుబటువులు పణతిపుచ్చుకో ।
చంద్రకాంతులదీప్తి శోభిల్లుచున్నట్టి కిరీటమున్నదిపుచ్చుకో ।
మామగారునాగవల్లినాడిచ్చిన ముద్రికయున్నదిపుచ్చుకో ।
పడకటింటిలోన పదిలక్షలుజేయుపానుపున్నదిపుచ్చుకో ।
అయితేసీతానాచేతిలోను యింకాయేమియున్నదే ।
కోసలరాజ్యామంతా కోమలియున్నది యేలుకోగదే
గొల్లదాన్నికానుస్వామి పల్లెకేగిచల్లఅమ్మను ।
అయితేసీతానాచేతిలో నింకానేమియున్నదే ।
ఏనుగులుగుర్రములు హెచ్చంవలములున్నవే ।
పురుషరాజవునీవు భూమీశుడవుగనుక రొక్కమటునీకెదగుగాని ।
యాచక్కట్లునాకేలజెప్పేరు యికమీరుస్వామిరాఘవా ।
నవ్వుకొనుచు సీతశేచిపోయెను ।
అటుగంటం స్వామిచేతికిచ్చిరి ।
చైత్రశుద్ధనవమినాడు ఓడినందుకూ ।
చిల్లరనగలన్నిదీసి సీతవోలియిచ్చేను ।
అరువైవేలుకాంతకు అరణమిచ్చేను ।
నవ్వుకొనుచుసీతతాను నూనెకేగనూ ।
కౌసల్యాదిఅత్తలంత చూచినవ్వేరి ।
భూపుత్రిమీదంపతులలో ఎవరుగెల్చిరి ।
రమణినీవుఓడినావ చంద్రకోడనా ।
మీకోడుకుగడుసెగనుక డిబ్బిదీసెను ।
కానుకలందియుపుడు మీకుతెచ్చియిచ్చును ।
మారిదియాశతకీర్తియూర్మిళసుగుణలందరు మాబావతోడు ।
గెల్వులన్ని విన్నవించుచు ।
అనగవిరునవ్వునవ్వి బావతోడి పదివేలకట్నమిచ్చేను ।
భరతశత్రుఘ్నులంత పణతిని పరిహాసించిరీ
అనుచుదంపతులుకలిసి అధికసంతోషమునమండిరి ।
పుడమిలో ఈపాటబాడిన పుణ్యకాంతలు ।
సీతారాములవరెనుగూడి వర్ధిల్లుచుందురు॥

37 శివుడు పాలారగించుట.

మహాదేవుడను పేరశివభక్తుడొకడు । ఉదయానపొరుగూర కేగెంచదలచి
పిలచెనుతనముద్దుపట్టిదగ్గరకు । పొరుగూరుకేబోయి పొలతినేవత్తూ
మాయమ్మమాతల్లి మాచిట్టిబొమ్మ । మీబొమ్మలకునెల్ల పాత్రికలుదెస్తు
కొమ్మపొరుగిళ్ళకు పోబోకుసుమ్మి । బాలలతోగూడి కయ్యాలుదేకు
పూనినమావ్రతం తపబపకుండ । గుడికేగినిత్యమ్ము కుంచెడుపాలు
అనుదినంశంభునకు నైవేద్యమిమ్ము । అనివిన్నవించియు జననిజనకుండు
తల్లివెళ్ళంగాను తరలాయతాక్షి । కాళ్ళుముఖమునగడిగి స్నానంబుజేసి
శుచిశుభ్రమైతాను శేగనువిడిచి । గోక్షీరములన్ని మరగంగగాచి
కొలిచికుంచెడుపాలు కొలలోనుబోసి । కొలచేబూని శివుద్వారంబుజొచ్చి
పాలకొలశివుని ముందరబెట్టి । అరగించుమిదేవ హరహరయనిన
అరగించకహరుడు నురుగునముదాగ । మరివచ్చిచూచి నామకరిగ్గకుండె
క్షీరంబుచేకొనవు యేలసర్వేశ । త్రాగుటకుచాలవాకాగనులేదా
కాటనబోయెనా మీగడలేదా । సాచైనగలిసెనాపరమాత్మదెలుపు
కొలవెలితాయెనాకుంచెమూలేవ । వుట్టిమీదటికలోవున్నదినెయ్యి
అదిఅయినవడ్డింతు నీవారగించు । చిన్నటుకమీదను అరిసెలున్నవిగ
అదిఅయినవడ్డింతు నీవారగించు । పినభద్రుడుజాతరవేడుకలలోను
పాయసంబెట్టింతుబంగారుతండ్రి । సోశేశ్వరునిపెళ్ళి చూడబోతాము
పాలారగింపుమీ ఓపరబ్రహ్మ । యెన్నివిధములయేడిన యేలదయరాదు
కటకటాపోయికన్నీరునించి । దిగులుపడిధరగూలి మూర్ఛలునొంద
కాలుచేతులుకొట్టి కలువరంబొంది । తెప్పిరిలితెలిసితాచప్పునలేచి
భుజియించుమని తెల్పిగుడ్లెర్రజేసి । యీపాలుత్రాగవని మాబాపువింకె
చంపుదురుయికనన్ను సందేహమేల । యెప్పటికినాముప్పుతప్పదుయనుచు
యిచ్చటశిశుహత్యయిపుడుజరుపుదును । అనియాడుచెలిపల్కులాలించిగౌరి
కటకటశిశుహత్య మనకేలనయ్య । పాలారగింపుమాపరమేశ్వరుండ
బాలభక్తికిమెచ్చి ఆసాంబశివుడు । కోలతోపాలెత్తి తానారగించె
నన్నింతవేచితివి చిన్నదాన్నగుట । కరకంతయీమాట గైకొనకున్నా
కొట్టుదునాచేతి కుంచెకోలతోను । అనిబల్కి ఆకన్య యిల్లుచేరంగా
వూరికిబోయినాతల్లి దండ్రిలు । యెదురుగావచ్చినా బిడ్డనుజూచి
యెదుండిన పీవి యెలనాగజెప్పా । బాలయొక్కడాసి అడిగ నీవి
మీరుచెప్పినట్టు శివునికేపాలు । అరగింపుచేసి అమ్మయిపుడొస్తి

ఈశ్వరుఁడురొచ్చోట పాల్దాగునమ్మా । నక్కకుబోసితివో కూలసేసితివో
ఆడేటిబాలలకు బోసివచ్చితివో । తెలియనచూతాము యీకన్యమహిమ
అనితాఁబోయచు తెల్లవారంగ । మరునాడుతాలేచి శివభక్తుడంత
గోక్షీరములుగాచి కొప్పెరలబోసి । బోరునవమళ్ళివు ద్వారంబుజొచ్చి
తెచ్చినఆకోల శివసన్నిధుంచి । అరగించుమిదేవ హరహరాయనగ
చిరుతబోయీవారని సన్నిధినిల్చె । ఆరగించుటలేదు ఆసాంబమూర్తి
ముక్కంటిబిల్లడే ముద్దుగుమ్మా । లింగమూర్తియు అరగించడిప్పుడూ
ఓబాలయున్నటకి వల్లడేపాలు । పొట్టజీల్చునిన్ను పొడుతునయంచు
శీఘ్రినమతినపుడు శిక్షజేయంగ । హాశివశంకరా హరహరాయనుచు
బాలస్మరియించెనూకైలాసపతిని । పార్వతీపతితన పాక్రింబుతెరచి
కన్యనభక్షింప కడుప్రీతితోడ । కూతురుమహాత్మ్యంబు జూచిజనకుండు
అధికదుఃఖముతోడ సతికినిదెల్పె । అతిశోకమునతల్లి వాడలుచువచ్చి
కూతురుగుణములు మదినిదలపోసి । చిత్తమ్ముఅంతాను శివునిపైనుంచి
చక్రిధరులకుతన [illegible]మొక్కె । బొమ్మలనాడవే నాముద్దుగుమ్మ
చెంగునారావమ్మ ఓకలాకంఠి । సుజ్ఞానగూడువండు చెలులతోగూడి
నీవాడుబొమ్మలు రెవ్వరికిస్తు । పసిపుత్రిబాలాది బంగారుబునీవు
వినువిడచిమేమెట్లు జీవించగలము । సుతకునుకైవల్య పదవిచేకూడె
అనుచుశోకించి దంపతులుయేగ । యీపాలమంజరీ పాడినావిన్నా
పంచపక్షంబుల పఠనజేసినను । కైలాసవాసులయి ఘనముగానుంద్రు
శంకరానీపాద సన్నిధిజేర్చు । జనులనందరి నేలు జనలోకసంద్య॥

38 శకుంతల సీమంతము.

దుష్యంతునిరాణికిని । దోయజగంధి శకుంతలకు
గర్భపుచిహ్నలు గలిగినతోనే । కాంతకపాపెచ్చెను కాంతులుచాలా
అన్నమురుచించుకతినదూ । ఆకలిసలు మానదు కోకిలస్వరముకబెదరు
కోవలి కోరునఫలపు । అశ్రమవాసులగనదు ఆసించదుతానతిరసము
చింతచిగురులనగోరు । చేమంతులనటగనబోదు
పుల్లటిఫలములగోరు । ఒల్లదునదునవనాతి
ఓకలింకలతిఘనమాయెను । ఓర్పులకరువాయెను
పతికబట్టిటకెత్తుగట్టె । పలుమారుపవళించు
చెక్కుడికంకమునన్ననెబారు । నదుములావుగాతోయమార

ముఖము వెల్లనై ముదితకు యొప్పె । నింతియురంబులు నింపుగ పెరిగే
ఆచందముగని చెలులలా । ఆయింతికి తా మిట్లనిరి
అన్నము తినవింపాయె చేల । ఆకలిగాదని యేర్కొనవు
కోకిలస్వరముకు జెదరెదవు । కోరుచు మెత్తని నుప్పులను
ఆశ్రమ వాకులు లగనవు । ఆసించవు నతిరసము
ఓకిలింతలతిఘునమాయె । ఓపిక లేకను పోయె
బట్టలు నెత్తుగ బరచి । పన్వలింతలతిఘునమాయె
గర్భచిహ్నములివిగావా । కామినిదాచెద వేలా
చెప్పెదమిప్పుడె చెలియా । చెలగుచు నాకిణ్యానకు
అనుచు సతులు నపహాస్యములాడ । అతివకు తామస మెచ్చె
బొబ్బరి రొట్టెలు గోరె । పాలతులు తెచ్చిరి చాలా
విప్పరి పేలాలడుగా । నింతుల వేసిరి వేగ
ఊచబియ్యము నుగోరా । ఊవిదలు తెచ్చిరి చాలా
కందవడి యాములు గోరా । కాంతలు వేచిరి వేగ
పుల్లరేగులను గోరు । పూబేనినెలగ నబోదు
రెండవ కాకలకుయింతి । నడలుటగన పూబంతి
తల్లికి జెప్పవదమనుచూ । తక్షణమె గౌతమికడకేగి
చేడెగుణంబులు జెప్పి । నెరపుమనిరి సీమంతము
రాజాశేటకై వచ్చి । రమణితో గలసిన నాడె
గర్భము నిలచెను సుతకు । కబురంపుము ఋషిసతుల
అనవిని గౌతమి వేగా । అతివను జూచెను పేరిమా
హార్ష మొందుచును చాలా । అతివకు జేసెను సేవ
అమరించెను పండ్లూ । తరుల ఫలంబులు గోసి
తరుణికి యిచ్చెను చాలా । చందనతరువుకడకేగి
గంధపుచెక్కలు దాతెచ్చి । బండరాళ్ళపై రాచి
భూమిని దీసెను గంధంబు ।
అడవిపువ్వులను దెచ్చి । అతివకు దువ్వెరితలను
గోరోజనముల దెచ్చి । గొబ్బున నుంచిరి నుదుట
పర్ణశాలయందంత । పడతలు బెట్టిరి ముగ్గులను
మామిడాకులను దెచ్చి । మగువలు గట్టిరి తోరణము
గౌతమియందరకపుడు । కపురుబంకెను గమ్మమంచు
సీమంతంబును చేయు । చేరిరి చెలులాతోట

ప్రేమతోయొకసతియపుడు । బెట్టెనుబేలపువుండలను
ఇంతికొక్కసతియపుడు ।
ఇచ్చెనునివ్వరిచుటుకులను । వాతికొక్కసతియచట
నయముగబెట్టెనుదుంపలను । శాకుంతలకొకకాంతి
శాకంబులుదినిపించె । పృథ్వీదిసెదుయీపతికి
పుట్టెనుపట్టపురాజనుచు । మంచిముహూర్తమునందు
మగువనుకూర్చొబెట్టి । ఇంపుగపాడుచుసతులు
ఇచ్చిరిమంగళహారతులు॥

39 శ్రీ కన్యకామ్మవారి పాట.

శ్రీరాములకుమ్రొక్కి సీతకునుమ్రొక్కి ।
గణనాథునకుమ్రొక్కి శరకంతుమ్రొక్కి
మునులతోసూతుండు మునుచెప్పినట్లు । కన్యకాచరితంబు కరమొప్పచుండ
చెప్పెదవినుడిమీరు చిత్తంబులలర । శివుడుపార్వతిపెండ్లిచేసుకువచ్చి
కయిలాసగిరియందుకరమొప్పచుండ । కొలువుకూటమునందు కూర్చున్నవేళ
కరమొప్పసురలెల్లకానుకలొసంగ ధనదునిజూచియా తరుణేందుధరుడు
దివినుండివచ్చియీదేవతలంత । కానుకలనుమన కర్పించుచుండ
భూలోకవాసులుకానుకలుమనకు । లేకున్నహేతువదెల్లమనియడుగ
తారకాసురభీతితరలిదిక్కులకు । పారిరిజ్ఞానులౌ వైశ్యులులేక
కానుకలురాకుండె గౌరీశయనగ । నీకుండుధనదుతో నిట్లనిపలికె
వాణిజ్యగోపరిపాలనాదులను । వ్యవహారములనిచ్చి యవనిసురాళి
గంధర్వవరులచేగనిరిశాపములు । అతనిమదితెరిగి శశాంకధరుండు
వైశ్యులభూలోకవాసులజేసి । ధనకనకాదులు దద్దయునొసగి
వస్తువాహనధాన్య బహుమతినొసగి । రత్నపరిమళాదిపశ్రేష్ఠలనొసగి
క్రయవిక్రయంబులనయబుద్ధినొసగి । రమ్యనగానందరాజ్యలాలించి
రక్షించుమముదేవయత్నరాజ్యశ్రీ । యనిశంకరునివేడ నభయంబొసంగి
అతిసంతోషమునమందుడనశంభుడనిరో । మరికొంతకాలంబు జరిగినవెనుక
వైశ్యులుశివద్వారపాలకులయియుండ । వారిమీరగను దూర్వాసమునివచ్చి
హరునిదర్శింపబోనాటంకపరుప । రోషంబుచేగొప్ప శాపంబొసంగ
మానదుమునీంద్రునకాసనంబిచ్చి । రోషంబువారించికూర్చుండబెట్టి

బ్రహ్మాదిదేవతలు భవునిదర్శింప । వచ్చినవారికినిచి పీఠములు
కౌలవుననుండియాకోమట్లుజూచి । బహుశాపములమీరు పతితులయియుంట
కైలాససుఖమునకర్హులుకారు । భూలోకమునకేగి పుణ్యాత్ములగుచు
శాపములన్నియు బాపుకొనిమీరు । శుద్ధులయి కైలాస సుఖమొందుడనిన
వినివైశ్యులందరు వెతజెందివేడ । కరుణించిచెప్పెనా కైలాసపతియు
భూలోకమునమీరు పుట్టినవెనుక । నగరేశ్వరుండను నామంబుచేత
అచ్చటవెలసి మిమ్మాదరించెదను । శ్రీగౌరి వింధ్యవాసినియనుపేర
వెలసియిష్టార్థములనిచ్చుచునుండు । అన విని నారాయణునిజేరి మ్రొక్క
పార్వతీనాథుడు పల్కినరీతి । భూలోకమున మీరు పొలుపారుచుండ
ధరణిమీపురజనార్దనుడనవెలసి । శిరిగూడమిమ్ము రక్షించుచుండెదను
అనవినివైశ్యులత్యానందమంది । విష్ణుదేవునిపాదనివేడుచునుండ
వైశ్యులనుజూచియావాసుదేవుండు । వసుమతికిప్పుడుబోవకతప్పదనుచు
భూలోకమునమీరు బుట్టినవెనుక । జగతినిభాస్కరాచార్యుడనంగ
కోమట్లకెల్లనుగురువయిపుట్టి । ధర్మసూత్రంబులుదగుబోధపరచి
పిదపకైలాసపదవిత్తుననగ । ఈశ్వరునాజ్ఞచేవిలనుదయింప
నారదమునియొక్కనాడువైశ్యులను । జూడవచ్చిన గని శుభముమాకనుచు
నర్ఘ్యపాద్యములిచ్చి యామునికిమ్రొక్కి । వారికష్టంబులువరుసతో దెల్ప
మునినాథసుక్షేత్రమొక్కటిదెల్పు । మనమునిహిమగిరికతిసమీపమున
ఘనవశిష్టాశ్రమమున కామధేనువర । గర్భమందొక్కవత్సరంబున్న
కుడిచెవిలోనుంచి వడిపురుషగణము । వామకర్ణంబున వనితాగణంబు
బుట్టుదురందునపూతాత్ములనుచు । దెల్పినారదముని దివికేగుదెంచె
నారదవాక్యానుసారంబుగాను । హిమగిరివసిష్ఠాశ్రమముజేరి
కామధేనువుగర్భంబులోన । వసియించిబుట్టిరి చెవులలోనుంచి
వరుసబేరునిగూడి వనజగర్భుండు । పుష్పకంబెక్కి యాభూమికేతెంచి
ఆబాలురకు జాతకాదులొనరించి । వుపనయనాదుల నొప్పగాజేసి
అరదంబుపయిజేర్చి ఆబాలకులను । తీరగుగౌతమీ తీరంబుజేర్చె
అరుదగుపెనుగొండయను పురమొకటిగల్పించె ।
ధనకనకసంపదల నలకపురముకన్న చోద్యంబుమైనట్టిపురము
మణిమయసౌధాళి మహితవనాళి । భూలోకవైకుంఠ పురమనదనరె
వర్ణింపశేషుని వశముగాదనగ । దీనికిసన్నిధి దివ్యమానట్టి
ఘనపురంబులు పదునెనిమిదిగాగ । విశ్వకర్మసృజించె వేడుకతోను
వరజగన్నాథాఖ్య పురమాదిగాగ । గ్రాసంబునకునిచ్చెకమలోద్భవుండు

పాలుపారు పెనుగొండ పురమునేలను । శ్రీవింధ్యవాసినిశ్రీనగరేశు
లనేకకులజనార్దనులనగ । వెలయుదేవతల కోవెలలుగట్టించి
సకలోత్సవంబులు జరుపుచునుండి । భైరవాదులనెల్ల భక్తిపూజించి
వ్యవహారముల నెందు వాసికెక్కెను । దానధర్మంబులు మానకెప్పుడును
ముదమున పెనుగొండ పురవాసులయిరి । అపుడు శాలంకాయనాఖ్యమునికిని
మ్రొక్కి-ధర్మంబులు చక్కగావిన్ని । కుసుమశెట్టియనంగ కోమటియొకడు
ఈశ్వరారాధనయింపారసేయ । నీకుం పుత్రకామేష్టిసేయంగ
పుత్రులుపుత్రికలు బుట్టెదరంచు । పుత్రులుగలిగిన పున్నరకమొదలు
సేకున్నగతులు లేవండ్రు ఋషులని । యనికుసుమాంబిక తనపతికి మ్రొక్కి
బహుచింతగుందిన భార్యనుజూచి । భూరిధర్మంబులు బోధించిచెప్పె
పూర్వజన్మంబున పుణ్యంబులేమి । నేనికిప్పుడు నిట్లు చింతింపనేల
పూర్వజన్మంబున పుణ్యమేమయిన । జేసియుండితిమేని సిద్ధించునన్న
పుత్రికామేష్టిచే భూతేశుగొలచి । ప్రార్థించగానిచ్చునట పుత్రులను
యనిపుత్రికామేష్టి యారంభమంగ । పరమేశుడప్పుడేతెంచి తనుజూచి
వనజాక్షి భువినొక్క వైశ్యుడుండు । పుత్రులకోరుచు పుత్రికామేష్టి
చేయుచున్నాడు శీఘ్రంబునేగి । పుత్రులనిమ్మని పురవాసుండనిన
గౌరిపుడమికివచ్చి కరుణవైశ్యునకు । ప్రత్యక్షమగనున్న పదములకు మ్రొక్కి
దీనులయివేడగా దేవియిట్లనియె । కొడుకులుకూతుండ్రు కులముద్ధరింప
గల్గుదురని వరంబులునిచ్చిచనియె । బ్రహ్మాదులను భక్తిపూజించి
విప్రోత్తములకిచ్చె వివిధదానములు । హరుడుగౌరియు కుసుమాంబగర్భమున
కరుణతో కవలలుగా నుద్భవింప । బ్రాహ్మణులనుపిలచి వైశ్యోత్తముండు
జాతకర్మాదులు జరిగించియువల । విద్దెబుద్ధులునేర్పి వృద్ధిబొందంగ
అపుడుకన్యకు పరిణయముసేయదలచి । జననంబు నేయునాసమయంబునందు
అటశౌనకాదులకా సూతసూతి । చెప్పినరీతిగా జెప్పెదవినుడు
ఘనుడుశాలంకాయన మునీశ్వరుండు । విష్ణువర్ధనుకథ విశదంబుగాను
వంశక్రమంబును వర్ణించెనపుడు । అనవిమార్కండేయునహోముని ఆశ్రమంబరన
రాజమంద్రంబనుపురము నేలెడు । రాజనరేంద్రుగర్భమున
వైశ్యశాపంబున వరచిత్రకంఠు । డనెడుగంధర్వుడు యవతారమొంది
విష్ణువర్ధనుడనవిఖ్యాతినొంది । రాజమహేంద్రాఖ్య రమ్యపట్టణము
తనరాజధానిగా దగనేలుకొనుచు । కులధర్మములనెల్ల కొదువలేకుండ
కొమరొప్పపల్పుచు కొలువుసాగించి । మంత్రితోనిట్లనుమనుజేశ్వరులను
యొనిమిదినాళ్ళకు యేతెంచునటుల । రావించుమనిన యారాజాజ్ఞభటుల

పంపించిచాటింప పదివేలనృపులు । సకలాయుధంబుల సంహతితోను
జనుదెంచియుండగా జగదీశ్వరుండు । చతురంగబలముతో చనుదెంచి యపుడు
విఖ్యాతిసర్వదిగ్విజయంబు జేసి । తీర్థయాత్రలు నెల్ల తిరిగి సేవించి
రాజమహేంద్రపురంబు తా జేరి । పెనుగొండమహిమంబు విష్ణువర్ధనుడు
వర్ణింపుమింపు ఆవైశ్యులువచ్చి । విష్ణువర్ధనునకు వినుతులు సేయ
అందుకుసుమశ్రేష్ఠి యను వైశ్యకులుడు । సకలభూషణముల కానుక లిచ్చి వేడి
పెనుగొండకు వేంచేయ పెద్దగా కోర । పెనుగొండకేతెంచి వినయంబుతోను
శివకేశవులభక్తి సేవించిరాజు । ఆకుసుమశ్రేష్ఠియొకాత్మజ జూచి
అతిమోహమున విరహాగ్నిలోమునగ । అదిగనుగొని మంత్రియా రాజుతోను
వాసవియనుకన్యకోప బుమారు । ఆశజెందితివింత కతిచింతయేల
ఆకన్య దెచ్చి మీకర్పింతుననియు । కుసుమశ్రేష్ఠిని మంత్రిగాంచిచెప్ప
వాసవియనుకన్య వనజాతాక్షి । విష్ణువర్ధనునకు వేడ్కనిమ్మనిన
కుసుమశ్రేష్ఠియు బహుకోపంబుతోను । వైశ్యకులోత్పన్న వాసవిమిన్న
ధరనురాజులకీయ తరముగాదన్న । అనిపల్క విష్ణువర్ధనమహారాజు
పటురోషమున పెండ్లియాడ్దనిపల్క । అప్పుడుకోమటులతిభీతిజెంది
ప్రభువులకోపంబు ప్రళయకాలంబు । అతివనిచ్చినమనకపకీర్తివచ్చు
నియ్యకున్నను బ్రతుకనియ్యడీరాజు । వైశ్యులవెల్లనువసుమతిలోన
వెతకిచంపించునీ విష్ణువర్ధనుడు । కోమటులపుడగ్నిగుండమేర్పరచి
చారుదోవవాసవి తరలాక్షి జూచి । తనతండ్రితోడ నిట్లని చెప్పదొడగ
వరమునచేనీ నీకూతురనయితి గాని । ఆదిశక్తిని దేవతారాధ్య నేను
రూఢిగానా నిజరూపంబు నీకు । జూపింతునని విశ్వరూపంబు జూప
ఆరూపమును జూచి యతిభీతినొంది । చేతులు మోడ్చి నిశ్చేష్టుడై యుండ
ఆవిశ్వరూపంబు నపుడుచాలించి । వాసవిరూపంబువనజాక్షిదాల్చి
జనకునితోగూడ సభకు రాజూచి । మెండుగా నానూటరెండు గోత్రముల
వారుభార్యలతోడ వచ్చిరా సభకు । సభలోన భాస్కరాచార్యులకు మ్రొక్కి
చిన్నబోయినకుసుమశ్రేష్ఠిముఖంబు । కూతురుభావమెటులున్నదో చెప్పుమని
యిప్పుడువీరితో నిప్పులోబడగ । నొప్పునోయొప్పదో యొప్పతియనగ
మిన్నకతనతండ్రి యున్న సమయమున । తనవిశ్వరూపంబు తండ్రికి జూప
ఆశ్చర్యమున వైశ్యులందరు నుతింప । విశదంబుగా తనవృత్తాంతమెల్ల
దెలిపెను నగరాలకును తేటపడగ । తగనూటరెండుగోత్రజాల రావించి
కోరినవరములం కోమరొప్పనొసగి । యొప్పటికన్యయైయెదుటనునిలచె
గురువులుతమశిష్యకూటంబు గాంచి । నిలనుమేరినకంబులివ్వనివారు

తెలుచన ధోలోకములు జెందగలరు । అప్పుడుమాండవ్యమహామునీంద్రుడు
వాకన్యకప్పుడు మేనరికంబువ్రాసె । తనమాగుమారుతురు తగదనితలచి
అన్యకన్యలపెండ్లి యాడంగరాదు । తెలియక వరియించితేపాపమగును
తల్లిగాభావింప దగునన్యకన్య । యనుచునగరాలకునన్నిధర్మములు
వర్ణాశ్రమాచారపద్ధతులు దెల్ప । నపుడుశాలంకాయనాఖ్యతపసుడు
శిష్యసంఘుంబుతో చెలగమచ్చి । సభకువెంచేయవైశ్యాగ్రగణ్యుల్ మ్రొక్కి
వుచితాసనంబులనుంచిపూజించి । విష్ణువర్ధనుభావమునుచెప్పి
అగ్నిప్రవేశప్రయత్నంబుగొల్ప । శ్రీకృతిగోత్రప్రవరలు దెల్పుచును
భూసురశాపంబు బోవుటకొరకు । వహ్నిగుండంబులోబడినమీకెల్ల
కైలాసవాసంబు గలుగునుమీకు । అనిచెప్పిబ్రాహ్మణండాశిషంబేగ
గరిమతో వైశ్యులుగురువునుగాంచి । మామీదకరుణంబ్రమాసవేడికొనగ
తనువశెట్టియు నగ్నిగుండమేర్పరచ । ఖిలమాణమనభృత్యవరునింపించె
అతడేగినగరేశు ఆలయంబెదుట । ముఖ్యాగ్నిగుండంబునుముందుగల్పించి
మహనీయవాసవాంబకు పెండ్లియనచు । చాటించిచెప్పిన పాటితెరవులను
పెంపుమహాతలంబు పెంపారనునిచి । పరిణయోచితమయి నవరశానుకలను
శుభలేఖలనచాలసొంపుగావ్రాసి . రేపటిరోజున రేడేగుదెంచు
వాసవాంబకుపెండ్లి జేసెదమనగా । వైశ్యాదరి నినేదువారములందు
వరుసగాపూజింపవలయునటంచు । పిరివియాగవనంబువిడిదిగానిల్పి
హితుడైనతనపురోహితునిబంపించె । అవ సవీమాయ నలదుమాయిమరచి
యేమిదెలియకనతడేమరివుండె । అప్పుడావాసవి భ్యంజనముచేసి
నీరొత్తిరిచెలులందరుగూడి । కురులునున్నగదువ్వి కొప్పుగాముడచి
నుదుటనుతిలకంబు నొనరంగదిద్ది । నఖశిఖాంతముభూషణములనుబెట్టి
తహతహలాడుచు తల్లియిట్లనియె । వాసవిమాతల్లివరమునగంటి
నీముద్దుముచ్చటలేమినేగంటి । కోపనినేట్లగుండంబులోన
పడద్రోయునగునమ్మ పద్మాయతాక్షి । అనివిలపించుచురాజానుపెనుగొండ
లలితాంగినీకింతలావణ్యమేల । వేశ్వరుబొమ్మలపెండ్లిండ్లుచేయ
నెవ్వరుమాయింటసిభరాజగమన । చిలుకలకు పలుకులుచెప్పనెవ్వారు
రున్ననోములునోచినోచయేతాత్తిగంటి । నెలతలందరునన్నుమెత్తురనుకొంటి
పైడిగిన్నెలలోన పాలుసెయిబోసి । పంచదారయొకింతమించగావేసి
బహువిధంబులలోలపాడిత్రాగింతు । నీముద్దుపలుకులుసింపుగావినుచు
పాలతినీబుద్దులకలరుచునుంటి । వ్రతములకెల్లనుఫలమింతగలిగె
పుత్రికావేష్టితపాలతిశంకరుడు । వినుమాకునిచ్చెనతనయనుజేసి

కలికితొమ్మిదినెలలుకడుపులోమోసి । పెంచిననందరి విడచిపోదగునే
నీముద్దుమోముయెప్పుడుచూతుననుచు । శోకించుచునుంటివో బంగారుతల్లి
అగ్నికీలలకట్లుఅప్పగించెదను । బ్రహ్మవిష్ణాదులు యీపాటువినిన
రొకరుచెప్పెద మాకేది త్రోవమ్మ । అంతవిరూపాక్షుడాకన్యజూచి
యేలపుట్టితివి మాయింటనోయమ్మ । అనివిలపించుచున్నట్టిసమయమున
తననిజరూపంబు తల్లికినిచూపె । కనులచూడగలేక కాంతలందరును
కనులుమూసుకొనంగకన్యయునిలచె । కుసుమశెట్టియునెల్లకోమట్లుగూడి
తగువారితోగూడనూరెగగుండములు । రెవ్వరెవ్వరికేదియేదియటంచు
మండుచున్నట్టిగుండములలోన । శిఖిజ్వాలలుల్లుకొనిచెలరేగుచుండ
పరవిజొచ్చినవహ్నిచల్లనయియుండె। అందులోనుప్రధానమయినగుండమున
పరమేశ్వరధ్యాన పరవశమయిన । వాసవియనుకన్యవహ్నిపయినలిగె
యీమెకోపమునకు యనలుండుజడిసి । ప్రత్యక్షమయివాసవాంబకిట్లనియె
యిటువంటిఘనుల నేనెట్లుదహింతు । దహియింపదురితంబుతప్పనేయనగా
చేతులుజోడించి చిచ్చులోయుంచి । బయటకువచ్చిన వైశ్యులచూచి
మీయందుదయచేతనిమ్మగాల్పకను । యుండితిగాని వాయుగ్రతగనుడు
యనుచుభగభగమంటలాకాశమంట । వైశ్యులందరుతమవనితలతోడ
భూషణంబులుదాల్చిపాలుపారుచుండ । కుసుమాంబమొదలగుకోమటిసతులు
ఆకన్యకాంబకు అభ్యంజముచేసి । సాంబ్రాణిధూపంబుజక్కగాచేసి
పచ్చకర్పూరాది పరిమళములొసగి । మండుచుండెడు అగ్నిగుండములుచేరి
వలగొనిమ్రొక్కిరు వహ్నిపడబోవ । కలగిసాగరములు కలుషములయ్యె
చుక్కలుదివినుండి మిక్కిలిగరాలె । సూర్యచంద్రాగ్నులు సూటులుదప్పె
పరమేశుడంతటప్రత్యక్షమయిన । శ్రీవాసవాంబికశితికంఠుచూచి
తగునూటరెండు గోత్రజులయినవారు । మోక్షసుఖంబిచ్చి రక్షింపుమనిన
వసుధయందిష్టంబువచ్చినన్నాళ్ళు । మోదించికైలాసమునకు రమ్మనియె
వాసవాంబచ్చట వైశ్యులజూచి । యిచ్చటనుండిమీరిండ్లకుచేరి
కన్యకాంబనకొక్క కలశమేర్పరచి । భక్తికాలంకాయనోక్తమంత్రముల
బూజింపగామీరు పుత్రపౌత్రాది । వివిధసంపదలచే వృద్ధిపొందెదరు
కోమటులారామీకులమందుబుట్టు । కుణతులెల్ల కురూపవతులగుదురిలను
యనిశాపమువెట్టి యావాసవాంబ । ఆమాటవినివైశ్యులతిచింతగనిరి
పరమేశుడావాసవాంబనుబట్టి । మహానీయమయినట్టి మధ్యగుండమున
చొరబడనంతలోజూచికోమటులు । తమగుండములయందుతమరు చొరబడగ
పుష్పవర్షముగురిసెపాలుపారనపుడు । వానవాదులనిష్టవరములనిడిరి

ముదముతో కయిలాసపురమునకేగి । హరునిగొల్చి మనఖండానందులయితి
భువిబాలనగరులుఁజదుఃఖమొంద । గురుడువారలమదిగుదరఁబోధించె
వీరలదుఃఖముల్వీని గాఢఘటులు । వృత్తాంతమంతయుఁ నిభీతినొంది
విష్ణువర్ధనునకు వేగదెల్పుటకు । రాజుమహేంద్రవరము చేరంగరాగ
కరమువిశ్వాసించగలవారుగాన । రాజాపెనుగొండకు రాబనులుదేర
చాకులజూచి రాజతికోపమునను । పెనుగొండవిడచివచ్చిన హేతువడగ
కుసుమకోమలిఁ కన్యకోమట్లుగూడి । చిచ్చుఁగోజొచ్చెనని చెప్పగానడరి
కాలమృత్యువుబోలుకూలంబువాల్చి । వేలకొలదులతలగూలంగ వేసె
అపార్వతీకృపను కాపంబుఁజోప । గంధర్వరూపంబుకరమొప్పదాల్చి
బాలనగరులనుచేపట్టి కగడించి । వీరలందరివెంటబెట్టుకొనితాను
కాశిగయాప్రయాగలుపుణ్యనదుల । క్షేత్రంబులన్నియు సేవించియచట
చేయించెనతడు విశేషదానములు । పితృదేవతులకు సంప్రీతిజేయించి
తగనుదీవించి యంతర్ధానమొందె । తగవాతవిష్ణువర్ధనుకుమారుండు
జనకునిసంగతివినిచింతజెంది । కులగురుడౌధౌమ్యుబిల్పించివేగ
పితృకార్యమంత యునతిభక్తి జేసి । తనపరివారంబుతో పెనుగొండవచ్చి
బాలనగరుల నెల్లనిట్లప్రార్థింప । నన్నురక్షింపుడు నారాజ్యమందు
అర్ధరాజ్యమును మీకర్పింతుననిన వినుపించుకొనకయున్నను వారిజూచి
మీకిచ్చురాజ్యంబుచేకొనకున్న । నిపుడుప్రాణములుమీకొప్పింతుననగ
కరుణతో బాలనాగరులాలకించి । కన్యకాంబకునుతులు కావింపదేవి
ప్రత్యక్షమైసప్తరాత్రంబులు । నీతిశాస్త్రములన్నియును బోధపరచి
నిజరూపమునతాను నిలచిదీవించి । నిరాజసుతుడిచ్చిన రాజ్యమర్ధంబు
నాకుపట్టాభిషేకంబుగావించి । విరూపాక్షు గావింపుడనిన
మార్కండభాస్కరుడు । మొదలుగాగలమునులు మోదంబుతోను
కన్యకాంబకుగట్టిరపుడుపట్టంబు । భక్తితో కన్యకాచరితంబువినిన
వ్రాసినచదివినపరమేశ్వరులు । భుక్తిముక్తుల నిచ్చిబ్రోతురుగాక

40 సుభద్రసారె.

చిత్రింపుపాంజోళ్ళురత్నబాగడల్లూ । అర్జునుడుందోడిగ వేఅపడకటింట్లో
నడుమువాలుగుడిశలనవరత్నసేతా । తలాపిదిక్కునా తామారగోపెట్టి
పాన్పుమీదపవళించె పద్మనాభుడు । అకిదుగోపోకిదుగో అడకత్తెరిదుగో
మున్నంపుకాయిదుగో చుట్టిన్యవీమే । అకేలపోకేలఅడకత్తెరేల

సున్నంపుకాయేల చుట్టియ్యనేలా । అనగపార్థుడునవ్వి అతివకిట్లనెనూ
పున్నమ్మనాడయిన బూరెలొండుకుని । పుణ్యడారమ్మనిపిల్చిరెమీవాళ్ళు
అమావాస్యనాడయిన అట్లువండుకొని । అల్లుడారమ్మనిపిల్చిరెమీవాళ్ళు
కనుమనాడయినానుగారెలొండుకొని । కామూడారమ్మనిపిల్చిరెమీవాళ్ళు
మావాళ్ళుపేదవాళ్ళుమాకేమిగలదు । పెట్టగలపెద్దింటపెండ్లాడితేను
అచ్చటలుముచ్చటలు అన్నియునుజరుగు । అతివపల్కులువిరిగుడ్లెర్రజేసి
ఎడమమీసందువ్వెపాంకోళ్ళుమెత్తి । పాంకోళ్ళతోదన్నిపక్కననవ్వె
ఘొలుఘొలుమనిగోడపైకెగిరి । వంటిసామ్ముతీసి భరిణెలనుంచి
మాసినబట్టగట్టిముసుగులువిప్పి । ముత్యాలముద్దున్నిచంకబెట్టికొని
గంటలాబొల్లుచెట్టపట్టుకొనివెళ్ళెనే । సూభద్రఅన్నవాకిలకు
వాకిట్లవారన్ననిదురజయవించె । అంతిపురిశునివదినెయొకరునవచ్చి
ఆడబిడ్డనుజూచిఅతిజాలిజెంది । నిద్రవోతున్నావునీలవర్ణుండ
నీచెల్లెలువచ్చిందినిద్రలేవయ్యా । నాముద్దుచెల్లెలాయేమెసుభద్రా
రోసుకుంటెంగగుర్రాలుండంగ । హోదాలువుండగాపల్లకీలుండ
బంటులావుండంగ•బానిసలుండంగ । కాలినడకలతోనుఒంటరిగనీవు
విడిబడివచ్చుటకునగరద్దమేమె । పున్నమ్మనాడయినబూరెలొండుకొని
పుణ్యడారమ్మనిపిల్చిరేమూవాళ్ళు । అమావాస్యనాడయినఅట్లువండుకొని
అల్లుడారమ్మనిపిలిచిరెమూవాళ్ళు । కనుమనాడయినానుగారెలొండుకొని
కామూడారమ్మనిపిల్చిరెమీవాళ్ళు । పుల్లవిరుపూటాటలాడిపురుషుమావన్న
గుడ్లెర్రగాజేసిపాదానదన్నె । మాటలుచునువస్తినీఅన్నామీకడకు
చెల్లెలనువోదార్చిచేరంగదీసి । కంటతడిబెట్టకుమికాంతరోనీవూ
దండెమునావున్నాయి కొత్తచీరేలు । యిదుగోనెచెల్లెలా నీకుఅరణమ్ము
పెట్టెలోవున్నాయిపట్టుచీరేలు యి॥ చె॥
గూట్లోనువున్నావి గుండుగిన్నెలను యి॥ చె॥
అటుకుమీదనువున్నవి అంచుబిందెలు యి॥ చె॥
భరిణెల్లోవున్నాయి పతకముల పేర్లు యి॥ చె॥
సావిట్లోవున్నాయి కావడిపెట్టెల్లు యి॥ చె॥
రత్నాలకోళ్ళది పట్టెమంచమ్ము । ముత్యాలజాలరుపచ్చలదోమతెర ॥యి॥ చె
వారంపుసొమ్ములు । పందసమునుండె యి॥ చె॥
కాపాలుభామాలు । బానిసలుయుండగ యి॥ చె॥
అనుచువిష్ణుండుయిచ్చి సతులకడపంపె । పెదయింటిపెదవదినెపోయివచ్చెదను
పోయిరూఅత్తింట బుద్ధిగలిగుండు । చిన్నింటిచినవదినెపోయివచ్చెదను

పోయి మీ అత్తింట బుద్ధిగలిగుండు । మూరిపెంపు ముద్దువదినె పోయివచ్చెదను
పోయి కొడుకనిగని ఎత్తుకొనిరమ్మి । బుద్ధిగలముద్దువదినె పోయివచ్చెదను
ముద్దుల్లా బాలుని ఎత్తుకొనిరమ్మి । చిన్నారి నావదినె పోయివచ్చెదను
చిత్రాంగి బాలుని ఎత్తుకొనిరమ్మి । పాసన్నె మావదినె పోయివచ్చెదనూ
యుల్లాసిరిచుక పొమ్ము యీ ముద్దుగుమ్మ । యింటివాకిలన్ని బండిపై వే
ముంజూరు వాసాలు ముట్టించి పొమ్మి । యొండినధాన్యమ్ము ఎత్తుకొనిపొమ్ము
పండినపంటకము కట్టుకొనిపొమ్మి । కాళ్ళమెట్టె జోడు దీసుకొనిపొమ్మి
కట్టుకోను జట్టయిన ఒకటి యాంచకము । అనినగుజడు జలాడి అతిదుఃఖించి
అన్నలారా వింటిరా అతిమాటలను । కొన్నబాసలంటే కొదువేమి వనకు
మన అమ్మ కొన్నది మాయ మందరను । పదవేమో సుభద్రాపం పేపత్తును
పల్లకియెక్కించి పరమాత్ముడప్పుడు । నవరత్నాభరణాలు పట్టెమంచములు
ఆవులు అశ్వాలు మేలందానములు । కాపాలు బానిసలు కలవియన్నియును
కానుకలుగాయిచ్చి కవలత్ముడంపె । సిరిసంపదలుగల్గి స్థిరముగానుండి
అర్జునుడు సుభద్రయు లవితో నుండె । ధరణిలోగలయట్టి దంపతులంతపాట
పాడినవిన్న ప్రబలులయ్యెందు॥

41 ప్రయాగదళము.

గ్రుక్కన ప్రయాగపట్నము కాంచిరి వార్షములోన ।
చక్కగ పాగిదండ ప్రణామంబులు సమర్పించి ।
పెక్కుజన్మములు రొత్తి యొక్కవయిన భాగ్యములు ।
చక్కని భాగీరథి తల్లిని నేబోడగంటి ।
జన్మపావనమాయెను భాగీరథి దర్శించిన మాత్రమున ।
అక్షయంబగు పుణ్యములు అమరపతి మాకొసగా గంటిని ।
త్రివేణి భాగీరథిగంటిని సరస్వతి యమునా కంటిని ।
బిందుమాధవుల కన్నులపండుగా కంటిని .
భాగీరథీ వైభవములు వైకుంటములోన ।
పసుపులు కుంకుమ కాటుక పరిమళద్రవ్యములు ।
పద్మాత్ములు పూజింతురు భాగీరథీ దేవమ్మను ।
పొమ్ములు చీరెలు రవికెలుం ఘుమ్మను గంధపుష్పములు ।
కొమ్మ నీకిది కానుక సుమ్మా । భాగీరథమ్మ గైకొమ్మా
మేలయిన భూషణములు పాడిమితో ధరియించి ।
హాతమయిన త్రివేణి పాదమ్ములు సేవించి ।

కాళింగుమర్దనమిది కడుతీర్థములాయనుచు ।
కమలాక్షుడుజేసెను దశాశ్వమేధయాగములు ।
ఆహోయీకోలనుకు పడమరదక్షిణాంబుధనుచు ।
అలివేణులుగూడుకుని అందరుకదులుచునూ ।
సుదతికితూర్పుదిక్కున దూసిపట్టణమనగా ।
పణతికిపడమరదిక్కున ప్రయాగపట్టణమనగా ।
తరుణికిదక్షిణదిక్కున రామేశ్వరమనగా ।
నువిదకును త్తరదిక్కున కాశీపట్టణమనగా ।
అవినాలుగుపట్నంబులుఅమరించెనుకమలజాడు ।
శ్రీమదమ్మనేతెంచిప్రయాగస్నానముజేసి ।
నీమముతోచనుతెంచిరి భాగీరథిస్నానముకు ।
మందరగిరివరునిగొనియాడుచు మహాదేవులబొగడుచు ।
పొందుగదివ్యవిమానమందుకుని హర్షంబుతోను ।
అందమయినపల్లకీలు అందమయినరథములను ।
పొందుగకొల్లరిబండ్ల సందడితోనడువగను ।
అశ్వములుగజములు అమరినలొటిటలూ ।
విశ్వమ్మలోచనుదెంచిరి వివరమ్ముగ కాశికినీ ।
కాశీపట్నములోనా భాసురముగప్రవేశించి ।
గంగాస్నానముజేసి మంగళ గౌరినిపూజించి
విశ్వనాధునిఅన్నపూర్ణను అందముగమొక్కి ।
అండజవాహనుడైన దండపాణినిసేవించి ।
నిండినవేడుకతోను గణపతినిబూజించి భాగీరథీనదుమును ।
అందముగలవారిశ్వంద్రి స్తంభంగంటి ।
పాపమ్ములుబాయువలెనని పంచక్రోశందిరిగితినీ ।
మూక్తిమండపంయొక్క త్రిమూర్తులకెదురుగనిల్చి ।
సక్తులుజల్లుచుప్రజలు సరగునగయకేతెంచి ।
వటవృక్షముదర్శించి నటభోజనములుబెట్టి ।
వైతరణీగోదావము వైభవముతోసేయుచును ।
తిలతర్పణమ్ములు విడచిరిద్రవ్యములతోను ।
పితృదేవతలకు పిండములుంచిరి వేదమంత్రములతోను ।
తీర్థవిధొప్పగబెట్టి దీపారాధనజేసి గదాధరునేవించికదలిరి ।
జగన్నాధమునకు దరిసించిపురుషోత్తము రారొజగన్నాధమునకనుమా

మురియుచు తమ కావళ్ళు మూపులపై బెట్టుకుని ।
గోవిందలు బాడుచు కదలిరి గోదావరినదికి ।
గోదావరిస్నానము జేసి యుదకము కొప్పెర్లను బట్టి ।
గోదానంబులు భూదానంబులు కోవారొప్పగ జేసి ।
సప్తసాగర సంగమంబులకు సరవితో జేరి ।
స్నానమ్ములు జేసి సిద్ధులమఠముల చిత్రవిచిత్రము జూచి ।
సిద్ధుల కైలాసంజని బుద్ధినిదలపోయుచును ।
క్షేత్రపుపోష్యములుండి నవనందుల సేవించి ।
తిరుమలకొండకు జని వేంకటేశుని జూచి ।
తిరుపతులు తిరుమంటపమ్ములు । దేవాలయముల జూచి
కాళహస్తికిజని కాళహస్తీశ్వరుని జూచి ।
కుంభకోణమును తామేజని కుంభేశుని జూచి ।
కావేరితీరము జని స్నానమును జేసి కావేటిరంగని సేవించి ।
వెంజల్లుచు రామేశ్వరమునకు రభసముతో జనిరి ।
దశరథరాములపాసగా కట్టిన సేతువులోను ।
ధనుష్కోటిలో స్నానము జేసి । సేతుమాధవుడు రావలింగనికి
నానామంత్రములతోను । గంగయుదకము అభిషేకము జేసి
పిండివంటలు పేరిననేతులు । పాయసాన్నములతో దండిగ
రాజాన్నంబులు తమరంతా సమర్పింతు । జేజేశంఖురురాణి
జేజేఓభవురాణి । యనిపాడుచు నచ్చరి మధుర పురమునకు
మధురాపురమునకు జేరి మీనాక్షిని సేవించి । యీశ్వరు నిదర్శించి
కాంచీపురమునకు జని యేకామాక్షమ్మను జూచి । శ్రీశయిలంబునకు జని
మల్లిఖార్జున భ్రమరాంబల పూజించి ।
దక్షిణవాటికకు జని భీమేశ్వరుని । మాణిక్యాంబను జూచి
పీఠికాపురికే జనియు । పాదగయ స్నానము జేసి
కుక్కుటేశ్వర కుంతీమాధవు జూచి । రాజేశ్వరలక్ష్మికి నమస్కరించి
బెజవాడేగి కనకదుర్గతల్లిని సేవించి ।
యాత్రలు పూర్తి జేసుకు మరలిరి । సంతోషము గాన యిండ్లకు జేరి
బంధువులు ప్రియులు హితుల గూడ కొని । కాలభయిరవుని సంతర్పణ జేసి
గంగపూజ జేసి బాజభజంత్రీలు । బాకా డోళ్లతో డగంగా నీరాగంబు జేసి
సుఖముగ నుండిరి సుందరాంగులెల్ల । బాయనియా పాటబాడిన యింతులకెల్ల
పరమేశ్వరు డిచ్చును కైవల్యపదవి । కడుసంతోషముతోడ

42 తిరుమంత్రము.

హరిహరిరామానుజా నీమతమందు నమ్మినహరిదాసునీ
హరిహరిభూములందూ యీవనమందు దిరుమంత్రముకొరకై
భూములన్నియూతిరిగితీ మంత్రముకొఱకు బుద్ధిమిముకూడితి
యిమ్మగమీవెంటను అలసటలేక వెదకివెదకితిరిగితీ
గోవత్సస్థలమందునా ఆచార్యులు దాహము తెమ్మనెను
అటుయిటువెదకిచూచి జలమందక యిదియేమి చోద్యమనుచు
ఆకాశమందుజూచి అయిదు తూంబ్రవీధిని వెళ్ళగా
ఆగపిపోయెంపక్షులా మీరెళ్ళేటి జలమున్నస్థలమేదయా
వినవయ్యహరిదాసుడా మేమెళ్ళేటి నీడపుష్కరిణయా
పయినపక్షులువెళ్ళగా నీడనదీచీ కొలనుతావుకువచ్చెను
కమండలాముతోనూ తీర్థముతాను గ్రక్కునచేరబూనెక
తనగురువుయేమాయెనో అనుచూతాను పరుగుపరుగునవచ్చెనూ
అంతిఆచార్యులూ పరమపదమువేంచేసె కాలమందూ
ఇంతకాలమందునా యీ బిడ్డకు అంటదాయెనుమంత్రము
తనమనసుజాలినొంది మేదినిపయినిహస్తముంచితుడిచి
ఘనమయినతిరుమంత్రము ఆచార్యులు వినయంబుగావ్రాసిరి
దేహామక్కడవిడచీ ఆచార్యులు జేరిరిపరమపదము
యీటిసానివక్కటే తిరుమంత్రము వినయంబుగాచదివెను
అతనవ్రాసుకునీ హస్తముంచి ఆబారు తుడిచివెళ్ళె
జలముదెచ్చినదాసుడు ఆచార్యుల స్థలముదగ్గరకొచ్చెను
జలమారగించరయ్యా అపుడట మమ్మురక్షించరయ్యా
నివ్రిలేనిఘనులా యీ స్థలమందు నిద్రింపతగదులేండీ
చెంతస్థలమందున్నట్టి చెరుపువుజూచి గుండెలెగసిగొట్టెనూ
గురువునెరుగనయితిని యీవనమందు గట్టుతెలియకపోతినీ
జలధిగట్టుకుపంపెనా గురువునన్నువిడిపాలుజేసెనా
గురువేమొజేసెగదా యీవనమందు గుట్టుతెలియకపోతినీ
గురువుపైచెయ్యకని తనగురునివూపివూపిలేపెను
తనమనముదృష్టిచేత తనగురువునకు తగినక్రియలెల్లజేసి
అంతఅంతటపరమాత్ముడు ఆతో్రవను పనులగాచుచుండగా

పసులుగాచెటిబాలుడా యీతోవను పద్మాలెందరువెళ్ళిరీ
వినవయ్యహరిదాసుడా యీతోవను యీటిసానివెళ్ళెను
యీటిసానెకుఅబ్బెనా తిరుమంత్రము వీధంతావిరజల్లెను
ఆటసానెకుఅబ్బెనా యీమంత్రమందరికి యెరుకాయెమా
అంతరిని వెదుకుకుంటూ వెళ్ళిరి వారుహస్తినాపురమందునా
పల్లెగుడిసెలయందునా చోళపురాజు పట్నమందునజొచ్చిరీ
అమ్మమ్మమమ్మేలుమీ చెప్పినపనులు ఆజ్ఞతో చేయించుమీ
మీరుజేసెడిపనులు మాకేలయ్యా మావద్దవుండుమానే
ధర్మరాజానేసెడీ యజ్ఞముజూచి హరిదాసుడెళ్ళగాను
యెవరయ్యహరిదాసుడు తెలియకమీరు యిబ్బందీపడకరండీ
సమయానద్వందార్థము తిరుమంత్రము సమకూడదాయెమాకు
తలియాకుపుచ్చుకుని పాతనవేసి తలచేనుఆచార్యులా
నాగవాసము లేనిఘుంటలు ఘుళ్ళుఘుళ్ళున మ్రోయగను
సభవారుఅంతవచ్చి తెరచాటున సభదీర్చికూర్చుండిరీ
యెవరయ్యహరిదాసుడూ ఇచ్చటికిమీరెందుకేంచేస్తిరీ
సమయానద్వందార్థము తిరుమంత్రము సమకూడదాయెమాకు
యీటిసానివద్దనూ తిరుమంత్రము యిప్పిస్తెపదిలక్షలా
ఆమాటలువింటునే ధర్మరాజు ఆశ్చర్యములబొందెనూ
వేయిబ్రాహ్మణులకెల్లను సమకూడదక వైష్ణవుండెక్కడా
ఈటివాళ్ళనుపిలువుడీ యిచ్చటికి మాటలాడించుదామూ
యీటిసాటివానివచ్చెను దండంబెట్టి నాట్యమాటలుజూపెను
మాటలజూచిమెచ్చి మేలిమిమిద యానతివ్వగాను
మిద్దేలస్తలముక్రింద కర్ణములకు ధరణిపైబడవేసెనూ
ఆయాకుతీసుకుని ధర్మరాజాహరిదాసు కివ్వగాను
ఆకుపాతన తీసెనూ హరిపురమందు దాసుడైనిలచుండెనూ
హరిదాసుకథలన్నియూ నన్నాకన్నా వ్రాసిసాచదివినాను
ఫలమయిన తిరుమంత్రము దొరకును వినయంబుగానమ్ముడీ॥

42 తులసి గోవింద నామములు.

భక్తితో తులసికిగోవిందా రామ । పాదుఅయినాజేతుగోవిందా
కృష్ణతులసమ్మకు గోవిందారామ । మొక్కఅయినాజేతు గోవిందా

నిత్యపుదకంబులు గోవిందారామ । నిమ్మళంగా బోతు గోవిందా
భాగీరథీనీరు గోవిందారామ । భమిడిబిందులబోతు గోవిందా
పాదములుగడిగితిమి గోవిందారామ । పైజల్లుకుందుము గోవిందా
కంచుకొప్పెర్లతో గోవిందరామ । కాశీవుదకంబుబోతు గోవిందా
విరివిగల కొమ్మలతో గోవిందారామ । విస్తీర్ణమైవుండుగోవిందా
కడసారకొమ్మకు గోవిందారామ । పరగనైవోదళము గోవిందా
గోమయంతెచ్చిరయా గోవిందారామ । బృందావనము అలికి గోవిందా
ముత్యాలముగ్గులు గోవిందారామ । ముదముతో నేబెడుదు గోవిందా
వజ్రాలముగ్గులు గోవిందారామ । వరుసతో నేబెడుదు గోవిందా
కెంపులముగ్గులు గోవిందరామ । సొంపుతో నేబెడుదు గోవిందా
పచ్చలముగ్గులతో గోవిందారామ । పద్మాలు నేబెడుదు గోవిందా
దామరాపద్మంబు గోవిందారామ । యే(ప్రొద్దునేబెడుదు గోవిందా
అష్టదళపద్మమ్ము గోవిందారామ । నిష్టతో నే వుంతు గోవిందా
వొనరుచాతుర్మాస్య గోవిందరామ । ఒక్కద్వాదశివాడు గోవిందా
నీమమ్ముతో (ప్రజలు గోవిందారామ । నిన్నుపూజించితే గోవిందా
అష్టహారతిలోను గోవిందరామ । అరువై వేలవత్తులేవేసి గోవిందా
యేకహారతిలోను గోవిందారామ । వెయ్యికోట్లవత్తులేవేసి గోవిందా
పంచహారతిలోను గోవిందరామ । పదివేలవత్తులువేసి గోవిందా
నాగిపళ్లెంలోను గోవిందారామ । లక్షవత్తులువేసి గోవిందా
ఆవునెయ్యితోను గోవిందారామ । మహాలక్ష్మికి దీపంబువుంచెగోవిందా
సాంబ్రాణిధూపంబు గోవిందారామ । కదళిఫలశర్కరలు గోవిందా
అవుసరంయిచ్చిరి గోవిందారామ । పాయిసంబూరెలు గోవిందా
నైవేద్యమిచ్చిరి గోవిందారామ । సిరిసంపలదతోను గోవిందా
స్థిరముగా నుందురూ గోవిందారామ।

43 తులసి పూజాకల్పము.

శ్రీ తులసిమహాలక్ష్మిపూజ ప్రారంభః.

కేశవ. నారాయణ, మాధవ, గోవింద, విష్ణో, మధుసూదన, త్రివిక్రమ, వామన. శ్రీధర, హృషీకేశ, పద్మనాభ, దామోదర, సంకర్షణ, వాసుదేవ, (ప్రద్యుమ్న, అనిరుద్ధ, పురుషోత్తమ, అధోక్షజ, నారసింహ,

అచ్యుత, జనార్దన, ఉపేంద్ర, హరే, శ్రీకృష్ణాయనమః ॥ ఉత్తిష్ఠంతు భూతపిశాచా ॥ ఏతే భూమిభారకాః ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మసమారభే ॥ ఓంభూః, ఓంభువః, ఓంసువః, ఓంమహః, ఓంజనః ఓంతపః, ఓగ్ంసత్యం, ఓంతత్సవితుర్వరేణ్యం, భర్గోదేవస్యధీమహి, ధియో యోనః ప్రచోదయాత్ ॥ ఓమాపో జ్యోతీ రసోమృతం. బ్రహ్మభూర్భువస్సువరోం మమోపాత్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం, శుభే శోభనే, మహూర్తే శ్రీమహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే॥ భరతఖండే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన సంవత్సరే, అయనే, ఋతౌ, మాసే. పక్షే, తిథౌ, వాసరే, శుభ, నక్షత్రే, శుభయోగే, శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం, శుభతిథౌ శ్రీమతి, గోత్రవతి, నామధేయవత్యాః, ఆచరితవ్రత సంపూర్ణసకల ఫలావాప్త్యర్థం లక్ష్మీనారాయణదేవతాసహిత, శ్రీతులసీదేవ ఉద్దిశ్య తులసీదేవతా ప్రీత్యర్థం, శ్రీసూక్తవిధానేన ధ్యానఆవాహనాది షోడశోపచార తులసిపూజాం కరిష్యే॥ ఉదకంబదిలిపెట్టెది కలశారాధనం కరిష్యే॥ చెంబుకు అక్షతలు గంధం ఉంచేది. కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్రః సమాశ్రితాః। మూలేతత్రస్థితో బ్రహ్మమధ్యే మాతృగణాస్థితాః। కుక్షౌతుసాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా। ఋగ్వేదోథయజుర్వేద కలశాంబుసమాశ్రితాః కలశేగంధపుష్పాక్షతైరభ్యర్చ్య। అకలశేషు ధావతి పవిత్రీపరిషిచ్య తేఉద్ధృద్యజ్ఞేషుసధనాతా। ఆపోవాఇదగ్ంసర్వం విశ్వాభూతాన్యాపః। ప్రాణా వాఆపః। పశవఆపోన్నమాపోమృత మాపః సమ్రాడాపో। విరాడాపస్స్వరాడాపశ్ఛందాగ్ంస్యాపోజ్యోతీగ్ంష్యాపో। యజూగ్ంష్యాపస్సత్యమాపస్సర్వాదేవతా ఆపోభూర్భువస్సువరాప ఓం ॥ గంగేచయమునేచైవ గోదావరి సరస్వతి। నర్మదేసింధుకావేరి జలేస్మిన్ సన్నిధింకురు॥ ఆయాతు శ్రీతులసీపూజార్థం దురితక్షయకారకాః। కలశోదకేనపూజా।

ద్రవ్యాణిదేహమాత్మానం సంప్రోక్ష్య కలశఉదకం పువ్వులమీదను తులసిమీదను శిరస్సునచల్లుకొనేది॥ ధ్యానం॥ తులసీస్వప్రతి జన్మాప్తి సదాత్వంకేశవప్రియే, కేశవార్చన యోగ్యమే వరదా భవసర్వదా। కృష్ణానందాశ్రు సంభూతే నరదేవతులసిస్త్వయం త్వామహాద్య వాహయామ్యర్ఘ్య కవలాప తిల్లభే ఎ షోడశోపచారపూజాంకృత్వా॥ హిరణ్యవర్ణాంహరిణీం సువర్ణ రజత

స్రజాం। చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదోమమావహ॥ శ్రీతులస్యై నమః ఆవాహనం సమర్పయామి॥ తులసిపైని పుష్పం ఉంచేది తాంమఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీం యస్యాం హిరణ్యం విందేయం గామశ్వం పురుషానహం శ్రీతులస్యై నమః ఆసనం సమర్పయామి పుష్పం ఉంచేది॥ అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాదప్రబోధినీం

శ్రియం దేవీముపహ్వయే శ్రీర్మాదేవీజుషతాం తులస్యై నమః పాదయోః పాద్యం సమర్పయామి ఉదకము చల్లేది, కాంసోస్మితాం హిరణ్యప్రాకారామార్ద్రాం జ్వలంతీం తృప్తాం తర్పయంతీం। పద్మేస్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయే శ్రియం తులస్యై నమః, హస్తయోరర్ఘ్యం ఉదకం విడిచేది, చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం శ్రియం లోకే దేవజుష్టాముదారాం తాం పద్మినీం శరణమహం ప్రపద్యే, అలక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే తులస్యై నమః ఆచమనీయం సమర్పయామి ఉదకము విడిచేది, ఆదిత్యవర్ణే తపసోధి జాతో వనస్పతిస్తవ వృక్షోథబిల్వః, తస్య ఫలాని తపసానుదంతు మాయాంతరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః, తులస్యై నమః స్నానం సమర్పయామి, నీళ్లు చల్లేది, తదనంతరం పంచామృతస్నానం సమర్పయామి, దధిక్రావ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః సురభినో ముఖా కరత్ప్రణ ఆయూగ్ంషి తారిషత్ పెరుగుతో స్నానము, ఆప్యాయస్వ సమేతు తే విశ్వతస్సోమ వృష్ణియం భవా వాజస్య సంగథే, పాలతోను, శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పునాత్ అచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః, నేతితోను, మధువాతా ఋతాయతే మధుక్షరంతి సింధవః మాధ్వీర్నస్సంత్వోషధీః మధుసక్తముతోషసి మధుమత్పార్థివగ్ంరజః మధుద్యౌరస్తు నః పితా మధుమాన్నో వనస్పతిః మధుమాగ్ం అస్తు సూర్యః మాధ్వీర్గావో భవంతు నః, తేనెతోను స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ సుహవీతు నామ్నే స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః శర్కరతోను, తదంగ శుద్ధోదకస్నానం సమర్పయామి, ఆపో హి ష్ఠా మయోభువః తా న ఊర్జే దధాతన మహే రణాయ చక్షసే యో వః శివతమో రసః తస్య భాజయతేహ నః ఉశతీరివ మాతరః తస్మా అరంగమామ వః యస్య క్షయాయ జిన్వథ ఆపో జనయథా చ నః శుద్ధోదకస్నానం సమర్పయామి॥ ఉపైతు మాం దేవసఖః కీర్తిశ్చ మణినా సహ ప్రాదుర్భూతోస్మి రాష్ట్రేస్మిన్ కీర్తిమృద్ధిం దదాతు మే తులస్యై నమః వస్త్రయుగ్మం సమర్పయామి॥ క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీం నాశయామ్యహం అభూతిమసమృద్ధిం చ సర్వాన్ నిర్ణుద మే గృహాత్ తులస్యై నమః యజ్ఞోపవీతం సమర్పయామి॥ గంధద్వారాం దురాధర్షాం। నిత్యపుష్టాం క

రీషిణీం । ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయేశ్రియం । తులస్యైనమః దివ్యశ్రీచందనం సమర్పయామి॥ మనసః కామమాకూతింవాచ స్సత్యమశీమహి పశూనాగ్ం రూపమన్నస్యమయిశ్రీ శ్రీయతాంయశః తులస్యైనమః ఆభరణార్థం అక్షతాం సమర్పయామి॥ కర్దమేన ప్రజాభూతామయి సంభవకర్దమా శ్రియంవాసయమేకులె మాతరంపద్మమాలినీం॥ అథాంగపూజా తులస్యైనమః పాదౌపూజయామి, విష్ణుప్రియాయైనమః గుల్ఫౌపూజయామి, రంభోర్వ్యైనమః ఊరుపూజయామి. క్షీరాబ్ధితనయాయైనమః కటింపూజయామి సకలసురపూజ్యాయైనమః నాభింపూజయామి, ఇందిరాయైనమః ఉదరంపూజయామి, బృందావనవాసిన్యైనమ. వక్షస్థలంపూజయామి, మహాలక్ష్మ్యైనమః, స్తనౌపూజయామి, భుజాయైనమః ఉదరంపూజయామి, బృందావనవాసిన్యైనమః హస్తౌపూజయామి, సుముఖాయైనమః ముఖంపూజయామి, రమాయైనమః లలాటంపూజయామి, ఇందుసోదర్యైనమః శిరంపూజయామి, శ్రీతులస్యైనమః సర్వాణ్యంగాని పూజయామి, కుంకుమసహితపుష్పైః పూజయామి, అని కుంకుమపువ్వులు అక్షతలుతో ఆఖరువ్రాసిననూటయెనిమిది నామములచేతను పూజజేసెది.

అపస్రిజంతు స్నిగ్ధాని చిక్లీతవసమేగృహే నిచదేవీం మాతరం శ్రియంవాసయమేకులే తులస్యైనమః, ధూప మాఘ్రాపయామి ఆర్ద్రాంయఃకరిణీం యష్టింసువర్ణాం హేమమాలినీం సూర్యాం హిరణ్మయీం లక్ష్మీంజాతవేదో మమావహ తులస్యైనమః దీపం॥ ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిపింగళా పద్మమాలినీం చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ। తులస్యైనమః నైవేద్యంసమర్పయామి॥ తాంమ ఆవహ జాతవేదో । లక్ష్మీమనపగామినీం । యస్యాం హిరణ్యం ప్రభూతంగావో దాస్యోఽశ్వాన్ విందేయం పురుషానహం శ్రీతులస్యైనమః తాంబూలంసమర్పయామి యశ్శుచిః ప్రయతో భూత్వాజుహుయాదాజ్య మన్వహం శ్రియః పంచదశర్చంచ శ్రీకామ స్సతతంజపేత్ తులస్యైనమః నీరాజనం సమర్పయామి॥ ఆనందః కర్దమశ్చైవచిక్లీతఇతివిశ్రుతాః ఋషయ స్తేత్రయః పోక్తాస్స్వయం శ్రీదేవదేవతా । పద్మాననే పద్మఊరుపద్మాక్షి పద్మసంభవే త్వమాంభజస్వపద్మాక్షి యేనసౌఖ్యంలభామ్యహం । అశ్వదాయీగోదాయి ధనదాయీ మహాధనే ధనం మే జుషతాం దేవీంసర్వకామార్థసిద్ధయె ॥ లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగ ధామేశ్వరీం దాసీభూతసమస్తదేవ వనితాం లోకైకదీపాంకురాం । శ్రీమన్మందకటాక్షలబ్ధ విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాంత్వాం త్రైలోక్యకుటుంబినీం సరసిజాం వందేముకుందప్రియాం

శుద్ధలక్ష్మీర్మోక్షలక్ష్మీర్జయాలక్ష్మీ స్సరస్వతీ శ్రీలక్ష్మీర్వరలక్ష్మీశ్చ ప్రసన్నా మమసర్వదా। వరాంకుశౌపాశమభీతిముద్రాం కరైర్వహంతీం కమలాసనస్థాం బాలార్క కోటి ప్రతిభాం త్రినేత్రాం। భజేహమాంబాం జగదీశ్వరీంతాం సర్వమంగళ మాంగళ్యే శివేసర్వార్థ సాధకే శరణ్యేత్ర్యంబకేదేవీ నారాయణినమోస్తుతే తులస్యైనమః॥ సువర్ణమంత్రపుష్పం। ప్రదక్షిణం॥ యాని కానిచ పాపాని జన్మాంతర కృతానిచ తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే। పాపోహం పాపకర్మాణాం। పాపాత్మాపాపసంభవాం త్రాహి మాం కృపయాదేవి॥ శరణాగతవత్సలే అన్యథాశరణం నాస్తిత్వమేవ శరణం మమ తస్మాత్కారుణ్య భావేన రక్షరక్ష జనార్దనీ। తులస్యైనమః ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి। నమస్కరోమి దేవిత్వాం విష్ణువక్షస్థలేస్థితాం। ప్రణతా క్షమాకేన్నిత్య మభీష్ట ఫలదాయక॥
శ్లో॥ యస్యస్మృత్యా చనమోక్త్యా తపః పూజాక్రియాదిషు న్యూనంసం పూర్ణతాంయాతి సద్యోవందేతమచ్యుతం। మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దని। యత్పూజితం మయాదేవిపరిపూర్ణం తదస్తుమే। అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజయాచభగవతీ సర్వాత్మకా శ్రీతులసీదేవతా సుప్రీతా సుప్రసన్నావరదాభవతు" అని ఉదకంవిడిచేది తులసీ దేవతా ప్రసాదం శిరసాగృహ్ణామి॥ తలపైనుంచకొనేది॥

శ్రీ తులసిపూజాకల్ప నామావళి ప్రారంభః

ఓంప్రకృత్యైనమః
వికృత్యైనమః
విద్యాయైనమః
సురభ్యైనమః
పరమాత్మికాయైనమః
వాచేనమః
పద్మాలయాయైనమః
పద్మాయయైనమః
శుచయైనమః
స్వాహాయైనమః
స్వధాయైనమః
సుధాయైనమః

ధన్యాయైనమః
హిరణ్మయైనమః
నిత్యపుష్టయైనమః
విభావర్యైనమః
అదిత్యైనమః
దీప్తాయైనమః
రమాయైనమః
వసుధాయైనమః
వసుధారిణ్యైనమః
కమలాయైనమః

కాంతాయైనమః
కామాక్ష్యైనమః
క్రోధసంభవాయైనమః
అనుగ్రహప్రదాయైనమః
బుద్ధయేనమః
అనఘాయైనమః
హరివల్లభాయైనమః
అశోకాయైనమః
అమృతాయైనమః
సర్వభూతహితప్రదాయైనమః
ప్రశాంతాయైనమః
విభూత్యైనమః
శ్రీపాదాయైనమః
లోకవినాశిన్యైనమః
ధర్మనిలయాయైనమః
కరుణాలోకమాత్రేనమః
పద్మప్రియాయైనమః
పద్మహస్తాయైనమః
పద్మాక్ష్యైనమః
పద్మసుందర్యైనమః
పద్మోద్భవాయైనమః
పద్మముఖాయైనమః
పద్మనాభప్రియాయైనమః
రమాయైనమః
పద్మమాలాధరాయైనమః
దేవ్యైనమః
పద్మిన్యైనమః
పద్మగంధిన్యైనమః
పుణ్యగంధాయైనమః
సుప్రసన్నాయైనమః
ప్రసాదాభిముఖ్యైనమః
ప్రభాయైనమః
చంద్రవదనాయైనమః
చంద్రాయైనమః
చంద్రసహోదర్యైనమః
చతుర్భుజాయైనమః
చంద్రరూపాయైనమః
ఇందిరాయైనమః
ఇందుశీతలాయైనమః
ఆహ్లాదజనన్యైనమః
పుష్ట్యైనమః
శివాయైనమః
శివకర్యైనమః
సత్యైనమః
విమలాయైనమః
విశ్వజనన్యైనమః
తుష్ట్యైనమః
దారిద్ర్యనాశిన్యైనమః
ప్రీతిపుష్కరిణ్యైనమః
శాంతాయైనమః
శుక్లాంబరాయైనమః
శ్రియైనమః
భాస్కర్యైనమః
బిల్వనిలయాయైనమః
యశస్విన్యైనమః
వసుంధరాయైనమః
ఉదారాంగాయైనమః
హరిణ్యైనమః
హేమమాలిన్యైనమః
ధనధాన్యకర్యైనమః
సిద్ధయేనమః
స్త్రైణసౌమ్యాయైనమః
శుభప్రదాయైనమః
నృపవేశ్మగతానందాయైనమః

వరలక్ష్మ్యైనమః
వసుప్రదాయైనమః
శుభాయైనమః
హిరణ్యప్రాకారాయైనమః
సముద్రతనయాయైనమః
జలాయైనమః
మంగళాయైనమః
దేవ్యైనమః
విష్ణువక్షస్థలస్థితాయైనమః
విష్ణుపత్న్యైనమః
ప్రసన్నాక్ష్యైనమః
నారాయణసమాశ్రితాయైనమః
దారిద్ర్యధ్వంసిన్యైనమః
దేవ్యైనమః
సర్వోపద్రవవారిణ్యైనమః
నవదుర్గాయైనమః
మహాకాళ్యైనమః
త్రికాలజ్ఞానసంపన్నాయైనమః
బ్రహ్మవిష్ణుశివాత్మికాయైనమః
భువనేశ్వర్యైనమః

44 తులసి దళము.

శ్రీనివాసమూర్తి సేవజేసి నేను విన్నవింతు । మానసమున తులసిదళము మహిమ దెల్పెద । తులసిదళము మహిమ దెలియ నెవరివశము గాదు । తులసిదళము సకలలోకముల పవిత్రము । తులసిదళము మహిమ యెంత వర్ణింపనలవిగాదు । సరసముగ వినగ నలరుచు సరగ చెప్పెద । మును తొల్లి నట్టి ద్వారకాపురమ్ములోన కృష్ణు । డెంతో వేడ్క రాజ్యమేలుచుం డెను । ఇంద్రపదవికన్న యెక్కువై చెలంగుచుండు దేవేంద్రపదవిజూడ వలెను యేపుమీరను । నారదుడువచ్చి లోకనాథు కృష్ణు ప్రస్తుతించి । ద్వారకాపురమ్ము మహిమ తెలిసికొనెను । బాగుమీరగాను సత్యభామ నగరికేతెంచి । వదన మొకటి భామతోను వరుసబల్కెను । అమ్మ మున్ను యెందు పూజలెన్ని యెట్లు జేసినావో । చెన్నుమీరగాను భర్త వెన్నసౌటకు ।
తిరిగి మగని యెత్తుధనము మరల భూసురులకొసగి । మగని మగనిగా నగవలెను ధర్మశాస్త్రము । కోరి భర్తదానమిస్తు గొమ్ము ధేనుగుదానమిచ్చి దారిజెప్పెను ముని తిరుగ భర్తనడిగెను । నామనోహరుని లోకనాయకుని దానమొందు । నోమునిందని నీకు తప్పవో పరవ్రాసు అంజలినిబట్టుకొని వినయముతో సత్యభామ । మరియు చేతులు ముడ్చుకొని మగువబల్కెను । స్వామికృష్ణ చెట్టబట్టసఖుల కోర్కెలెల్లదీర । మనవి యొక్కటున్నదనియు మగువబల్కెను । యింటినీగృహంబులోను వింతగానుమనవిలేదు । మనవి యొక్కటొచ్చెనని మగడు నవ్వెను । స్వామి నారదుడువచ్చి వ్రతమొకటి చెప్పినాడు । విభునిదానమియ్యమని వ్రతము చెప్పెను । భామ నన్ను దానమియ్య వ్రతము

ఒకటిపట్టినావ కానివెనుక౯ స్తుసేను కదలిపొమ్మనె బొంకముతో భూషణము లలంకరించి వంచిగంధం । బొంకముతో సురులు సొగసుపణతియంగన । యనికధాస్తు తెమ్మటంచు వడిగవిభునితోడితెచ్చి । వెలది క్రేపతోడునపుడు వింతగా నమానియొదుట నిల్చెను । లెక్కలేనిమాటలన్ని ఒక్కవంకరాని పోని । వొక్కవంకకింగ వైరి నంచెముదమున । యెత్తురాకపోసిధనము యే మినిప్పకోట్లుగలవు । యెంతగానతూచినాను తూగదాయెను । యేపుమీర నింద్రపదవి చూడబోయి తెచ్చినట్టి ధనమువేసితూసినాను మొగ్గదాయెను రాజమాయయాగమునకు రాజులెల్లపూజచేయు । మణులువేసితూసినాను నిడిదాయెను । కాలిదిజాంబవతీ మిత్రవిందరాధ మొదలుగాగ సతులకలిగి నట్టిధనము లతికలియజేసిరి । హితులమంత్రులు పురోహితులు సతులు మిత్రులును యితరమయినవారు చాలకనకమిచ్చిరి । అంతయితరమయిన వారుచింతసేయగాను బుద్ధిమంతులయినవృద్ధవుండుమంతనమ్మునతెలియదింక రుక్మిణీసతులు యేమొయింతిధనము । కిలదుయింకమనకు అశకల్లయెన్నదు అనుచువృద్ధవుండుబక్క మదినిసత్యభామదలచి రుక్మిణమ్మకడకునేను యెట్లు బోదును । యింతకాలమాయెననకు యతులాడయెన్నడయిన । చేరిరుక్మిణి కేనసేవజేసిన । విభుడుతనకులోలుడనుచు కేడ్కతోనుబోధపడితే । తానువరీణాణతినము మాటలాడును । చనుగానిరుక్మిణమ్మ కడకునేనుబోన టంచు । వంతముతో సత్యభామ పలికెనప్పుడు । నోరుపంతమాడితేను నోస లుపంతమాడునటమ్మ । వారితోడరుడు తన్నువంచదలిచెను ... ...

గద్దెపైనకూర్చుండి కనులబాష్పములుగురియ లజ్జతోనుబక్క సత్యభామఅప్పుడు అనుచసత్యభామబక్క వదినీవృద్ధవుండు తలచి । రుక్మిణమ్మకడకబోవనీకులజ్జలేటికే నీకన్నపెద్దవనిత విజమగారుక్మిణమ్మ । మ్రొక్కనచ్చురుక్మిణికి మోదమలరగ । భూతదయలుగల తల్లిభూములన్ని పాలించ । ఆదికాలమందులక్ష్మి అమదియురొరుగవ ముఖ్యమయిన ప్రాణనాథుడు దక్కలేనీకు చాలు । చేతగారురుక్మణమ్మకడకు బోవను । అనుచువృద్ధవుంత బలుకమదిని సత్యభామదలచి కష్టకాలమువచ్చెనని కదలివచ్చెను । అందుచేరిముందునిలచి సుందరీజనాంగియపుడు । సందడితోరుక్మిణికి మ్రొక్కనిలచెను । అక్కనారదునితో జేసినప్రతిజ్ఞకేమిదారిజెల్లె । ధనముగూడెవారి బోదరుడు తన్ను వంచించదలచెను । కల్కినీకుకంధనమ్ము కానవచ్చుసగము ధనము । కలిపిచేసిదాచినాను యెత్తుకాదుగా కలదినీకు కంధనమ్ము వేగదెచ్చి విభునికిస్తి । తిరిగికృష్ణమూర్తి నిప్పుడు తెచ్చుకుందును । అనుచు సత్యభామబల్క మదినిరుక్మిణమ్మనవ్వ । నారదుడుదానమంద సత్యభామదాన వపుడు

నిత్య విభుడు బోవుట వల్ల యొక్క వింతదోచెను అయినగాని తనకుగ
లుగు అంతవస్తు వియ్యవలెను । గాని వెనుకవస్తునేను కదలిపొమ్మని అను
చుసత్యభామను పదహారువేల సతులుజేరి । వింతగాను తోలిపంపిరి వేడ్క
లలరగా । వెలయుగాను నగరిలోను తల్లిదండ్రులుండ గాను తల్లిదండ్రులివ్వ
వలెను సకల జనులకు నందుడా యశోదదేవి ముందుగాయుండగాను, దేవి
దానమిచ్చుటేమొ తెలియదాయెను ॥ పట్నంపుస్త్రీ అయినయిచ్చినా చె
ల్లుగాని, వేశ్యకాంతదానమిచ్చ్య ధర్మమున్నదా । స్నానమాచరించి
మంచిసరసవన్నె పట్టుగట్టి మేన సొమ్ములన్ని బెట్టి మెరుపు దీర్చెను । పొంక
మయిన భూషణము లలంకరించి మంచిగంధం పొంకమూతో సతులు వేగ
అపుడమర్చిరి । అందముతో తులసిదేవి అరుగుఅలికి ముగ్గుబెట్టి పణతిసక
కలోపచారమున పూజచేసెను । హేమమయమైన రత్నగజపీఠమందు తాను।
వీమమలర వుంచెవలెవనేర్పుతోడను । అతివకుతాంబూలము చెలులుఅంది
యిచ్చుచుండ । గాను భూషణములు మెరయగాను కదలివచ్చెను । వచ్చినా
రదునికి మ్రొక్కివాని కోర్కెదీరునట్లు । రుక్మిణమ్మ ధనముత్రాసులో
నిలువగాను । హెచ్చిదేవమునీ చాల మేలుమేలనే । వెలదినీకుకలధనమ్ము
వేగదెచ్చివిభునిస్తె ॥ యెంతసేపువిష్ణుమూర్తి నిచ్చిపోదును । అనగనవ్వి
భీష్మపుత్రివినయమొప్ప మ్రొక్కినిలిచి । ఘనులుమీరుయెరుగరాని కారణ
మున్నదే । సకలజగములెల్లయితని గర్భగృహములోనుగలవు । వనజనాథ
యితడు సత్యవంతుడాయెను । ఆదిమూలమయిన విష్ణుఅతనిదైవమాయే నే
మొ । వేదములు శాస్త్రములు వెలసియున్నను । తులసిదళముల చేత బట్టి
తూగవలెను అనుచుబాల । చెలియమానితోడతా । బ్రతిజ్ఞబట్టెను । మొద
లుమట్టుధనముఅంతా మొదట అంటతీసివేసి । చెలియకుడకలోను తులసిదళ
మునుంచెను । అపుడుసకలజనులు జూడఅద్భుతముగవిష్ణుమూర్తి । కపట
మేమిలేక తూనికమరవొచ్చెను । అపుడురుక్మిణినిజూచి అమ్మనీవుతులసి
పూజ । యొన్నగానుజేయుటచె కలిగభాగ్యము । కాదుకబరికాదు యేమొ
కానవచ్చునో వినోది । మగువతులసిదళములోదెమహాప్రభావము। తులసిప
మహిమయెవరుపాడినను విన్నగాని । పరమపతవిగలుగుపాతకములుబోవును
ఎకరముగతులసి పూజచేసివిష్ణుసేవచేసి । యేకదంతునిదలచి తులసిమహిమ
విస్తరించెద । మహామునులారతులసిమహిమ । మహిమకెల్లదొడ్డ మహామహి
మతెస్సపూజచేసి । భూతికొందరు । పుత్రిపౌత్రసమస్తమయిన భోగమను
భవింతురిగాని । పవిత్రులైజన్మిస్తురెల్లకాలము । యొలమిపట్నానరాజాయేలు
చుండెనుతులులేక । చెలిమిమీరదప్పిచింతసేయుచుండెను । అంతలోవశిష్ఠ

మూని అచటికేతెంచిరాగ । చింతదీరువిధము అతనికి చెప్పుమనిరి । వృద్ధుల
యిరువురకును మీరొరువురేదుగాన । శుద్ధముననతులసిపూజచేసుకొమ్మనె ।
విన్నవెంగలుపరిరాజు భూమియున్న పదునుజేసి । చెన్నుమీర గుంపతులసి
వనము వేసెను । పాలునెయ్యి చెరుకుమంచి పానకంబుతేనెవాని కేళజలము
జేసికొన్నాళ్ళు పెంచిరి । ఆదరముగ దంపతులు సకలోపచారంగాను ।
క్రమముయెరిగి పూజయేడాదిజేసిరి । అంశముపలితవము వోయె । కొంత
చిన్నవయసునవచ్చె । రాజావకుకాంతుడవుము సుకులకల్గిరి । వేశ్యాశోభ
భరతుడనుచుపేరు ప్రఖ్యాతిగాను అతనికిచ్చె । రాజ్యమేలెధరతవంశమునని
పేర ఎర్రిలమాయెను । సరసముగసౌఖ్యమిచ్చు స్వామిసన్నిధిని జేమజా ।
పరమశోభనమిది ప్రథమపటలము.

రెండవపటలము.

ఓయివిప్రులారమీరు ఒకకథవినుడిమీరు । బాయక సకలవిధములయు
నపాతకమ్ములు । మేలుగానుమంచితులసి మీదనుండివచ్చునట్టి గాలిబారి
తేనుమాకులకు హర్షమొనవెను । తొల్లిలుబ్ధకుండొకడు దోషకారియొరుక
వాడు కల్లవాడు కలిమిపోతు కాదుమానుషి । కుటిలవర్ధనుండు మనుజుల
కూడ గొట్టి చంపివేసి । మాంసమారగింపుచుండెను । నరులజంపిభూతకుల
జంపిమనిషి మాంసమారగింపుచుండె ననేకకాలము ... ...
యీవివిధమునభోజనములు జిహ్వహింపలెల్లజేసి తోర్రివనపచుప్రాణములను
సంహరించెను । ఒకానాడుభార్యజంపి మాంసమారగింపుచుండె । ఒకానా
డుతల్లిపంచ్రములం నుగ్గుజేసెను । ప్రాణులెవరుదొరకకున్న భక్షణాధకాను
యితన ఆప్తసుతులగొట్టితా భోంచేసెను । మరణసమయమందుదేవ నుహి
మతోచలేదుగాని పుణ్యవశము నతనిమీదతులసిగాలిబారెను । తులసిగాలి
బారినపుడె యమభటులువచ్చి కపటముతోవాణ్ని బట్టికొట్టికట్టిరి ।వినయ
ముతోవిష్ణుభటులు వీనివగ్గరకువచ్చి యమభటులనుపారదోలి విష్ణుపురికిదచ్చి
రి । కాలకింకరులుయమునికిపర్రికారముతెలియజేయ చాలకోపించి యమ
డువిచారమునుబొందును । దోషకారియొరుకవాణ్ని చూచితేనుపాతకములు
వాసుదేవుపటపారిపోవుట వరుసయేమిటో । తెలసుకోకమనసులోని తెగులు
పోవదనుచులేచి । బలముతోను వేగిరమునపైనమూరెను.

భూతగణముగొలువగాను మహిషరాజు మంచికాదుపోతుపెక్కి
వేగవిష్ణుపురికివచ్చెను । నిల్చినాపునీవు దండకార్యములకుకర్తజేసి బలమూడ్చి
జేసినావు ళ వ్యమగునా । చెక్కింపవలెనీణ్ని చెక్కవెయ్యవలెను డొక్క

తొక్కసందు నాను వీనితొక్కవలెనయ్యా । పొట్టచింపవలెను వీణ్ని కట్టి పెట్టికొట్టవలెను కొట్టిమంటలందునా పెట్టవలెనయా । దుంపగీకు దోషకారి దొంగవంటివాడు దేవ నీదండనుండతగడు నాదండకంపుము । గుఱుతుగాను మరలమరల వాడిసరకమునకు పాత్రుడయిన యీయుకవాని తెచ్చినావు యేమిపాపము । దశపాతకములన్ని ముందుజేసినాడు తుదకు అగణితముతని మీద తులసిగాలిబారెను । తులసిగాలిబారుటచే యీయుకవానికి మోక్షమిస్తి దోషమితని యందులేదు గానయమునిపొమ్మనే । అనుచు విష్ణుమూర్తి బల్కభాషణ మొందియముడు తనలోకమునకు తరలివచ్చెను తులసియింటనిల్పువారు తులసిపూజచేయువారు తులసియందుభక్తులయి మొక్కువారలు । తెలసివారిదిక్కున యమభటులు చేరలేరుగాన స్మరించితేను మోక్షమిచ్చు పుణ్యమొచ్చు ద్వితీయపటలము ॥

45 సీతాదేవి వేవిళ్లు.

సృష్టంతయేలేటి రామచంద్రులూ । రాజ్యపాలకులయిన రామచంద్రులు యెదురులేకా భూమి లేలుచున్నారు । ఆనందభక్తులయి అయోధ్యలోను అంతటాజనకసుత గర్భిణమ్మలాయె । నెలవాళ్లికెన్నెల్లు అమరియుండగను వేవిళ్లు ఘనమాయె లోకుల్కలాయె । తలవాల్చిపడిచెయ్యి తలక్రిందనుంచి పాన్పుమీదపవళించె పద్మాయతాక్షి । అన్నమ్ముముట్టదూ ఆరామునీత తాంబూలము వెయ్యదు సర్వేశ్వర్లదేవి । నిత్యతనదాసీల నిల్చిపిలువదు పాదాలువత్తుమని పణతిపలుకాదు । మధురమగుమామిడిపండ్లుగోరు అతివఅరటిపండ్ల నవియైనగోరు । కాంతఖర్జూరములైననుగోరు పణతిపనసపండ్లవ్వయినగోరు । వెలదివెలగాపండ్లనయిననుగోరు నాతినారింజపండ్లనయిననుగోరు । పాలకొమ్మలమీదిపండ్లయినగోరు చింతకొమ్మలమీది చిగురయినగోరు । దోరచింతలుగోరు తోయజగంధి యీరీతికోరికలుకోరుచుండగను । ముగుదకుముత్యాలపట్టెడేసడలె నాతికి నడుమువడ్డాణమేసడలె । పణతిచేత బాజబందులేసడలె అచ్చనవరత్నాల పేరులేలసడలె । అనేకరత్నాలసొమ్ములేసడలె పాన్పుమీదపవళించె పద్మాయతాక్షి । ధర్మనేనుడుతన సతిమేడకొచ్చి రెప్పవేయుకను కనువిప్పిచూడ । తప్పకజూచెను తరుణితావంక పణతిగానిరమ్మనె రామచంద్రులు । యేమేమిజనకసుత నీవున్నవిధము

కారడవిదిరిగావుకష్టపడ్డావు । ఆనాడుయీరీతి వడిలుండలేదు.
అడవులన్నీదిరిగి అకుభక్షిస్తె । ఆనాడుయీరీతివడిలుండలేదు
బావులనీళ్ళన్ని చేదిపడతాగి । ఆనాడుయీరీతి వడిలుండలేదు
ఎండలో నేయెండి వానలో నేతడిసి । ఆనాడుయీరీతి వడిలుండలేదు
పండుటాకులవలె పాలివున్నావు । పారుటాకూవలెపవ్వళించావు
వీవిధములక్ష్మన్న కరిగింపవలెను । గాజులమరించినా గడపలుదాటి
ముత్యాలమర్చిన ముంగిళ్ళుదాటి । రత్నాలమర్చిన మేడలుదాటి
పగడాలమర్చినపందిళ్లుగాటి । పచ్చలమరించినారచ్చల్లుదాటి
వచ్చేనేరఘురాములక్ష్మన్నకడకు । అల్లంతటొచ్చేటి అన్నగాడజూచి
బాగడవిమామ్మారుప్రదక్షిణంజేసె । సాష్టాంగదండప్రణామంబుజేసె
వందనముజేసికడుముందరనిలచి । అన్నవినులక్ష్మణావిన్నపమునాది
అన్నమీవదినెంత బడలివున్నదీ । కారడవిదిరిగిందికష్టపడ్డాది
ఆనాడుయీరీతివడిలుండలేదు . అడవులన్నిదిరిగిఆకుభక్షించి
ఆనాడుయీరీతివడిలుండలేదు । బావులనీళ్ళన్ని చేదిపడతాగి
ఆనాడుయీరీతివడిలుండలేదు । ఎండలోనేయెండివాననేతడచి
ఆనాడుయీరీతివడిలుండలేదు । పండుటాకువలెపాలివున్నది
పారుటాకూవలెపవ్వళించిందీ । నాచేతినొక్కటిముద్దుటుంగరమూ
మూంజేతదొడగొచ్చ్రకలక్షమన్నా । ఆయింతిగర్భిణినితాఁచారించి
మనసుసంతోషానమరిపొంగుచుండె । పాలుపొంగినట్టుపొంగిలక్ష్మన్నా
నక్షత్రపర్వతంనడచినట్లుండె । చుక్కలపర్వతంచూచినట్లుండె
అట్లయితెమావదినెన్నిచూచివత్తును । అంబులుఅయుధాలన్నికడనుంచి
బిగదీసిలక్ష్మన్నపిడికట్లుకట్టె । లక్షణలాగొడుగుతాచేతపట్టె
వచ్చెనేలక్ష్మన్నవదినెమేడలకు । అల్లంతటొచ్చేటిమరదినిపాడజూచి
కాళ్ళపాపీరావెకడుశీఘ్రమునను । బంగారుచెంబుపన్నీరుదెచ్చి
పాదములుకడిగించెనారామదేవి । బంగారుతీగెలాతివా పీపరచి
పచ్చకర్పూరాన తాంబూలమిచ్చి అలసివచ్చినారుకూర్చుండరయ్యా
సాష్టాంగదండప్రణామంబుజేసె । వందనంజేసి కడుముందరానిలిచి
అమ్మమేముపోతాము అజ్ఞయివ్వండి । వేగిరం మీఅన్నకడకు పొండయ్యా
కడువేగమీఅన్నకడకుపొండయ్యా । గాజులమరించినా గడపలుదాటి
ముత్యాలమర్చినా ముంగిళ్ళుదాటి । పచ్చలమరించినా రచ్చలుదాటి
పగడాలమర్చినా పందిళ్లుదాటి । అల్లంతటొచ్చేటి అన్నపాదగాంచి
పాదగవిమామ్మారుపద్రక్షిణంజేసి । సాష్టాంగదండప్రమాణంబుజేసె

వందనము జేసికడుకుందరానిలచి। మీకంటె ఘనులయి పుట్టనున్నారు
మీరేలు రాజ్యమ్ము లేలనున్నారు। మీరెక్కుసింహాసనం యెక్కనున్నారు
మీచేతిఆయుధంపట్టనున్నారు। ఆయింతిగర్భిణిని తావిచారించి
మనసులోపంతోషంమరిపొంగుచుండె। పాలుపొంగినట్లు పొంగరాముండు
నక్షత్రపర్వతం నడచినట్లుండె। చుక్కలాపర్వతం చూచినట్లుండె
ఆలంకలోపలా దండుదిగిరాగ। అక్కడరావణబ్రహ్మకూతురు
అలిగిఅత్తింటికి వెళ్ళిపోగాను। హస్తములు చేపట్టి యెత్తలేనయితి
నిండుగావున్నదినీలభవనాద్రి। పక్కలువింకుంది పంకజగంధి
ఆయింతికదిముదుగర్భిణోయన్నా। యీయింతికిదితేతగర్భిణోయన్నా
వెండిబల్యాలవారు వేయిలక్ష వేలు। రాగిబల్యాలవారులక్ష వెయివేలు
కంచుబల్యాలవారుకమ్మకున్నారు। పాదాలకప్పుడు పణతివినకుండ
పాన్పుమీదనొచ్చిరి పద్మనాభులును। కూర్చున్నదాసీలునిల్చుండిరంతా
ఆడవలెనోడవలె గెల్వవలెగాని।అటవిడిచీమీరు లేవపనిలేదు
చిరునవ్వునవ్విరీ దాసీలుఅంతా। వుత్తరందక్షిణం చూచెనాదేవి
తూరుపూపడమరా చూచెనాదేవి। ఆడేటిసొగటాలు అటుపారవేసి
పాన్పుమీదికొచ్చెను పద్మాయతాక్షి। గుర్రిచ్చికాగాలించియెత్తితోడనుంచి
అటుకులుచక్కిలాల్మంచివస్తువులు। యీమాటమాఅమ్మకు చెప్పిపంపితేను
యీక్షణము తెప్పిస్తు యిందీవరాక్షి। పాలపళ్ళుమంచిఖర్జూరయములును
యీక్షణము దెప్పిస్తుయిందీవరాక్షి। ఆనాడునీమేడకొస్తినేదేవి
చాలచిక్కుంటివే చదరాలనీవు। ఆనాడునీవద్ద నేపవ్వళిస్తె
చాలచోటాయెనే చదరాలనాకు। యీనాడునీమేడకొస్తినేదేవి
చాలనిండుంటివే చదరాలదేవి। నీనూతులునీవును పైబవ్వళిస్తె
పాదములక్రిందనే నేపవ్వళిస్తు। రాజాధిరాజులకు విన్నపమయ్యె
రాజులల్లుళ్ళకు విన్నపమయ్యె।రమణులకునందరికిదీవెనలయ్యె
ఆమాటమీరేలఆజ్ఞ జేసేరు। మామీదదయవుంచి మమ్మురక్షించు
దండంబుదండంబు నీకురఘురామ। యీపాటపాడినా విన్నానుగాని
ఇహపరంబులయందుసుఖమొందుదురు।
మోక్షమిచ్చునుమీకు రామచంద్రుడు॥

---

46 గంగా గౌరి సంవాదము.

శివశరణ మాంపాహి శివశరణ సోమా । శివశరణ మనపాలి శివునకు శరణు
గురుశరణ మాంపాహి గురుశరణ సోమా గురుశరణ మనపాలి గురువునకు శరణు
హరిశరణ మాంపాహి హరిశరణ సోమా । హరిశరణ మనపాలి హరునకు శరణు
యింకొక్కన గౌరమ్మ యింటిసందిమీద । కోసిన పూలన్ని కొమ్మ పిరువకను
ముడిచెను జాపూలు ముందుగా తాను । ముడువమిగిలిన పూలు పళ్ళెమునుంచి
పంపెనుగవరమ్మ గంగ మేడలకు । వాడిన పూబంపినవనిదియావరమ్మ
పడలిన పూబంపింది నవితయావరమ్మ । చాలకుంకేతిన్న సరిగొల్లలాడు
సరిగొల్లలాడను సరిదాననటవే । సరిదాన్నికాకుంటె శివుడేలదెచ్చు
శివుడేలదెచ్చును జగమేల మెచ్చు । శివుడికిచ్చినాలిని నీకుచెల్లెలను
తన్నైనతనసవతి గుండెల్లుకగల । అక్కమీపాదాలరాలినవన్న
పందుల్నిగట్టిస్తు గొందుల్నిగడుదు । కొడుకువీరన్నకు కోటగట్టిస్తు
కోడలికుద్రదాద్రిద్రికి మేడకట్టిస్తు । బసవన్నకడకుసేసంచటరుగేస్తు
శివునికిశివపూజ గద్దిగట్టిస్తు । నీకునాకుఅనగ సరిగద్దెకడుదు
సరిగద్దెకట్టను సరిదాననటవే । సరిదాన్నిగాకుంటె శివుడేలదెచ్చు
శివుడేలదెచ్చును జగమేలమెచ్చు । శివుడికిచ్చినాలిని నీకుచెల్లెలను
తన్నైనతనసవతిపళ్ళెన్నిరాల । అక్కమీపాదాలరాలినపళ్లు
పూర్చుండియేరిస్తుగుండుగంపలను । నిలుచుండియేరిస్తు నిలువుగంపలకు
పండుండియేరిస్తు పకటయినలేక । పిన్నలకు పెద్దలకు పెద్దలకు నీవుపంచిపెడితె
పనిపుత్రిబాలారికేపంచిపెడుదు । సమముగాపంచిపెట్టనీవు సరిదాననటవే
సరిదాన్నికాకుంటె శివుడేలదెచ్చు । శివుడేలదెచ్చును జగమేలమెచ్చు
శివునికిచిన్నాలినినీకుచెల్లెలను । అనిపలికిగంగమ్మ జానెనుమేడలకు
అంతటగవరమ్మకు చెంగతనూసె । ఉదకాలజాడలుకానరావాయె
తనకొడుకువీరన్నను గ్రక్కునాబిలిచి । రావోయివీరన్న రాజశేఖరుడా
వయసుగలిగివర్ధిల్లునీవువీరన్న । ఉదకాలజాడలుకానరావాయె
ఉదకాలజాడలుచూచిరాకొడక । అటుబోయివీరన్న ఆకొలనుజూచె
ఆకొలనఉదకాలు దాచిందిగంగ । ఇటుబోయివీరన్న ఈకొలనుజూచె
యీకొలనునీరంతదాచిందిగంగ । చిలకసముద్రమునజాడచిన్నెత్తులేవు
పాలసముద్రంజాడ పాతికత్తులేవు । ఎచ్చటతిరిగినా వుదకంబులేదు
మీబూదిగుండాన యింకిపోయినవి । మల్లయ్యగుండాన్నమరిగిపోయినవి
పసతులగుండాన చట్టపోయినవి । వెళ్ళెనువీరన్న గంగమేడలకు

ఉదకాల జాడలు కానరావాయె । దక్షమేడలదాక పోయిరి కొడుకా
పోయి కేదక్షునితో యేమందిరమ్మా । దయ పుట్టదెవ్వరి మీతాతతోను
పదుదినములుగట్టి స్నానమ్ము లేదు । ఆరుదినములనుంచి శివపూజలేదు
శివపూజమా తల్లి చేసకోలేదు । ఉదకాల జాడలూ కానరావాయె
ఉదకాల జాడలు విన్నదుగవగాను । అటు [illegible] తల్లి వీరన్న అప్పుడు
బల్లెంబు శూలంబు కల్లితొకటి । రాక్షసుల వర్ధింప రవ్వంబుచేత
జయ క్రొడలెచ్చిరన్న సంతోషమునను । గజ్జమామిడిదాటి గలివీడుదాటి
కొవరగ వీరభద్రుడు గండెపడల । వెళ్ళినాడిరన్న దక్షమేడలకు
ఎన్నడు నావేడ రారుగ పుత్రిక । ఏమి కనకొ నిటిగి వచ్చిరన్న ।
పదిదినములుగట్టి స్నానంబు లేదు । ఆరుదినములనుంచి శివపూజలేదు
శివపూజమా తల్లి చెసకోలేదు । ఉదకాల జాడలు కానరావాయె
ఉదకాల జాడలు విన్నదుగమాను । ఇటుపోయి దక్షుడయి కోలనుజూచి
యి కోలనుదకాలు దాచిండిగంగ । అటుబోయి దక్షుడు అకోలనుజూచె
అకోలనుదకాలు దాచిరిగంగ । గంగకు సర్వాధికారమొసరిచ్చినారు
చెలులు సముద్రము లోననున్న పెతులేవు । పాలసముద్రము లోన పాలిర్తులేవు
దీఘు జిగురుదాన రుద్రపోయినవి । వల్లయ్యగుండాన్న మరిగిపోయినవి
పసుతులగుండాన చట్టుపోయినవి । కాశికాపడిగట్టి కాశిగెబంపె
కాశిలోవుదకాలు కొల్లబడవాయె । గంగకాశిడిగట్టి గంగకేబంపె
గంగలో వుదకాలు కానరావాయె । కట్టించు పదవేల పాలకాళ్ళు
కట్టించు పదివేల నేతికాళ్ళు । పాలకాళ్ళచ్చి పండ్లొడగాను
నేతికాళ్ళచ్చి మేపిల్లదగాను । పాలతో నిగారంపు స్నానంబు చేసె
నేతితో నిగారంపు శివపూజచేసె । చీమలదోవలు కొడకట్టుపాగ
గండచీమలమేను చెండతునంటె పంచాకటీదాకపోయిర కొడుకా
పోయి కేళవణిన్ని యేమనుదుగనమ్మా । పదుదినములనుంచి స్నానమ్ము లేదు
ఆరుదినములనుంచి శివపూజలేదు । శివపూజమా తల్లి చేసకోలేదు ।
వుదకాల జాడలూ కానరావాయె । ఉదకాల జాడలు విన్నదుగనేమూ
బల్లెంబు శూలంబు కల్తొ నొడెకటి । రాక్షసుల వర్ధింప రవ్వంబుచేత
గజ్జమామిడిదాటి గలివీడుదాటి । కొవరగావీరభద్రుడి గండెలుకదుల
వెళ్ళినాడిరన్న తండ్రిమేడలకు । ఎన్నడునావేడ రారుగ పుత్రండ్రి
యేమికనకొ నిటిగి వచ్చిరన్నా । నీమంచిగుణములు కేచెప్పవచ్చుదు
కూర్చుండ వీరన్న కూర్చుండవయ్య । శివుడు మీతల్లి శివశివ మీకు
పదిదినములనుంచి స్నానంబు లేదు । ఆరుదినములనుంచి శివపూజలేదు

శివపూజమాతల్లి చేసుకోలేదు । ఉదకాలజాడలుకానరావాయె
ఉదకాలజాడలు మిమ్మడుగమాయెను । మీఅమ్మతక్కువేమి నాయెక్కువేమి
పుట్టించగిట్టించ శివుడుకర్తగును । నోచిననోములకు గౌరితాకర్త
యేపొద్దుగంగతో యెదురువాదమ్ము । కూడదని చెప్పుమీఆగౌరితోను
యీపొద్దుగంగకు తామొక్కువమను । గంగసమ్మతిచేతఘనఉదకమిచ్చు
నదులన్నినిధులైనిండుండునయ్యా । స్నానపానమ్ములుసకలజపములు
నీరుంటెనెరవేరు నెలమివీరన్నా । మీతల్లిస్నానంబుఅటుజేయవచ్చు
అనిచెప్పవీరన్న తల్లిమేడలకు । చనిదెల్పెనీచక్కప్రదమంబుగాను
మీయమ్మతక్కువేమి నాయెక్కువేమి । పుట్టించగిట్టించశివుడుకర్తగును
ఆయుష్షుపోయుటకు బ్రహ్మకర్తాయెను । అందర్నిరక్షించవిష్ణుకర్తాయెను
నోచిననోములకు గౌరియేకర్త । ఆనీళ్ళజాడకు గంగతాకర్తా
యేపొద్దుగంగతోయెదురుకయ్యమ్ము । యేపొద్దుగంగతోయెదురువాదమ్ము
కూడదనిచెప్పుమీ ఆగౌరితోను । యీప్రొద్దుగంగకు తాప్రమొక్కుమనుమీ
గంగసమ్మతిచేతఘనవుదకమిచ్చూ । నదులన్నినిధులన్నినిండుండునయ్యా
స్నానపానమ్ములు సకలజపములును । నీరుంటెనెరవేరునెల్లవీరన్నా
నీతల్లిస్నానమ్ముఅటుజేయవచ్చు । అనిచెప్పుమనిచెప్పెనమ్మరోయనగ
ఆపల్కులువినిఅంబతానుతులో । కంటనునీరుంచికతినంబుగాను
నీచదానింటికిపోలేనుకొడకా । జాలారిదానితో పొత్తేలనునకు
నీవైయినహోయిరామద్దువీరన్న । వెళ్ళెనువీరన్నగంగమేడలకు
యెన్నడునామేడయెరుగవుతండ్రి । యేమిపనికొస్తివినీవువీరన్న
అనిబల్కవీరన్నగంగతోజెప్పె । ఐదుదినములనుంటస్నానంబులేదు
ఆరుదినములనుంచి శివపూజలేదు । శివపూజమాతల్లిచేసుకోలేదు
ఉదకాలుజాడలూ కానరావాయె । ఉదకాలజాడలు నిన్నడుగమాయెను
మీయమ్మతక్కువేమినాయెక్కువేమి । ఆమెకంటెనువతి నాయందుకద్దా
ఉదకాలజాడలునేనెరుగనమాయెను । ఆమాటవీరన్నవిని నాండిపడుతు
తలపగులకొట్టైను చంపినేనెను । యమభటులకునిన్నునప్పగించేను
యమదండనలనిన్ను చాలజేతును । వద్దువద్దువీరన్నవానమ్మునాతో
పోవోయివీరన్న పొంకమ్ముమాని । వచ్చెనువీరన్న తల్లిమేడలకు
యేమనిదెల్పెరా యెలమిగంగమ్మ । మీయమ్మతక్కువేమి నాయెక్కువేమి
ఆమెకంటేఘనత నాయందుకద్దా । ఉదకాలజాడలు నేనెరుగనమాయెను
ఆమాటవిని పురుషుదైవిదిగులంది । యెందుకీవైరమ్ము యేమిపాపమ్ము
దైవవిధిగడుపుసులభమె యెవ్వరికి । శివునికిచిన్నారి శిరసెక్కగనుక

ముచ్చట్లమురియుచు ముదితకూర్చుండి । అనితానుతలపోసి తాపయనమాయె
ముందరనువీరన్న వెనుకగణపన్న । యిద్దరినడుమను గౌరితానడచె
గవరప్పరాకలు గంగిప్పజూచి । వంచనచేయుటకు వనితతాదలచి
పచ్చిచేపలుదెచ్చి పందిళ్ళువేసె । గొండుచేపలుదెచ్చి తోరణాలుగుచ్చి
పెద్దచేపలు పంచెటయగులుగట్టె । కప్పజచ్చిననీళ్ళు కళ్ళాపిజల్లె
చేపజచ్చిననీళ్ళు చెయ్యితాగడెగ । యెన్నడునామేడ యెరుగవూ అప్ప
ఏమిపనికొస్తివీ నీవుగవురప్ప । ఆమాటలువిని వారురాణిజెప్పె
అయిదుదినములబట్టి స్నానమ్ములేదు । ఆరుదినములునుంచి శివపూజలేదు
శివపూజఅయినాను చేసుకోలేను । ఉదకాలుజాడలు కానరావాయె
ఉదకాలజాడలు చెప్పగంగమ్మ । వుదకాలజాడలు నేనెరుగనెను
నాకొడుకువీరన్న నీకిస్తుగాని । వుదకాలజాడలు చెప్పవేగంగ
నీకొడుకువీరన్న నాకొడుకుగాడా । వుదకాలజాడలు నేనెరుగనక్కా
నాకోడలుభద్రగిరిని నీకిస్తుగాని । వుదకాలజాడలు చెప్పవేగంగా
నీకోడలుభద్రగిరి నాకోడలుగాదా । వుదకాలజాడలు నేనెరుగననెను
నాకున్నరవికెలు నీకిస్తుగాని । వుదకాలజాడలు చెప్పవేగంగా
నీకున్నరవికెలునాకునులేవా । వుదకాలజాడలు నేనెరుగనెను
నాకున్నచీరలు నీకిస్తుగాని । వుదకాలజాడలు చెప్పవేగంగా
నీకున్నచీరలు నాకున్నలేవా । వుదకాలజాడలూ నేనెరుగనెను
నాకున్నసొమ్ములూ నీకిస్తుగాని । వుదకాలజాడలు చెప్పవేగంగా
నీకున్నసొమ్ములూ నాకునులేవా । వుదకాలజాడలు నేనెరుగనెను
నాఒక్కశివుని నీకిస్తుగాని । వుదకాలజాడలు చెప్పవేగంగా
యిప్పుడన్నమాట తప్పకుమిఅక్కా । యీమాటకుసాక్షి యెవరినీబలికె
భూమిఆకాశమ్ము అవిరెండుసాక్షి । సద్దులుదూరేళ్లు అవిరెండుసాక్షి
సకలదేవతలువారెల్లసాక్షి । అనుచుసంతోషించి గంగప్పతాను
గుప్పుగుప్పునగంగ వుప్పొంగుచును । యేరులన్నీచాల యేకమయినిండ
గౌరిస్నానముజేసి శివపూజజేసి । శివుడొచ్చురాకలు గౌరితాజూచి
కుడిగిరిప్రక్కనబెట్టె గవరమ్మతాను । భోజనతలుపెట్ట్యు మేలాయెనక్కా
భూమియాకాశమ్ము వారైరసాక్షి । సుద్దులూదూరెళ్లు అవిరెండుసాక్షి
సకలమైనదేవతలు వారెల్లసాక్షి । యీశ్వరాగవరప్ప యిచ్చెనునిన్ను
అనిచెప్పశివుడప్పుడుఅందరినిగెలిచి । సాక్ష్యంబుచ్చుకొని సఖియగౌరితో
మీకిద్దరకుకలహంబువద్దని । పలుకవారంతసఖ్యులై పొరలుచుండిరిగ

సవతులకయ్యము.

పద్మదళనయనమ్మ నీవు పుచ్చుకుంటె । పుత్రపౌత్రాకేల యీ వాదులాట
చల్లచేసిన తెన్ను నీవుంచుకుంటె । చల్లనీళ్ళకేల యీ వాదులాట
విడెము జేసిన కమ్మ నీవుంచుకుంటె । కట్టెపిప్పికేల యీ వాదులాట
పట్టెమంచంబు నీవుంచుకుంటె । సాలకక్కికేల యీ వాదులాట
నయనప్రియ మెల్ల నీవుంచుకుంటె । వార్ధక్యమునకా యీ వాదులాట
పప్పురుగగడపమ్మ పప్పుకరించియు । యీలాగువాదమ్మ సవతులు జేయ
యిద్దరికి వోదార్చ లేక సేకవుడు । శివన్ననబాలాలింగంగ కేవుంచి
తొడల యిపార్వతీ దేశకేవుంచి । కైలాసశివుడు కైలాసగిరికి
శివుడు ధరేశ్వరి పాడినా పన్న । యిష్టార్థఫలసిద్ధి యింపుగాగల్గు
మోక్షసిద్ధియు గల్గు ముక్తియు గల్గు । ధనధాన్యసమృద్ధి చాలగలిగుండు
సర్వేశునానారపిండము కెగలుగు ।

47 అనంతపద్మనాభుని చరిత్ర పాట.

జయజయ గోపాల జయకృష్ణమూర్తి । జయముగా యీపాట జేతు నీమీద
శ్రీలక్ష్మి సరస్వతులు శ్రీపార్వతితో । అనంతునిపాటలతిశయిల్లితో
ధర్మరాజువారు దర్యోధనునితో । జూదమాడియు రాజ్యమోడినంతటను
తమ్ములు ద్రౌపది తోడ నావారు గొలువ । చనిరి వనములోకి పాండునందనులు
వచ్చిపాండవులు మెలఁగుచుండిన చో । అచ్చోటికి శ్రీకృష్ణుడు వచ్చె
ఈదశ చూచి దండమిడి ధర్మనందనుడు । శ్రీమన్నారాయణ సకల సఖా కేశవుండా
వరుసగా మ్రొక్కిరి పరమాత్మునకును మొక్కిన పరదేవా చక్రధరదేవ
అక్కున జేర్చుకని అతిభక్తితోను । సరగున పాంచాలి సాష్టాంగమిడగ
వాడల చనుమిట్టి చెల్లెలా పుత్రి । కన్నులనీరంత తొరగంగ
ఈడనక ద్రౌపదీ యేడకనమ్మ । తాంకనీకన్నుల తారజలమెల్ల
తుడ్చుచు యిబ్బందులెల్ల బాధించు నని చెప్పి పడతినోదార్చి
జిష్ణుండు పాండవులతో కల్సినారంచి । సూర్యుండు రొకచోటకదురుగానంత
భూమెల్లత మోడిచ్చినదిమొదల । చెప్పినజచక్రధరునితోడ తను
సుబ్రతుకయి రాజ్యమింకమాకేల । దాయదుర్జనులు దైత్యులచేత
మాయవాడుకేతామాసపోయితిమి । అజయి నద్రౌపదివి పాపకర్ముడు

దుడుకునబాధించిదుఃఖపెట్టించె । అనిధర్మనందనుడు అనినమాటలకు
వినియీనావిష్ణుండు వివరముగబలికె। వినవోయి ధర్మజా బహుళచింతలను
పోయేటిదొకవ్రతం అనతిచ్చెదను । భాద్రపదమాసమునశుక్ల పక్షమున
చతుర్దశితిథియందు అనంతువ్రతము । దానిప్రభావంబుదగనెరిగింతు
యమునానదికిసేగిపూజగావించి । పంచవన్నెలముగ్గు లమరబెట్టించి
సప్తఫణాకారసహస్రమూర్తి । కావించిఆపూర్ణకలశమందుంచి
పుష్పగంధాక్షతలుపురుషోత్తముని । ధూపదీపములిచ్చినయివేద్యమిచ్చి
పవిత్రముగకుంకమబొట్టుబెట్టి । పద్నాలుగుమూరవస్త్రంబుగట్టి
అచ్చగోధుమపిండివంటకంజేసి । హెచ్చగువిప్రునికొకదానమిచ్చి
తోరతోరముచేతకొనగట్టుకుని । విష్ణుండనేనుసుమికృష్ణుండనేను
శివుడునానేనేనుబ్రహ్మయునునేను । సూర్యుండనేనుసుమిచంద్రుండనేను
అష్టవసువులునేనుశేషుండునేను । ద్వాదశాదిత్యులుయేకాదశరుద్రులునేను
యాగంబులునేనుయజ్ఞములునేను । ప్రీతితోవేసేటిపిండాలునేను
అర్థులకుబెట్టేటిఅన్నమ్మునేను । ఋగ్వేదమ్ములుయజుర్వేదములు
నేనువేదమ్ములుసర్వమున్నేను । అథర్వణవేదంబులర్థమ్మునేను
అక్షయంబగుచున్నఆవటముక్రింద । ఆర్తితోకుడిచేటిబ్రాహ్మణుడనేను
అశ్వత్థవృక్షమ్ముఅవనిలోనేను । మార్గశిరమాసమ్ముమహిమీదనేను
వారములలోకెల్లవిశేషమైన । భానువారమునేనుపార్థివోత్తముడ
యున్నినేనగుటకుయిదినిశ్చయంబు । ఇంతినంతసందేహమినుమంతలేదు
నల్లకలువలుబోలుసాతికన్నులును । పీతాంబరధారినిపురుషోత్తముడను
శ్రీవత్సలాంఛనంచెన్నగలవాడ । ఆజానబాహుడఅనంతుడనుపేరు
కృతయుగపుకథయొకటిగలదుచెప్పెదనుకలడుసువంతుడబ్రాహ్మణోత్తముడు
ధర్మపతియనునొకయింతిపెండ్లాడి । ధర్మార్థకామమోక్షంబులుజరిపి
సద్గుణశీలనొక సుతనుతాగనిరి । సుతకుసుశీలయని నామంబులిడిరి
దైవవశంబునదేహంబువిడచి । సతియీమరణంబయిజనెనుకైలాసం
కర్కశయనుపేరుకన్యకనుదెచ్చి । చేసెనుపరిణయంసుమంతునకును
కర్కశదినదినంయిల్లిల్లుదిరిగి । కలహంబుబెట్టునుకడుప్రేమతోను
వీధివీధులవారువెరచిపోయినను । వాడుశేవనిపెక్కువాడలేదిరుగు
తోసెమ్మనీవునాతోవోడితివనుచు । ఆశమ్మరమ్మనుచుకాల్దువ్వుచుండు
వెలపెట్టికొన్నట్లువీధివీధులను । కలసిజగడముదెచ్చుకర్కశెప్పుడును
సుశీలపెరుగ బ్రాహ్మణునియింట । కన్యయున్నదనికౌండిల్యునకుదెలిసి
పరిణయంబగుటకువచ్చినచ్చటికి । వచ్చినమునికితగవందనంజేసి

అర్ఘ్యపాద్యంబిచ్చిఆసనంబిచ్చి । పెట్టలుంచినశుభమూహూర్తమున
వేదోక్తవిధముగాపరిణయంజేసె । భార్యనుబిల్చిగా పేదబ్రాహ్మణుకు
సుతకుకట్నముయేమియిత్తామనెను । సుతకుపెండిలిమెట్లుజేయుదామనెను
పతిమాటలకు సతిఆగ్రహంజెంది । పంప్లుపటకటగోరికి తల్పుమాయంగ
కూతునిఅల్లునికి సారేమిలేదు । పేలపిండియిచ్చి అంపెదననుచు
పిండిమూటయుగట్టి బిడ్డకునిచ్చి । పంపెనుకూతుర్ని తనపతితోడ
బంగారురథమెక్కి మునితోడగూడి । పరగుసంతోషానమునియానంచేసె
మార్గమధ్యంబున ఆయమునదరిని । పురుషులుస్త్రీలునునిండియుండగను
యిచటుండకారణంబేమని వారినడుగ । అనంతునివ్రతముఆచరించితిమి
కాంతలనడిగెను మానీశ్వరుండు । యీవ్రతముతెరగెల్ల మాకుదెల్పుడి
ఆనగవనితలుమునికి ఆనతిచ్చిరి । భాద్రపదమాసమున శుక్లపక్షమున
చతుర్దశితిథియందు భానువారమున । యమునానదికేగి పూజమరజేసి
పంచవన్నెలముగ్గు లమరంగయుంచి । సప్తఫణాహారమూర్తి గావించి
పూర్ణకలశంబుంటి పాలుపొందనిల్పి । పుష్పగంధంబులు అక్షింతలునను
ధూపదీపమునిల్పి పూజింపవలయు । ముత్తినికుంకుమ పట్టొంటిబెట్టి
పద్నాలుగూమూర కాలువయుగట్టి । అచ్చగోధుమపిండి వంటలుండేసి
హెచ్చయినవిప్రునికి దానంబుయిచ్చి । కోరితోరముహస్తమందునగట్టి
భుజియించవలయునుభూసురోత్తముడ । అంతటపారుండుఅతివేడ్కతోడ
యింటికిజనుదెంచి యింతితోగూడి । యమునానదికిబోయి స్నానమ్ముజేసి
వ్రతములుజేసిరి ప్రధివంత మెచ్చ । ఆతనివిష్ణుడుమెచ్చి ఆవిష్ణుండు
కుటీరములు దివ్యభువనంబులాయె । రత్నాలరాసులతో నిండియుండెను
నవరత్నసొమ్ములు మునిభార్యబెట్టె । సుశీలతోగూడి శుభలీలనుండె
సతిచేతనున్నట్టి తోరంబుజూచి । పతికిగర్వంబచ్చి పడతికిట్లనియెను
కంకణములాదిగా కరమునను వెలుగ । నూలుదారంబేల ఓనారినుశిరో
అనుచుకోపంబచ్చి హస్తంబుచేత । తాడెంపితుంటలో పడవేయగానే
యీపాత్రకుహిమచే నల్లభుకవిసర । అనంతుడుమనకిచ్చె నఖిలసంపదలు
అనుచుమండెడుఅగ్నిలోనూలుదీసి । సుశీలతావైచె క్షీరంబునందు
పశువులనుదొంగలు తోలుకొనిపోయి । యిల్లుహుతాశనునకిచ్చెల్లఆయె
వెళ్ళినభాగ్యంబు వెల్పలకడను । కుడుపకూడును లేదు వస్త్రంబులేదు
సతివివిడచివిప్రుడతికష్టపడుచు । పళ్ళతోనిండినచూతవృక్షమును
చూచికనుగొంటివా అనంతునీయనిన । కాననని తాదల్పెచూతవృక్షంబు
కొంతదూరముబోయిఒకగజమునుచూచి । గజమనీవెరుగుదువఅనంతునననెను

కొరుగననియేనుగు ఋషితోడబల్కె । వృషభము గార్దభమురెండుగన్పడగ
చూచితిరెవూయనంత దేవునియనగ । కొరుగమనియారెండుయేర్పడగదెల్పె
అపురేగ జూచె నంత బ్రాహ్మణుడు । దేవునిజూచితిరే ధేనువాయనగ
కొరుగననియదిదెల్పె విప్రునికపుడు । కొండలకొండల యిలసలుపుజెంది
పారుండువడదగిలి పుడమిపైబడగ । వృద్ధరూపంబున యావిష్ణుమూర్తి
ఋషికితానెదురయి నిల్చుండియడిగె । అలసియీసొలసియీ అన్నమిటులేక
కారడవులలోదిరుగ కారణంబేమి । చేరువదేవేంద్రపట్టణంగద్దు
పోయిభుజించుమా ఋషివర్యయనిన । వెళ్లెనుబ్రాహ్మణుడుదివ్యనగరమునకు
నవరత్ననిర్మితనగరు గనుగొనిరి । ఆడెడురంభలు అప్సరస్త్రీల
తుంబరులునారదులు గానములుసేయ । శేషపర్యంకమునబ్రహ్మాండమూర్తి
శ్రీదేవిభూదేవి పాదంబులొత్త । దర్శనంబిచ్చెనాధరణిసురునకు
పూర్వజ్ఞానంబున దెలిసిబ్రాహ్మణుడు । ఓపుండరీకాక్ష ఓచక్రిహస్తా
ఓజగన్నాధరో గోపాలకృష్ణ । అనుచుస్తోత్రముజేయ నామురవైరుండు
మూడువరములుగోరుమీకిత్తుననగ । పతిసుతబాంధవులు గల్గనొకవరము
అష్టధనములుగల్గ రెండువరములు । మూడువరములతో సాయుజ్యమిమ్ము
యిభరాజవరదుండు నిచ్చెవరములు । వరము లనుహిచేమరలిబ్రాహ్మణుడు
అడిగెనాబ్రాహ్మణుడుఅనుమానములు । ఓభక్తకల్పకా దేవదేవేశ
విందుగాకాపెనెనేచూతవృక్షంబు । పండయినముట్టదేపక్షొక్కటయిన
ఆచూతవృక్షంబువేదపాఠకుడు । శాస్త్రమెవ్వరికినీచెప్పకయున్న
అతనికియీగతిఅనతిచ్చితిని । యేనుగనుజూచితినిరో దేవదేవా
కొకరాజువాదముచేకుంజరంబాయె । గార్దభముజూచితినికరుణాకరుడా
యీవియివ్వనివానికీగతిగల్గె । ఆబోతుజూత్తినీవారివారీయనిన
హుంకారమనియేటిఆదిజీవరాశి । అనిఆవిష్ణుండుఅన్నమాటలకు
సంతోషమునుజెందిపాండవాత్మజులు । ధర్మజాడుజేసెనేఈపుణ్యవ్రతము
పోయినారాజ్యంబు అష్టసంపదలు । యిచ్చెనువిష్ణుండుయీప్సితార్థములు
వందనంజేసిరివరాహరూపునకు । కృష్ణదేకృష్ణశ్రీకృష్ణమ్మదలతు
యిష్టసంపదలుమాకిచ్చిరక్షించు । పాపములుపసదోరిబిమమ్మురక్షించు
కాళింగమర్దనుడకాచిరక్షించు । గోపికావల్లభా శ్రీపద్మనాభా॥

48 ఉషా స్వప్నము పాట.

(ఆటలన్నియుఁ గలవు)

అన్నంబుదినదాయె నాటలకుబోదాయె । నట్టనిలుచుండునంత
నిదురబోదాయెను నీరంబుగొనదాయె । నేలబవ్వండదు నెప్పుడు
కలువరింపుమనుండు కలకంఠివనుచుండు । పలుకదెవ్వరితోడను
పూలుగోయదాయె పుష్పాకుల్గొనదాయె । బుద్ధినిలకడనేయదు
పన్నీరుగొనదాయె పరుపుమెట్టదాయె । పాటలుపాడదాయె
కథలుచెప్పదాయె కబుర్లాడదాయె । కాంతలతో కూడదాయె
కుందెనగిదియాడదు గుడిగుంజలాడదు । దాగుడుమూతలాడదు
కోతికొమ్మలాడదు దాటుబిళ్ళాడదు । గిట్టిమీదకోడియాడదాయె
సెత్తినగాళ్ళాడదు వాత్తిచేతులువేసి । కత్తిబదాటాడదు
వామనగుంటలాడదు పాచికలాడదు । వాంలాటలాడదు
బంతులాటాడదు పరచజల్లిన ముట్టి । చింతగింజలాడదు
బొమ్మలాటాడదు బూజమాటాడదు । నిమ్మసిళ్ళాటాడదు
నాయు ప్రసవరమును నాకు దెమ్మనునాట । సఖులతో తానాడదు
వానవానచెల్లప్ప వాకిలదిగుచెల్లప్ప । ఆ పాటలాడదెపుడు
చల్లోయుచ్చ్రచల్లలని స్తంభములుపట్టుకుని । గొల్లాటలాడదాయె
వెన్నెలొత్తాడదు వెలదులనుకూడుకొని । వెసనద్దుకదురాడదు
కాళ్ళగజ్జియనుచు కందిబమ్మియనుచు । కాంతతానాడదాయె
వేగుచుక్కయని వెలగమొగ్గయని । వెలదితానాడదాయె
దోపిడీపుల్లయని దొంగాడిపుల్లయని । తొయ్యలియాడదాయె
చిన్నిబిన్నెంతగద్దు సింగరగారెంతగద్దు । తాకిబేకెంతగద్దు
తానురమొగల్లాయని తద్దాటలాడదు । తరుణిటిల్లాటాడదు
చెమ్మచెక్కయని చారిడేసిబుక్కయని । సఖియంతానాడదాయె
అట్లుపొయ్యంగనని ఆరగించంగనని । యువతితానాడదాయె
దాచుకో మూచుకో సంబారిబుడ్డియని । తరుణితోబంతాడదు
చిత్రిరేఖయనుకొడిచెలికత్తెదరిచేరి । చెలియతోనిటులబల్కెను
పూర్వరీతినేకపోలికంతయుమీరి । పూబోడియెటులుంటివె
నీకుగలిగినకలయు నీమదిగలకోర్కె । నెలతనాతోజెప్పవె
సుందరుడెవ్వడో చూరగొనెనీమనసు । సుందరాంగిరో పల్కవె

వేలసీవీలీల నెడదచింతింగ । నెలమినాతోఁ దెప్పవే
చెలికత్తెకడనిటులచెప్పకుండుటతగదు । చెలగిసత్యము జెప్పవే
ఎన్నడుయిటువంటి వెరగవు నీకిటు । లేటికే చింతింపగా
దుస్స్వప్నమాయెనో ధూళి పడనాయనో । దోషంబుబాయుకోరక్ష
రక్షరేకునుగట్టిరమణి మంత్రించి । రాత్రిభూతీయుసంగెవ
తాయెత్తుగట్టెదను తరుణిరో చెప్పవే । తగగిటులకృశియించగా
అనినవ్వుచుభూతమంట లేదతివరో । యాత్మచోరుడువచ్చెనే
అనగానెచెలికత్తె యంతయును దెలుసుకొని । అతివయింద్రుడువచ్చెనా
అనగానెకాదమ్మ యింద్రునాయకునన్న । నతిపాపమబ్బునాకు
అనగానెచెలికత్తె యంతయును దెలుసుని । యబ్జభవుడేతెంచెనా
అనగానెకాదమ్మ యబ్జసంభవునన్న । నతిపాపమబ్బునాకు
అనగానెచెలికత్తె యంతయును దెలుసుకొని । యార్యావిభుడువచ్చెనా
అనగానెకాదమ్మ హరుడంచుబల్కినను । నతిపాపమబ్బునాకు
అనగానెచెలికత్తె యంతయును దెలుసుకొని । యాజయంతుడువచ్చెనా
అనగానెకాదమ్మ యలజయంతునినన్న । నతిపాపమబ్బునాకు
అనగానెచెలికత్తె యంతయును । దెలుసుకొనియలవసంతుడువచ్చెనా
అనగానెకాదమ్మ యావసంతునినన్న నతిపాపమబ్బునాకు
అనగానెచెలికత్తె యంతయును దెలుసుకొని । యాకుబేరుడువచ్చెనా
అనగానెకాదమ్మ యక్షేశుననివచో । నతిపాపమబ్బునాకు
అనగానెచెలికత్తె యంతయును దెలుసుకొని । యబ్జబంధుడువచ్చెనా
అనగానెకాదమ్మ యబ్జబంధుండనిన । నతిపాపమబ్బునాకు
అనగానెచెలికత్తె యంతయును దెలుసుకొని । యానిశాపతివచ్చెనా
అనగానెకాదమ్మ యానిశాపతికన్న । నతిపాపమబ్బునాకు
అనగానెచెలికత్తె యంతయును దెలుసుకొని । యంబుజాక్షుడువచ్చెనా
అనగానెకాదమ్మ యంబుజాక్షునిరూప । మనుపనేకొంచెముగను
అనగానెచెలికత్తె యంతయును దెలుసుకొని । యామన్మధుడువచ్చెనా
అనగానెకాదమ్మ యామన్మథునిరూప । మమరెచాలవరకు
అనగానెచెలికత్తె యంతయును దెలుసుకొని । యనిరుద్ధుడేతెంచెనా
అనగానెకాదంచు నవ్వునంచుబల్కక । యతివశిరమునువంచెను
చేతితోఁ దలయొత్తి చెలికత్తెనవ్వినను । సిగ్గుచే దలయొత్తదు
కాలివేలితోడ నేలనురాయుచును । కాంతదాతలయెత్తదు
పయిటసవరించును పాపిడినిదిద్దును । పడతితాతలయెత్తదు

మురుగులొత్తుకొనుచు ముక్కెరసవరించుచును । ముదితాతిలకయొత్తదు
కురులుదిద్దుకొనుచు కొప్పుసవరించుచు । తరుణితాతలయొత్తదు
ముఖముపైచెమ్మటను ముదముతోతుడుచుచును । సఖియతాతలయొత్తదు
రత్నాలహారమునురదనమున దొరుకుచును । రమణితాతలయొత్తదు
రవికముడిగిల్లుచును రాయిడికినొక్కుచును । యువిదతాతలయొత్తదు
అట్లుండచెలికత్తె యంతయును దెలుసుకొని । యామెతండ్రికినిట్లనె
అయ్యానీపుత్రికకు యవ్వనముపచ్చెను । అనిరుద్ధుమీదిప్రేమ
కలగాంచనిత్యమును పలవించుచున్నదిక । కౌతుకముసేయవలయు
ఆన మహాదానవుండు హర్షంబుమితిమీరి అట్లనేచేతుననగ
ఆమాటచెలికత్తె యామెయొద్దకుబోయి యంతయును దెల్పగాను
ఆకొన్నమనుజునకన్నంబుదొరకిన । ట్లామె సంతోషమొందె
పేదకునులభియించు పెన్నిధివిధంబునను । వెలదిసంతోషమొందె
దగగొన్నమనుజునకు దాహంబుదొరకిన । చందమున సంతోషమొందె
నడిరేటమనుజునకు నావదొరికినయట్లు । నాతిసంతోషమందె
పడగొన్నసస్యంబు వానదడిపినయట్లు । వనితసంతోషమొందె
తరువాతవారలని తనరవివాహమై । ధరణిసంతోషించిరి
ఈపాటపాడిన కన్యలకునుపెండ్లి । కావచ్చు హరికరుణను

మైరావణచరిత్రపాట.

రాణువపోయెను రాజ్యముపోవును । రామయుద్ధమందు ఆహా!
పరబలముననే మిగిలియుండినను । బ్రతుకుతెరవుతగునా
రాముడునరుడని తలచినందులకు । రాపిల్లరయ్యెనుగా
తోటిలోనతల దూరచియిప్పుడు । తోకటికైవెరపా
కలడుగదానొకమిత్రుడువాడు । బలవంతుండతడు
పాతాళంబునరాజ్యమేలుచు । ప్రబలియుండువాడు
నవరత్నంబుల దగద్ధగితమగు । సింహాసనము
దానిమహిమచే నాతడేలుపా । తాళముగడగడగా
ఆపదిమిత్రము సంపదిమిత్రము । అతడేయాజాడ
ఆపదధర్మోద్ధారకంబుగా । నతనిదల్తునిపుడు

రావణుడు పత్రితావలంకేశ్వరుని దలంచుట.

దలపుదలపులో తగిలి యుండగనే । తనకెదుట నతడు
పత్రితావలంకేశుండెను నాకు । పని కని యడుగు మెను
వానిజూచి సంతోషము గాగా । వణుడు చెల్కెనపుడు
రాఘవపోయెను రాజ్యము కోవును । రాముయోధ్య యంగు
వరబలమున నే మిగిలియుండెనట । ప్రతుకు తెరవు తగునా
ఆపలుకులువిని యతిరౌద్రముతో । యనియెనతండిట్లు
వరపులస్త్యునికి పరపౌత్రుండవు । పాడియాయ్యెయిల్లు
దీనజనుసివరె దీనతబలుకుట । మనసు న్యాయముపుడు
నాజీవంబును ధారపోతు ని । ర్ణయము చెప్పుదునగి
రామలక్ష్మణాలు శూర్పణఖను కూడి । సముగదరిగినారు
దానియేడ్పువిని చెవులు తెగుటగని । నేనుపోతినటకు
మారీచుడునా వెంటవచ్చెకడు । మండిభటుండెతడు
వాడులేడియై మాయజూపగా । వానిపడతిసీతా
లేడినిదెమ్మని రామునిచాలా । వేడగానునతడు
మాయలేడియది మనకేలనగా । మటసినదు సీతా
అంతట నాతడు రాగ లేచియు । మాయదారితీసె
రాముడుదానిని వెంటపగిలి యట । రాకయుంటజూచి
మరదిలక్ష్మణునిపంపె నచ్చటికి । మహిళామణియంత
ఆమె ఒంటరిగానుండగనుంగొని । కామార్థతినేను
పోయి విమానముపైనెక్కించుకు । పోతినతిపగొనుచు
క్షత్రియవీరుడు రామనరుడు నను । చంపి సీతగొనగ
యెత్తుచేసెనోకపెద్దయెత్తు యది । యేమనియడిగెదవా
ఎరుగుదుగద వానిలి శూరుని । హితుడంచునతు నతడు
ఆతనిజంపి వాతనిసతినిసుగ్రీవున । కితడొసంగినాడు
దానితోడ సుగ్రీవుడుకోతుల । దానమొసంగినాడు

హనుమంతుడు వార్ధిదాటుట.

వారిలోన హనుమంతుడొక్కడు । వార్ధిదాటినాడు
లంకజేరి, మనలంకిణిజంపియు । లలనసీతవార్త
రామలక్ష్మణులకెరిగించియు పో । రాటబెంచినాడు
వారధిదాటగ కోతిమూకచే । వార్ధిగట్టినాడు

దడదడదడదడదడ ధవుడాయించుచు । తరలికోటిమూక
వందలు వేలు లక్షలకొలదిగి । వచ్చిచేరి లంక
దణదణదణణదధవుడుచేసిరి । దండుగట్టుకొనుచు
మంత్రిప్రహస్తుడు చిటికెలోన । మటుమాయింబైనాడు
అతికాయుండును మహాకాయుడును । అకంపనపుత్రుండు
మకరాక్షుండు మహోదరుండును । మహాపార్శ్వకుండు
కుంభనికుంభులు ఇంద్రజిత్తును । గూడిన పుత్రకులు
హతమైనారని రావణుండు తా । హడలియేడ్వగాను
మిత్రుడు కన్నుల నీరుదెచ్చుకొని । మేనుగదలగాను
చెప్పవైతివే దలపవైతివే । చెనటినరుండెంత
అనవిని పౌలస్త్యుండనె నిట్టుల । నతడునరుడుగాడు
మనవిభీషణుడు వానికూడికడు । మంతనంబుసల్పి
రాజ్యమిట్టిగతి దెచ్చినాడునుమ । రాముడులేకుంటే
లంకదాటియిటు కాలుపెట్టుటకు । జంకకుండ లేదు
బొటబొటబొట కన్నీరుగారగా । హడలుచుదుఃఖింప

ప్రతాపలంకేశ్వరు డోదార్చుట.

గని ప్రతాపలంకేశుండిట్లనె । వనటమానుమయ్య
నేటిరాత్రియే రామలక్ష్మణుల । వీటబుచ్చికాళి
కాలయంబునను బలియిచ్చెదమహం । కాళిదేవికిపుడు
అపలుకులువిని యానందముతో । ఆరావణబ్రహ్మ
మించుకొండవలె పొంగిపోయెను । మించువిరిగినట్లు
తనమెడనున్న యింద్రహారమా । తనిమెడజుట్టుచును
దండము దండము దండమనుచు పడి । తడవలు పొగడగను
పాతాళేశ్వరుడప్పుడుపోయెను । పాతాళంబునకు
పోయిరాములను పట్టితెచ్చుటకు । మోదమనుచుతలచి
బహుప్రయత్నములు సలుపుచుండెనట । భవ్యులతోనిచట
దెబ్బతినినపులి రావణాసురుడు । బొబ్బరించుచిపుడు
రాడు, రానికారణమేమోయని । తోడివారలెల్ల
నాలోచించ విభీషణుండు తా । లోనికేగియపుడు
తనప్రియురాలిని సరమజూచి తా । రణమేమనియడుగ
సభకువచ్చి సుగ్రీవాదులతోనిటు । సలిపె భాషణంబు

రావణునికి పాతాళరావణు డై । రావణుండు గలడు
మాయలమల్లుడు మోసగాడు బలం । మాటకారి యతడు
రామలక్ష్మణుల మోసవృత్తిచే । రాత్రిపూట యతడు
దొంగిలించుకొని కాళిదేవికి । బలియిచ్చెదననుచు
చెప్పిపోయె మనకేమిదారియని చిత్తవ్యాకులుండై
బలికిన నందరు నాడుగాలివిని । భయకంపితులైరి

హనుమంతుడు శ్రీరామలక్ష్మణుల కాపాడుట.

తుదకు విభీషణుడిట్లనె హనుమం । తుని ముఖంబు జూచి
నీవలన నెగావలె యేపనియైనను । నీకంటెను ఘనుడు
స్వామిభక్తుడు బుద్ధిమంతుడును । సచ్చరితుడు గలడె
సుగ్రీవాదులు జాంబవంతుడును । స్తోత్రములొనరింప
పొంగుచు పెంచెను హనుమంతుడపుడు । పూర్ణముగను తోక
పాతాళాంతరమున నుండియు నది । బర్వె సకలలోక
వ్యాప్తంబై బ్రహ్మాండమంతటను । ప్రబలుచుండె నపుడు
ఆవాలంబున కట్టె కోట భువి । నంటకుండు చోట
అచ్చటనుంచెను రామలక్ష్మణుల । నంటముట్టరాక
పారాకుండిరి వానరకోటులు । ప్రబలి చుట్టుజేరి
పోటుబంటులై జాంబవంతుడును । చాటుమాటుగాను
పారాయిచ్చుచు వచ్చిపోయెడి । వారినిగనుచుండె
సుగ్రీవాంగద గంధమాధనులు । సుషేణులుగ స్త్రీలు
తిరుగుచు మరుగుచు చూచుచుండిరి । తెరపిలేక యెపుడు
వేగుమాపుతో దిరుగుచుండె వి । భీషణుండు చుట్టు
ఇట్లులవానర వాలపుకోటను । గుట్టుచెడక యుండ

పాతాళలంకేశ్వరుడు రాముల దొంగిలింపజూచుట.

పాతాళంబున మైరావణుడు । జాతదయాపరుడై
రావణబ్రహ్మకు మాటయిస్తిని । రాముబట్టంగ
విద్రిశెందుటిది మిత్రధర్మమా । నిందవచ్చుననుచు
మూడవజామున నిద్రిలేచి సతి । మోముజూచునంత
ఆడదాననని యుగడుసేయుచుడు । ఆడెగాదనొకమాట
మీరుమునసులో రాముని బట్టగ । కోరుచుంటిరౌన
రాముండీశ్వరునవతారమ్ము । సీతయాదిశక్తి

వారిబట్టగాబోయిచెడెను రా । వణుడులంకతోడ
గోలుపోయెపుత్రులను బంధువులు । గోలుపోయెలంక
గోలుపోయె సోదరువిభీషణు । గోలుపోవుదురసురు
స్త్రీ చెరబట్టిన చండాలుండని । స్త్రీలు గొణుగుచుండ
నిగ్గులేకయే తమ్మునెరిచెనని ! స్త్రీలు తిట్టుచుండ
తరుణినిమ్మనగ తన్నెదన్నెనని । తమ్ముడడలుచుండ
తనయులుబంధులు పోదురనుచుతన । తరుణిదుఃఖమొండ
ఇప్పుడో ఇంకను కాసేపటికో । యీల్గనున్నవాడు
కడుదుర్మార్గుడు చేష్టలచేతను । కాగియున్నవాడు
వానికిబాసటగాజననీవును । బంధుజనులతోను
పరిజనములతో సతీసుతులతో । మరణమునొందెదవా
పాతాళంబు సమస్తభాగ్యమును । పాడుచేయుదగునా
అనివాపోయెడి తనసతిగాంచుచు । ననియెను వాతండు
ఆపద్ధర్మముగా నన్నడిగెను । అతడు రావణుండు
మాటయిచ్చితిని రామునెత్తునని । మాటపరాకయిన
నీతిదప్పుదును ఖ్యాతిదప్పుదును । నీమముచెడబోవు
కావునతప్పదు రామునిదేవళి । కాదనకిక మీద
ఘటికాసురుడా కాగలకార్యము । ఘటనచేయుమయ్యా
ఓయి సుచర్మక ఓయీఘటకా । నోపికబూనుచును
మీరిద్దరులంకాపురమునగల । వీరులైన రామ
లక్ష్మణమూర్తుల దెండితెగమే । తక్షణంబు పోయి
వారిశత్రు మన కాళీదేవికి । వారబోయవలెను
వారితలలు మనకాళీదేవికి । బలులుపెట్టవలెను
చెల్లెలిమాటకు చెవులనగోయగ । చెల్లెలేడ్వగాను
అన్నయుండి తామూరకుండునా । అవిడయేడ్పులకు
అందమైనదా సీతయంచును । అవిడచెప్పగ
పోయి కష్టపడి తెచ్చెరావణుడు । పాలతిలంకలోకి
అంతమాత్రమున కింతయుద్ధమా । ఎంతపొగరో చూడు
వాలిజంపి సుగ్రీవునకిచ్చెను । వానిభార్య తార
ఏమిధర్మమో ఏమినీతియో । ఏమిరాజకొడుకో
కోతిమూకలను వెంటవేసుకొని । కొండలగొట్టుచును
వార్ధిగట్టెగద సేతుబంధనము । వానితీరువాడు

పోండి పోండి లంకాపురికిప్పుడు । పోండి తెండివారి
స్వామిభక్తిగలవారలయితిరా । వారి తెండి యనగ
మంత్రులిద్దరు బయలుదేరిరి । మంచిదనుచు లేచి

ప్రతాపుని మంత్రి లంకలోనికి వచ్చుట.

తృటిమాత్రంబునవచ్చి జాడ । నొక్కటిగానరుగా
ఎక్కడజూచిన లోకయొక్కటే । నిక్కమని వెంచె
దానికితుదయు మొదలును లేదు । దానిలేదు తెలియు
పాతాళంబున లోకయున్నది । బర్వానిటునదియు
భూమ్యాకాశంబంతయు లోకయె । బుద్ధిమకిలపడియె
ఘటకుండప్పుడు లోక పండ్లతో । కడగియెత్తగాను
పండ్లువిరిగెను లోకలేవదు । బరువు కాపలేక
దొర్లికిందబడిదొర్లజొచ్చెను । లోకతాపుచేత
రెండవమంత్రియు లోకముక్కుతో । చెండజూచెగాని
ముక్కువిరుగగా మూలబడియెను । మూల్గు వెంటబడగా
ఇద్దరుమంత్రులు దద్దరిల్లుచును । యిద్దియేమిమాయ
ఎవ్వరిలోకది యెక్కడలోకది । యేమిలోకయనుచు
నెవ్వరినడిగిన నెరుగమనిరిగా । నేరుపరుపలేక
తిరిగితిరిగి చెడతిరిగి మరలి వే । మరలివచ్చివారు
స్వామితోవారు తిరిగినాము మా । స్వామిభక్తిచేత
ఎక్కడజూచిన లోకమాత్రమే । యెరుకపడును గాని
పుట్టువెక్కడో అంతమెక్కడో । బుద్ధికోచలేదు
తిరిగినాము చెడతిరిగినాముగుమి । దివ్యప్రభూత్తంపా
యనుమాటలవిని యాతడునవ్వుచు । ననియెనిట్టులపుడు
పోయి తెచ్చెదను రామలక్ష్మణుల । పోండియిళ్ళకును
భద్రము భద్రము పాతాళంబున । భద్రమనుచు జెప్పి

ప్రతాపలంకేశుడే రాములను గొనిపోవుటకై వచ్చుట.

ఒక్కక్షణములో నెగిరిపోయి । నాదిక్కువ్రాలినాడు
నిమిషములోన విభీషణుభూమిక । నెతియుదాల్చినాడు
చూచినవారు విభీషణుడేయని । శుభములడిగినారు
ఇక నొకజాము పొద్దున్నదినుమ । యేమరి యుండకుమా
రామలక్ష్మణుల నోహనుమంత । రక్షింపుమిజాగ్రత

యనిహనుమంతుని ముఖకుహరంబున । జని వారినిగాంచి
మోహజనకమగు పుష్పొడిజల్లిన । మూర్ఛిల్లినవారి
రామలక్ష్మణులనిద్దరిపెట్టెను । గోముమీరబెట్టి
పెట్టెచంకలో పెట్టుకవచ్చి । క్రీతిగదురననియో
ఓహనుమంతా మైరావణుడు । హోయలకారివాడు
మాయవేషములు దాల్చివచ్చువాని । మాయతెలుగలేక
జాగ్రత జాగ్రత పోయివచ్చెదను । జాగ్రతనుమ్మయ్య
అనుచుబోయి పాతళమందుగల । అంబికగుడిలోను
పెట్టెదించి యాగుడికి తళమును । బెట్టి భార్యకడకు
వచ్చి యిట్టులనె ఓమాతంగి । దెచ్చినానువారి
దెచ్చినానునుమి కాళికబలిగా । యిచ్చువాడరేపు
ఆమాటలువిని గగడ వడకును । ఆమెయనియెనారా
చేయరానిపని చేసినందుకును । చేటువచ్చుమనకు
లంకపాడుపడు రాణ్మునజచ్చను । పొంకవడుగు మనకు
నిన్నువారె బలియిచ్చెదరా పయి । నిజమదెలియలేవుస్త్రీ
రామలక్ష్మణులు కేవలవారిని । దోషులనుచుదెచ్చి
చంపజూచెదవు పిచ్చివాడ నీ । పాపమేమందు
ఇప్పుడయిన గొనిపోవారిని । చప్పుడుగాకుండ
లంకలోననిడి చెంపకేసుకొని । నింకబ్రికవాడు

ఇచ్చట విభీషణాదులు రాముల పోకడ గనిపెట్టుట.

ఆనెడు భార్యగని యదలాయించుచు । నలిగెను వాతండు
ఇవటలంకలో విభీషణాదులు । ఇంపుమీరగ స్త్రీ
తిరుగుచు నెప్పుడు తెల్లవారుచా । దివ్యమూర్తులకను
యుద్ధవిజయమను రావణుహారియు । రెప్పుడుజరిగెదునో
జాగ్రత జాగ్రత హనమానుండా । జాగ్రత్తనిపలుక
ఘనువిభీషణని గాంచివానరుడు । కదగియిట్టులనియె
యిప్పుడేగదా వచ్చిపోయితివి । యింటిలోనికనగ
తెల్లపోయియనె విభీషణుండు । తెలిసెతప్పినాము
నావేషముతో మైరావణుడు । మనలమోసపుచ్చె
వదదు పడుడని లోనికరుగగా । ప్రభులకేరుచూడ
లోకచట్టయేచట్టకొన్నది । శ్రీకరులటలేరు

ఏమిచేతమని పిలుగుకొనుచు । వారేమిచేతమనుచు
సుగ్రీవాంగద జాంబవంతులు । సుషేణులనువారు
కపికోటులు భల్లూకకోటులును । కకవికలై యుండిరి
ఎవరికోసమీ యుద్ధముజేసితిమి । యెవరికోసమిటుల
వార్ధిగట్టి రిపువర్గముచంపియు । పారావారంబు
తల్లడిల్లగనులంకాపట్నం । బెల్లకొల్లినాము
ఏమిచేతమిపుడేమిచేసి ప్రభు । హితముజరుపగలము
అని చింతించుచునుండ విభీషణు । డనియె నపుడులేచి
చింతించుటచే కార్యంబౌనే । చింతమాని యిపుడు
చెప్పెడుపలుకులు వినియాకైవడి । చేయదలచుకొండి
లంకకెడమపార్శ్వంబున కవతల । లావుమిగులువనము
కలదా వనిలో కలదోకకొలను । కలువలుతామరలు
సొగసగుపూవులు సువాసనలతో । సొగసుగులుకుచుండు
అందొకపద్మము శతపత్రంబది । సుందరంబుగాను
వికసించును నోకారవిధమున దని । వేడుకగనుచూడ
దానినాళమతిసూక్ష్మము సుమ్మీ । దానిదూరిపోగా
పాతాళంబగపించును చూడంగ । ప్రభలవెలుగుచుండు
మైరావణుడా పాతాళంబున । మహిమమీరనందు
వాని జయించియు రామలక్ష్మణులు । బూని తేరవలయు
నని చెప్పిన వినిహనుమంతుండనె । మనవిభీషణాభ్యు
జాగ్రత తోడుత చూచుచుండుడీ । సకలజనులుకలసి
అనిచెప్పుచు తాసూక్ష్మరూపియై । అపుడా కొలనికిబోయి
పద్మనాళరంధ్రముజొచ్చియు । పాతాళంబునుగనెను
ప్రథమద్వారము బుడబుడదూరగ పారాయిచ్చుచునున్న
మత్స్యవల్లభుడు మారుసుతుని । మరిమరి గిరగిర త్రిప్పి
విసరివేయగా పద్మగర్భమును । వెలువడికొలనికివచ్చి
పద్మనాళరంధ్రముజొచ్చియు । పాతాళంబునుగనెను
ప్రథమద్వారమును పరుగునజారగ । పట్టుకొనెనుమరల
మత్స్యవల్లభుడు మారుతిసుతుని । మాటిమాటికిటువేయ
వచ్చిచిక్కులను పడిరోదవయ్యా । వచ్చినట్లెపొమ్ము
ఈపలుకులువిని హాశ్చర్యంబున । నిట్లడిగెనునతడు
ఎవ్వరిపుత్రుడ వెక్కడివాడవు । ఇక్కడపనియేమి

ఘనవినుమని యాతండుచెప్పెను । ఘనము మీరగాను
వినియుందువుగద రామచంద్రుడను । ఘనదైవతమొకడు
సీతాదేవిని రావణుండుగొని । చింతపొగిలి యపుడు
హనుమంతుడను వానరేశ్వరుని । పనిపెసీతజాడ
నామహోనుహుండప్పుడు దధిపై । నంబుజేయుచుండ
జారిపడెను చెమ్మటబిందువు మ । మత్స్యంబొక్కటి మ్రింగి
గర్భము దాల్చగ నేజనియించితి । క్షణములోననప్పుడె
మత్స్యవల్లభుండందఱునన్నని । మనుతమీరబల్కి
కౌగిలించుకొని పుత్రకుండనని । కడు సంతోషముతోడ
నే హనుమంతుడనని నాతడువిని । నీనిజరూపముజూపు
మనవుడప్పుడా హనుమంతుడు తన । యునికిజూపగాను
తప్పుగాయుమని ధరపైవ్రాలు । తండ్రిపాదములబట్టి
లేవదీసి సుతుతోడ జెప్పెనిటు । రావణుండాసీత
దెచ్చిన జాడనుచెప్పినరాముడు । దైత్యయుద్ధముజేసి
ఓడజేసిన పౌలస్త్యునిసుతు । డోడిమిత్రుడైన
మైరావణుడేమాయల బఱపియో । మారాములగొంచ
పాతాళంబునబెట్టినాడు నే । పగిదినైనవారి
గైకొనిపోవలె రాముకార్యమిది । కడగిచెప్పుమునిన
స్వామిద్రోహముకాదా మర్మము । నీదుమిషలిచెప్ప
తండ్రివిగావున చెప్పెదనొక్కటి । ధర్మమొప్పగాను
ఇదిదాటినగలదు తులారంధ్రం । బదిదాటగనచట
నలుబదికోటుల రక్కసిమూకలు । లు తెరగులనుంద్రు
వారిదాటినను ధ్వజస్తంభ ను । వ్రేలను గానుపించు
తొంబదికోటలరక్కసి మూకలు । తూగుచుందురచట
వారిదాటినను కాళికాలయము । వరలుచున్నదచట
అచ్చట తక్కినసంగతులన్నియు । నపుడెతెలియుపొమ్ము
పరేమంచిదని పుత్రునువీడగ । చరచరలాడుచునపుడు
హనుమంతుండపు డరుదెంచెను నా । కొలనుదరికివేగ
అప్పుడె యచటికికలశోదకము । జొప్పడగొనిపోయి
రామలక్ష్మణుల స్నానాంతర మా । సుహాసినులకాళి
గుడిలో బలిపెట్టగ దోర్దండియు । గోరివచ్చెనార
అమహిళామణి రామలక్ష్మణుల । అన్నజంపుననుచు

శించపడుచు లోఁగుందుచునుండెను । మంచికాంతిగాన
ఆంజనేయుఁడీదోర్దండిని గని । అడిగెను వినయముగా
అమ్మా చెప్పుము భయములేదు నే । నమ్మా రాములదు
అనగా నామెయు చెప్పెయుదంతము । ననుమానము మాని
అంతట నాతఁడు నామె కలశలో । వింతికప్పుడుగుము
దూరెనామెతో తులారంధ్రమును । దూరుచుండగాను
పెళపెళపెళమని పెద్దమ్రోతతో । భీతిగలుగునట్లు
తులారంధ్రము విరిగిక్రిందఁబడె । తోడనె రాక్షసులు
ఎక్కడదాఁస్తివి దొంగవాఁడు నీ । కెక్కడఁ దా దొరక
ననుచుండఁగ నానాంజనేయుఁడది । విని బ్రహ్మాండముగ
తోఁక బెంచి ఘనకాయము బెంచుచు । తోలెనువారలను
కొందఱ జంపెను కొందఱ జిదిపెను । కొందఱ బొడిచేసె
చిందరవందర చేయఁగ తక్కిన । చీమరక్కపాళి
పారిపోయిరా ప్రాంతమునుండి । తేరిచూడకుండ
ఆంజనేయుఁడా వెన్క ధ్వజస్తం । భంబు కడకు రాగా
తొంబదికోటుల రక్కసులప్పుడు । దొడరిపోరగాను
కొందఱ జంపెను కొందఱ జెదిపెను । కొందఱ బొడిచేయ
పారిపోయిరా తొంబదికోటులు । తేరిచూడకుండ
అప్పుడు కాళీయాలయమందున । నొప్పుతరిగియున్న
రామలక్ష్మణుల పెట్టెడాచి తా । రయమున గొనబోగా
నక్కడి రక్కసమూకలు రేగి । యుక్కుమిగిలి పోర
కొందఱ బాదెను కొందఱ మోదెను । కొందఱ పరువగను
మిగిలినవారలు పారిపోయి యా । వగ ప్రభునకు దెలుప
నాతఁడు క్రుద్ధుఁడై మంత్రిపుంగవుల । నాహ్వానముజేసి
యేమిచిత్రమది పాతాళమునకు । నెటులజొచ్చినాడు
ఏమిచేతు మనవీరాలాపము । లామెతలాయగను
కొట్టితెచ్చెదము కోతి నెక్కడియా । కూరుచుండుడయ్య
చావుమూడియే వచ్చినాడునుమి । చంపివేతుమిదిగో
చూడుండీయని పండ్లుగొరుకుచు । క్రూరాలాపముల
కటకటలాడుచు వచ్చిచూడగా । పటుబలవంతుండా
తోఁక విసరుచు త్రోసివేసెను । తొక్కి రక్కసులను
యామడదూరము వడలిపోయిరి । యాయారక్కసులు

కొండలుజచ్చిరి కొండలునొచ్చిరి । కొందరేగిప్రభువు
ముందఱవ్రాలిరి పాతాళమునకు । ముప్పువచ్చెననుచు
ఆపలుకులువిని మైరావణుడు । అదరిపడుచులేచి
నిప్పులురాల్చుచు కోతిబట్టుడని । నేటుబంటులైన
మేఘకల్లభుని ఘటకాసురుని । మించిన చర్మకుని
భైరవముఖుని నలుగురిబిలచి । మీరుపోయియిపుడే
కోతిబట్టుడనిపంపెనువారిని । కోట్లసేనతోడ
వెడలిరివారలు చిరుతప్రులులతో । భేరిమృదంగములు
దిక్కులదరమ్రోయంగ యుద్ధము । రక్కసులావంగ
వారినందరను కాళికిబలియని । బల్కి కోతియపుడు
శివమునజంపెను కోట్లబలమును । చెండికిబలిగాను
పోయికాళితో భద్రమురాములు । పోయిన నీగుడిని
నిన్నుగూడ నేపెకలింతును సుమ । కన్నుకాయమనుచు
పెడబొబ్బలతో నొక్కగంతుతో । ఫెళ్ళుమనుచు బడెను
ఈ మాడావిడికి కోట్లరక్కసులు । ఇజగుజలైపోయి
చాపచట్టుగా పడిపోయిరి తమ । చావువెదుకొనుచు
అంతట రక్కసులందరుదిగులున । అదవదలైయపుడు
వారినివీరును వీరినివారును । విఱుగద్రొక్కికొనిరి
అందఱద్రొక్కను కోతినాయకుడు । హైసరమజ్జనుచు
పాతాళంబపుడంతయునిండెను । పారెడునెత్తురుతో
వేగులు డొక్కలు ముక్కులు చెక్కలు । పెద్ద మొండెములను
తలలును కాళ్ళును చేతులు వీపులు । తులతులలాడుచును
పగిలిన శిరములు నొగిలిన పొట్టలు । పిగిలిన ప్రేవులును
అన్నియునేకై పారదొడఁగెనునా । మాళామాలినిజూచి
భూతప్రేత పిశాచిఢాకినీ । బేతాళాదులును
యిష్టవిహారము సల్పిరపుడు । సంతుష్టులౌచువారు
ప్రాణబంధువుడు ప్రభువుచెంగటను । బల్కెనపుడునిట్లు
అయ్యో అందరు మరణముబొందిరి । కుయ్యాలించండి
రామలక్ష్మణుల నిచ్చిచేసిమమూ । రక్షింపుడివేగ
ఆమాటలువిని మండిపడుచునా । పాతాళేశ్వరుడు
పటపటపెలపటపండ్లు గొరికితా । బ్రహ్మాండంబవియ
సింహనాదమును జేయగాచేసా । సింహముఖానసుడు

సర్పముఖుండును కర్కటముఖుండును । ఛాగముఖాసురులు
అసురులెల్లరును గడగడలాడుచు తా । నప్పుడు వచ్చినారు
ఏమి[illegible]యాగడమేమీ బ్రతుకులు । ఏమీవిలయంబు
మీరు మాన్పరా నేనేపోయియుంక । వారి మాన్పవలెను
ఆపలుకులువిని అందఱులేచి । హుంకృతిచేయుచును
నడుములుగట్టిరి వానరుపట్టగ । నక్రిసర్పవృశ్చి
కాదివాహనంబుల తామెక్కుచు । నట్టహాసములతో
పదునెనిమిదికోట్ల రక్కసబలము । పరుగువారరపుడు
వారిజూచి మనవానరబంటును । పాఱె కాళికడకు
అమ్మా తల్లీ ఆదిదేవతా । అరుగో రాక్షసులు
నీకాహారము నైవేద్యముగా । నిపుడు తెత్తుననుచు
మొక్కి కాళికాముదమున । నొప్పంగ మోముచూచి కోతి
బడ బడ బడ బడ పరుగువారిపై । బడెను మూకమీద
చెల్లా చెదరై చెట్టొక పిట్టగ । చేరినారు మూక
కాళ్ళు విరిగియు నడుములు తెగియు । కంఠములు తెగియు
రక్తవరదలై యుద్ధరంగ మది । రహినీగతినుండ
మంత్రులు దొల్లిరి మూకలు జచ్చెను । మనకు గతియికేమి
పాతాళంబునకిక నాశనమే । ప్రభువా యేమందు
మిగిలినవారము అంజనేయుతో । మించిసంఖ్య మొనర
జేసి వెంటనే రామలక్ష్మణుల । దీసియిచ్చి బ్రతుకు
దారిగంపమన మండిపడుచునా । క్రూరవిదుండపుడు
నేనేవత్తును యుద్ధభూమికని । బూన్చి మనెను తేరు
మాతంగి నేయుద్ధముచేయగ । జూతువేమొనమ్మ
కదనభూమి యిక గడగడ లాడును । కాంతిజూడుమనగ

ప్రితావలంకేశునిభార్య యుద్ధము వద్దనుట.

ఆర్యా యుద్ధము వద్దువద్దుమన । వచ్చిరాదుయిపుడు
రామలక్ష్మణులు విడిచిపుచ్చుమన । రాజ్యమేలుకొమ్మీ
రాముడు దేవుడు రాక్షసహారణము । నీమముతో బుట్టె
నీవిపుడాతని నెదురించుటలు । నీతికాదుమాను
అనగా కన్నుల పెద్దజేయుచును । ననెపా రుద్రుండు
తేరసిద్ధమై యున్నదిచూడు । వీరసేనలవిగో

లక్షరథములు లక్షగుఱ్ఱములు । లక్షలు కోలదులుగా
పదాతివర్గము చుట్టుకొలువగా । భయమును నేమనకు
పాతాళమునకు రాజును గాక । పరగన యోధ్యా
భూమికి రాజని ప్రజలు పల్కగా । భోరున కలుగ నేమి
గజఘీంకృతులు గుఱ్ఱపు హేషలు । కాల్బలములు రొదలు
దుమ్ము రేగి యెటులాకాశంబున । దోమ చున్నవో యిపుడు
శూరుడైనవాడెవడీ పడిలో । పోరకుండగలడు
మిత్రుని యాపద నీ యాపదయే । మించి చూడవదియు
రావణుండనన్ గడగడలాడును । బ్రహ్మాండంబంత
అట్టివాడునను బట్టగోరెనీ । గిట్టవి వారలను
పట్టితిరిగియీ యొక్కరీతికే । పట్టలేకని యట్ల
నేమనుకొందురు జగతిలోని వా । రేమియు జాడవుగా
అదిగో శంఖారావము చేసిరి । పదపడపోవలెను
దారికడ్డముగ నిలువబోకు నీ । దారిజూచుకొనుము
ఈ పల్కులు విని మాతంగప్పుడు । ఇక నే గతులు లేవు
బ్రతుకు కాలములు సరిపోయెను వా । బ్రహ్మవ్రాలు పోలు
నీవిక రావిక నేనిక నుండను । నేటితో మతిశి
పాతాళంబేలెడి ఋణమదిమనకు । పాపము పండెను పో
పామ్మ నిసణుగుచు పెటపెట ధ్వనులను । పోయెనతడు యుద్ధ
భూమిని చూచెను వాంజనేయుని । భోరున కలగననియె
కోతీ నీకీ వేళకు సరియె । కోరుకొమ్మ నీకు
కావలసిన దేమైన యున్న నే । కరుణనిత్తునగ
రామలక్ష్మణుల వేగము దెచ్చి । రహించిప్పించితివేని
పోదు నేనిక లోకముడుచుకొని । పూర్వపుణ్యమనుచు
నీ మాటలు విని కడుసంగ్రుండై । యిక నిలువుమని పలికె

రాక్షసులు ఆంజనేయునితో యుద్ధముచేసి మరణించుట.

మేలు బళాయని ఆంజనేయుపై । మించిపడిరి మూక
గుద్దిరి తన్నిరి తిట్టిరి పట్టుక । కొట్టిరపుడు మూక
ఆంజనేయుడా పడిగని రథముల । నట్టహాసమునను
తోకజోకతో తుంపెసలాడగ । చూర్ణముగావించి
ఏనుగుగుంపు...దికురికి తా । మానుగ మారియుంచి

గుజ్జుపుదళముల నొక్కతోపుతో । కూల్చె రధణిపైని
గడగడలాడుచు పదాతివర్గము । ఈడబడుచునురాగా
నొక్కవిసరుతో దూదిపింజవలె । నూపివైచెవారి
ముక్కలుతెగగా నడుములుపోగా । మూతులువిరుగంగా
యొక్కడివారక్కడజచ్చిరి । యేమిచోద్యమనుచు
పాతాళేశ్వరుడప్పుడు బాణము । ప్రయోగించిచూచె
ఆంజనేయుడా తోకజోకుతో । నప్పుడు రథములను
విరుగగొట్టగా నావిభుడప్పుడు । గరగరలాడుచును
క్రిందినిల్చెనే బాణపరంపర । కేవలవర్షముగా
కురిసెనునాతూపులకును నాతడు । కూలెధరణిలేచి
యొక్కవిసరునను తోకగదల్చగ । దొక్కటిపరివిభుడు
పిడిగ్రుద్దులకును బయలువెడలతా । పిడికిలిబట్టుచును
అంజనేయునిముట్టిగొట్టగా । నాతడువాలమున
జుట్టివేసెనాలంకేశ్వరుని । చుట్టుముట్టుకొనగా
గిజగిజలాడెను తోకతెంపగా । గింజుకొనెనుచాలా
అంతకంతకును నురిబిగియంగా । నతడునవ్వాయనిరా
ఏరావానరయింతకావరము । యొనుగవినన్నెపుడు
అనుచునీగవలె సన్నసన్నమై । యటనిజారిపోయి
తననిజాకృతిని తనరదాల్పగా । దరిసివానరుండు

పాతాళేశుడు ఆంజనేయులతో యుద్ధముచేయుట.

యేమరిపాటుననొక్కతాపుతో । నెత్తిగూల్చినాడు
పాతాళేశుడు బాహుబలంబున । పట్టెమరలనతని
గిరుపురగిరుపుర గరగర గురగుర । పరిపరివిధములను
క్రిందికి మీదికి మీదికి క్రిందికి । క్రీడసల్పినట్లు
దొర్లుచు కోలుచు విల విల దిరుగుచు । తోగినారువారు
తిరిగిలేచి యాలంకేశ్వరుడు । పరుగువారియాంజ
నేయునేయగా నాతడుమరల । నేసివానిగూల్చె
చచ్చినాడురా మనమికరాముల । హెచ్చువేరిమమీద
గైకొనదగునని తలచుచుండగా । గారడీనిబోలె
చక్కచెదరకను లేచివచ్చెను । యుక్కుమిగిలి కోడు
మరలజంపెనా వాయుసూనుడా । మాయలరక్కసిని

మరలవచ్చె నారాక్షసప్రభువు । మాయకాదు కాన
గోళ్ళచీరితా చేతులగొట్టియు । గూల్చికోతియతని
మరలవచ్చె నారక్కసినవ్వుచు । మాయకాదు కాన
అంజనేయుండీయులజడిగని తా । నప్పుడేగి కాళి
గుడిముందర ధ్వజస్తంభము పెకలి । గూల్చెనతడు మరల
నవ్వుచు లేచెను నన్నుజంపగా । నెవ్వరికీజగతి
యీపల్కులువిని కాళిగుడికిగా । అంజనసుతుడేగి
కాళీచెప్పుము వీనిజంపగా । గలమార్గంబనగ
నాతనికున్నది బ్రహ్మవరము నీ । వాతనిజంపంగా
నేరవు రాముల విడిచిపొమ్ము । నీ । నేరమేమిలేదు
ఈపల్కులువిని యుగ్రతఁబల్కెన । హీనరోషములన
నీగుడియిప్పుడె పెటపెటలాడగ । సాగదీతుననెను
గుడి శిఖరముపై తోకబెట్టెనే । గూల్తు ననుచు బలుక
పకపకనవ్వుచు కాళి యప్పుడు తా । బల్కె నిటులవినుము
నీవు తులారంధ్రంబుజొచ్చితే । నేర్పుమీరబోయి
ఏడుసముద్రములెల్లదాటి యుండ । యాద్రికొండలెక్కి
వేయి శిఖరముల పర్వతమున్నది । వేగజూచియచటు
దాటిపోవగా సప్తగృహములు । తనరుచుండునచట
వానిదాటగా నొకగుడియున్నది । దానదాటనేడు
తుమ్మెదలున్నవి వానితెచ్చి యీ । విమ్మహీపునికిని
వాసనజూపిన వాతడుమూర్ఛా । పశుడైతానుండు
వాసిమ్మట గంగావాహిని । నందుగ్రుంకులిడును
వాసీరముగొని జల్లితివా యిక । నాటినుండియతడు
లేచలేడు మరణించునుగావున । బోవుము వ్యవేగ
యనవిని కష్టము వచ్చెననుచుమది । ననుకొనితోకమతా
లంకేశుని వడిగానుబట్టి తా । లంఘించెను వేగ

ఆంజనేయుడు మైరావణుని తోకకుబట్టి యీడ్చుట.

సప్తజలధులనుదాటి వేగదా । జర జర జనుచుండ
మరియొక్క మొర్రో విడువుమనన్నని । కోటిధ్వజములతోడ
అరచె శరీరము రక్తపరదలై । యదపదయాచుండ
వీడదు మారుతి వీడదు యతనము । వేగమె పోదయాద్రి

చేరి శిఖరములచేరి గృహములను । చేరితుమ్మెదాళి
చేతబట్టుకొని వచ్చెర పాతా । ళంబు వచ్చినాడు
తుమ్మెదవాసన జూపగానె నా । థుండు మూర్ఛబడియె
వెంటనేమారుతి గంగాజలముల । వేగతెచ్చిపోయ
లంకానాథుడు మరణమొందెను । లావుసరిగి యపుడు
తల్లికాళి పాతాళేశ్వరు । దగనీకర్పిస్తి
ఇకనన్నేలుము నీభక్తుడను । ఇహపరములొసగి
యనగా కాళియానవ్వుచుబల్కెను । హనుమంత వేగనీవు
రామలక్ష్మణులగొని పొమ్మికనీ । లంకవీది యనగా
మత్స్యవల్లభుడు దండముపెట్టుచు । మారుతుగదియుంగా
నీవీరాజ్యముల నేలుమయ్యా యిక । నేర్పుమీరగాను
నీకీదుర్గండీ నుతుడిప్పుడు । నెతియునరాజౌను
ఆపల్కులువిని మత్స్యవల్లభుడు । హర్షముతో నుండ
అంజనేయుడా రామలక్ష్మణుల । నరకటవిడుకొనుచు
రాజమార్గమునవచ్చె లంకకు । రావణహతునకై
వచ్చి పట్టతాదించి చెప్పెనా । వానరులకుతాను
చేసినపనియందరువిని మెచ్చగ । శిష్టచరితుడపుడు
తెల్లవారగామచ్చుపొడులంతా । మెల్లవిరిగిపోవ
రామలక్ష్మణులు నిద్రలేచిరి । ఏమిరయె యగకుండ
పిమ్మటవారలు రావణాసురుని । వీరరణమునందు
జంపివిభీషణునకు నతు రాజ్యంబును । చక్కగగట్టించి
సీతదీసికొని హనుమంతాదులు । చెలగివెంటరాగ
నయోధ్యాపురి కేగిరప్పుడు । నాటిపాటివారు
మెచ్చుకొనిరి యీమహిమైరావణుని । మేలుచరిత నెరు
చదివిన వ్రాసిన వినినవారికి । సకలసౌఖ్యమబ్బు.

50 ధర్మాంగద చరిత్రము. (పాముపాట.)

శ్రీరుక్మిణీశ రాజితకీర్తి సాంద్ర । సారసదళ నేత్ర సజ్జనాధార
ధారాధరశ్యామ ధర్మసంచార । చారుమంజులభాష జగదేకపాల
పాలితామరసత్యభామినీలోల । లోలరసాధీశ లోకసంచార
ధారుణీధవహార దైత్యసంహార । హారకౌస్తుభవక్ష యఖిలలోకేశ

కేశవాచ్యుతహృషీకేశ శ్రీవాస । వాసవార్చిత భక్తవరద ముకుంద
కుందకుట్మలదంత గోపికానంద । నందనందన వీరనరసింహరూప
రూపాదిసౌందర్య రూఢిపరితాపా । తాపసార్చితపాద ధర్మసద్భావ
భావజజనక వైభవదేవదేవ । దేవతారాధిత దీనమందార
తారకాధిపవక్త్ర తాపవిదూర । దూరీకృతాంతక గుజజనవారణ
రణరంగధీరసురార్చిత చరణ । రజతనూపుర మహాలంకారధీర
పోషితగంధేభ భువిపుణ్యపురుష । పురుషోత్తమాచ్యుత పోషితభాగ
సకలాగమామ్నాయ సంస్తవవేద్య । సతతమునిన్నునే సరసినుతించి
ఇంచువిల్తునతల్లి నెవుడుబూజించి । చెడుగుదైత్యులచెంపు శ్రీహరిదలచి
కడిమిలంబోదరు ఘనతతోనుడివి । నుడువులసామి సన్నుతితోడ మొక్కి
మొక్కంబుగజాల మూర్ఖులైనట్టి । తక్కినకుకవుల దవడలుమోది
మోదించియాభవ ఘాతిబాణాది । యాదిమకవులను నటుగొనియాడి
యాడినంతటముగ నతిభక్తవేడి । వేడుకశ్రీరమావిభుగురిచేసి

ధర్మాంగదరాజు.

చేసెదధర్మాంగ చరితంబునేను । వాసిగాకవులెల్ల వర్ణనల్సేయ
నరవిమదీయ వంశంబెట్టిదనిన । సరసతనుదువంశ సత్కులజాండు
గురుతైన కౌండిన్యగోత్రంబునందు । సరసర్ధి శ్రీబొమ్మకంటివంశాబ్ధి
వరచంద్రుడగు మాధవాఖ్యుండనంగ । పరమవైష్ణవమూర్తి భవ్యసద్వర్తి
నతనిపత్నియు నరసమాంబయనంగ । పతిభక్తిగలిగిన భవ్యచారిత్రి
పుడమియాఘనులకు పుత్రుడైయేను । తిడయుకనరులెల్లదయచాలగూర్చి
అరయంగనరసింహు డందునునన్ను । హాపిలాంచిశ్రీకృష్ణకర్షితంబుగను
గానకావియేను యాకృతియొనర్చెదను । ఘనమైనసత్కథాక్రమమెట్టిదనిన
ఒకనాడుగౌతముండుచితసద్గోష్ఠి । నకలంకచిత్తుడైభార్యయుదాను
మన్నవేళను బలికినవిధ యెట్లనిరు । సన్నుతికెక్కిన సౌజన్యనిధివి
సకల నీతిపురాణశాస్త్రంబులందు । నొకటిని వెరుగనియదియు నీతిగలద
దాత్రిపతియాసీత తారలకంటె । యెవ్వన జగమందు నెన్నంగదగిన
పరమపతివ్రతబాగు గాగలద । అరయంగయాకథ నానతిమ్మనిన
నంతవాగౌతము డాయింతికాచి । యొంతయుమోదమున నెలుగింపదొడగ
తెలిపైన కాశ్మీరదేశంబునందు । బలువైభవంబున బరగియుంపొంది
కనకాపుర.ము ఘనపట్టణంబు । ధనధాన్యములచేత దనరుచునుండు
కోటలు కొమ్మలు కొత్తళంబులును । నాటైనమేడలు నిండుచెర్వులును

ఘోటకభటరథ కుంజరంబులును । తోటలుబావులు దొడ్డకోలనులును
శ్రీయొప్పకమయిన విశేషవస్తువులు । నేయింటజూచిన నింపొందుచుండు
కందువమాణిక్య కాంతులచేత । నెందుర శ్రీయు బగలేరుగరాకుండ
చూడనింపగ సౌమ్యహర్మ్యవీధులను । యేడజూచిన కొనియాడుమాగధులు
వేదశాస్త్రంబుల నేయరుబ్రాహ్మణులు । సాత్వికులైనట్టి క్షత్రియోత్తములు
వరవైభవంబుల వరలువైశ్యులను । సరసులౌశూద్రులు చక్కనైనట్టి
వారకాంతలుగల్గి వన్నెకునెక్కు । ధారుణిలో నెన్నదగుపురంబందు
హితులు మంత్రులు పురోహితులును గొలువ । సతతంబుసత్కథల్ జదువంగ వినుచు
నుత్తము క్షత్రియుండున్నతకుడు । చిత్రజాకారుండు శ్రీహరిప్రియుడు
ధర్మగుణంబుతోడుత దాక్షిణ్యుడగుచు । ధర్మాంగదుండుతా ధరయేలుచుండె
నతడు రాజ్యముసేయునాదేశమందు । ప్రతియొడుదున్నక పండుసస్యములు
వసుధపై నెలమూడు వర్షముల్ గురియు । పాసగపోకతుగొల్పి పుట్టెడమ్ముదురు
ఈరీతి సుఖమున నిలయేలుచుండె । నారాజశేఖరుం డతిమోదమునను
తనకు పుత్రులులేకతగ చింతనొంది । తనరంగనిట్లని తలపోయదొడంగె

ధర్మాంగరాజు భార్య సంతానార్థము పలవించుట.

నింత సంపదగల్గి యేటికినిదియు । సంతానమేలేని సంపదలేల
ధనమేల బలమేల ధరయునాకేల । తనయసంపదలేల నీభోగమేల
పుత్రసంపదలేల భోగంబుగలదె । పుత్రహీనునికేడ పుణ్యలోకములు
పుత్రహీనునికెంత భుక్తిలేకలదు । పుత్రహీనునికేలబూనుసౌఖ్యములు
పుత్రులుగలిగిన భోగంబుగలుగు । పుత్రులుగలిగిన బొందుసద్గతులు
అని చింతసేయుచు నారాజుకొన్ని । దినములుగడిపిన దేవుకృపను
నతనికిసతియైన యాగర్భిణామినికి । వ్రతములఫలముచే వైకుంఠకృపను
గర్భంబునిలచెనుకలజనులెల్ల । గర్భముండెకగలునని మోదమంద
పతికిగర్భంబైన జనపాధుడపుడు । సుతుడింకకలడని సుఖగోష్ఠినుండె
నెలతకంతకంతకు నెలలెక్కురాగ । పలచనైగనుపట్టె పడతిచెక్కిళ్ళు
తరుచుగానన్నమిందకపోయెమరియు । నరయకుపుల్లనిచల్ల కాసించనయ్యె
చక్కనైచొక్కమై సకియకుచన్ను । ముక్కలుచల్లనై మొనకప్పైవన్నెలు
కోకరికెల్లను కోరంగదొడగె । కారుధిపలచన యయ్యెనెమ్మొగము
మెలతగర్భములోన మెదలంగదొచ్చె । నలసటనొందిన యట్లుండెనతడు

కమ్మనిమ్మృత్తికఘనమతిగోరి । తొమ్మిదినెలలుసుతుదినిండవచ్చె
చెలికి పుత్రుఁడుగాక శేషుండుపుట్టె । సలలితంబున మంత్రసానితాఁజదివి
యులుకుచుదాబోయి యుర్వీశుఁగాంచి । పొలతికిశేషుండు పుట్టినవార్త
తగవిన్నవించిన దైన్యంబునొంది । జగతీశుఁడప్పుడెంతయుచాలకుంది
వగలచేఁగుందుచు వసుధనిట్లనియె । జగతిఁగోపలనాదు జన్మఫలంబొ
నలినజాకట్టడో నాతిపాపంబొ । చెలితను గర్భంబు నిలుచుట నొసలు
మూరిపెంపుతోడుత ముదముదీపింప । వరపుత్రుఁడటంచు వాసనొందితిని
బూరగపంటికిభువినికీరంబు । కోరియాసించెపై కొన్నయిట్లయ్యె
పాపపుబ్రహ్మ తాబాముఁబుట్టించె । నీపట్లనింక నేనేమిసేయుదును
యనిమదిచింతించి యటుకొంతవడికి । తనమంత్రివరులను దగఁబిలుపించి
వసుధేశుఁడప్పుడు వారికిట్లనియె । విసగంగవింటిరే యీవిచిత్రంబు
శేషుఁడుపుట్టెనే చెలియగర్భమున । దోషంబువలనను దొరకొనెనిపుడు

శేషుఁడు పుట్టుట.

వెంతయాసించితి నిన్నాళ్ళబట్టి । సంతతిగలదని సంభ్రమించితిని
అనిమంత్రివరునితో నారాజుదెల్ప । వినిచింతనేయుచు విస్మయంబంది
తగువారుకార్యసంకతము విచారించి । జగతీశ్వరునితోడ సరవినిట్లనిరి
రావయ్యరాజేంద్ర రాజయోపలుకు । నీవుచెప్పినవిని నిఖిలభూజనులు
సకల దిక్కులయందు చౌకజేసెదరు । ప్రకటించి యిపుడుసీ పగవారువినిన
సంతోషచిత్తులై సరవినీరాజ్య । మంతయుఁగొనుటకు నాక్రమించెదరు
వినవయ్యనీవార్త వెలిచేయరాదు । తనయుఁడంచును బురిదగచాటఁబంపు
భూసురోత్తములను బోసఁగరావించి । యాశీర్వచనముల నరయఁజేయించు
పుత్రోత్సవంబునిప్పుడు సేయవలయు । మిత్రబాంధవులను మేల్మిబిల్పించు
భూసురాశీర్వాదములు బుచ్చుకొనుము । వాసిగా నావిప్రవరులకునెల్ల
సకల దానంబులు సమ్మతిజేసి । పకలేకనీవును సమ్మతినుండు

ధర్మాంగదుఁడు పుత్రుఁడుపుట్టెనని ప్రకటించుట.

మునివిన్నవించిన నారాజవరుఁడు । విని యట్లగావించె విప్రులఁబిలచి
సుతుఁడుపుట్టినవేళ జాదివేళఁగ । నతిమోదమున జెప్పఁదలచియున్నారు
దళమువంశమునెన్నగత జాతకంబు । రసికత్వముసుజ్ఞాది రాజ్యాధిపతిని
వినుఁడాయువియుండాదు నెగయుటనిరి । వశిరాజపరామసేవకులకునయున
జిహ్వాళు రెండైనశేషాహివాడు । గహ్వరంబునఁదెల్పగలవాఁడుతాను
నిజమునాహుహుఁబుతు నిర్మలిశయుగ । ద్విజాలకప్పుడు దక్షిణనిచ్చెరాజు

గజముయుదానములు కాంచనంబులును । రజతదానంబులు రత్నదానములు
భూదాన గోదానములు జేసి యపుడు । మోదించి ధరయేలె భూపాలుడంత
అంతఃపురంబులో నాగాలభార్య । రొంతకూడవగనొంది యిలలోనదనకు
బరగపుత్రులు లేక ఫణితల్పుడైనను । పరమాత్ముడూయు మభాగ్యమాయనుచు
చింతించి చింతించి శేషునిపుడు । వింతగా జూచుచు మెలదిగుట్టునను
పురమువారడిగిన బుత్రుడే యనుచు । బెరుగుబాలునుదోసి పెంచుచునుండె
ధరను యిక్ష్వాకులు ధర్మాంగదునకు । వరపుత్రజననంబువార్తలందికల
పుట్టినవిని రాజపుంగవులెల్ల । నట్టి యాశుభవార్త కానందమొంది
ధర్మస్వరూపుడై ధరకీర్తినొందు । ధర్మాంగదుడితోడ దనరగావియ్య
మందంగవలెనని యాత్మనోచించి । యుండెవవస్తువాహనములుపనుప
మోదమందుచురాజు మొగిబుచ్చికొనుచు । నాదరింపుచునురల నారీతిబంపి
యొప్పగాహితులతోను చితవర్తనల । నెప్పటివలె రాజ్య మేలుచునుండె
ఈరీతిపదిరెండు నేండ్లుండినను । ధారుణీశ్వరులెల్ల దనుకునుతమర
దొరకొని ధర్మాంగదునిపుత్రునకును । కరముథీదనుపుత్రికలనిత్తుననుచు
సారదిగానందంద శుభలేఖలంటకు । పరువడివ్రాసి పంపగసాగినపుడు
నరపతిమాచికొన్నగనిగ్గుపకుటు । కొరగానియిదియేటికోదవకౌనుచు
నేకాంతమునమంత్రి కిట్లనియనిక । భూకాంతులెల్ల నేర్పునభక్తిమీర
ప్రాకటంబుగ వ్రాసి యంపిరికీత । నాకునిగ్గర్యోడు నందనాయకులకు
నిరుపమగతితోడ నేను యూవేళ । బరువడియుండును ప్రత్యుత్తరంబు
నేరునివాలికూడు నేమినేయుదును । యేమివిపరీతంబు నెక్కుండిదియ
దామోదరించిట్టితలవంపుజేసె । నమటనుమంత్రిదానవియొనిట్లనుచు
జననాథవినవయ్య సకలభూపతులు । గరిమపుత్రుడుమీకు గలిగినాడనుచు
మరివిన్నవారలై మాటిమాటికిని । శుభలేకలంపిన సాంగొండిమీరు
సభలోనవారల చాలమన్నించి । కరమతిమీరులేఖలు వ్రాయుదయ్య

పెండ్లికూతురును వెదకుటకై బ్రాహ్మణోత్తములను పంపుట.

తరువాత బ్రాహ్మణోత్తములనుబంపి । పరిశుద్ధమగుతావులరికించిచూచి
యరసీలక్షణయుక్తమగుతలోదరిని । తేవలెగుణబుద్ధిగుణధుర్య
భావంబులోనీవు వరికించిచూడు । తేవంటె నపకీర్తి దిక్కులందవని
భూకాంతుడామాట బుద్ధిచింతించి । యామంత్రివర జూచి యప్పుడిట్లనియె
నోమంత్రివరనీవు వొప్పజెప్పితివి । అవునునీమాటగా దనరాదుమీర
భువిలోనగల రాజపుంగవోత్తములు । నెవ్వరైనను కన్నెనిచ్చెదువారు

నివ్వటిల్లగవచ్చి నిక్కంబుగాను । వరునిజూచెదవన్న వారికినేను
వరుసతో నెక్కుడివనిజాదవును । హీనతగాదయా హితబుద్ధియనిన
మానుగా రాజు మంత్రియిట్లనెను । ఈపనికీచింత యేటికిమీకు
నీపుత్రుజూపి నీ జాతకినిడత్తు । యెంతటికైనను నేనన్నవాడ
నింతమాత్రంబున కేటికివగవ । ననియిట్లుబలికిన నామంత్రిజూచి
మనమున నాపింగాంచి నరరాజుపలికె । నిదిబుద్ధియగును నీదేశాంతరమనుచు
వదలక నారాజవరులకునంత । ప్రతిరేఖలంపె భూపతిమోదమంది
మతిమంతుడైన యామంత్రియుదాను । శుభదినంబునబడుచు జూడనంపుటకు
విభవంబుతో దుతి విప్రులబిలిచి । గారవంబున నమస్కారముజేసి
వారితోనిట్లని వరుసమీరగ । మనపిన్నవానికి మంచిజేకులిండ్ల
ఘనమైన రూపురేఖలు గల్గినజేయు । సుదతిహస్తంబున శుభలక్షణంబు
వదలకచూచి కేవలమయినకాంతి । గలిగినయట్టి యాకన్యకామణిని
సలలితరాశి నక్షత్రకూటంబు । నొంటిసంటలగాక యుచితమైనట్టు
లుంటమాట్లాణియి వులు నిశ్చయించి । దొడ్డొక్కదమ్మని తోడవారలను
వీడ్కొల్పనంతట వేగవారేగి । అంగకళింగవంగాంధ్రనేపాళ
బంగాళమాళవ బర్బరచోళ । కాశికరూశకొంకణచెంకణాది
దేశాధిపతులిండ్ల దిరిగికన్యకల । మరిమరివెదుకుచు మదివేసరిలక
వరుసతో వారు భూవరువాజ్ఞబూని । మగువ మంచిదిలేక మగుడరాదనుచు
తెగువతో నొకకొన్ని దేశముల్దాటి । చనుదెంచగానంత సౌరాష్ట్రభూమి
జనపతిపుత్రిక చక్కనైనట్టి । సుదతియాత్రైలోక్యసుందరియనగ
మదిరాయతాక్షి పాముజయ్యనగలదు । అనియొక్కబ్రాహ్మణుండానతిచ్చినను
వినిభూసురోత్తముల్ వేడ్కతోనపుడు । మనమునహర్షించిమతిలూరుచును
బుధులెంచుమాణిక్యపురములోజొచ్చి । యధికుడైనట్టి రత్నాంగదుజేరి

బ్రాహ్మణులు మాణిక్యపురమునకుబోవుట.

యారోగ్యమస్తనియతని దీవించి । వారొక్కమనవి భూవరునకిట్లనిరి
స్థిరముగా కాశ్మీర దేశంబునందు । కరమొప్పు పాకనకాపురంబేలు
ధరణీశుడయినట్టి ధర్మాంగదునకు । వరసుందరుడు భాగ్యవంతుండునగుణా
డగుపుత్రుడున్న వాడతనికి మీరు । సొగసుగా త్రైలోక్యసుందరినిప్పు
డిప్పించవలెనని కొలమివచ్చితిమి । రప్పించుకన్యకా రత్నంబునిపుడు
విభవంబుమీరుచు వెలసినదాని । శుభలక్షణంబులు చూడంగవలయు
ననవిని రాజేంద్రుడప్పుడిట్లనియె । ననఘాత్ములార యేమనిచెప్పువాడ

నేను ధన్యురాలనైతి నిఖిలలోకములు । నానావిధంబులనాకు సంతసము
తాతకు రాజునకు రాజతనయునకును । అత్తకుకీర్తివిశాలునకు దాత్మసఖునకు
తోయజాక్షులకు నంగనలకుఁ దోచెనేను । విద్యనంతటను నేను గలద
అనుచు సంతోషించె యా రాజసుతుఁడు । తనపుత్రి దిమ్మని తనవారిఁబనుప
వారలుపోయి యావార్తలన్నియును । ఆ రాజకాంతలకపుడు చెప్పినను
ఆరాజనందను లా రాజముఖిని । గారవంబెసఁగ శృంగారంబు నేయ
నది యానంతటవేగ నడిదెంచునపుడు । మదనునిచే పుష్పమార్గణంబనఁగ
తొలకరి మెరుపుల తోజయనేత్రి । వరరాజభాగ్యదేవతబోలుననిన
జిలుగుపయ్యెదలరాయ చిలుకయోయనఁగ । వలరేని గండుకోవెల యోయనంగ
కన్నులుపిరుదుచొక్కములైన పురులు । చిన్నిచన్నులవింత చెల్వమై మెరయ
పలుకులతేనియలొలుకనాయింతి । కులుకుచు చిలుకల కొమ్మకైవసిని
రాయంచనడలతో రాజీవనేత్రి । నాయెడనడిదెంచె నంతనారాజు
తనపుత్రిరమ్మని దగ్గరబిలిచి । మణిమయవరరత్న సింహాసనమున
తూరిమితోఁ దానుఁ గూర్చుండఁబెట్టి । వారితోనిట్లనె వరపుత్రినిపుడు
తోడితెప్పించితి తోయజముఖిని । చూడుఁడనంగ భూసురులు సహించి
యతిసుందరంబైన యతివబంగారు । ప్రతిమబోలిన యట్టి పద్మాక్షినపుడు

అచటి రాజకుమార్తెను గుమర్చుట.

ప్రేమతోఁ గాంచి సంప్రీతినొందుచును । సాముద్రికము తాను సఖియ చేపట్టి
నా యాయుష్యరేఖయు నయమువరనము । పాయక యాపన్నపసలక్షణంబు
సంతానరేఖయు సామ్రాజ్యకళయు । వింతైనసుల్లో శ్రీవిలసిల్లుచుహాను
గలిగియున్నది హాసు కాంతి చేయమున । కొలగినా యావుపాశి కూటంబుమైత్రి
గట్టిగా గోత్రసంపుటవలుజాడి । మట్టుగానన్నియు నుదిపట్టియున్న
నవనీతుకోడలిట్లనిరి బ్రాహ్మణులు । సరవిగా రాశినక్షత్రకూటంబు
లిరువురకు సరియైన పేరుబలము । మనుజేశకన్యనిమ్మనవిని యంత
ననుకూలసుందరి వారపుడు వారలకు । పోకలాకులుకట్నములు కానుకలును
తేడువతోనిచ్చి నృతివారి వెంట । వరునిజాడగ తనవారినిహితుల
దొరలబ్రాహ్మణులనుతోడంపెనపుడు । వాటంబుగా వీరువారును గూడి
లాటమరాట మాళవకాశ్మీరసౌష్ట్ర । దేశంబులెల్లను దిగ్గవగ సెచి
వాసిగాపురిజేరి వచ్చినవారి । కోటవాకిటయుందు కూర్చుండబెట్టి
హాటకనవమణిహార్మ్యములఁ గడచి । భూవరునొద్ది కప్పుడు విప్రవరులు
వేవేగబోయి దీవించియిట్లనిరి । దేవరయాజ్ఞసందేహంబులేక

ఈవసుధను గల్గు నెల్లదేశముల । వాసిమీరఁగ జూడవలె గన్నననుచు
నెపారకను మేము విపినముల్ గడచి । పోవంగ సౌరాష్ట్రభూవరునింట
భావింపచక్కని పద్మాక్షిగలదు । ముదితనెమ్మోము సోమునిబోలవచ్చు
మదిరాక్షినడుము పావజవైరిబోలు । నెరివెంట్రుకలుబోలు నీలంపుసరుల
మెరుగారుతొలుకరి మెఱుపుసొమ్మను । నడలురాయంచల నవ్వుసారెకును
తొడలంటిగంబాల దూరుడంబాల । చెలియకాలడుగులు చిన్నిపద్మములు
లలితాంగికన్నులు లలిగండుమీలు । శ్రీకాముబోలు చెలియకంఠంబు
లాతాంతభ్రూయుగ్మమదెకింగిణీలు । తిలపుష్పమునబోలు తెఱనాసికము
పలుకులుచిలుకలపలుకుదీపించు । మాటలనేర్పను మందహాసంబు
పాటింపకానట్టి సఖియయుండగను । చూచియా త్రైలోక్యసుందరినిపుడు
రేచిపెండ్లికినిశ్చయించి వచ్చితిమి । మాకెంటవచ్చిరి మఱివారిజనులు
భూవరవినుమునీపుత్రునిజూడ । వాలాయముగవారు సరసతోవచ్చి
మేలుగాసంతోషమేదురమితిని । పురమువాకిటను యిప్పుడున్నవారు
పరమార్థమిదియని పలికినవినుచు । తలవంచిమెల్లన తనమంత్రినిరయు
నిలోనపాపంబు నిదయేమియనక । పాముజూపగరాదు పరవాసిజాపి
యమాగ్గదెచ్చిన నటమీదయేమి । వాము తీదుఃఖమెం చూచువారు
కామింకదోషంబు గట్టికొన్నట్లు । కన్నియయునుదని కన్నెరపడియ
ఎన్నిజన్మంబులకిదిబాయగేదు । మాపూర్వకర్మంబు మాపాపఫలము
మాపూజయుట్లయ్యె వరియించెగాక । ఇదియేమినగుబాటు లిదియేమివనక
మదిలోనతిగదన్న మంత్రియుట్లనిరి । మానకెవ్వరయుట్టమాటలేవిటికి
భూసికార్యము మెనపుట్టినకళ । యింతటికైనను యేగల్గువాడ
చింతింపవలదని చెప్పినమున । పరగసూర్యుండయ్యా బ్రాహ్మణోత్తముల
పరివారముల కలిషెటుంబిల్పించి । భేరివాద్యంబులు బిరుదుఢక్కలను

మంత్రికుమారుని పెండ్లికుమారుని చూపుట.

తారలుబూరలు తమ్మటంబులును । నింపొందమ్రోయగా నెదురుగాబంపి
పొంపుతోడుత్సవ సరణివిల్పించి । వరవస్త్రభూషణాదుల ధరియించి
పరిమళంబులుచాలదయినిండనలది । అమతైన రత్నసింహాసనమందు
గొనకొన్నకీర్తితో సూర్యుండుచెట్టి । అంతట వారకామాళముల మ్రోయ
నెంచియుకేడ్కతో నెదురుగాకేగి । వారలవరుజాడవచ్చినవారి
తోడుపకేడ్కతోడ దోడ్కొనివచ్చి । రాజసన్నిధినుంచి రత్నపీఠమున
కూర్చుండపెండ్లి కొడుకునుజూడగను । సూర్యుడనగ పెట్టకనిరి బ్రాహ్మణుల

గూర్చినయామంత్రి గూర్మినిట్లనియె । వరునిజూడుడిమీరు వరఘనులార
నరయశాస్త్రంబుల నడుగుమన్నంత । సకలకళాపూర్ణ సర్వజ్ఞుడైన
అకలంకగుణవంతుడైనయావరుని । కన్నులపండువై కరమొప్పుచున్న
సమ్మోహనాకార చక్కగాజూచి । సంతసంబునవారు సరవినిట్లనిరి
కంతునికన్న చక్కనివానిమోము । నిండుచందురునికాంతి నిగ్గుదాటెడిని
మండలేశ్వర పుత్రుమరిజూడఁగేమి । సుందరాంగిని యీ సుతునకీతగును
ఎందుజూచినవరుఁడింతవాడేడి । అనిన సంతోషించి యామంత్రియనియె
వినరయ్యమీరు కోవిదులారవరుడు । అరుణబూతోడుత అధిపతియిపుడు
పరరాష్ట్రమానకబంపడు సుతునువిడిచి । చేతిఖడ్గముపంపి చెలియనుదెచ్చు
టీతీరుసుమ్మి వీరిలువర్ణమొదలు । సరవిమీరింజూడు సమ్మతిమైతే
వరఖడ్గపటుగొంచవత్తుమే వనిన । వినివారుమంత్రికి వెలయనిట్లనిరి
వినవయ్యమంత్రి మాకు ఘనకీమాట । వినజెప్పెదము మేము వేవేలకైన
గానసీయి శుభకార్యసిద్ధిజేసెదము । మామాటద్రోహుడు మరియెన్నడైన
శ్రీమంతుడైన యీచిన్నిపాపనికి । శుభలక్షణంబుల సొగసువానిని
సిద్ధంబుపడుచునిచ్చెదమిమేమనుచు । శుద్ధమైనట్టి భూసురులకునపుడు
కనకంబుమణులతో కట్నంబులిచ్చి । యనిపినవచ్చియాయనవీశుకనిరి
రాజేంద్రకనకాపురమునకుబోయి । తేజంబుగలమహాధీరుడైనట్టి
ధర్మాంగదునిపుత్రికడయకజూచి । నిర్మలచారిత్రి నేడువచ్చితిమి
అపాటిబాలకుడవనిపైలేడు । రూపునమదనుండు రూఢివిద్యలకు
వింద్రుండుచంద్రుండునిలవసంతుండు । చంద్రమాకాంతికి సాటిరాదనుచు
వాలాయమెంతైనవరునకునిమ్ము । మేలైనతావని మేమొప్పితిమి
వారింటకట్టడివరుడురారాదు । వరునిచేఖడ్గంబె వారుబంపించి
పెండ్లిసేయుదురట పృథివీశవారి । ఇండ్లకట్టడికద్దు యిదనిశ్చయంబు

ఖడ్గమునకు కుమార్తెను పెండ్లిచేయుట.

వరునిఖడ్గంబైనవామాక్షినిమ్ము । వరలగ్నమిప్పుడే వారలకనుపు
మనివిన్నవించినవాతడుప్పొంగి । దనరంగబ్రాహ్మణోత్తములబిలిపించి
జననాథుడిట్లనె సదయాత్ములార । మనపాప పెండ్లికిమంచిలగ్నంబు
పొసగగాజూచిచెప్పుడుమీరలనిన । విడువక భూసురుల్ వేడుకనపుడు
చంద్రతారాదులుచక్కగాజూచి । కేంద్రకోణంబుల గురుబుధశుక్ర
చరముహూర్తద్వాదశలగ్నంబు । మరిజన్మతారకమయిన లేకుండ
పంచకరహితమైపరగులగ్నంబు । పంచాంగదోషముల్పరగ లేకుండ

శోధించ మా విభూసురులందరంత । మోదించి చెప్పిరమ్మ నందివిభుని
కరుణతో నారికి కట్నంబులిచ్చి । తరువాత లగ్నంబు శుభ్రపదము
కనకపత్రికమీద కరమొప్ప వేడ్క । ఘనసిరి చిత్రముతో నిల్లు వ్రాసె

పెండ్లిశుభలేక వ్రాయుట.

శోభనంబును చైత్రశుద్ధంబునందు । ప్రొద్ధపంబగుచున్న పంచమి నాడు
గురువారయుక్తమా కుంభాంశయందు । మరి చెప్పుచుందు సుముహూర్తమగుచు
పరువడి ఘటికలు పదియుంటిమీద । నరపతి వేడుక సింహాసనమెక్కు సమయము
భాసురంబుగ లగ్న పత్రిక వ్రాసి । భూసురవరుల చేబంచి భూవిభుని
యీ ముహూర్తంబున కిప్పుడే తలిరి । రమ్మని కనకాపురంబు కనిపి
అప్పుడు మంత్రి భృత్యాదులబిలిచి । తప్పక మీరలందరు గూడి వేడ్క
పట్టణమంత శోభన కాంతి మీర । ఘట్టిగా పురము శృంగారింపుడనిన
వలను గా వారును వరుసతో నపుడు । సలలితంబుగ పురజనులతో చెప్పి
కలయ నంతట నువేగ మెరయింపు మీర । విలసితంబుగ వీధివీధుల యందు
మేడలు ధవళించి మృగనాభివాల । పూయించె నందంబు పోలు పొందగాను
వాడలశోధించి వరుస వాకిండ్ల । రంగుమీరిన గోపురంబుల మీద
బంగారు కొండలు బాగొప్పనునిచి । పన్నుగా చలువ చప్పరములు గట్టి
వన్నెమంటపులెల్ల వాకిళ్ల నిలిపి । కలకలముగను శృంగారముల్ సేయ
నెలిమితో పురిచాల నింపొందుచుండె । నా రాజపట్టణమందు భూజాని
కరిమథి తనపుత్రి కల్యాణమునకు । చుట్టాలకును వేగ శుభలేఖలంపి
పట్టుగా వారి రాబిలిచి యాలోన । దనరంగ శోభన ద్రవ్యంబు గూర్చి
అనయంబు నృత్యవాద్యంబులు యందు । నతురంగ సకలవిద్యాపరుల్ పొగడ
సుముహూర్తమునకు దమరు చూచుచుండె । నంతనక్కడ వారలా రేఖ చూచి
యెంతయు వేడ్కతో నెలమి మెలగుచు । దొరలును హితులును నగరాధిపతులు
పరివారములు గూడి బహుళమై రాగ । వింతమీరగ నంత పెండ్లికి వలిన
సంతసంబొదవ విచ్చలవిడి నపుడు । కొందరందలములు కొందరేనుగులు
కొందరు పల్లకీల్ కొందరశ్వములు । కొందరు జగదంపు గొడుగుల నీడ
కొందరు కాల్నడ కోరికరాగ । పచ్చని బంగారు పల్లకీలోన
రొసగ ఖడ్గము బెట్టి యేతెంచిరపుడు । బుధులును మంత్రులు నూరుకోట్ల
ప్రసిద్ధబలాఢ్యులౌ భటసమూహములు । వాసిగా నేతేర వైభవోన్నతులు
దాసీజనంబులు దగ్గరట్టు రాగ । భేరీ మృదంగముల్ భోరున మ్రోయ
భూరి కాహళములు ముద్దుగాను మొరయు । రయముమొప్పమాగన రాజీ రాజిల్ల

నయమైనమంత్రిని నాయకుఁ జేసి । నవమూసిపొరఁబడ్ గానక సే
నవమూడిరప్పుడు కాంబలమెల్ల । రథగజహయభటుల్ ... నేతేర
పరిధిశక్తిని నేవేల భట్లుమహా ... । ... ...
పెండ్లికిఁ బిలిచెను పృథివీశు నప్పుడు । సకలభూజనములు సమ్మతి నేసు
నకళంక విఖ్యాతుఁడై యామంత్రివరుఁడు । బడిబడి చతురంగబలముల తో
నడువంగ సకలసన్నాహంబుతోడ । వానందమొందుచు ... నడుచు
పూనియాసౌరాష్ట్రభూములజొచ్చి । శశిముఖి పెండ్లికి చనుదెంచు గాత
పనిచిన పత్రికల్ బ్రాహ్మలనిచ్చె । వంశబ్రాహ్మణులు రత్నాంగ నుఁ గడచు
సంతసంబున నేగి దయ్యవనవని । పృథివీశ విశ్వవయ్య పెండ్లికి నప్పుడు
పరిధిశ్రమై చతురంగబలములతోడ । తరలాడవచ్చిరిపుడు ... నప్పుడు
తలిరాకుపు మెరుగుగా తరువాతనవిన । భూమాతుతని గొల్వ నరేంద్రుతామ
నామంత్రివరులను నపుడు రావించి సకలబాంధవజనసహాయుఁడై తా
ప్రకటమైభూములు బలసి యేతేర । ... మత్తేభ గజ
మణులతో కామిని ముఖములతో కూడి । పనిచి ... ...
పసనైన ... బంధువుల్ రాగ । జగజగంబులై ... చామరంబులు
తగిన ఛత్రంబులు తమ్మటంబులును । కోటి నాట్యకుల్ గొల్వఁ యేతేర
పాటవంబున బాబులు నేయుంగ । పరగ నృత్యంబులు ... ...
కరమధికా గౌరకల్యాణములుపాడె । విప్రులు వీణా వేణు వినుత వాద్యములు
నిపుణ ఘోషంబులు నిరతిగానార ! మెరుగేగి కట్నంబు లిప్పించి
మది సంతసించి యామంత్రికోటి ... ము । భరతమైన రత్న భూషణ ... లగ
పురము జొరంగ నా పురకాంతలెల్ల । కోరి వచ్చిరి పెండ్లి కొడుకును జూడ
వారలిట్లని । మూడరు మఱి చేసి । ... భూషణము కట్టిరిపుడు
... ... । ... ...
కరమధిక పెండ్లింపు ... వారు । ... ... బాహ్మణులు
విధవములుగా ... వేడుకను వారు. అపత్యసంతుష్టు ఆరాధనకును
యీపతికోటి ... ... । సంపు ... ... వారు.

శశిముఖి పెండ్లి.

దంపతులను వేడ్కపడి జాతకము । యిది యేమి కల్యాణమిపుడను వారు
సువతికో ... చూడ్కులు నొప్పారు । వరుని ... ... వారు
పరగగం ... ... పాపంబులోనవు । ననిపరులాడంగ నా రాజు ...
తనపుత్రి కేతెంచి తమ నోటనుంచి । బహువిధంబులవన్న బానము ...

విహితమా ప్రొద్దున విప్రుల బిలిచి । నేడు పంచమిగదా నేడు లగ్నంబు
నేడు సేయగవలె నెలతకు పెండ్లి । ఘటికయంత్రము జూచి ఘనులా మీరు
పుడమియాలగ్నంబు బుచ్చుకొన్నన్న । సరసతివారలు సమయమీక్షించి
సరవితో లగ్నమాసన్నమాటయును । సమయమై లగ్నంబు సమకూరెననుచు
విమలాత్ములైనట్టి వేదుల బిలచి । కలకంఠినిప్పుడు కైసేయుమనిన
కలిమిమీరగను మంగళులను నేతెంచి । మంగళస్నానసంభ్రమము వేయించి
శింగారముగ కురులొప్పచిక్కుదీసి । చొక్కమౌ త్రైలోక్యసుందరికప్పుడు
చెక్కవసొమ్ములు నింపువస్త్రములు । పురుడించెడు గుఱ్ఱతెన్న వారముల్ చాల
వరుసతో ధరియింపవనజాయతాక్షి । కన్నెపందిరివైకడు జూపినొప్ప
కన్నెకప్పుడు శాపికము గట్టితెచ్చి । తనయులు దమ్ములు దనబత్నియును
ఘనవైన బంధువుల్ కమనీయ్యనగుచు । నింపు దళుక్కైదు నించు చెండకను
బహురీతిగా కంఠమాభరణమాల్యములు । సహితశృంగారంబు చేసి కోకేశి
తగురీతి బ్రాహ్మణోత్తములు దీవెనలు । వగుసపాటలు వాంగళ తెలు
తరుచుగా భేరీమృదంగముల్ చెలగ । దోరణ సిపాంత్రిని దోడతెప్పించి
పరమసమ్మతముగా బంధువులెదట । తెరమిడి త్రికె తల్బ్రాలు శేగ
పోయించిరప్పుడు బుధులు బ్రాహ్మణులు । గాయకుల్ మాగధుల్ వులు సంతింప
చెలియకప్పుడు బెండ్లి చేసిర వేళి । వేనొప్ప వరినాగ యందిచ్చి
యరయగా వాసంత్రియ పుడుబూజించి । పరస్త్రీ భూపణాలిట్ట పిదప
పదివేలు చక్కని పాడియావులను । పడపడిదాసీ దెలియ భద్రగజములను
దాసీజనంబులు తగనొక్క నూరు । వసిగ తురగము లస్త్రసంఘములు
ప్రణుతింపనొకలక్ష పసిడిటంకములు । గణుతింపరానట్టి ఘనభూషణములు
పసపడపుత్రికాభరణంబులిచ్చి । వినయంబు మెఱయంగ శుభదినస్వర
తనపత్నిబిలిచి సంతసమందియసిరు । వనవాసనంపెద వగసరోగవు
హితబుద్ధులైన నిప్పుడే చెప్పి । యతివేగమున బంపు మతి నిచ్చటికి
ననిచెప్పినంతలో నబ్జాయతాక్షి । వినిసంతసంబున వేగంబె పోయి
యతివకునడిబియ్యమమరంగగట్టి । యతిభక్తితో డనిట్లని బుద్ధిచెప్పె

వధువునకుతల్లి బుద్ధులుచెప్పుట.

మాతల్లి వినవమ్మ మమ్ములదలచి । చాలిగా మరిచింతబడబోకుమమ్మ
వదుచులతో నాటపాటలుదలచి । యడరనిక్కుడివలె నాడబోరాదు
అలసిపాలకిరాని నాతత్తగారికిని । నలిపేణిరోయద్దమాడంగరాదు
పలువిచ్చినగరాదు పరులయిండ్లకును । పలుమారుబోరాదు పనులుచెప్పినను

గ్రక్కున విన వెలెగాక తిట్టిసను । మొక్కలంబున మోము ముడువంగ రాదు
శాంతిరో యాబుద్ధి గలిగియుండుట । శాంతంబుతో నుతి సమరసంబునను
నడుచుకో వమ్మ తిన్నగ నేర్పుమీర । పుడమిలో పలుగల పొలతులు మెచ్చ
ననిచెప్పి పుత్త్రిక ననిపెనా వేళ । వినయంబుతో రాజు విడువని మమత
పుత్త్రి కౌగిట జేర్చి పుత్తెంచినపుడు । చిత్రవేగంబున చెలియ దోడ్కొనుచు
నతివేడ్కతో నుతి నావంతి పురుడు । యతులితుడైన ధర్మాంగదు పురికి
చేరి యాశుభవార్త చెప్పించి పినను । ఆరాజశేఖరు డానంద మొంది

పెండ్లికుమార్తె అత్తవారింటికి వచ్చుట.

భూరివాద్యంబులు ఘోరుస మ్రోయ । వారికి నెదురుగా వచ్చి దోడ్కొనుచు
తెచ్చి తా గృహమున తెరగొప్ప విడువ । హెచ్చువేడుకతో డ నిందీవరాక్షి
అత్తగారిని జేరి యతివ కేల్మొగుప । నత్త కౌగిట జేర్చి యానందమునను
ముత్తయిదువై నీవు పుత్రులగనుము । హా తని వేడ్కతో నమరవధూటి
మనుచు దీవించిన నత్తవారింట । పనులు జేయుచునుండె పద్మాయతాక్షి
వనితకంతకును యౌవనము నిండినను । ఘనమయిన బంగారు కాంతి చెన్నొందె
మొలకచన్నులు రెండు మొనచూపవచ్చె । పలుకులు చిలుకల పరిపాటి మించె
చిన్నారి కురులెల్ల చీకటి దేసరియ్యె । కన్నులు నిరసించె కలువరేకులను
పిరుదులు ఘనమయ్యె పిడికెడు నడుము । గిరిగట్టె చెలికి నూగారు గన్పించె
పురుషుని పై వాంఛ బుట్టె నా వేళ । తెరువక మగని తా వెతుకంగ జొచ్చె

మగనికై వెదకుట.

నంతఃపురం బెదానంతయు జొచ్చి । చింతనొందుచు జూచె చిగురాకు బోణి
మేడలు మిద్దెలు మించు వాకిళ్ళు । మాడువు లొక్కట్టముల్ మరి ధనశాల
లన్నియు వీక్షించి యతడు లేకున్న । చిన్నబోవుచు మేన చెమ్మటలూర
మగువయిట్లనుకొనె మనసులో నప్పు । దిగులొందుచుగ పెండ్లియైనది మొదలు
నెన్నడు వరుని నే నీక్షించలేదు । అన్నాతో నుతి నా మామగారు
పన్నగా నెచటికి బంపెనో యనుచు । కన్నెజాములు గ్రిమ్మనా వేళ
దనలో నవగిచుచు తెలపోయ దోణిగా । నెనయ నీ సొమ్ములు నెన్ని గలిగనను
పురుషుడు లేనట్టి భోగంబు లేల । పురుషుని బొందని పుట్టుక యేల
పురుషుతో బెనగని పోడిమి యేల । పురుషుడే దైవంబు పురుషుడే గురువు
పురుషునితోడ నెప్పుడు లియ్యవ గుచు । మరుకేళి దేలుచు మగువ లెందైన
రొడలు బాయనివారలెంత ధన్యలు । పడుచు వనంబున పతిమీద చింత
రాలుగ లేనైతి నే నిన్నాళ్ళదాక । కరుణ హీనుడై కపటంబుతోను

కత్తికిమంత్రి కంకణ మిట్లుగట్టె । నత్తిల్లుసొచ్చినయానాటనుండి
నేటిపర్యంతంబు నేమగనికింప్ర । సాటిపిదమాసిన పట్టుమనలేము
అనిరేయుపవలును నాయ్మానుచుండి । నంబెలిగత్తెతో నన్నిటనిసొ
వనితనేనిపటికి వచ్చినదిమొదలు । మనమానమున్న మనగిన్నాంనది
లేదమ్మయొక్కడలేదు నేజెల్ల । యేదేశమునకైన నేగియున్నాడో
సోదరిచెప్పవే చాల్యంబెమునిన । నాపంరంబునవిని నయ్యింతిపిసొ
పొలతినీపురుషుండు పుట్టుభోగమ్మ । పంటజెమ్మరితోడ భద్రము పెట్టినరుల
తలపడిగెలబోలు తలగలవాడు । నళినాక్షివిను వెంటునాలుకలమ్మ
మక్కువనవదినమలకలేకాని । దక్కగానవమును సాధ్విసినుగను
ప్రజ్ఞనుశేషుండను పంపవినుమ్మ । తిజ్ఞానావారిచే తగనెన్నబహును
సంతువన్నియునను సరిసేయుమను । ఘం జాత్మునికయ్య బాలుకనుండు
ఒప్పుగావస్త్రము లొగ్గుగప్పినను । కప్పకతానుండు కడుమోదమునను

చెలికత్తెలు శేషునిమగడని చెప్పుట.

ఘనుడుయూహారిపేరు కాంతకప్రదుడు । వినుముభుజంగుడు వెసనాలుద్రాగు
శంఖరాభరణమై సలంచునొండు । బొంకులుగావు నీపురుషునిమహిమ
పుట్టల పుట్టకై పుట్టినావమ్మ । పెట్టెలోనట్టింట పెరుమనుండు
తగనేగియుత్తమునయు పుట్టునన్న । మగనిసాపునటంచు మరియునవమ్మ
అనిబుద్ధిచెప్పిన నజ్ఞానతాక్షి । వినిగూఢవాక్యములిట్టు లింపుకొనుచు
మనమునదెలియక మరుయూనిట్లనియె । వినవమ్మసిగ్గునేవిడిదిమాయత్త
నడుగుదునేనెటు లభిమానముడిగి । యడిగినయెటమాద నాయత్తనన్ను
చిన్నదానవునీవ సిగ్గుమానిని । యెన్నడాడనిమాటలిదియేమిటంచు
తిట్టునో కొట్టునో తెగువతోనన్ను । రట్టుపెయుని వెళ్ళ రాజుడిచేసి
తప్పనిమాత్రికిల్లు పంద్రిడికి ప్రాసి । తెల్పునబంపునో తెలిపిలేదనుచు
కాదనిపించునో కాంతరోవినవె । పేరునుధమణంబు పికికినూర్ధంబు
అత్తకశాంతంబు అంపేముతీపు । గట్టికిమెత్తసగలదె రెయిప్పటను
మానినినడుం గంగనుకేను చలితు । వానోముఫలము నెన్నగ పెట్టులానొ
అటువలెనొచుండు నమ్మరోయనిన కుటిలకుంతలివిని కొమ్మకిట్లనియె
ఇదియేమినంటయా యుండిపరాక్షి । పదిలోన భయమేమి మగడేడియనిన
నీయత్తయేటికి ననుకోపగించు । తోయజనా మాటదొడ్డమేలౌను
యీమాటచెప్పవె యిదియేమినీవు । మానినిపొమ్మని మరిభీతివెలిపి
పడతులందరుగూడి పదరకుమనుచు । పలికినప్పుడుపోయి పడతియత్తకును

దండప్రణామంబు తప్పకజేసి । నిండుమనంబున నిలచియిట్లనియె
వినవమ్మవో యత్త విన్నపంబొకటి । కనికరంబున నన్ని కాపంగవలయు
చెన్నుగా నా పెండ్లి చేసిన మొదలు । ఎన్నడు వరుని నే వీక్షించలేదు
యత్తరో మంత్రికక్కడ్డయలు కీళి । మత్తిలగానీవు మగని నాకండ్ల
జూపకవలెనిక చూపక కాని । నీపాదమాన నే నీరునన్నంబు
పుచ్చుకోని ప్రాణముల్వల్లననిన । అచ్చెరువంది తా నత్యలిబుద్ధిజూచి
చెప్పకయున్నని చెలియ యేవగునో । చెప్పినయిక నేమి సేయంగగలదో
యున్నట్లుదాచిన నిడిదాచబడదు । పన్నుగ జెప్పెద భామయామీద
పామరమ్మనదూరి పలుకనిమ్మనుచు । ఆముగ్ధరాలితో నత్తయిట్లనియె
ఏమని చెప్పుదు నిందీవరాక్షి । భామ నేమిక్కలి పాపాత్మురాల
నానోముఫలమున నసిలింగగర్భుండు । పూని నాకడుపున భోగిపుట్టించె
పొసగంగ యామంత్రిబూమెలుజేసి । యొసగపుత్రుండని యీ భూమిలోన

అత్తనీమగడు శేషుడని చెప్పుట.

ముసరి మోసము జేసె ముదితరో నిన్ను । పసిబిడ్డ దెచ్చి పాపముగట్టుకొనిరో
నేమి సేతు నె తల్లి యిది జూడుమనుచు । పాము జూపిన జూచి పడతి మూర్ఛిల్లి
యుంకించు భూమునకు లేచి యొగినోరు శిరము । వకవక లై బోవ వాపోయి మరల
తక్కక వేవేగ తగ మోదుకొనుచు । అక్కటా దైవంబు అరసిబుచ్చె
వెక్కసంబున చాలవిలపింపదొడగె । యెక్కడజొత్తును యేమందు విధిని
హా జగదీశ్వరా హా రామ రామ । హా జలజేక్షణ ఆసదీసితివి
జగతిలో యీయాడుజన్మఫలంబు । పగనిట్టు పుట్టించె పాపపు బ్రహ్మ
పుట్టించె నే నాకు పురుషహీనంబు । ఎట్లుగా జేసెనో యే నేమి తనకు
పాపంబు జేసితి బావురె తండ్రి । యీపని మాడకయెటులా తప్పితివి
నే నింత పనియౌట యెరుగనె తల్లి । పూని నమ్మితి నేను పురుషుడే యనుచు
యిలలోన నెందైనయింత పాపంబు । కలదని విందురే కాలాహి కిపుడు
ఒరులబిడ్డల దెచ్చి యూచితబుద్ధిప్పి । వ ఆడి జేసిన మానవుల్ గలరె
నీ వట్లు బ్రతుకుదు నిజముగా నిపుడు । పూని నాకెవ్వరు పుడమిలో దిక్కు
వసుధలో నాయీడు వనజాక్షులెల్ల । పొసగంగ తమతమ పురుషుల గూడి
ముదముతో దుతను కాపురము సేయంగ । అదనుగా నేనోచ నైతినిగదవె
ఘనునుపు నే నెవ్వరి మొగులబాపితినో । పనుపడ నదినాకు ప్రాప్తించెనమ్మ
లోకంబులో పలలోలాక్షులార । యీకొరదీరు నాయొన్నంగమీకు
ఓయమ్మలార నాయనుఁరందరికిని । యీరొద దాకక నిక నెట్లు మాను

నావంటిబిడ్డలునళినాక్షులార । వావిరిలేనట్టివారలుగాన
యీపనిజేసితిరిందరుగూడి । ఓపాపమతులార ఓయింతులార
యీగుట్టుదాచితిరిన్నాళ్ళుబట్టి । బాగుగాజగతిలోపలగవిపెంచి
నట్టివారలుమీరలకటపాపంబు । గట్టుకొంటిరియెంతకఠినాత్మలమ్మ
ఆదోషిమంత్రితానదిపాపమునక । యీదోషమునకుదానెట్లులోనయ్యె
నిర్మలగుణశాలినీతిమంతుండు । ధర్మాంగదుండైననమశీకనిపుడు
ధర్మంబుదప్పియిత్తెరినన్నుదెచ్చి । కర్మంబుదానిట్లుకట్టుకొనగనె
యిప్పుడునాదుఃఖమంతనెవ్వరికి । చెప్పుకుందునుయింతజేసితిరనుచు

శశిముఖి నిజమెఱిగి దుఃఖించుట.

మేలుగానధిపుకోపించినవేడ్క । వాలాయముగనేనుసనియింతుననుచు
నాలయాసించితి సంభ్రమంబునను । నీలాగుపాపకాట యెఱుగనేతల్లి
యీలోకమందునన్నిట్టిబూమెలకు । నేపుట్టించెనో యీవిధినన్ను
తొలిజన్మమునచాల దోషంబునేను । అలరంగజేసియీ యవనిబుట్టితిని
జేసినకర్మంబుచేజేతగూడె । ఆసలన్నియును నిరాసలైపోయె
వారకరక్షించు వారికనేరి । యేరీతిబ్రతుకుదు నేమిసేయుదును
ఏమనితలపోతు నేదొలినోము । నోచినఫలమిట్లు నుదుటనుండంగ
నుండంగవచ్చునే నాగివీరిదండ । దండాయమానమై తినకమఱమునకు
ననుదెచ్చిమాతండ్రి నయమితంలేక । ఘనమైనపావనంబు గట్టుకొన్నాడు
పామునకిచ్చెను పదపడిపరుని । నేమాత్రమైన తానీక్షించకపుడు
అనిచనిదుఃఖించి,అజ్ఞాయతాక్షి । ఘనకోపదృష్టిచే కాంతలకనియె
ఈమందిరంబేల యీసొమ్ములేల । యీమామనాకేల యీయత్తయేల
నాతల్లిదండ్రులు నాబంధులేల । భూతలంబులు గలపుణ్యభూములకు
దిరుగంగనాపాలిదేవుడేగలడు । తిరుపతులెల్లనుస్థిరముగానేను
పోయిసేవించెద భోగితోగూడి । యీయింటనుండంగ నేమికారణము
పతిబాసిచరియింపపాపంబుమొదలు । పతిమున్దుగుడువక పణతియేమందు
ఆరగించినదియెక్కస్త్రీభువిని । ఈరసంబునపతి కదురాడదోషి
మూగజీపైపుట్టు మొందరనదియు । నాగడంబునబతినటమటించినను
పరపురుషులగూడు పాపాత్మురాలు । కరమధీనయది మాలకాకియైపుట్టు
పురుషుడొల్లనియట్టి భుక్తశేషంబు । మరియారగించక మదిరోసుకొనుచు
పారవేసిన గార్ధభంబుగాబుట్టు । వారకపతిరూపుశంకరల్నెప్ప
ధరలోనవుజ్ఞాని రాజనియించు । వరుమారలేకున్న వన్నెబెట్టినను

పనుపడవనిపుట్టు గుడ్డియైపుట్టు । గానకానిధృతరాష్ట్రు గుడ్డివాడైన
గాంధారి దైవంబు గాను భావించి । బంధురంబుగ కండ్లపటము పైగట్టి
కాపురంబాడిన గాంధారి జేసె । ద్రౌపదియామాన్య తారభూపుత్రి
యెంచగాఁ డోవరి యమ్మ గాజగతి । పంచకన్యలు మించ బడసెదిక్కులను
పంగైన మొండైన గుడ్డివాడైన । యెట్టివాడైనను యేమనరాదు

పామునే పతిగాఁ బ్రోచుట.

అటుగాన మగడు పామైన గానిమ్ము । పతిభక్తితో డుత పాలంబోయుచును
పోషించుకొనుమ భామాములజూచెదవు చు। శేషునిమ్మని లేచిచెయ్యెత్తి మ్రొక్క
ఆమాటకునునవ్వి అక్కలిమొకలు । భామలందరు చూచి పరగనిట్లనిరి
కోమలినిన్నమ్మ కోపగించకుము । పాము నెత్తుకపోయి వనితిరో నీవు
ఇదిపంపుచేసిక యీయిల్లు వెడలి । పదపడిపుట్టలో పామునువిడిచి
దిమ్మరివై నీవు తిరుగంగవలచి । నమ్మకపమ్మతి బెట్టు మాటలుగాక
నీవేడనుశేడ నీమాటలేడ । త్రోవరుంగవుగానితో ప్రేవలుగాని
బలువైన మనవులు పర్వతంబులును । పులులుదుప్పులుశేళ్లు భూరిసింహములు
గలభూమిలేకీతి గడుమ్మంగగలవు । తలపకక్యము గాను తరుణిరో నీవు
బాలవు గోలవు పాపంబు గాక । యేల యీపలుకులు యిటుమానుమనిన
చూచియా త్రైలోక్యసుందరి యనియె । యీచిన్నిమాటలు యిట్లాడవగునె
యమ్మలారా నాదు అభిమానమునకు । నమ్మగాకతరాలు ఎవ్వరున్నారు
నాధర్మమే సుమ్మి నాకును సాక్షి । అధముడై దేవకి అక్కనన్నెరుగు
నామనవెరుగక నలినాక్షులార । యీమాటలాడిన యింపరు చూచి
మీరేమి చూచిన మిమ్మేమనందు । నారాయణుండుండ నాకేమి భయము
అనివచ్చునూర్పుచు నహిరాజు వెట్టె । అనువొంద దనయత్తనడిగి వేగంబె

పామునుతీసుకొని పుణ్యక్షేత్రమునకు బోవుట.

తనవడిగట్టుక తల్లినాక్షణమె । వినిపురజనులెల్ల విస్మయంబంద
నీరజనేత్రి నిలయంబు వెడల । నరసియావృత్తాంతమంతయు వేగ
చారులవలన తానన్నియు దెలిసి । ధర్మాంగదుడువచ్చి తావడ్డగించి
సుమాసించిపోవుట మర్యాదగాదు । క్షమియించుమిప్పుడు సైరింపుమనిన
యింతైనలోంగక యిదియు పాముచక । యెంత జేసితివయ్య యేమనుదాన
ఈలోకమందున యీయపకీర్తి । యేలదప్పునుదీను యెవ్వరునిన్ను
అవునందురయ్య యీయుపకారమునకు । భవమునకొడిగట్టి పసిబిడ్డదెచ్చి

తల్లిదండ్రిని పాపి తెలుపటజేసి । చెల్లబోనన్నిట్లు జేసితివకట
అనియిట్లుదూరి నా రాజవరుడు । తనత వంచుక తరుణికిట్లనియె
ఓయమ్మ యీపని యుచితంబు చెప్పి । నీయూ చెల్లని పగల్ నేతు నేనేను
ఆపాపకర్ముండు ఆమంత్రి సగడు । యీ పనిజేసెను యేమినీ వినక
యేమనగా వాడ యిగిరె మినాకు । నామనసిప్పుడు నళినాక్షి వినుము
పోదగదమ్మ యీ బుద్ధులు మను । మాదరంబున మాను మనియిట్టులనియె
నాకు కోడలుగావు నా కుపుత్రుడవు । నాకు దిక్కెవ్వరు నళినాయతాక్షి
యీ సంపదలు భూములిన్నియు నీవి । యీసాహసంబేల యిటువళ్ళ్యమనిశ
మానరో పిసివాక్య మమత నీకేల । నీమాటలేల నాకీసంతదేల
భూమిపైనంగ కీర్తి బుట్టునే నాకు । పాముకై నన్నిట్లు పడుబాటుబడుచు
నుండవచ్చును బల్కుటుచితంబుగాదు । తిండిచేకండలు దేహంబు బెంచి
ఎవ్వరికిత్తునో యీ దేహసుఖము । నవ్వరాజనులెల్ల నా మోము జూచి
భూమేలధనమేల భోగంబులేల । భూమీశ నన్నింత బోధించనేల
పురుషులు లేనట్టి పొలతుల బ్రతుకు । అరయ సూర్యుడు లేని అహములరీతు
శీతచంద్రుడు లేని యా రాత్రి । రాతిరిదీపంబు రంజిల్లనట్లు
యిల్లాలుచుతిన్నెరుగనితల్లి । తల్లిదండ్రులకును తా గాని సుతుడు
సుతుడులేనట్టియా సుందరి బ్రతుకు । బ్రతుకుపర్యంతంబు పరులపెత్రిష్యంబు
తేజమైననురాజు లేనియారాజ్య । మారిపుజూడనియట్టి నేత్రములు
నన్నంబులేనట్టి నరుని దేహంబు । సన్న మెల్లనివాని సొగసు పిడెంబు
శ్రుతిలేని పాటకాసులులేని మూట । మతిలేని మంత్రి గమ్మతిలేని గురుడు
తావిమాలిన పుష్పదానంబు భంగి । శ్రీవిభు మతిలేని చిత్తంబదేల
సుమ్మయ్య నీకును సుతుడును లేడు । నెమ్మదినుండుడీ నేనేల మీకు
మిమ్ముదూరిన నికమే లేమి లేదు । ఇమ్ముగా మంత్రిని యేమనరాదు
నాకర్మవశమున నాకిట్టులాయె । మీకేమి పోరయ్య మీకు మెప్పెక్కడన
పోరొందగ పుణ్యభూములు జూడ । ఈరూడ మాప్పటలిది పాపమయ్య
పదివేలకైన నీ ఓట్టనసుండ । నిదియేటిమాటలు యిప్పుడు నన్ను
పోనిమ్మనుచు గొబ్బున మొక్కి తొలగి । తీవరంబున దగ్గ తెగువనా కాంత
ఆరాజు దుఃఖించె నతివపోవంగ । వారకనాయింటివారెల్ల గూడి
పాపంబు యిదియని పరితాపపడిరి । ఆపన్నగముతల్లి అతిదుఃఖమునను
యేపుననిట్లనె యీ ద్వంగదొడగె । హా పద్మసంభవ హా జగదీశ
యీపాపమే నాకిట్లు సిద్ధించె । ఈలాగు కేషునకీయింతి నేల
వ్రాసితిరీలాగు వసుధపైతిరుగ । చెపితిరయ్య యీచిగురాకుబోణి

యెంతగుణాఢ్యురాలెంతవివేకి । యెంతసుందరివతియేమనియెంతు
నేనెన్నిగుణములన్న యెపుడుతీసరదు । నన్నువన్నించును నామీదభక్తి
యున్నదుమరువదు యెటుబోసియిపుడు । పన్నుగానడవులపాలయ్యెగదనె
యెటులనేమరతును యిప్పుడింతయును । కటకటాయీదోషకారిదైవంబు
యిన్నిమాటలుచేసుటెరుగనేతల్లి । నిన్నుబాపితిగదనీవారిలోన
తలితండ్రులీమాటతప్పకవినిన । తలపోసివారేమి తల్లడిల్లుదురో
నాయిల్లుమేలనినమ్మిపుత్రికను । నోయమ్మయిచ్చిరేయొగిపాపమనక
వాతలేమందురో వనితదెవ్వనుచు । దూరాజామంత్రిమాటలకప్పు
డిటిదోషమునకుతాకట్టులోనయ్యె । ఇంతకుకర్మంబులిట్లుగానుండె
పదపడిగడచినపనికేలచింత । యనుచునాయమిలాలిమతిదుఃఖమునను
తనయుబాయుటకునుదపియించుచుండె। నటరాజకన్యకయతిఖిన్నమగుచు
పుటభేదమునవెళ్ళిపోవుచుండగను । పురజనులెల్లనప్పుడుజూచియలరి
ధరనెన్నదగినట్టిధర్మాంగదుండు । తనయుడులేనివతలానమేలచేసె
నమువారలొందరునతడేమిచేయు । పనివడితానేగిపతితినిదెచ్చి
ఘనదోషమొడిగట్టిగాయనువారు । యామంత్రిననశేలనబ్బగర్భుండు
తామూర్ఖునిటువలెనంఘపైదిరుగ । ననవొందవాత్రిసిజాడవిరెదువారు
వనవాసనువిదూరకలువదాలండ్రి । వరునిజాడకపెరవారిమాటలకు
మాత్రింబిగొబ్బునవందిచ్చెసుతను । వరుసనీపాపంబువానికిదగులు
నరయుంగదప్పిపోదనియెదువారు । అనాతియెంటిగానరుగంగజూచి
భూనాయకుండునిప్పుడునూరకుండె । పాసగనొక్కరిలైనబొమ్మనజాల
కనిగందునననెంతకఠినచిత్తుండో । అనిఅనిపురజనులిట్లులనగానవేళ
తనమదిమోహామంతయుగోసివేసి । శేషుడెదైవంబుశేషుడేగురుడు
శేషుభజింపనిశ్చయమానమును । యీభూషణంబులుయిదియేలయనుచు
అభరణంబులుఅన్నియుదీసి । వీభూతిపైబూసివేగంబెతలను
పాత్రిభవంబుగజటాభారంబుదాల్చి । పురుషవేషమువేసెపూబోడియపుడు ॥

స్త్రీ మునివేషధారియయి తిరుగుట.

విరివిగాచక్రనివెలివంద్రికాని । వలువతాగట్టియావస్త్రములూని
వెలయంగరుద్రాక్షపేరులువేసి । మునివేషధారియైమొగినేమరక
అనయంబుపాలునెయ్యర్పించుకొనుచు । వనములుగిరులుకేవలమైననదులు
ఘనముగానన్నియుగనుగొందునమచు । ఘనపర్వతంబులుగనుగొనుచెద్ద-
దనరినభక్తితోతరలాయతాక్షి । వేత్రవతీకృష్ణవేణికానేల

పాత్రిమానర్మదధవనాశిసింధు । భాగీరథీతుంగభద్రకాళింది
వేగవతీజాహ్నవీతామ్రపర్ణి । భీమరథీమరియు పెన్న బాహుద యు
తాపసహారిణిమందాకినీసరయు । సారస్వతీనదిచంద్రపుష్కరణి
పారమానసులెల్ల పరవితో గుర్తింకి । హిమవంతనిషధయాయింద్రకీలాద్రి
అమల నీలాద్రినీలాంజనగిరియు । మలయాద్రిసింహాద్రి మందరాచలము
యిలమించుమహాస్త్రాద్రి హేమకూటాద్రి । గంధమాదనముఖ్యమన పర్వతములు
బంధురంబుగ జూచిభామభీతిల్లి । ధరమీదవిరిగెనుదండకారణ్య
మరుదైనయా చంపకాటవిగడచి । మనమునదీక్షతో మహిదిరుగ వెడలి
అంగుగానపుడు పుణ్యారణ్యభూమి । రంగుమీన నైమిశారణ్యంబుజేరి
కౌండిన్య శౌనక గార్గేయజన్హు । మాండవ్య వాల్మీక మార్కండ్యకపిల
కౌశికాంగీరసకణ్వ దుర్వాస । వాసిష్టజమదగ్ని వత్సమాతంగ
శాండిల్య నారదశరభంగవ్యాస । పుండరీకాగ స్త్యపులహాదిమునుల
మునులగన్గొని మొక్కికదుభక్తిబలికె । వినరయ్యమునులారవిన్న పంబొకటి
నాకమణ్ణెళముననలినజాడిపుడు । యీకాలసర్పంబు నీగావాశుర్వాసి
పురుషునిజేసెనీ భువిగలనదులు । తిరిగితినయ్య యందేమిలేదాయె

నైమిశారణ్య మునులు ఆమెమగని నరునిగుగనుట.

మునులారయింక నాగతియెటులనిన । ననజాక్షిగనుగొని వారలిట్లనిరి
వినవమ్మ తరలాక్షి వినుపుణ్యసాధ్వి । వినుకోమలాంగినీ విభుడుపూర్వంబు
భూనుత క్షేత్రముల్ పుణ్యభూములును । ఘోరంబైనట్టి బ్రాహ్మలకెల్ల
దుర్మార్గంబున దుష్టాత్ముడగుచు । ధర్మంబుదప్పియు ధనములన్ జేయు
అతిపాపకర్ముడై యహిరూపియయ్యె । సతినీవుజేసిన సద్ధర్మమునకు
గతనుక్యపాపంబు గతమునీయందు । వ్రతములుఫలియించె వైకుంఠకృపను
నాగేంద్రుడల్లన నరరూపమగును । శీఘ్రగలిగివధిల్లు శీఘ్రంబు గాను
మగువరో పొమ్మని మరిమునులనిరి । చిగురాకుబోణి వానిగమోవకుంది
తెగువతో నాకొన్ని దేశంబులెల్ల । తగవుమీరగ నాడదరలె నాతణిమె
కాళింగనేపాళ కర్ణాటగౌళ । చోళలాటమరాట సూరసేనాంధ్ర
కరహాటకేరళ కాశ్మీరభోట కురుమత్స్యపాంచాల కుకురవిదర్భ
బంగాళసైంధవ పారసిమగధ । వంగాంధ్ర కొంకణ పాండ్యపుళింద
ముఖ్యదేశంబులిమ్ముగ సంచరించి । సౌఖ్యంబుగోరక సాధ్వీలలామ
కందరాళపలాశ కదలినిర్గుండి । తిందుకకర్పూర తింత్రిణివకుళ
పనసపిప్పలపుంబపారిభద్రాది । ఘనవృక్షయుతమైనకానలదాచి

ఘూకభరద్వాజకోయష్టి చటక । కాకోలటిట్టిభకలకంఠములను
గరుడశకుంతల కంకకపోత । స్వరములువినుచు నప్పటివేళనుండి
భల్లూకసూకర బలిముఖశరభ । ఖిల్లీలులాయక భీకరఖడ్గ
హరిణీగోకణశాశ వ్యాఘ్రిజంబూక । కరి శశసారంగ గవయమార్జా
ములు మొదలైనట్టి మృగకోటులెల్ల । తలగకజూచుచు తరలాయతాక్షి
ఆకాశిపురిజేరి అంజలిజేసి । అధవు సన్నిధిజేరి అతిభక్తితోను
భవపాశములుగోల పరచింతదీసి । శివభక్తిగుంజేసిసియులెల్లరోసి
వరగుణశాలివల్లభునితాగోరి । వరప్రసాదులకు శంభుప్రసాదముడాసి
మునిపక్షమునదీక్ష పూర్ణకటాక్ష । యనివిశ్వనాథుని కతిభక్తితోను
సావధానంబుగా సాగిలిమ్రొక్కి । భావంబులోనతిభక్తితోనుతను
కరములుముకుళించి కాంతయిట్లనియె । శరణుగిరిజాధీశ శరణుపరమేశ
శరణుపాపవినాశ శరణుభూతేశ । శరణుసగణేశ శరణుసర్వేశ
శరణుశాశ్వతరూప శశిజటాజూట । శరణునాగవిభూష శరణాధిదేవ
శరణులోకాతీత శరణుపద్మనుత । శరణుపూర్ణకటాక్ష శరణుఫాలాక్ష
అని యిట్లునుతియించి అజ్ఞానుతాక్షి । పనివడికాశికా భైరవుగాంచి
దండములిడి మనంబు దప్పజేసి । ఘుండేంమువాళికి ఘనమైనభార్య
సకలకళాపూర్ణసాధుసంపూర్ణ । అకలంకమణికర్ణికా యన్నపూర్ణ
కనిమ్రొక్కివిఘ్నేశుకుపూజదేసి । పనివడి ప్రతిలోన బహుళమైయున్న
సకలదేవతలకుసాష్టాంగ మెరగి । శుకవాణివేగయుచ్చోటనుకలిగ
వైకల్యసంబున మతి నిలిపించుకోంచు । మన్కర్ణవగంగను మురు మాడవలచి
అరయపాపవిభంగ అతిశోకభంగ । ఘరకంతజలసంగ కరుణాంతరంగ
ముని మనహృన్మధ్యంగ భువినుహోత్తుంగ । ఘనగభీరతరంగ కమలోత్తమాంగ
వైరిసంకలిభంగ వనసుభాగంగ । ధారుణివిష్ణంగవధుహవీయము
సకలపాపంబులుసను ధూతవినుమ । ప్రకటితంబుబాగుబహులోపనునుచు
సరసిజలోచన సంభ్రమింపుచును । వరనిస్నానముజేసి సరసతమీరి
నళినాభుని జగన్నాథుని జూడ । అలిసిలకుంతలి అతిభక్తితోను
శ్రీపురుషోత్తము జేరివేగంబె । ఆపన్నగముతోడ నబ్ధిలోపలికి
ఆపన్నాలయిన యనినీలవేణి । ఆపన్నవారణమునసేయునుచు
వలగొనియాబలభద్రుబూజించి । వసుధానమున్ముని వణిగాంపదాణగ
శ్రీజగదాధార శ్రీజగన్నాథ । శ్రీవత్సకౌస్తుభ శ్రితజనాధార
మానితమృదుభాషమహనీయవేష । దానవమదశిక్ష తాపసరక్ష
శ్రీయమూపసులక్షీప దారుణాటోప । వరచాపగతరూప వైరిప్రతాప

పారసదళనేత్ర సన్నుతగాత్ర । చారుసంగరధీరజగదేకవీర
పారసద్గుణపూర్ణతాసంచితోద్ధీర । కారణజన్మపంకజబంధువంశ
వంశవార్ధివినోద వైకుంఠవాస । వాసవవంద్య కేవలసుకుమార
సూరుతార్క్ష్యజవాహ మందరోద్ధార । ధారుణినీవంటి దైవంబుగలడె
అపరాధి ననుగావుమీ కారుణ్య । కృపమరియామంత్రి సూనాకంబునను
కావచ్చుపాము తగకెండ్లు జేసె । తావకశ్రీ నన్ను కరుణాసముద్ర
యని నీవుదప్ప నాకెవ్వరున్నారు సకలేశయని చాల సన్నుతిజేసి
వికజాబ్జలోచన వేగంబె రాయె । నకలంకచిత్తుడై యాస్వేతగంగ
తావు కేశ్వరమును లక్ష్మీపుష్కరిణి । శ్రీకృష్ణపాదంబు శివపత్నిగుళ్ళు
ఘనమైనయట్టి మార్కండేశ్వరంబు । వినయంబుతో పటపృథ్వంటు జూచి
విష్ణుంబుగల వవానీయ మానీంద్రు । దివ్యమ్నంబులా గ్రంకి తోయజనేత్రి
అరయ గంగగుళ్ళను అన్నియు జూచి । పరిపూర్ణభక్తులా పండాలగముచు
భోగమంటపమున భుక్తిమంటపము । జేగీయ పగుసభిషేకమంటపము
లాలితంబుగజా బిలామంటపంబు । పోలించిగనగొని పూతాత్ముడగుచు
లంకరోహిణీకుండ మీక్షించిభక్తి । వెలగొనిజాత్రెక్కుచువచ్చివేగంబె
ఛజతిళ్ళగంటున క్షురము డేరి । రాజీవలోచన రాజాన్నములను
అరిసెవడెంగలు సమృతాన్నములను । అరుదైనగారెలు పాండిపాంగళ్ళ
గారెలుబూరెలు ఖండచక్కెరలు । పారతంబౌ ప్రసాదంబులెలమి
స్వామికర్పించిరుజాతి పెట్టినను । ప్రేమతో భుజియించి చీరంబుతోను
రమణీయముగ గొన్ని రాత్రులుగడపి । అమితపతివ్రత అటుబోవదలచి
అచ్చోటుబాసితా నచటమునను । వచ్చి శ్రీకాకుళవాసునిజేరి
అతనిపాదములకు నతితో మ్రొక్కి । అతిరయంబునదర్లి యాచంద్రవదన
శ్రీకూర్మమును నరయాధ్యశ్రీసకరంబు । శ్రీకరంబైనట్టి సింహాచలంబు
సంజీవశైలంబు సర్వధరంబు । అంజనానసుతుజేరి అంజలిజేసి
అతిమోదమున మ్రొక్కి అచ్చోటుగదలి । అతివమోదించి శేషాద్రికేతెంచి
గోవిందరాజుని గొబ్బునజేరి । భావించిచూచుచు పణతియిట్లనియె
ఆనందగోవింద అతిదయాసాంద్ర । యానందనందన యాకుందరదన
యాసుందరానన యాయిందిరేశ । యాసింధుగంభీర పీకంధరాభ
నేనిందువచ్చితి నిఖిలేశనన్ను । పూనిరక్షించుమిప్పుడునమ్మినాను
అనిమ్రొక్కి కొండతానప్పుడెక్కి । ఘనమైనగుళ్ళు ఘనమంటపములు
కనుగొంచు నేతెంచి కపిలాఖ్యతీర్థ । మునకంబుచేమించి కాంతిచేకొందు
దేవాలయములన్న దివ్యమైనట్టి । శ్రీవెంకటేశుని సేవించుకొనుచు

ముమ్మారువలగొని మ్రొక్కియిట్లనియె । యిమ్మగా నెల్లను యిష్టసేతిరిగి
వచ్చితినన్ను నెవ్వరు బ్రోవరైరి । హెచ్చుగ శ్రీవెంకటేశనీవైన
చేపట్టి రక్షించు శ్రీకరనాథ । దాపునందరము నీ వనినీవె నాథ
పరమాత్మ సర్వేశభగవంతకృష్ణ । నరవరలక్ష్మీశ వరవాణి యనుచు
నుతిజేసి యచ్చోట నుండి శ్రీశైల । గతిజేసి భక్తాద్రి యతిరయంబునను
శ్రీశైలవిభుగని చెయ్యెత్తి మ్రొక్కి । వాసిగా నిట్లని శరణంపఁగొనగ
వీరచండీశ్వరవిశ్వసంభరణ । భూరికరుణాలోలమున నన్నుఁ బాల
శివశివశంకర శివభక్తిసుకర । భవహరసురసంఘముఖవినుత
మునిపక్షపరమేశ ముఖ్యపరికాశ । జనవాదిదూర దుర్జనకులహరణ
కారణజన్మ సంగరభీమధీర । అకూపకీర్తిగా విశ్వంభరమూర్తి
నను గావుమనచు నెమ్మది నుతియించె। ఘనమేను మునవలిగా గహనముల్ గడచి
అపవర్గకాంత చేనతి మోహనముది । తపమొనరించేటి ధన్యాత్ములకును
మన్ననతా మ్రొక్కి మరిమరి చెలగి । చిన్నసంగము జూచ్చు శ్రీరంగరాయ
గురుతుగా కోరిన కోర్కులీడేర్ప । మరి కామధేనువు మాంగళాయి

శ్రీరంగని దర్శనము చేయుట.

అహిరాజశయనుడు ఆశ్రితావనుడు । మహనీయచరితుండు మార్కండనుచు
మునులు చెప్పిన విధమువమునయింతి।ఘనమైనభక్తితో గడుసంభ్రమమున
శ్రీరంగవిభుకున్న శ్రీరంగమునకు । సారంగనేత్రియు చేరంగబోయి
తెరగొప్ప కావేటితీరంబులాడి । పరవితో రంగేశు సన్నిధిజేరి
కరములు ముకుళించి కాంతయిట్లనియె । శ్రీరాజితోద్ధారశ్రితజనాధార
రామసుందరసీమరణరంగభీమ । భీమార్జునావనభృగుమునిపక్ష
పక్షివాహనలోలభక్తసంరక్ష । రాక్షసాధీశకపోష రమ్యస్వభావ
భావనిజసుదురూపపరమాత్మరూప । దేవతారాధితదివ్యావతార
ధారుణీపతిదేవ దశవిధరూప । సూర్యవంశోత్తమ సురమునివంద్య
బృందారకస్తోత్రబుధజనానంద । నందగోపాత్మజ నవనీతచోర
రంగేశమాంపాహి రంగేశయనుచు । నంగనామణిచాల నచ్చోటుగదలి
కేదారభద్రాద్రి విజయస్థలంబు । ఆనగశేషశయనంబు అంతరవేది
కంచికామాక్షమ్మ గంగోద్భవంబు । మించినమహిమరామేశ్వరస్థలము
మొదలయినతిరుపతుల్ ముందుసేవించి । మదిరాక్షి యచ్చోటి మాయలగనియా
ఆనందమున మ్రొక్కి-అసహాయ యగుచు।మానుగాన చోటు మరి బాపిసినడిచి
వారధింపనిబాధి నళినాయతాక్షి । చేరువంతాయిటి ధన్యగోపాల

చక్రనీలమున స్నానంబులాడి । అక్కడి హనుమంతుని భక్తి మెఱ్ఱిక్క-
డింపుగా వపాడి మిగిలినట్టి । సర్వజనసమ్మత సరవులెల్ల
స్తంభంబుకర్పించి సాష్టాంగ మెఱఁగి । పునీతభక్తితో పూర్ణమైనట్టి
కోనేరులోన గోక్షీరతీర్థమాడి । దానంబులిడి నాగరీతినప్పుడు
భూవిభుపుత్రికకు నింపున బాలె నొసగి । తానంత నచ్యుతు తరలి మోదించి
మీనాక్షి రామలింగేశ్వరుఁ జేసి । యమ్మహాభక్తిని హెచ్చయినవగల
ముమ్మాఱు వలఁగొని మ్రొక్కియుట్లనరు । జయ పాలితభక్త జయ భక్తరక్ష
జయభక్తసంరక్ష జయ తపోలక్ష । జయ జయ మునిరక్ష జయ కార్యదక్ష
జయ సురసంరక్ష జయ భూతిరక్ష । ననుగాచి రక్షించు నాపాలివేల్ప
అనివందనము జేసి అచ్యుతునండి । పొందుగా శ్రీధర్మపురికేగుదెంచి
యందలి వీథుల నందంద గాంచి । అననంబున కెలంత చెలంగ
మానినీమణి పురిమధ్యంబునను । వచ్చియాపురిఁ జూచి వర్ణించనరుదు
హెచ్చయిన వేదలు యుద్ధమిక్కిలున । చమసింప సూర్యపావవీథులను
వాడవాడలయందు వర్తకుల్ గలిగి । కోరినసరుకుల్ కొనియమ్మువారు
వారక మరితీర్థవాసులకెల్ల । తమకంబుచేరమ్మ తవ యుంటికనుచు
కొవరొప్పగాబిల్చుకొని యేగవాగ । వెంయంగనే వీధి వేదముల్ జదువ
అరయంగ మరియు నందలి విప్రవరులు । వేషీధిజూచిన సెలమికాన్యములు
వాదిరిపరియించువరసఖ్యసురలు । రాచోచ్చ జూచిన యుంపొందుచుండు
అచ్యుటమా నాటకాలంకారములును । తిరిక్కంచుకొంచును తవ లోనదమరు
తర్కంబుచదివెడు తరచు బ్రాహ్మణులు । తెయుంటజూచిన యుప్పైవినగ
బాయకవదిచేటి భారతకగలు । వరుసతో దులిభాగవతములభక్తి
విరివిగా వినిపించు విప్రపండితులు । నయము గానారాయణంబున జరివి
రయ మునవర్ణముల్ రంజిల్లదెల్ప । తెఱమెన్నర ని విద్యాంసపండితులు
తరవధిశద్వాదలు కధలును వెలక్క । యుత్తుగ నంబులయ్య రయ్యడజరవి
యుక్షరాక్షరమున కర్ణము దెల్ప । అర్థంబు దెలిపెడి యయ్యగ్రణివులు
అర్థులు వేలు అడిగటివార । కవిధిశయ ఉమల్ ఘనహోమములను
పరిపాగ జేసేటి సోవయాజులను । వరుసతో నింటింట ప్రవీణులనోము
లరయంగ జేయుచు నన్నంబులెపుడు । వారియాచకాళికిచ్చుజనులు
వైరాగ్యమున దొడ్డ వైష్ణవోత్తములు । ద్రావిడవేదముల్ తగినశాస్త్రముల
కావింపగా రాని పరమవైష్ణవులు । వేదుతిరుమ శిఖువ్వేయం కంవదల
నయమొప్పగా నంటు నగరంబులోన । ఆచార్యపురుషులు అకలంకగుణులు
ఆచారవంతులు అఖిలసంపదల । సర్వవిద్యలనేర్చు సౌశాస్త్రులవరులు

కలిగిశిష్యులబోధ జేసేటివారు । కలిగుందురందుల గణుతింపనలవి
గాక సన్యాసులు ఘనమైనయట్టి । కోకత్రిదండులు శుద్ధవిరక్తు
లరయంగబైరాగులతిదిగంబరులు । పరమహంసలు మునుల్ బ్రహ్మచారులును
స్వామి సేవకువచ్చు జనకోటికోటి । యేమిచెప్పుదు పురియేడజూచినను
బావులు చెరువులు బహువనంబులును । దేవళంబులుగల్గి దేదీప్యమగుచు
పొలుపొందగాబ్రహ్మ పురమునుబోలి । సలలితంబైనట్టి స్వర్గంబుబోలి
యున్నయాపురిజూచియోగిసంతసించి । సన్నుతింపుచ మ్రొక్కి సన్నుతిగాను
శ్రీనారసింహుని సేవించదలచి । అనీలకుంతల యతిభక్తితోడ
వేగంబెవచ్చికోవెల జేరునంత । బాగొప్పగాను వైభవమెన్నవశమ
తారలుబూరలు తమ్మటంబులును । భేరీమృదంగముల్బిరుదు ఢక్కలను
వసుధగల్గిన సకలవాద్యంబులెల్ల । దశదిశలందును తగమ్రోయుచుండ
అంతనందరాంగులు అబ్జలోచనలు । చతురత భరత శాస్త్రమ్ములతోను
అతులితగతినాట్యములుచల్పుచుండ । తతిగొనివర్యతో తాళముల్ మ్రోయు
భాగవతోత్తముల్పరి పరిగతుల । బాగుగాస్మరణలు బహుభంగిసేయు
గుడిచుట్టుదండమ్ములొక్కొందరుబెట్ట । కడలేని దీపముల్కొలలు వెలుంగ
మరికొందరునుపుష్ప మాలికల్వేలగ । కరుణతోకొందరు కానుకలెచ్చి
బడిబడి అర్పించు పుణ్యారావములు । అరిసెలు పులగంబు లన్నంబుపప్పు
పరమాన్నములు నెయ్యి పచ్చళ్లుపెరుగు । గారెలుబూరెలు కజ్జాయములు
సారమౌ ఫలములు సకలవస్తువులు । విరివిగా నెవ్వడు నైవేద్యంబులిచ్చి
పరగునతీర్థ ప్రసాదల్గొనుచు । మరిమరిస్వామికై మరలంగజనులు
సందడింపుచునుండ సాహసనేత్రి । ఆందంబుగాగుడి యప్పుడుజొచ్చి
బాగుగా గరుడగంభముజేరిమ్రొక్కి । వేగంబెవలగొని విలదమ్మున్మ్రసు
కోవెలచుట్టును కొమరొప్పదిరిగి । భావంబు నలసింహు పైలెన్నవికసి
భుజములుపొంగ నాభువనైకస్వామి । నిజముగాస్వామిసన్నిధికేగుదెంచి
దండప్రణామంబు తగనాచరించి । నిండువేడుకతోడ నిలిచికేల్మోగిచి
శరణ్ముకారకునేత్ర శరణాభ్రిగాత్ర । శరణుపాపవిత్రు శరణాసుపత్రు
శరణ దానవభంగ శరణశ్రీరంగ । శరణ కౌస్తుభభూష శరణాశ్రితపోష
ఆపన్నురాలనై యఖిలేశ నేను । నీపంచజేరితి నీవెదిక్కనుచు
తల్లిదండ్రియునీవె దైవంబుగురుడు । తొల్లబాంధవులు నీవేదిక్కుమాకు
ప్రకటితంబుగనేను పాపముతోగూడి । సకలభూములును వేసారిజూచితిని
వసుధనెక్కడను దైవంబులేదయ్య । విసికితినయ్యనీవిప్పుడునీళ్ళ
ముంచినముంచుము మురహారనన్ను । అంచితంబుగకీలిజ యాకీర్తినిద

అనుచు శ్రీహరిదూరి అచ్చోటనుండి । పనివడి ఒక మంటపము దండ జేరి
పాఁప నెయ్యిని దెచ్చి పాముకుబోసి । తాలిమితోడుత తాకొన్నదాని
ఆవేళ తృణక వ్యాసటు నిద్రబోయి । వేవేగ ప్రొద్దున విసువక లేచి
చక్కగా శేషుని సంధించి । మక్కువ కుండంబు మరి చూడదలచి
పడమటిదిగ్గున బ్రహ్మ కుండంబు జేరి । కడకతో నెక్కాని కాంతయిట్లనియె
మున్నారు జన్మాల ముసుకొన్నట్టి । యెన్నెన్ని విపముల యున్నంగ గాని
కలుషంబులెల్లను గక్కున వెడలు । జలముల నెవ్వరు స్నానంబు జేసి
తొడరి యేజన్మాల దురితములోలగు । పుడమి నాభాగ్యమిప్పుడు యెటులగునో
అనియని తలపోసి అడలి యంతటను । అనువొంద మెల్లన నాదరి జేరి
చెక్కట చెయి జేర్చి చింతింపదొడగె । అక్కటా దైవమా యవనిలోపలను
నాయీడువారు యెన్నగ భోగమంద । నేయిట్టి కష్టంబు నిజముగా నొంద
యీభూమి దిరిగితి నిడుములబడితి । నాభాగ్యమెక్కడ నయము గానాయ
హో జగదాధార హో దీనపోష । హో జలజాతాక్ష హో భక్తపాల
యేల పుట్టించితి వీక్షితి నన్ను । యీలీల నాపదలేల పెట్టెదవు
యీవిధంబున నన్నేమి గాకుంద । దేవేశ నన్నింత నెగ్గ బెట్టితివి
యెంతని దిరుగుదు యెమి సేయుదును । యింతపర్యంతబు యెను ప్రాణములు
నిలిపితి నాసచే నిల్వలేనింక । అలసితి దేహంబు అతికృశ్యమయ్యె
నడువబోయిన కాళ్లు నపెవడిదప్పె । తడబడుచున్నవి సైపమాయింక
బ్రతికి నే నెవ్వరి పంచలబడుదు । గతిమాలి బ్రతికి సిగ్గభిమానముడిగి
యెవ్వరి నాసింతు యెవ్వరు దిక్కు । యెవ్వరు రక్షకుల్ యెవ్వరిదాన
జగతిలోపల వృధాజన్మమైపోయె । భగవంత నన్నుయీపాటు జేసితివి
యెంచగ ఘనమైన యింట నే బుట్టి । యించుకైనను సుఖమెరుగ నేతల్లి
ఓతల్లి మరినివు యొక్కింతయైన । యీతీరు యగుట నీ వెరుగవు గదవె
మాతండ్రియెంతెంత మరుగునో నాకు । బాతైన బంధుల బాసితి నేను
యున్న పాపమునకు నై యిటు దెచ్చిదాను । నన్నింత జేసె నేనగు గాటు మంత్రి
కావింపగా మంత్రి పాపంబు మెసెను । నా వుసురిక పోవు నాచుట్టుకొనక
యెంత దుఃఖింతు నే నెంత గష్టింతును । యెంత విదలపోసి యేమి చేసినను
యెంత చింతించినా యేమియు రాద । యెంత దుఃఖించినా నేమియు రాద
యిక జన్మభూమికి యేమని నేను । ప్రకటంబుగా మళ్లి బంధుజాలముల
నేవిధంబున జూతు నేను గదాన । యీ వాహినందున యీకష్టముడిగి
అవల సుఖము నేనందెదనను చు । అనల్లఘుండైన నాయహిరాజు జూచి
అతిదుఃఖమున గొంద నాసరోజాక్షి । పతిభక్తి తప్పక పాము సదిగిచి

తొడలపై బెట్టిరంతుగ నేనెవ్వానను । గుణగుణాన్వితు నరి మంగననియె
నాప్రాణనాథ పన్నగరాజశయను । నీప్రాణ మేమానా నేనేమి సేతు
నీతల్లి నెడబాపి నేతెచ్చితకట । నాతకంబంటె యీపట్టున నాకు
నామాటద్రోయక నాగెంటి నిన్ను । నీమాట దివ్వక నిన్నురుగుంకమను
నాచేతికిచ్చిన నాటనుండియును । మాచితిన నిర్యాయించుక పాలకంటె
యేమి యూదిన నేరకేమినే యునును । ప్రేమతో నే దిగబెట్టినవంటె
పాముంచు నెవ్వరు పట్టికొట్టుదురో । ఆమాటవిన్న చయ్యన పక్షిరాజు
పట్టిభక్షించె నన్నో ప్రాణేశనిన్ను । పుట్టగా విడిచనే బోయెదవంటె
చేతులాడవు నాదు చిత్తంబు నెవరి । ధాతయీవాలాదవతగ ప్రాసెనను మ
యిందీవరాక్షి తారోయిలుగ తీయేక్చి । సందేహమేమి నిచయ్యనలేచి
యురగంబు పెట్టెదానువిజ్ఞపై బెట్టి । వరసమూహుడు ఓరనాకిలిజేసి
కానెబిగ్గర జిక్కగట్టి గాగట్టి । భాసిల్లురవికె తప్పకముల్లువేసి
తొయ్యలి తనమది దృఢముగాజేసి । వెయ్యారు గధముల విభునకు మ్రొక్కి
మడుగుదండము జేరి మగువ కేల్మోగిచి । తడయక శ్రీహరి దలచి యిట్లనియె
నారాయణాచ్యుత నరసింహ కృష్ణ । నీరజదళనేత్ర నీరదగాత్ర
నీరజాసనవంద్య నీరజనాభ । భారతిఫాలాక్ష పావని దుర్గ
క్షీరాబ్ధివరపుత్రి శ్రీమహాలక్ష్మి । ధామణిగల సుట్టి దైవంబులార
సురలార మునులార సూర్యేందులార । పరుపడియష్టదిక్పాలకులార
గరుడకిన్నరయక్షగంధర్వులార । ఆకాశవాణిమీరందరువినుడు
నాకార్యమెల్ల విన్నపము గావింతు । ఘనముగా మాతల్లి గర్భాన నేను
పుట్టిననుండియే పుణ్యపాపంబు । లెట్టివి రోయవి యిట్టివి యగుచు

ఆకాశవాణి గంగనురకవద్దని వారించుట.

నేమియు నెరుగ నే నీపాప నుదచ్చి । పామురంబున బుట్టి బైటవేసితిని
ఈదోషమంటెను యెన్నిజన్మములు । పాదుకయెంతయైన పాయుంగగలదె
కారుణ్యగన మెప్ప గన్నవారెల్ల । గారవంబున పాము గావుడీయనుచు
చెయ్యెత్తి మ్రొక్కగా దిగు గాకుబోణి । అయ్యెడగ్రక్కున నాగంగలోన
నానరిన ధీరత నురకబోవంగ । మనుజభాషలతోను మహనీయమగుచు
ఆకాశవాణియిట్లనియెనావేళ । జాలియెంత యుగదు వనితయ్యనన పుడు
ఈకాలమందున నీగంగలోన । నోకాంతరత్నమా యురక నేమిటికి
నీకేల యీచింత నెలతరోపినవె । కొంచక యీబ్రహ్మ మంతంబు మహిమ
యొందళక్యము గాదు యీజగమందు । కొండీమ కృపాదాహ మంము నిర్మహి

ఖండనంబునభీతిబారినవాడు । స్త్రీహత్యగురుహత్య శిశుఘాతకుండు
గోహత్యబ్రహ్మహత్య గురుతల్పగుండు । మేల్మినిందునగ్రుంకి మెలఁగినేనియును
కల్మషరహితులయి కడుపుణ్యులగుచు । సకలపాపంబుల సమయించి మిగుల
నకలంకచిత్తులై యలరుచుండుదురు । పొలతినీచేసిన పుణ్యంబువలన
కలపాపమెల్లను గతమయ్యెనొక్క । కావున భోగీంద్రు కంఠంబునందు
నీవురచించి యీనీటగ్రుంకినను । దివ్యదేహంబును దినకరకాంతి
భవ్యమౌరూపును బాగుగాగలిగి । ప్రత్యక్షమైనిలుచు కాంతనీవిధుడు
నిత్యవైభవమొందు నిశ్చయంబుగను । భువిజనుల్ స్తుతిసేయ భువియెల్లనేలు
పృథివీశులందరు ప్రేమరక్షింప । కొంకయాడగలవారు కోమలినిన్ను
మనస్సులోపలచింత మానుమీవేళ । మదిరాక్షి వేగ తెమ్మనిచెప్పినంత

పాముతో బ్రహ్మగుండమున మునుగగా పాము రాజపుత్రుడగుట.

మదిలోననువ్వొంగి మరిసంతసిల్లి । యువిదయాగంగలో నురగంగమాని
హృదయేశుడైనట్టి యురగంబుదీసి । తనకంఠమందున తప్పకజుట్టి
మునికొనిజలములో మునిగినంతటను । పామయినయట్టి సర్పాకారముడిగి
వాగీశుపత్నియు వనజాప్రకాంతి । మరుకంబెకక్కని మందహాసంబు
అరుణాబ్జములమించునట్టిపదములు । కలువరేకులవంటి కాంతికన్నులును
నిలువుటద్దముకన్న నిరమించునోము ఘనమయినశంఖుకగ్గళమయినగళము
తానసిళింగిణివిండ్ల నొదిగించుబొమలు । దాడిమివిత్తుల దనరుపల్వరుస
చూడనింపగునట్టి సుందరంబునను । తెలివైనచక్కని దేహంబుతోను
బలువైనఆజానుబాహువుల్గలిగి । చిగురువన్నెకమించు చీనాంబరములు
తగినభూషణములంతంతకుమెరయ । పొలుపొందచక్కని పురుషుడైనిలువ
అలివేణిచూచితా నాశ్చర్యమంది । అక్కటమునులాడు అమాటలెల్ల
యిక్కడనిజమయ్యె నిఁకయేలగలదు । అనినిశ్చయించితా నానందమునను
తనవనోహరమూర్తిఁ తప్పకజూచి । మనసిజతూపులమానముల్వదలి
వినయంబుతోమ్రొక్కి కడ్కనావేళ । తమకంబుగూడగా దద్దయుప్రీతి
వేడుకలొదవ యిట్లనిపలికె । ప్రాణేశవినయభావజాకార
కారణజన్మసత్కాంతిశృంగార । గారవంబున నన్నుగావునీదాన
దానగంభీర సంతతధైర్యమాన । మానమునీసొమ్ము వారితాశజాల
చాలనమ్మితినిన్ను సద్ధర్మపాల । పాలించునన్ను చేపట్టిరక్షించు
మించు — భాగ్యమిప్పుడుకొమార । పంచబాణుని బారిబడద్రోయకిపుడు
కృపవిధమంగదభూవరపుత్రి । తడయకయింకనీ దయజూడుమనిన

విని రాజపుత్రుండు వెలదికిట్లనియె । వనితనిన్నెరుగ నెవ్వారిద ననీవు
నావునా భార్యవెక్కడిమాటసీది । నీవు నేనెన్నడు నిలయంబులోన
కూడియుంటిమిచాల కూరిమిమీర । చూడనాశ్చర్యంబు సుందరివిన్న
దెచ్చోటనెందును యిదిగాకమానము । యిచ్చటికెన్నడు యేగుదెంచితిమి
నాకుదెలియదుగదా నళినాయతాక్షి । యీకథజెప్పవె యేర్పడననిన
కుటిలకుంతలపల్కె కోమలాకార । యిటువినవయ్య నేనెరిగింతునిపుడు

పూర్వవృత్తాంతము చెప్పుట.

స్థిరమైన కాశ్మీరదేశంబునందు । ధరణీశుడైనట్టి ధర్మాంగదునకు
ఉరగంబవై పుట్టితోగినన్ను నీకు । భార్యగా జేసిన భయమంది నేను
కార్యంబుదోచక కడుచింతనొంది । వేగమే నినుగొంచు విపినముల్ నదులు
బాగైనతిరుపతుల్పర్వతంబును । ఆపన్నురాలయి యన్నియుందిరిగి
యీపురిలోజేరి యీపుణ్యతటిని । యూవాజేసితినేను నురికెదననుమ
సాహసంబుకుమెచ్చి సర్వేశ్వరుండు । నిన్నుమనుష్యుగా నిర్మించెనయ్య
నన్నేలుకోదగు నాథయనిన । వినియద్భుతంబది వెలదినిజూచి
ఘనతపతివ్రత యనికడుసంతసించి । యున్నవేళలయందునొగివిప్రవరులు
కన్నులజూచి వేగమె సంతసించి । యొకరికన్నగనొకరు కేవలగట్టివారు
పిల్లజుట్లాడడొల్లనకాశలూడ । పల్లెకొంగులు తుళ్ళిపడియూగులాడ
చంకపంచాంగముల్జారిపోవంగ : కొంకకవేషముల్గణియించుకొనుచు
జయయంచువచ్చియాజనపతిజూచి । దయశాలివైనట్టిదాతవునీవు
మాయదానమిమ్మనియడిగెడువారు । రయమునకొందరురాజుచెయిపట్టి
యచ్చోటగంగలో యాచించరాము । ఇచ్చినమాత్రమే యిమ్మనువారు
శాస్త్రిలనుచును సన్నుతిజేసి । వస్త్రదానంబని వాపోవువారు
యేమైనమీకిష్టమిమ్మనువారు । హేమదానంబని యిగిలించువారు
గోదానమిమ్మని కొనియాడువారు । భూదానమిమ్మని భూషించువారు
తగిలిభూసురులిట్లు దానంబులడుగ । మగువయిప్పుడుతన మౌక్తికహార
ములుకక్షపాలలో మునుదాచియున్న । యొలనాగయిప్పుడు తానెలమినందరికి
యవిదెచ్చియిచ్చి యాయగ్రజన్ములను । యవిరళంబుగజూచి యతిభక్తితోను
పొలుపొందనందరబుచ్చుకొమ్మనుచు । చెలువొందగాజెప్పి చెలువుండుదాను
సన్నుతితో నమస్కారంబుజేసి । మన్ననసున్నంత మరిప్రీతితోను
వారలువినియటుపలె పుచ్చుకొన్న । వారిజలోచన వారితోననియె
వినరయ్య ఒకమాట విమలాత్ములార । గొనకొనియాబ్రహ్మ గుండంబులోన

సరవితోడుత నేను సర్పంబు దెచ్చి । స్థిరముగా ముంచిన తివిరి చూత్కృతి మె
పురుషుడాయెను నా సుపుణ్యంబు తన । సర ణువు నెన్నంగ సాటియే నదికి
పరమపావనమైన బ్రహ్మాండంబు । తరమెన్న రాదు భూతలమున కాడ
వనవిని వా లిట్టివి బ్రాహ్మణులు । వినవమ్మ గుణవతి విను పుణ్యసాధ్వి
తడయక యిచ్చోట దైత్యారి గూర్చి । యుండుగ బ్రహ్మదేవుడు తొల్లి తాను
తపమాచరించి యాతని సన్నుతయ్యె । చపలాక్షి యదితున జనులకు బ్రదుకు
బ్రహ్మకుండంబని పలికిరి మును । బ్రహ్మహత్యాది మహాశ్య భగ్నమౌ నిచట
యిది పుణ్యపావని యెన్నంగవశమె । ఎచట జూచిన యిది యందుల భవ్యమైనట్టి
శేషముగ నమ్మి చెన్నుమీరగను । శేషగ పురుష విశేషుడైన ఇచె
యింతిరో సీధర్మ మెన్నంగ వరమె । సంతుష్టమైన సత్యవతి వమ్మరీవు
యిందీవరాక్షి యీ గనుని ప్రాభవంబు । వి గుడూరిన వారు గను భావ కొప్ప
రవిన యానందించి యతిర మంబునను । తన పురుషుని తోడ తంశశాక్షి మారి
వచ్చి శ్రీనరసింహ్మ వాకిట నిలచె । అచ్చట మాసుగ లధిమై యున్న
తానంతవారికి పంపము బెట్ట । శ్రీనరసింహుని జేరి నుతించె నిల్లు
శ్రీతగుణీశ పూత్రిక సౌర్యజాతి । జాతిక భవ వాశశంకర మిత్ర
మిత్రవిందాధిప మేదుర గాత్ర । సుత్రాము వంద్య మా సుందర్యవారా
హారకౌసుభ భూష అతిబలకూర । సూర్యకోటి ప్రభాసుంద రాకార
కారణ బాంధవ కాతుస్తవీ । వీరా తాం నే నే యుభంగులును
వినుతింప నేతునా నే విశ్వేశ నిన్ను । నను బ్రోవ విభుజేర్చి నాడవుకృపను
అని మొక్కి దశరాత్రు లచ్చోట నుండి । దనంబును చూచి దేదీప్యమైన
భగవంతు నొద్దసంభ్రమము మామమును । మిగుల నానందమునను శాస్త్ర యుగము
ధారుణీవిభుడైన తన పతి గూడి । నాగసింహుని దర్శనము జేయుకొనుచు
కాలభైరవమూర్తి కడుదాస్యమునను । మదిలోన సతి ప్రీతి మరలుకొనంగ
నాలోకనము జేసి యతి కడ్డ తోడ । పన్నిద్దరాళ్వార్ల భారతీపతిని
చిన్నికృష్ణమ్మను శ్రీరంగపతిని । కొండరక తిథ క్ష్మి కోరి మొక్కుచును
చందనమాల్య ప్రసాదము లొనుచు । రమణీయముగ దశరాత్రులు గడపి
కమలాక్షి తామరికడు వేగమునను । అతిసంభ్రమంబున నచ్చోటు గదలి

శశిముఖి పురుషునితో పుట్టింటికేగుట.

పతితోడ గూడి సంభ్రమచిత్తయగుచు । పట్టగు మాణిక్యపట్టణమునకు
పుట్టింటకిని బోవ పూవోడి చనుము । ఆ వేళ ధర్మాంగదాది భూపతులు
వావిరి బాంధవుల్ పరుసతోహితులు । పలనొప్ప మంత్రులు వర పురోహితులు

కొలువుకూటంబున గూర్చున్నయప్పుడు । అపుత్రికయు తనయల్లుడుగూడి
యాఘనకాల్లుడ యెదురుగారాగ । చూచి భూపతిచాల చోద్యంబునొంది
యీచిత్రవిచిత్రమేమి యిప్పుడీకాల్లుడే । వచ్చుటయిదిగాక వస్త్రహీనంబు
అచ్చెరవొంద్యేదుననిలేచితాను । యెదురుగా నేతెంచి యిద్దరినప్పుడు
కడిగి కౌగిటజేర్చి కడుమెప్పుననియె । ఖరసింహశార్దూల గండభేరుండ
శరభఋక్షమ్ముల మృగసంఘంబుగడచి । వరుసతో నెటువలె వచ్చితిరిందు
తెరువరిజా పుటకయి ధృతినొక్కరుండు । మనుజమాత్రుండన్న మాటకులేదు
అనవొందమీకేమి యాపదవచ్చె । వినిజెప్పవలయు మీవిధమంతయనిన
తనతండ్రితోడుత దనరనిట్లనియె । తగవినుమా తండ్రిధర్మాంగదునకు
బొగడంగ మొదటికి పుత్రుడే లేడు । కమలాప్తకులంబున కాలసర్పంబు
ఆమిత్రాలిగర్భంబునందు పుట్టినను । బూమెలమంత్రితా పుత్రుడేయనుచు
భూమెల్లపాలించె భోరుననపుడు । యేమేమొబోధించి హితబుద్ధిజెప్పి
అమీదమిమ్ము ననటమాటజేసి । అక్కడతనపుత్రి నమరంగజూపి
యిక్కడనొకకత్రికి వ్రాసపనుచు । వనయింటికిని దెచ్చి మామలు బన్ని
ననుబెండ్లిజేసితిన్నగ దోడుకొనుడు । పోయిధర్మాంగదుముందరనిలుప
వాయనయిదిపాపమనక వేవేగ । కోరిగృహంబుల కోడలననుచు
వారకనన్నుంచరారింటనేను । యేరీతులెరుగక యేగిమీవలెనె
మీరకయాజ్ఞలో మెలగియేమనక । అత్తమామలమీద నతిభక్తితోను
చిత్తంబురాపనుశ్సేయుచునుందు । తిరువాతనంతకంతకువయసెరిగి
పురుషునికానక బుద్ధిలోవగచి । అత్తగారినిజేరి యడిగితిభువిని
మత్తిల్లికేషుండుమగడంచుజూపె । అప్పుడుచింతించి అహిరాజుగొంచు
చప్పన్నదేశముల్ జగతిలోనదులు । పుణ్యస్థలంబులు పూర్ణంబుగాను
గురుతరారణ్యముల్లోనకొనితిరిగి । తిరుపతుంవిస్త్రయు తిరిగివేసారి
శరమతిశాత్రీకట్టకడపారిజేరి । పురుడింపదగుధర్మ పురిజేరినేను
వరనరసింహుని వర్ణించిమ్రొక్కి । తిరమయిన ఆశలుతెగగోసివేసి
ఒకనదిలోపలను నురకబోవంగ । సకలేశ్వరునియాజ్ఞ చయ్యనఅపుడు
అశరీరిపలికెనిట్లనిగారవించి । పశముకానట్టి యావనములు నదులు
అష్టదిక్కులుజూచి యాపదతోచ్చు । సృష్టికుడింక రక్షింపడీవేళ
వలదవమ్మ యిందురకవలవదుకీవు । వలనొప్పపెట్టెలోపలనున్నయట్టి
భుజగేంద్రదెచ్చిని భుజములజుట్టి । గజరాజవరదని క్రమమొప్పదలచి
పరవినీగంగలో స్నానంబుసేయ । పురుషుడౌ ననినాకుబుద్ధిజెప్పినను
జగంబెనేనునా విధమునజేయ । బాగుగానప్పుడు పరమాత్ముకృపను

నాగేంద్రుడల్లన నరరూపమున్యొ । నాగేంద్రశయనుండు నన్నురక్షించె
చూడుమీతడె యని చూపిననుజూచి । వీనని దుఃఖంబు విభునకువచ్చి
యచటిపెద్దలజూచి యపుడిట్లులనిరి । యెడలేనియాపద లీచిన్నబాల
కేమిప్రాప్తించెనో యింకరుగలిగె । యామంత్రిచెప్పిన నదిపాపమనక
యిరకొనిధర్మాంగదుండెంతదోషి । యరయంగయిదిదొడ్డయపకీర్తిగాదనక
పరవారిపడుచునని భయమింతలేక । కరుణావిహీనుడై కటకటాయితడు
పనివడితనమంత్రి బంపిదానెట్లు । మనపాపదప్పించెనురవారి మోము
జూతామురంమంచు చుట్టాలజేరి । అత్తరికోపించిఅపుత్రిజూచి
అతిదుఃఖమునబొందె నాగాజనకుడు । మదిలోనవగచిరి మంత్రులుబుధులు
అప్పుడుతనపుత్రినమరదోడ్కొనుచు । నొప్పుగాగృహమునకొనరంగబోయి
యీవార్తజెప్పిన యెల్లబాంధవులు । ఆవేదినిజూచి అతిదుఃఖపడుచు
నంతింత వగచిరి యతివలుగూడి । అంతపుత్రినిజేరియశ్రువులొలుక
తల్లికౌగిటజేర్చి తడవుచింతించి । యెల్లవారిని జూచి యిక లెంతటంచు
రంతుమాన్పియులేచె ధర్మాంగదుండు । చింతింపవలదని చెలువమైనట్టి
పుత్రునివెయినోళ్ళ బొగడె నావేళ । మిత్రబాంధవులతో మృష్టాన్నములును
నప్పుడుభుజియించి గల్లుమదాను । కర్పూరవిడెముల కాంతతోనిచ్చి
అకలంకచిత్తుడై యల్లునిపుడు । నొకమేడలోపల నుంచెనావేళ
అప్పుడుపుత్రికి నావల్లునిని । గొప్పైనతొడవులు కూర్మితోనిచ్చి
ఒప్పైనవస్తువులొకొకొచితముగ । కుప్పలుగాబంప కొదువయేలేక
మల్లెలువిరులు చామంతిబంతులును । వకుళముల్ గేదంగి పంజాళంబును
మొల్లలుసంపంగి మొగలిపువ్వులును । అగరువత్తులు తగయోగ్యమైనట్టి
సొగసైనకస్తూరి సురగంధములు । పండుటాకులుతమ్మి బాగాలుగూర్చి
మెండైనవేడ్కతో మేరబంపినను । యెనయునిద్దరునవియెల్లధరియించి
చనువుతో నవ్వుల శయ్యపైవేడ్క । సతిపతులంతంతచౌశీతిగతుల
నతనుకేళినిదేలి యానందమునను । వింతగావిభవముల్వెలయనిద్దరును
సంతోషచిత్తులై సరసతమీర । సకలసంతోషముల్జరుపుచువారు
శ్రీతినొకమాసముచ్చటనుండియంతటను । పొలతియత్తింటికిపోవగమదిని
దలచియప్పుడుతనతండ్రికిట్లనియె । నోయయ్యనేనున్నాళ్ళునుండిననిదియు
మాయిల్లెగానుమ్ము మరివింతగాదు । అక్కడమామయుఅత్తయుమిగుల
మక్కువజూడంగ మనసయ్యెనాకు । వారింతినాకునైవగలనొందుదురో
వారువృద్ధులురాజ్యవాంఛలులేవు । ఊరకనిక్కడ నుండంగనేమి

రత్నాంగరాజు ధర్మాంగదుని చూడబోవుట.

ఆరాజ్యమంత నీయల్లునిచేత । యేలించవలెను మీరందరుగూడి
పాలించరయ్య మీరందరు ప్రేమ । నవివిని రాజేంద్రుడానందమొంది
తనమదిలోపలదనరనిట్లనియె । ధరపావముకమునాడు ధర్మాంగదుండు
యురగంబునకునిట్లు యీవివగొంపోయె । అడవులపాలుగానతడెట్లుపోతె
యవరకనేబోయె యతివడెమ్మనిన । యేగునగలవాడో యిక జూతునను
అమంత్రివరునిచే నందరినపుడు । అనువొందబిలిపించె నారాజవరుడు
తనబలంబులగూర్చి తత్క్షణంబునను । తనపుత్రికప్పుడు తగినవస్తువులు
పసుపడ భూషణాంబరములువిచ్చి । నల్లునికొకలక్ష యశ్వసంఘములు
తెల్లయేనుగులు వేయినూరు సురభులు । సంతసమతిశయించు సుందరాంగులను
ఒకలక్షగోవుల నొనరంగనిచ్చి । సకలవస్త్రంబులు సకలవస్తువులు
ప్రకటంబుగానిచ్చె బహుళంబుగనపుడు । మకరకుండలములు ముకుటకిరీటములు
అకలంకముగురత్నహారములొప్ప । పచ్చలపతకంబు పెండెమాపున్నము
హెచ్చయినసొమ్ములు నిచ్చివేవేగ । అధికమౌభక్తినినతని పూజించి
రథముపైనెక్కించి రాజసంబునను । రమణమునపుత్రిని రాబంపెనంత
వసుమొప్పభుజియించి నలినాయతాక్షి । అంతటవేవేగ నాభక్తితోను
అంతఃపురంబుననతివలనెల్ల । బాగొప్పవీడ్కొని పద్మాయతాక్షి
వేగంబె యతిభక్తి వెలయంగనపుడు । తనతల్లికిని మొక్కి తల్లిచేబరియూ
అనువొందడీవెనలందంది మిగుల । ఉల్లంబురంజిల్ల నొప్పుగాజేర
పల్లకీలోనుంచి పటముపైగప్పి । అరుణకేతనములు నంపమైమెరయ
పురముతా విడిచె యద్భుతవైభవమున । సంతోషమొందుచు నావైభవము
నేగుచు నెడనెడ నెపగొనుచదులు । బాగుగాజూచుచు బహుళమైవర్తి
వనములుగిరులెల్ల వరుసతోగడచి । కనకాపురముజేరె కాంతపోషించుచు
కరిహయఘీంకారఘనరవంబెసగ । ధరణీధరంబులదృవనుల్లసిల్ల
అప్పుడునిస్సాణాదిఘోషంబు । అప్పుడుబలములయార్భాటములను
రథములమ్రోతలురథికసారధులు । పృథులరవంబులుచెల్లుగామ్రోయు
తరయనాధ్వనివిని యాశ్చర్యపడుచు । పురజనుల్ చూచియుప్పొంగిభీతిజెంది
హాల్లకల్లోలమైఅట్టిట్టుబెదరి । తల్లడింపుచువచ్చి ధర్మాంగదునకు
మునుకొని సాష్టాంగముగ భూమినెరిగి । మనకోటచుట్టుముట్టడివేసిరనిచ
అదరితత్తడిపడి అతిభయాల । పదునయిన యాయుధపరివారములను
పిలుపించిపోరాటభేరి వేయించి । బలువయినపుగాధిపతులతో గూడ

మనః క్షోభమునను వాదముతో గదు । చెనటివనంబులో చెడిపోవదలచి
పరరాజులెవ్వరో బలముతోడ । పారిపారివచ్చియి పురముచుట్టుకొని
కయ్యంబునకు నిప్పుడు కాలుద్రువ్వచును । ఇయ్యెడ ఒరులకిమ్మైరుగక పొంగి
వచ్చువారలు విరటివారలకమిర । చెచ్చెర బలము చేరి తీరమున
గజవికికేయుండి గజములుగట్టి । యాకరశంబుగ శాఖలంబు మీద
పదిమోపదివేలబలములనుంచి । చెదరిపారినయట్టి చెనటులగినిసి
పురివెళ్ళకుండగ గొబ్బునడిందుపరచి । పరువడిచతురంగబలములతోను
యుద్ధసన్నద్ధులై యుగిపేగ కదుట । బుద్ధిగాదని తానపోవకనిలచి
యీవచ్చురాజు తానెవ్వడో కాని । భావించితెలియక భావ్యంబుగాదు
అనిచారులంపి తాననీళ్వరుండు । తనబుద్ధిబుధులనుతగినట్టివారి
వరగుణచాతుర్యవర్యులైనట్టి । గురుతరాటోపులగొబ్బగొబ్బునను
రప్పించివారితో రాజిట్లనియె । యిప్పుడువింటిరేయదియెంతొవింత
యీవచ్చుదిగినవారెవ్వరో కాని । పకెగయట్లాడివివరంబుగాను
యీరాజుపైరేమయడగినయానృపుడు । యేరాజ్యమేలుచుయిప్పుడీలాగు
యిచ్చటికేగరయదిగాక మరియు । యిచ్చటికేతెంచ నేమికారణము
అనితెల్పగా మీరు అడిగివేగమున । అనవిందరమ్మనిలనతియిచ్చి
పంపినవారు ధూతలుచేరిపోయి । యింపుతోడువారిట్లనిరంత
దేశరవార యీదేశంబునకును । యీవిధంబునవచ్చుటేమికారణము
అరయ ధర్మాంగదుడడిగిరమ్మనుచు । పరుపబంపినమేమువచ్చితిమనిన
శరవధిగవారితో కతపడినరియు । దొరకొని రత్నాంగదుండిట్లపలికె
పాలుపొందమదీక్ష పురమునవుండి । అలరంగనిచ్చటి కరుదెంచినాను
తయ్యనవినరయ్య జగతిమీరాజు । విద్యంతదనుగేము విభవంబుమెరసి
చేకొనిపెండ్లి సేసినవాటమండి । మాకమాత్రైనుపేము మళ్ళిదోడ్కొనుచు
పోయుండెదగొబ్బున బంపువనడి । పాయకతనతోటి భాషింపుకొరకు
అల్లుగజూచెదు నఖిలాపచేత । యిల్లబాంధవ్యంతో నెలమిగద్గోష్ఠి
చేయంగవలెనని చెనసినవేడ్క । యీరూడవచ్చుట యింతియుకాని
మరియేమిలేదను మాటతోను । వెరువకయిక రాక వేగరమ్మనుచు
అనిచెప్పిపంచినవారు తలవ్రదు । వినివెరగందుచు వేగంబుతోను
వచ్చియ తెరగు ధూతలుకతో చెప్ప । యిచ్చలోచించించి యట్లనకని
తెచ్చినకేదయా వంట్రికేమందు । వెచ్చియనజనముల నిండరగూడి
దరముసేయుటకునై దొరకొనియప్పుడు । తెరగొప్పునిటికే తెంచుటగాదు
నిర్ధారయచ్చుచు నెలడికేదనుచు । యన్నితెరంగుల నికజారుపోరు

యేమనిబోంకుదు నేమిసేయుదును । యేమెరుగనివారికిదియేమివచ్చె
పెండ్లివద్దనిమొరబెట్టిననేను । కండ్లగానకచేసె కపటియీమంత్రి
పడుచులేకున్న అపదవచ్చునిపుడు । పడుచుయున్నదియన్న పంపుడందురిక
యీవహీనునితోడ నేమందుననుచు । ఆమంత్రిబిలుపించియాగ్రహంబునను
చూచియాతనితోడ చురచురబలికె । యేచిరత్నాంగదుడిటవచ్చెనేడు
ఓరిపాపాత్ముడా వుండుండినీవు । యూరకయుక్తిగా నొందజేసితివి
మూలనుండినవాని ముంగిటవేసి । యీలీలయాపద నేమితెచ్చితివి
యొక్కడిశేషుండు నెక్కడిపడుచు । యెక్కడిపెండ్లి నిన్నేమిసేయుదును
యిదికానివనియని యెంతజెప్పినను । మదిలోనవెరుగక మంత్రివానీవు
శేమయీగృహమున లేదన్న దరిగి । తామసంబునపుత్రితో బంపుమనుచు
రాయబారముబంపి రాకయున్నాడు । పోయియేమనివారి ముందరనిలచి
మాట్లాడినొప్పించి మరివారితోను । నెట్లుగాదలచిపూనికె మీరువాడ
నాటివేడుకగాదు నగుబాటుగాని । చాటిచెప్పినగాని చయ్యనవినక
సమ్మతంబునబోయి సఖియదెచ్చితివి । పొమ్మనితలవంచి పోజాలకపుడు
మరినోటయించుక మాటైనలేక । విరసంబుననుండె నిర్విణ్ణుడగుచు
అంత ధర్మాంగదుడతని నిందించి । యైంతైనగానిమ్ము నేపోయియతని
అంతరంగముబట్టి అఖిలంబుగాను । యంతయుజెప్పిన నటువినెదనతడు
ఎంతయైనకోపించియేమయిననన్ను । యంతవింతలుగాగ నాడనిమ్మనుచు

ధర్మాంగదుడు రత్నాంగదుని జూడబోవుట.

మించినరథమున మేలువస్తువులు । కొంచపోయువిరాజాకుసమర్పించి
కాంచనాంబరములుఘనరత్నతతులు । కాంచనపాత్రిలకట్నంబులిచ్చి
అతనికౌగిటజేర్చిహర్షంబుమీర । చతురతగూర్చున్నసమయంబునందు
ధర్మాంగదునకురత్నాంగదుడనియె । అర్మిలిగుణవతియగిగాకమరియు
సకలదిక్కులవినుసన్నుతిసేయ । ప్రకటంబుగావివిబహుసంతసమున
యికనింతచోటుదాకెడలేదనుచు । నాకచోటికిక్కడనొప్పకనేను
నీపుత్రిజాడకనాపుత్రినిస్త్రీ । నాపిన్నవానిపైయభిలాషచేత[illegible]
నేడైనకన్నులనిండజూచెదను । తోడితెప్పించుసంతోషంబుమెరయ
తరువాతమాపుత్రితగబంపవలయు । అరయెంగనేటిపరత్వంబుమాకు
ధారుణిభారంబుకగిలియుండంగ । వారకనిందాకవచ్చెడికొరకు
తీరకుండంగయిన్నిదినములుజరిగె । కోరికతోడుతకొడుకుకోడలిని
పంపించుపోవలెపనిచాలగలదు । పంపకగానిపోగూడదటంచనిన

ధర్మాంగదుని విని తలవంచియుండి । నిర్మలగుణశాలి నరయునిట్లనియె
విన్నపంబయ్యా రాజేంద్రాగ్రగణ్య । నన్ను రక్షింపుమీ నాతప్పు గావు
మరియు చెప్పెదనయ్యా మా వాత్రకథలను । పురుషింద్ర విష్ణుకై పూజ జేసితి నేను
తనయుండు రత్నాంగదవిభుడు । జనియించె మాకొక్క పర్వంబునాడు
తనయుండ పంపున కెప్పకయె యుకమంత్రి । ఘనమైన యూహ నొక ముక్కలు కల్ల
పుట్టించి నాటించె పురములోపలను । పెట్టనంబున పెండ్లి సేవలవన్న
యుపకీర్తి పాపంబనక మీ వోలె । విపరీతబుద్ధితో నెలవిదవె
ఆ వెలది గొరూపవ్వానిన్ని విందుకు । భావించుకొంటిమి భామ బుద్ధిగ
తనపతి వచ్చిన తరళాక్షులెల్ల । వినికష్టపెట్టక శోకంబు మరియు
నరగంబు విభుదన్న నొగిచింత నొంది । నరమీద బోవుచున్న యాత్మవలది
పురుషుడైన స్త్రీ యూ భోగినిగాంచు । తరుణి కోపంబున ననవరంగపుత్రుడు
పరువడిమే యనుబంధువర్గంబు । పురమువారెల్లను భోయున గూడి
యొంతవేసిన నిటు నటుమందననుచు । పంతమాను మనపురోహితుని మైవెత
పోయున వారిని నే ధూర్తనిమాను । వారు నేరక సిగ్గుపడి యాంటినవిని
చిత్తంబున మ్లానతెరనిశోకించి । అత్తరిరాగిని రత్నాంగదుడనియె
మొరకోటికేనిక మంత్రులు లేక । యిది పాపమూలంబు యేమానో యనక
మదిలోనరాయె చక్కగా పుత్రిదవ్వ । మతిలేక మంత్రిని మన్నన జేసి
ఓయి ధర్మాంగదా యిది నీమానిత । యీలాటి పని నేను చింపాలనెడి ప్రభు
యీ రాయుపరీక్షలు యుండ్ల నెక్కడను । యీ పాపమెన్నడు యెవ్వో చెట విననూ
నా పుత్రి నేను వనతె నదవుపు ద్రోలి । నీ కంటి కేరీతి నిద్దుర వచ్చె
నీ కంటి బుద్ధిలోన నిదవాయెగలవి । నీతి యొరుగక నీచనీతి జేసితివి
నమధివిధ్వంసులెవి వారలు గనుక । ముని చేసిపాపంబు మరికట్టుకొంటి
ఆమంత్రి వలనన్న నతడేమి చేయు । నీ మాట దోర్యుంగ నేర్చునే యతడు
నీతప్పు గంటి రెపైనిలువంగదగునే । నాతప్పు గాక విన్నవినపని లేదు
అనియొంత మానన యతడు మోమెత్తి । తనవంక జూడక తగచింతనొంది
మారుమాటాడక మనసులోగుంది । బీరుపోయిన జాడ ప్రియము రెట్టింప
మరువక యా రాజు మరి యునిట్లనియె । ధరలోన నీతి యుధమశాస్త్రంబు
వారక దగ్గర వచ్చినవారి । దూరరాజన వానిని విలోక్కమాట
పాపాత్ముడా మంత్రి బట్టి దంపిదను । కోపంబు నీరము కువలయాధీశ
నిచుజాడి శాంతి నీయానసుమ్మ । మనుజేశ విను మునిమరి యునిట్లనియె
నీతిని వీడక నేరుపమిలేక । యీతీరు కావ్యముకొ యీటునే యనవుడు
యీతప్పు గాచి నీకబుద్ధి గలిగి । ఖ్యాతిగా నడుచుము కలరీతు లెరిగి

మీయింటనుండి యీ మెలఁతయు వెడలి । పాయని యుపవులు పర్వతంబులను
వేరైన నదులును వేరైననిధులు । వేరైనతీర్థంబుల్ ప్రేమతోఁ దిరిగి
చెలఁగి ధర్మపురంబు చేరి యీచెలియ । విలసితనరసింహ విభునిఁ దర్శించి
గురుతరంబైన యాకుండంబు మహిమ । విని విహితంబుగా విప్రులకెల్ల
దానముల్ సేయుచు తరళాయతాక్షి । గురుజనంబులఁ గూడి గుండంబుఁ జేరి
గురుతైన యాబ్రహ్మగుండంబులోన । అహిరాజుతోడను అంసుకొంకినను
మహిమీఁగ పరమాత్మ మహిమచేనపుడు । పురుషుఁడై నిలచి నాపాలతితోఁ గూడి
కరమర్థిఁ వచ్చిరి కనుఁగొనుమనుచు । దంపతులను వేగ తగఁ బిలిపించి
సొంపుగా నిద్దరి జూసినఁ జూచి । కంపించి యింత భూకాంతునకనియె
దంపతులందు రాధరణీశ యిట్లు । రోషవానిఁ దెచ్చి మీరిప్పుడు నాకు
పోడిమిగోడుక పుత్రుఁడటంచు । ఆడంగ దెల్లు నా యపకీర్తిఁ భువిని
తోడతెమ్మా గాని కొడుకు గాడితఁడు । పుట్టిన గ్రామము పుట్టగోవిడిచి
పుట్టని వానిని పుత్రుఁ జేసెదరు । యిట్టిమాటలు పల్క యిది పాపమనిన
గట్టిగా విని మరి కమలాయతాక్షి । అట్టిట్టు చెదరక అప్పుడిట్లనియె
రోట్లుపల్కితివయ్య యిటధర్మమడిగి । ఏ పాపమతివైతి యిందేలవత్తు
భూపాలవిను మునీ పుత్రుఁడే యితఁడు । సత్యంబు చెప్పెద చనఁగ వినుమయ్య
మానంబు విడిచి దుర్మార్గులై పోయి । మానిను లెక్కడ మరుగ నేర్తెంచి
సిగ్గు లజ్జయు మాని శీలంబు విడిచి । అగ్గలంబుగ నవ్వ తగునటే
తనునా ముందర తలలెత్తుకొనుచు । కొడుకొప్పగించిన కుదురు యింగర
యిరువుగా నాకున నెరుగ జూపితివి । పరమాత్ముఁడింగా భయమేమి నాకు
వినవయ్య భూప సేవిన్నవించెదను । కనకాపురంబు వేగ మొదల్ని సేయ
మునివేషధారియై ముఖ్యమైనట్టి । వనములు గిరులు దేశాల యంబులును
మించిన నూటయెన్మిది తిరుపతులు । కొంచక సేవించుకొని వచ్చి పిదప
శ్రీధర్మపురి జేరి క్షీరాబ్ధిపుత్రి । నాథుడైనట్టి శ్రీనరసింహుఁ జేరి
ఎదురైయున్న గ్రహముల ప్రస్తుతి జేసి । వదలక సేవించి వచ్చి యాపలను
పదండికొరక మంటపములోనఁ జేరి । మదిలోన చింతించి మరిమరి కుంది
నదులు దేశంబులు నగరక్షేత్రములు । ఉదయాద్రిపర్యంతమున్న తీర్థములు
తిరిగితి నాపాలి దేవుఁడంతయును । కరుణించఁ డాయె నా కర్మ మీలాగు
ననుచు వేసట నొందియతి వేగముననె । ఘనమైన బ్రహ్మపుష్కరిణి యాముందు
గని యుండుమురి కెదగాకని దలచి । వినయముతో నా విభుఁ డున్న పెట్టె
భూకాంత పైబెట్టి పుణ్యవాహినిలో । యీకర్మదేహంబు విడువఁబోవంగ
ఆకాశవాణి యిట్లనియె నా వేళ । ఓకాంత యిందులో నుర కేమిటికి

శాకోదరుగనీదు కంఠమందునిచి । చేకొనిస్నానంబు చేసినంతటను
మురుకంటెచక్కని మహనీయమూర్తి । పురుషుడౌనని చెప్ప భూనాథయేను
నశరీరి చెప్పిననట్లు చేసితిని । నుశరీరమునను శేషుని రూపముడిగి
పురుషుడై నిలచెను భువనైకవంద్య । పాపడాంబుతో దుఃతనతిని దోడ్కొనుచు
వరుసమీ పాలికి వచ్చెదనన్న । నరుల యీశనిజాచి నవ్వుగొటంచు
గ్రక్కునమాతండ్రి కడకేగుదెంచి । యక్కడనాకప్పు మంత్రియుదెల్పి
ఒక్కతెవచ్చుటయుఁచిమా యనచు । తక్కక తండ్రినితగదోడుకొనచు
వచ్చితినన్నయూ వసుధేనుండ । అచ్చెరువందితానబలకిట్లనిరి
భోగియొక్కడనైన పురుషుడౌనమ్మ । అగడంబున కడపాడ్పుకైగాక
పతులకొక్కడనైన సత్యశౌచములు । తీరిలొనగెంటని చెంగ్గానినను
ఇందుకసాక్షివారెవ్వరున్నారు । కందపకోడ వాకాశవాణమ్మ
అక్కడబలుకట అరినమ్మరాదు । యక్కబలికి యడివిశ్చయంబు
అక్కడగంధవ గలిగెందిచట । ఇక్కడివారెల్ల యిందరవినగ
పలికెవానిజమని పాటించవచ్చు । పక్కపురుపి వ్వడు పడతికోయనిన
కలికిరో నీగణకథలెన్నవచ్చు । కిలొనధవజంబునిలచియుండగను
లోలాక్షి యిందరిలోనబల్కుచు । అనినను టనుసప్పుడబ్జాయతాక్షి
కొంనపితూర పుడిమ్మ ముఖముగనిలచి । తినహస్తములు ఫాలతలమున జేర్చి
యుగణితభక్తితోనప్పుడిట్లనిరి । నారాయణాచ్యుతనరసింహరామ
వారిజోదర జగద్వంద్యలోకేశ । పరమాత్మకృష్ణ శ్రీపదిమానట్టు
శరీరజానాహల్య గాచినయట్లు । ననుగావుమిక్కడ నలినాయతాక్ష
జనపతినన్ను విశ్వాసంపడిప్రుడు । కరుణాకటాక్ష వీక్షణముపైనంచి
పరమాత్మయశరీరి బలికింపవయ్య । అనియిట్లు శ్రీహరినభినుతిజేసి
వనజాక్షియాకాశవాణివీక్షించి । అలినీలవేణిరో యాకాశవాణి

శశిముఖి ఆకాశవాణిని వల్కించుట.

జలలితమృదుపాణిసైకతశ్రోణి । వారకచేకతిప్రవతనైతిసేని
ధారుణీవేదముల్ తధ్యమానేని । మురశిఖుకడు లోకమానగలేని
మురువకభూమి ధర్మముదప్పదేని । తగశేషుజీనడై తగనిల్చె కేని
గగనంబునుండి వేగమెపల్కుమనిన । అధర్మకేతత యధిజతోననియు
ఓధర్మగుణసాంద్రి యోరాజవంశి । నీపుత్రిడితడౌను నిజముగానమ్మ
పతివ్రతమాట లివికల్లగావు । అనగజదాని యీమాల్యతార
జవపత్ని యనశాయతాక్షి రబ్ధితనయ । కొండలయినవనితల బోలునీకాంత

యిదిమొదలెవ్వరీ యింతినేమి యనుచు । మీరుపల్కఁగరాదు మెలతమిమ్మెల్ల
వారించిపోయె కీర్తులుదచ్చెగాక । మీకులంబెల్ల మాన్పినిల్చెగాక
గామన్ననింతటి కాంతలుగలరె । ధరణీశవినవయ్య తన్వీనీకరణి
కరుణించినీసుతు ఘనతచేపట్టి । పట్టునవేగంబె పట్టంబుగట్టి
గట్టిగానేలించు కలరాజ్యమంత । నీవువైభోగంబు నేటనుండియును
దావలంబుగను మోదముతోడనుండి । అత్యంతధామిణీమరాలైనిపతిని
సత్యవతియంచు సన్నుతిసేర । ననరయ్యమీరలు నపచారపడక
అనిచెప్పినంతలో నమరకన్యకలు । వనజాక్షిపైపుష్ప వర్షంబువేగ
పనిబడికృపచేత పరమమోదమున । గురియించిరంతట గుంపులైచూచి
సురదుందుభులుమ్రోసె సొరిదిసీమంత । ఆవేళతండ్రితానానందమొంది
వేవేగపుత్రిని వీక్షించియనియె । రావమ్మనాతల్లి రాదనాపట్టి
తీవితోపుట్టినింటికి కీర్తిదెచ్చి । యీవేళనత్తవారల్లుద్ధరించి
భావింపనింతటి పతితీయఁగలదె । కులముద్ధరించిన కూతురయనుచు
పాలుపొంగపుత్రిని బొగడెప్రాణికొను । కమ్మపంతమ్మునఁగోరికదీర
మనసులోపలనుధమానంగమందెపుడు । వనజాయతాక్షిభావమునాదిమెచ్చి
చాలహర్షించియాజగదేకసాధ్వి । లోభూరిమునగలపుణ్యదేశములు
సకలంబుసేవించిపరంబునపుడు । తుకవాసిపరపురుషునిజేఁకొనియె
నెంతసాహసిమరియెంతనమిష్ఠి । యెంతపతివ్రతయనుచునిపొగడి
కడువేగపుత్రునికౌగిటజేర్చి । యెవరేగిపేర్మినాయోషకౌగిలించి
అతిసంతసంబందినావేళమరియు । హితులతోమిత్రపురోహితులతోచూచి
దొరలుమంత్రాంగమునితోడుకొనుచు । పురవరంబునకేగపాలుపొందివేగ
కొడుకుకోడలను దోడ్కొనుచునావేళ । తనయుపవంశసంభవిపెంటవంటి
పరువడిచతురంగ బలముగొలువ । వరుపతోడసేసాహ వాద్యములెల్లగ
కరిబృంహితములుసుత్కటరథధ్వనులు । తురగహేషితములుసుభటారభూరి
భేరీరవంబులు వ్రహుశంఖములును । ధారాధరంబులు ధరణియుగాడ
రయమున తనమందిరమునకునేగి । నయమొప్పమేడల నందరముండి
సుతునితోడను నాసుందరితోడ । సతికిపకెతెంచి సకలంబుచెప్పి
మనపుత్రుపతివని మరిమాపవంత । కనిపుత్రిమించియా కమలాక్షిపలికె
పుట్టిపతివ్రతయాపుణ్యసాధ్వి । పుట్టినల్లలుగలిగి హితనాచరింప
పుడమిలోనింతటిపుణ్యంబుగలదె । యోషపకయావేళ నిట్టుధరించి
అనినంతకోడలు అత్తమ్రొక్కె । నానకొన్నిమ్రొక్కఁగ కోడలివపుడు
మొనసికౌగిటజేర్చి మోదానవరించి । మున్నుటపేదంగ మోదంబుతోడ

పురిజనము వచ్చి చూచుట.

యిచ్చలో మెచ్చి తానింటితో డుతను । ముచ్చటాడుచునుండె మదిలోన దాన
యీవార్త పురజనుల్ యెరుగంగ వినియు । భావించిచూడను పరిపరివచ్చి
కన్నులనిండను కనఁగొని మెచ్చి । వన్నెగా బొగడేటి వారుకొందరును
కొందరు తక్కెంతెక సమ్మెక్కువారు । కొందరు పోకలాకులు దెచ్చువారు
తెగనతో కట్నముల్ దెచ్చెడివారు । పొగడొందఁగా జూచి పాదేర్పడివారు
తగినట్టి వారసందడిసల్పువారు । నగరీతిరంబుగ నెల్లవారలు మెచ్చ
తనమంత్రి నప్పుడు ధర్మాంగదుండు । పనిఁ డిపిలిపించి పాటించిచూచి
ఘనమైన భక్తితో కౌగిటఁజేర్చి । వనమున వాపిడంచి మరిమరిమెచ్చి
హితవాచరించితా కిట్లనిపలికె । మతిమంతుడౌదొడ్డ మంత్రివినీవు
మరినీవు నేయంగ మాయిల్లు నిలిచె । అరయంగ నిన్నైనయయ్య ఆదిరొట్టెలనిన
ఉరగంబుబుట్టిన నాగిపుత్రుడనుచు । కరవతిధాధరలోన ఖ్యాతిబుట్టించి
తరువాతవేడ్కరత్నాంగదునింట । పరమపతివ్రత భాగ్యగంభీర
సత్యంతగుణవతి నతినీతిశాలి । సత్యవ్రతురాలైన సఖియ దెచ్చితివి
తెచ్చియుండగ గదా తేజంబుతోను । హెచ్చుగా సతిపతులిట్టు మాకుగలిగ
యీ కీర్తి యీధనం విడిసిదసామ్మ । నాకు మంత్రివిగావు నాకు దేవుడవు
వారకొని రత్నాంగదుడ వచ్చి నన్ను । వెరపించి పుత్రుని వేగ దివ్యనిన
అప్పుడు దోచక ననఘాత్మ నిన్ను । నొప్పనిలుటులు నాచెంతంబుదప్పి
యేమేమియంటినో యాప్పుడు నీవు । ఆమాటలెల్లను ఆత్మలోనుంచ
వలదని భూషణాంతులు నశ్వములు । పరమైన పురములు పల్లకినిచ్చి
రహిమించి కనకాంబరాదులు నిచ్చి । బహుమానములచేసెబహుభంగినపుడు
వింతగా భోజన వేళయైనంత । సంతసలబందుచు జనపతివేగ
వియ్యంకుడును దాను వివిధబాంధవులు । చయ్యన పంక్తిని చక్కగా కూర్చుండి
వచ్చినవారిని కరుణ కళ్వర । హెచ్చుగాపిలిపించి హితవుతోడుతను
బహువిధాన్నంబులు పాయసములు । సహితమై యొప్పెకవ్వని కందిపప్పు
చల్లపడెంబులు చక్కిలంబులును । కొల్లలుగామంచి కూరగాయలును
అతిరసంబులు మంచి అప్పాలట్లు । మీఱలేనిఫలరసము ధర్మములను
అధికముపచ్చళ్ళు అట్లు పొంగళ్ళు । దధితోడగూడి రుచులను సౌఖ్యముగను
తినవారు తమన తగినంతనంటు । తనవెందభుజియించి యటుతోచియప్పుడు
పొసగ కర్పూర తాంబూలంబులిచ్చి । యొసగగ సంతోషించె నిష్టమైనట్లు
తెలివిమై కంచర శతుల దేశరిష్టి । కలనొప్పయాబంధు వరులు ముందరను

కలుదేరంగఁ బుత్రు పట్టంబుగట్ట । వలెనని యూహించి వసుమతీనాథు
డనుపొందదగినబ్రాహ్మణులరావించి । వినయపూర్వకముగావించియిట్లనియె

కుమారునకు పట్టము గట్టుట.

శ్రీకరంబుగపుత్రుపట్టంబుగట్ట । భూసురోత్తములార పొలుపొందిలగ్న
మాయతంబుగ జెప్ప మీరనంతవారు । వేదవిధంబుల విప్రపుంగవులు.
తెలిసితో నక్షత్ర తిథివారములను । కలయ వీక్షించయా ఘనులెల్లనిర్ణ
యించిరి శుభదినంబభిషేకమునకు । రవివారవనఘాత్మ రమణతో దశమి
విహరింపదినమందు వృషభలగ్నంబు । భువనప్రశస్తమైన పుష్యమెల్లుండి
జననాథ యిదియని సరవి జెప్పినను । మనమున హర్షించె మనుజేశ్వరుడు
తనయుని పట్టంబుదశమినాడనుచు । తనవీట చాటించి తగ బంపెనంత
పురిలోన సంభ్రమంబున పౌరసతులు । పరువడితమతమ భవనంబులందు
పన్నీరుకస్తూరిపదనుగావించి । కన్నులకింపుగా కలయంగ నలికి
పలుచగా నున్నంపుపట్టెలుదీర్చి । ధళధళమెరయుచిత్తరువులు వ్రాసి
లాలితముక్తాఫలంబులచేత । లీలతో రంగవల్లికలొప్పదీర్చి
ప్రమదంబుతో తగపడిగె లెక్కములు । రమణీయముగ మేలుకట్లనుగట్టి
గ్రక్కునపురమెల్ల శృంగారించి మరియు । తక్కక తనగృహంబులను రాజా
అరీతిగావించియ తక్షణమునను । గారవంబనను లేఖలు వ్రాసియపుడు
నాలుగుదిక్కుల నరనాయకులను । మేలైనబంధువుల్ మించు భూసురుల
గురువుల హితులను కోరరప్పించి । ధరగల్గుధనధాన్యతతులైనట్టి
వారలగనులేరు వారనకుండ । వారి రప్పించె వసుధేశ్వరుండు
తానును పుత్రుండు తనసతీమణియు । పూనియభ్యంగముల్ పొసగంగ జేసి
వేయుపన్నీరుతో గాచినయట్టి । జలములనప్పుడు జలకంబులాడి
పరగదివ్యాంబరాభరణముల్దాల్చి । పురుహూతువైభవంబున గూర్చుండి
అంతంత భేరివాద్యంబులు చెలగ । వింతగా నృత్యముల్వేడ్కలాడంగ
పుణ్యాహవాచనంబులు వేడ్కజరిపి । పుణ్యాంగనలు కడు పాడిమీర
రమణిని పుత్రుని రత్నపీఠమున । తావరొప్ప వద్దర గూర్చుండబెట్టి
పూనివంగసతూర్యములు మ్రోయుచుండ । మానితంబైన సమ్మతిపుత్రునకును
అవనిధరాంగదుండను నామధేయ । మవిరళంబుగ బెట్టి యానందమునను
ధరిపమైనయట్టి ముద్రికవ్రేల బెట్టి । అవనీశ్వరుండంత నా బంధువులను
దొరలను రత్నాంగదుని యాజ్ఞచేత । కరవధి శుభలగ్న కాలంబునందు
పొలుపైన శ్రీగంధపుష్పాక్షతలును । తెలియగ గైకొని వేదమంత్రములు

అవనిలో బ్రాహ్మణులందరు తాము । సవరణమంగళాష్టకముల జదువ
అభినవసింధు తోయమ్ములనప్పు । డభిషేకమొనరించి యప్పుడిట్లనిరి
ఎందాక కులగిరు లెందాక సూర్యు । డెందాక చంద్రుడు నెందాక ధరణి
యెందాక దిక్కులు నెందాక నుండు । నందాక వేడ్క రాజ్యము సేయుమనుట
భూసురోత్తములును బుధులును వేడ్క । నాశీర్వదించుచు నవని కంతటను
పట్టంబు కట్టిరి భాసురంబుగను । గట్టిగా పట్టంబు గట్టినంతటను
భూనాయకుడు వేడ్క భూసురులకును । దానంబులిచ్చియాదరమున బంపె
కవులకు భట్లకు కట్నంబులిచ్చి । నవమోహనాంగుడై నాట్యకాంతలకు
అడిగిన త్యాగంబులందరికిచ్చి । తడయక వేడ్కనందరిని పంపించి
అరయాంగరత్నాంగదాదిబంధువుల । పరువడి భక్తితాత్పర్యంబుతోడ
కనకాంబరాదులు ఘనభూషణములు । వినయవిధేయుడై వేర్వేరనురయు
పూజించి బహుమానమున బంపెనపుడు । తేజంబుతో తమదేశంబులకును
అరిగిరి వారంత హర్షంబుతోడ । స్థిరతరనీతితో చిత్రాంగదుండు
పరమహర్షంబున ప్రజలమన్నించి । అరయగా తల్లిదండ్రులామోదమంద
చిరవైభవంబున క్షితియేలుచుండె । అనుచు గౌతమముని యాహల్యతోను
పొలుపుమీరంగ జెప్పిన సంతసించె । ఆనిరమాధీశుడౌ నబ్జాక్షు పేర
ఘనముగ శ్రీబొమ్మకంటివంశజుడ । ననుమందకృష్ణున కవితంబగును
రచియించి చెప్పితి రమ్యంబుగాను । ఉచితార్థయుతముగా నొనరిన యట్టి
యీపుణ్యకథభువి నెవ్వరు భక్తి । నేర్పుతో జదివిన యిష్టమైవినని
వరుసతో వ్రాసిన వారలకెల్ల । సిరియును నాయువు గల్గి చెలగుచుందురు
పరువడి సతులతో బంధువులతోడ । వరుసపుత్రులతోడ వలనొప్ప నెపుడు
కామితార్థంబులు గలిగి హర్షించి । తామరతంపరై తనరుచుందురు

51 నోముల కథలు.

1 గాజులగౌరి నోము కథ.

ఓ బ్రాహ్మణ చిన్నది గాజుల గౌరీదేవి నోముపట్టి ఉద్యాపన చేసుకోకుండా ఉన్నది. ఉంటే ఆవిడను మా స్త్రీ వీధిలో ఇరుగు పొరుగు అంతా చిట చిటలాడేవారు. ఇంట్లోకివస్తే మగడు అత్తా మామగారలు వదినెలు అంతా చిట చిటలాడేవారు ఇలావుంటె పడలేక గాబ్రాపడి విసిగి చివరకు యేమైనా సరే అని తెంపుచేసి అడవిలోకి వెళ్ళి యేమీ తోచక యేడుస్తూ కూర్చుంటే లోక పరిపాలనార్థమై పార్వతీ పరమేశ్వరులు బయలుదేరి వెడుతూవుండగా యీ శిశు దీనాలాపములు వినబడ్డవి. వినబడితే పార్వతీదేవి యేమిటిది స్త్రీ కంఠములాగ వున్నదని అడిగితే ఆయన నవ్వి అవును, గాజులగౌరి నోముపట్టి ఉద్యాపనచేయక ఉల్లంఘన చేసింది అందుకని యిలాఅయింది అంటే పార్వతి జాలిపడి దగ్గరకు పోయి అమ్మాయి ఏం ఇలా ఒంటరిగావున్నావంటే ఏం చెయ్యను నన్ను మా స్త్రీ అంతా చిటచిటలాడుతుంటారు అన్నది. అప్పుడు పార్వతీదేవి నవ్వి ఓ పిచ్చి తల్లీ! నీవు గాజులగౌరి నోముపట్టేవుగదా, ఉద్యాపనం చేసుకున్నావా అంటే లేదన్నది. అలాయితే యింటికి వెళ్ళి ఉద్యాపనం చేసుకో అంతా నిన్ను గౌరవిస్తారని వారంతర్ధానమైనారు. ఈ చిన్నది యింటికి వెళ్ళి ఉద్యాపనం చేసుకొంది. అప్పటినుంచి అంతా యీ చిన్నదాన్ని మా స్త్రీ సంతోషపడేవారు.

ఉద్యాపనము.—ఓ మంచి ముత్తైదువును పిలుచుకొని తలంటి నీళ్ళుపోసి చీర రవిక యిచ్చి పిండివంటలతో భోజనం పెట్టి తాంబూలం యిచ్చి వెడ కోరుకొన్న గాజులు తొడిగించి దణ్ణంపెట్టవలెను. భక్తితప్పినా ఫలంతప్పదు. కథలోపమయినా వ్రతలోపం కారాదు.

2 కుంకుమగౌరి నోముకధ.

ఒకవూళ్ళోవున్న సోమయాజులగారి అమ్మాయి కుంకుమగౌరి నోముపట్టి సరిగా ఉద్యాపన చేసికొన్నది గాదు. అందుకని విధవాతికంవచ్చింది. అనుట్టున ఆసోమయాజులు లేక లేక పుట్టిన యీబిడ్డ యిలా అయిందే మాయని దుఃఖపడి కుటుంబసహితముగా కాశీయాత్రకువెళ్ళి అక్కడ గంగ

ఒద్దన బ్రహ్మాండమైన తపస్సుచేస్తుండేవాడు. ఇంతలో కొన్నాళ్ళు జరుగగాజరుగగా కాశీవిశ్వేశ్వరుడు ప్రత్యక్షమై నీకేమికావాలి కోరు మనగా అయ్యా నా పుత్రికకు విధవాత్వము మాన్పించే వరమియ్యమనగా ఆయన అన్నాడుగదా యీ చిన్నది కుంకుమగౌరీదేవి నోముపట్టి ఉద్యాపన చేయక ఉల్లంఘన చేసింది. అందుకని యీలా అయింది. ఇప్పుడా నోము ఉద్యాపన చేయించు శుభము కలుగుతుంది అని చెప్పి అంతర్ధానమైనాడు. ఆయన వచ్చి సంతోషముతో యీ చిన్నదానిచేత ఆ ఉద్యాపన చేయించాడు ఆమెకు విధవాత్వం పోయింది.

ఉద్యాపనము.—పదముగ్గురు ముత్తయిదువులకు పదముగ్గు బరిణెలకుంకుమపోసి, పదముగ్గురికి పదమూడు లక్కజోళ్ళు, నల్లపూసలు పెట్టి తాంబూలమియ్యవలెను.

3 తవిటి గౌరినోముకథ.

ఒక యిల్లాలకు తల్లి తండ్రి అత్తమామా యెప్పుడు యెడబాయకుండేవారు. ఏమమ్మా నీకీ యదృష్టం అంటే ఆకెప అన్నదిగదా మా అమ్మ క్రిందటి జన్మాన తవిటి గౌరీనోము వాయనము అందుకున్నాను దానిఫలమిది అనే టప్పటికి అంతా అనుకున్నారుగద్యా ఏమి వాయనముపట్టితేనే యింతఫలమైతే యిక ఆనోము నోచుకుంటే యెంతమంచిదో అని అందరు ఆనోము నోచటము ఆరంభించేరు.

ఉద్యాపన.—తవ్వెడు బియ్యముపోసి శక్తికొద్దీ చీర శక్తిలేని వారు రవికెలగుడ్డ పసుపు కుంకుమ తాంబూలం ఒక ముత్తయిదుకిస్తే సరి భక్తితప్పినా ఫలంతప్పదు వ్రతలోపమైనా కథలోపంకారాదు.

4 చిక్కుళ్ళగౌరిదేవి నోముకథ.

చిక్కులులేకుండా వుండాలంటే చిక్కుళ్ళగౌరిదేవి నోముపట్టవలెను రథసప్తమినాడు ఎత్తుకున్నబిడ్డను యెడబాయకుండా పక్కలో బిడ్డను పాలుమాలకుండా కంటికాటుక కదలకుండా చంకనున్నబిడ్డ కదలకుండా చేతిగాజులు చెదరకుండా కాలిమట్టెలు కదలకుండా కట్టినబట్ట కదలకుండా వెంటపురుషుడు యెడబాయకుండా ఒంటిసొమ్ములు వదలకుండా యీ నోము వాడు దీక్షగా వుండాలి. రెండిచిక్కుడుపూలు పదిచిక్కుడుపూలునే పంచిపెట్టినా చిక్కుళ్ళగౌరీదేవి తల్లి చీకుచింతలేకుండా సింహాసనమిచ్చి కాపాడును అని కథచెప్పి అక్షింతలు వేసుకొనవలెను.

ఉద్యాపనము.—ఓబంగారపు చిక్కుడుపూవు గాని అంతకు శక్తి లేకపోతే వెండిచిక్కుడుపూవుగాని చేయించి ఒకముత్తైదువును పిలిచిభోజనం పెట్టి చిక్కుడుపువ్వు చీర రవికెలగుడ్డ పెట్టి దక్షిణతాంబూలంయిచ్చి నమస్కరింపవలెను.

5 రేగులగౌరిదేవి నోముకధ.

ఓరాజుగారిభార్య రేగులగౌరిదేవినోముపట్టి ఉద్యాపనం చేయుటకు మరిచిపోయి ఉల్లంఘనం చేసింది. ఆవెడ ఆమాటే మరిచిపోయింది ఆవెడకెన్నాళ్లున్నా సంతానం కలిగిందిగాదు. చూచిచూచి ప్రాణంవిసిగి ఆవిడె తలగట్టుకొని దుఃఖపడుతుంది. అవిధ్రిలో శ్రీవిష్ణుమూర్తివచ్చి ఏం ఆమ్మాయి అలావిచారపడుతున్నావు అని అడిగితే నాకు సంతానం లేదు ఎందుకుజన్మ అని విచారిస్తున్నానని అంది అంటే సరేనీవు రేగులగౌరిదేవి నోముపట్టి మరచిపోయి ఉద్యాపనం చేయకుండా విడిచిపెట్టేవు అందుకని యీలాఅయింది. కాబట్టి తప్పేదునరసోలెడు బంగారు రేగుపండ్లు చేయించి ఒక మంచిబ్రాహ్మణునకు వాయనమిస్తివా నీకుసంతానం గలుగుతుంది అలాచెయ్యమనేగానే ఆవెడలేచి బ్రహ్మాండమయిన సంతోషముతో అలాచేసింది ఆమెకు సంతానం కలిగింది ఇరుగు పొరుగు వారంతావచ్చి ఏమమ్మా నీయదృష్టం నీకెలాసంతానంగలిగింది అంటే ఆవిడె అన్నదిగదా నేనుచిన్నదాడు రేగులగౌరినోముపట్టి ఉద్యాపనమరచిపోయినాను అప్పుడు దుఃఖిస్తే శ్రీవిష్ణుమూర్తి ప్రత్యక్షమై వ్రతం ఉద్యాపనం చేసుకోమన్నారు. ఆప్రకారంచేసేను. ఈలాకలిగింది అన్నది. ఆమటున అచ్చటివారంతా యీవ్రతంచెయ్యడం ఆరంభించేరు.

ఉద్యాపనము.—కుంచెడు తప్పేడు మంచిరేగుపండ్లుతెచ్చి అందులోఒకరేగిపండు బంగారంతో చేయించివేసి ఒక బ్రాహ్మణునకు పంచలచాపుయిచ్చి భోజనముపెట్టి యీరేగుపండ్లు ఆబంగారపు రేగిపండు తాంబూలముతో వాయినమియ్యవలెను. భక్తిలోపమైనా ఫలంతప్పదు వ్రతలోపమైనా కధలోపము కారాదు.

6 గ్రహణగౌరి నోముకధ.

ఒకవూళ్ళో ఒక బ్రాహ్మణుడుండేవాడు ఆయనకు యోగ్యురాలైన భార్య ఉండేది వారికి నలుగురు కుమాళ్ళు ఒక కుమార్తెగలిగినది ఆకుమార్తె కడసారిది అయితే ఆబిడ్డపుట్టినప్పటినుండి పగలు మనిషిగాను, రాత్రి

ళ్ళు పురుగులుగాను అయిపోతుండేవి. తల్లి చాలాకించపడి, రాత్రిళ్లు నిద్ర మానుకొని ఆపురుగులన్నీ చెదరిపోకుండ ఒక గుంటచేసి అందులోకి పోగుచేస్తూ వుండేది. ఇలావుండగా ఆవిడె అన్నగారువచ్చి అమ్మాయి పిల్లకు యేడాది వెళ్ళవచ్చింది పురిటిసుంచము చూచి నస్తువు గాని రమ్మంటే అన్నయ్యా ఇప్పుడుగాదు యింకోమాటు వస్తానన్నది. ఇలా ఇలాపిల్లతో బాధపడుతోనే వుంది పిల్లకు రెండోయేడు వచ్చిన తరువాత అన్నగారువచ్చి మళ్ళీ పుట్టింటికిరమ్మని చెప్పేడు ఇప్పుడు గాదన్నయ్యా ఇంకోసారి వస్తాను అని చెప్పి పంపించింది ఈపిల్ల పగలల్లా చక్కంగా మనిషిలాగనే వుండడం రాత్రిళ్లు పురుగులు కావడం అలాగేవున్నది. ఇలాపిల్లకు 8 యేడువచ్చింది మళ్లీ అన్నగారు వచ్చి అమ్మాయిరా ఇప్పుడు రాకపోతే ఇక మీకుమీరే మాకుమేమే అని విస్తారముగా మాట్లాడితే అప్పుడు పెద్దకోడలిని పిలిచి ఏమే యీబిడ్డను నాలుగురోజులపాటు కాపాడుతావే అంటే అమ్మో నావల్లకాదన్నది. రెండోకోడలిని అడిగితే ఆవిడె అసలేవల్లగాదన్నది. మూడోకోడలిని అడిగింది ఆవిడ నాపిల్లలతోటే సేపడలేకుండా వున్నాను. ఈవిడతో నావల్లకాదు అన్నది సరే ఇక నాలుగోకోడలున్నది అని ఆ అమ్మాయిని అడిగింది ఆవిడెసరే వెళ్ళిరండి నానికేంభాగ్యం అలాగే చూస్తాను ఎవళ్ళకైనా పుట్టింటి ఆశవుంటుంది అన్నది. అనుట్టున ఆవిడె ఆకోడలనుపిలిచి ఓసీ యిది పగలుపిల్ల రాత్రిళ్లు పురుగులైపోతుంది ఇవన్నీ చెదరకుండా పోగుచేసి ఈగుంటలో ఉంచాలి మళ్ళీ తెల్లవారేవరకు పిల్ల యిలేస్తుంది. ఒక్కపురుగూ చెదరకూడదు అన్నది సరేఆని వప్పుకుంది అత్తగారు పుట్టింటికి వెళ్ళింది. ఈకోడలుమాట అన్నదిగాని ఆరాత్రిచాలా కష్టమనిపించింది సరే ఒప్పుకున్నాము ఎలాగో చెయ్యాలని చేస్తూవుంది ఇలా మూడు రాత్రిళ్లు జరిగింది. ఆచిన్నవాని పెనిమిటి ఏమా యిది రాత్రిళ్ళు గదిలో పడుకు రావడము లేదని యీరాత్రి కనిపెట్టి వుందామని వున్నాడు ఆరాత్రి గోడమీద కూర్చుని యిది అంతా చూచి జాలిపడి మరువాడు భార్యను అడిగితే వున్నయధార్థమంతా చెప్పింది ఆతడు సంసారము విడిచి అప్పుడే అడవిలోకిపోయి ఆకుమీద ఆకు పోక మీదపోక వేసుకొని నిరాహారుడై తపస్సుఆరంభించేడు. అప్పుడు పార్వతీ పరమేశ్వరులు లోకపరిపాలనార్థము బయలుదేరి వస్తూవుంటే పార్వతి, పరమేశ్వరా ఎవరయ్యా యీతపస్సుచేసేవారు అన్నది అంటే ఆతడొక బ్రాహ్మణుడు అని చెప్పితే అలా వాడు ఎందుకా తపస్సు కనుగొందామని వచ్చి అడిగితే ఆతడు "అమ్మా నాచెల్లెలు పుట్టినప్పటినుండి పగలల్లామని

షిగానేవుంటుంది. రాత్రిళ్లు పురుగైపోతుంది ఆదుఃఖముపట్టలేక యిలావచ్చి తపస్సుచేస్తున్నానంటే అప్పుడు పరమేశ్వరుడు జాలిపడి ఓయీ నీచెల్లెలు క్రిందటిజన్మలో రజస్వలయి యింట్లోకలిపింది ఆదోషముచేతయిలాఅయింది అంటే మహానుభావా మరి ఆవి పొయ్యేసాధనమేమంటే గ్రహణగౌరీ వ్రతముపట్టి ఉద్యాపనచేస్తే ఆపురుగులు కావడంపోయి సకలారోగ్యములు కలిగి పిల్ల దేదీప్యమానముగా వుంది. తరువాత తల్లివచ్చి పిల్లనుచూచి కొడుకును కోడలను దీవించి నాయనా నాకష్టములుగట్టెక్కినవి అనిచెప్పింది.

ఉద్యాపనము—అమావాస్యనాడేగాని సూర్యగ్రహణము రాదు గనుక ఆగ్రహణము పట్టగానే పసుపు కుంకుమ పిండి బియ్యము ప్రత్తి బెల్లము ఆకు పోక దక్షిణలతో ఒకచోటపెట్టి గ్రహణము విడిచి విడువగానే స్నానముచేసి పైకథ చెప్పుకొని అక్షింతలు వేసుకొని తొమ్మిది కోజాలు తొమ్మిది పద్మములు తొమ్మిది వత్తులు దీపములు తొమ్మిది అట్లు వాయనాలు తొమ్మిది అట్లు నైవేద్యము కొత్తచల్లెడలోపెట్టి పాతచల్లెడ వానిపైన మూతవేసి చీర రవిక బెట్టి యిదిఒక పెద్దముత్తైదువుకువాయన మివ్వవలెను.

7 శాకదానము నోముకథ.

ఒక పట్నములో ఒకరాజు ఒక మంత్రి ఉన్నారు వారి భార్యలు యిద్దరు శాకదానమునోము పట్టేరు. రాజభార్య ద్రవ్యము కలదిగనుక ఎప్పుడుబడితే అప్పుడే చేసికోవచ్చునని తలంచి శాకదానమునోము మాట అలక్ష్యచేసింది. మంత్రిభార్య భక్తితో ప్రతిదినము ఒక తోటకూరకట్ట ఒకడబ్బు ఎవరో ఒక బ్రాహ్మణునకు యిస్తూ యిలా యేడాదివ్రతం చెడకుండా జరిపింది. రాజు భార్యకు ఏదో గుబులువలె రాను ఏడుస్తు కూర్చోవడ ఇలా ఆయింది, ఎన్నాళ్ళు చూచినా యీలాగేవుండని అడివిలోకిపోయి అక్కడ యేడుస్తూ కూర్చుంటే ఆ దారిని పార్వతీపరమేశ్వరులు పోవుచు యీచిన్నదాని ఏడుపాలకించి, దగ్గరకువచ్చి ఏమిటమ్మా! అలాఏడుస్తున్నావు ఎందుకని అడిగితే ఎందుకో నాకుతెలియదు ఎప్పుడూ ఏడవాలని ఉంటుంది అన్నది. ఆమాట విని పరమేశ్వరులు నీవు శాకదాన్న ముపట్టి అవ్రతం ఉద్యాపన ఉల్లంఘించావు అందుకని యిలా అయింది ఆ వ్రతంచేస్తే యీదిగులు పోతుందని అంతర్ధానమైనారు. ఆరాజు భార్య యింటికివచ్చి అతిభక్తితో ఒకటికి పదిగా ఏడాదిదాకా శాకము బ్రాహ్మణునకు దక్షిణతో దానముయిచ్చింది. ఈశోకము పోయింది. చూచినవా

తంరా ఆశ్చర్యపడి ఏమమ్మా ఎలాపోయిందంటే వారంతా కూడానోచెరు.

ఉద్యాపన.—దొడ్లో తోటకూరమడిచల్లి ఆ తోటకూరకోసి, బ్రాహ్మణునికి భోజనంపెట్టి వస్త్రమిచ్చి పదపడిమూడుడబ్బులు దక్షిణ తాంబూలంయిచ్చి తోటకూర వాయనం యియ్యవలెను. భక్తితప్పినను ఫలము తప్పదు వ్రతలోపమైనను కథ లోపముకారాదు.

8 మునికార్తిక దీపముల నోముకథ.

ఒకబ్రాహ్మణుని భార్య కార్తికదీపముల నోముపట్టి వ్రతసమాప్తి చేయకుండా ఉల్లంఘనచేసింది అప్పటినుండి ఆవిడకు దరిద్రంపట్టుకొనడమే కాకుండా కడుపు శోకము కూడా కలిగింది. ఆవిడ చాలా పరాకాష్ట గలది. అందువల్ల నేనుపోయి బ్రహ్మనడిగి వరం తెచ్చుకుందునని బయలుదేరి పోతున్నది పోతుండగా దారిలో ఒకబ్రాహ్మణుడు కనుపించి ఎక్కడికి పోతున్నావమ్మా అన్నాడు. నాయనా బ్రహ్మదగ్గర వరము తెచ్చుకోడానికి వెళ్ళుతున్నానన్నది, నామాటకూడా కొంచెము చెప్పవూ అనగా ఏమిటి నీమాట అన్నది. నేనిక్కడికి 18 జన్మాలనుండి అన్నము నీళ్లు లేకుండా వున్నాను ఈసంగతికూడా కనుక్కొని నాకుగూడ వరము తెమ్మన్నాడు సరేఅని ఆవిడ వెళ్లుతూవుండి దారిలో ఫలభరితమైన పెద్దమామిడిచెట్టు కనిపించి ఎక్కడికి వెళ్లుతున్నావమ్మా అన్నది. అంటే బ్రహ్మనడిగి వరము తెచ్చుకోటానికి వెళ్ళుచున్నాననగా నామాటకూడా కొంచెము మనవి చెయ్యమన్నది ఏమిటంటే నాచెట్టుకాపుకాసినన్ని పండ్లున్నవి పక్షి నరుడు యెవరూ ముట్టరు కారణమడిగి, యిదియాన్నుకొనేవరము తెచ్చిపెట్టవమ్మా అని బ్రతిమాలుకొన్నది. సరే అని దారిని పోతుంటే ఒక బురదగుంటలో ఆవు దూడా వున్నవి చుట్టు నోటిదగ్గరకు అందేటట్టు గడ్డివున్నది. ఒక్కసరకైనా కొరుకవు అవి యీమెనుచూచి ఎక్కడికి వెళ్ళుచున్నావు అని అడుగగా బ్రహ్మ దగ్గరకని ఆమె చెప్పగానే మేమిలావున్నాము మాగతి కొంచెము మనవి చేయుమని చెప్పగా నామె సరేనని ముందు పోవుచుండగా పూచిన మల్లెపూల చెట్టగుపించి అమ్మా యెక్కడికి వెళ్లుచున్నావనగా బ్రహ్మ దగ్గరకని ఆమె చెప్పగానే నేనిలావున్నాను ఒక్కరు నాపువ్వులు కోసుకోరు ఏమిపాపము బద్ధలయినదో తెలియదు నాసంగతికూడా కొంచెము మనవిచేసి రావమ్మా అని బ్రతిమాలుకొనెను సరే అని ఆవిడ ముందుకు పోతుండగా ఒకరింట్లో పెదుక దక్షిణమున వేసినచీరలు ఎప్పటికప్పుడే జారిపోతుంటవి, వారిమెతో అమ్మా ఎక్కడికి వెళ్లుచున్నావని యడుగగా

నామె బ్రహ్మ దగ్గిర వరము తెచ్చుకోటానికని చెప్పగా మా మాటకూడా కొంచెము చెప్పి యీదిక్కు తప్పింపుమమ్మా అని బ్రతిమాలుకొనిరి ఆ వెత వెదుకుచుండగా ఒకచోట రెండు పెనములు కాలుచున్నవి ఎప్పుడూ చల్లారవు అమ్మా మామాటకూడా చెప్పండి అని బ్రతిమాలుకోగా సరే అని బయలుదేరింది ఆవిడే వెళ్ళగా వెళ్ళగా బ్రహ్మలోకము కనుపించినది. అప్పుడామె వెళ్ళి బ్రహ్మ కెదురుగా నిలుచుండగా బ్రహ్మ నాది ఏమమ్మా యింతదూరము వచ్చినావనగా ఆమె నమస్కరించి "నాకు గర్భదరిద్రము కడుపుశోకము కలిగింది, అది భరింపలేక నీకోసము వచ్చితిని కరుణించుమనగా నాకును నవ్వి" ఓ అమ్మాయీ నీవు ఆటకోటికనముగా ముని కార్తిక దీపములనోముపట్టి ఉద్యాపనలేకుండా ఉల్లంఘన చేసినావు. అందుకని నీకిలా శిక్షవిధించినది. యిప్పుడుతిరిగి ఆనోముపట్టి మూడు కార్తీకమాసములుసరిగా వెలిగించుకుంటే యీదోషముపోతుంది అనిచెప్పగా నామె పరమేష్ఠి మహానుభావా దారిలో ఒకబ్రాహ్మణుడున్నాడు 18 జన్మములనుండి అన్నపానములేవట. అనగా ఆబ్రాహ్మణుడు వేదము బాగాచదువుకొని అది తన పొట్టకొరకే నెవ్వరికిచెప్పలేదు అందుకని అలాగైనాడు. నీవు పోయేటప్పుడు "గాను" అని ఆయనతో చెప్పివెళ్ళితివా అతనికాదిక్కు పోతుందనగా అమ్మా దారిలో జీడిమామిడిచెట్టు ఫలపరితమైయున్నది.

ఎవ్వరూ ఒక్కపండు కోసుకోరు అనగా ఆవిడ క్రిందటిజన్మమున కడుపెడుపిల్లలనుగన్న తల్లి ఒకరు వంశము నిలుపుకొనుటకై ఒక్కబిడ్డను పెంపు ఉద్యమంటే యిచ్చినదిగాదు కాబట్టి యిలా అయింది నీవొక పండుకోసుకొని తింటివా యిక అందరూ తింటారు అదే శాపవిమోచనం అనగా సురజ్యేష్ఠా! దారిలో నొక అవు దూడ మెడలలోతు బురదగడ్డిలో నున్నా మేతమేయువనగా వారు క్రిందటిజన్మమున అత్తాకోడలు వారి యింట్లోనున్న ఆవుదూడకు వంతులుపోయి మేతవేయులేగ నీవు పోయేటప్పుడు గి నెతితో గడ్డికోసి పెట్టితే అవిమేస్తవి కొంచెము నీరు పెట్టితే త్రాగుతవి అక్కనుండి వానికి శాపవిముక్తి అనగా పితామహా! దారిలో పూచిన మల్లెచెట్టుండి ఒక్కరు పుష్పముకోయరనగా అది క్రిందటి జన్మమునభోగముది పూచినపుష్ప లెవ్వరికీయక తానే పెట్టుకుంది నీవు వెళ్ళేటప్పుడు ఒక పువ్వుకోసి పెట్టుకుంటే ఇక అంతా కోసుకుంటారు అనగా ధాతా! నేను పొయ్యేదారిలో ఒకరింట్లో దణ్ణెముమీద చీరలు ఎప్పుడు కాలిపోతుంటవనగా వారు పుట్టింటి ఆడబడుచులకు నెప్పుడు చీరపెట్టలేదు నీవు వెళ్లేటప్పుడొక చీరదీసికట్టుకుంటివా ఇక అలా జరుగదనగా నో సృష్టికర్తా

ఒకచోట అట్లపెనములు యెప్పుడూ మండుతూనే వున్నవేమనగా వారు ఆ తక్కోడళ్లు ఎదురు వాయనమందుకున్నారు అందుకని అలా అయింది నీవు కొంచెము నీళ్ళు చిలకరించి వెళ్ళుమనగా సరే ఇవన్నీ చేస్తాను నాకేమి ఫలితమనగా నీవు 360 వత్తులు వేసి పిద్దెడు నూనెపోసి దీపాలు వెలిగించి నావు వెలుగించనందు కావత్తుల ఫలము నిచ్చేసి ఒలికిన ఫలమిచ్చెదను వెళ్ళి నోముపట్టి ఉద్యాపన చేసికొమ్మని బ్రహ్మ చెప్పగా సరే అని ఆమె వచ్చుచు దారిలో పెనములమీద నీళ్ళు చల్లగా పెనముల మంటలు చల్లారెను. తరువాత పోయి ఒక్కోన చీరదీసి కట్టుకొనగా చీరెలు తగులబడుటమానెను. మల్లెపూవులు కోసి కొప్పున పెట్టుకొనగా అందఱు కోసుకో మొదలుపెట్టిరి తరువాత కొంతదూరము సాగి ఆవుకు దూడకు మేతవేసి నీళ్లు పెట్టగా నవి వానియంతట యవి తినసాగెను. తరువాత బయలుదేరి జీడిమామిడి చెట్టు పండు కోసికొని తినగా నందఱు తిన మొదలుపెట్టిరి. తరువాత పోవుచూ బ్రాహ్మణునియింటికివచ్చి పరమాన్నమువండించి "రామరామ" అని చెప్పి తినుమనగా నాతడు తినుటకారంభించెను, తరువాత యీమె శివరాత్రినాడు మునికార్తీక దీపముల నోముపట్టి మూడుమూర్ల అరువది వత్తులు పిద్దెడు నూనెపోసి వెలుగించగా వత్తి ఫలము కండె ఒలికిన ఫలము యొక్క వగనుక యిల్లంతా సిరిసంపదలతో నిండింది. అప్పుడంతా ఆశ్చర్య పడి ఏమి నోము నోచినావమ్మా అని అడుగగా ఆమె మునికార్తీక దీపముల నోము పట్టేను. అప్పటినుండి అనోము అందఱుపట్టి ఉద్యాపనము చేసుకొనిరి.

ఉద్యాపనము.—అయిదు మూళ్ళ అంగవస్త్రములో అరుశేర్ల బియ్యము మండపములోసి దక్షిణ తాంబూలం బెట్టి, వెండి ప్రమిదలో పయిడివత్తివేసి దీపము వెలిగించి ఒక బ్రాహ్మణునకు వాయన మియ్యవలెను. భక్తిలోపమయినా ఫలములోపము కారాదు. వ్రతలోపమయినా కథలోపము కారాదు.

9 కార్తీక దీపాలనోము కథ.

ఓవూళ్లో ఒక చాకలిది ఉన్నది దానికి నలుగురు కొడుకులున్నారు వారి నలుగురికి పెండ్లిండ్లు అయినవి. కోడండ్రు యింటికి కాపురానికి వచ్చినారు ఆచాకలిది మొదటి ముగ్గురు కోడండ్రతో ఆశ్వయుజ బహుళ అమావాస్య మొదలుకొని ఉదయముకాకుండా స్నానము చేసి దీపాలు పెట్టుకునేవారు. వెల్లాళ్ళు అలా పెట్టుకున్నారు. కార్తీక బహుళ అమా

వాస్యనాడు నాలుగోకోడలును బిలిచి యిల్లు జాగ్రత మేము స్నానానికి వెళ్ళి వస్తామని చెప్పి వెళ్లేరు. ఈ నాలుగోకోడలు లేచి చల్లచేసిన కవ్వమున అంటివున్న వెన్నతీసి పత్తిచెట్టుకిృంద పడియున్న ఒక కాడ తీసి నూతివద్ద స్నానముచేసి యీకాడ కావెన్నరాచి దీపం వెలిగించి దేవుడికి వణ్ణంబెట్టింది. అప్పుడు భగవంతుడు దాని నిష్కళంకపు భక్తికిమెచ్చి ఆకాశముమీదనుండి విమానము పంపేడు. పోలి అదియెక్కి వెళ్లుతూంటే వూళ్ళో వాళ్ళంతా చాకలి పోలి స్వర్గానికి పోతున్నదని అనిరి. అత్తవని మా పోలిఏమిటి స్వర్గానికి పోవడమేమిటని దానిముగ్గురు కోడండ్రు అది చూచి దాని కాళ్ళు పట్టుకొని విమానముమీదికి యెక్కబోతే శ్రీవిష్ణుమూర్తి వచ్చి మీరు వీలులేదు. అది భక్తితో వెలిగించింది. మీరు ఆడంబరముకోసం చేసేరు. దానికి భక్తితో కైలాసం యిచ్చాను. మీరింకా భక్తి గుదిరేవరకు యీకథజెప్పి అక్షింతలు వేసికొండనిచెప్పి అంతర్ధానమొందిరి. కానీ విష్ణుదర్శనమైనా అయిందని యీకథచెప్పుకుంటూ అంతా కార్తీక దీపాలు పెట్టుకునేవారు దీనికి ఉద్యాపన లేదు.

10. పోలాల అమావాస్య నోముకథ.

ఒకవూళ్ళో ఒక బ్రాహ్మణునకు ఏడుగురు కొడుకులువ్నారు. ఆ ఏడుగురికి పెండ్లిండ్లై వారి భార్యలు కాపురానికివచ్చిరి. ఆ ఏడుగురు కోడండ్రు పోలాల అమావాస్యరాగా నోము నోచుకుందామని ప్రయత్నం జేసిరి అయితే యేడవకోడలుకు పుట్టిన చంటిపిల్ల ఆరోజునే చనిపోయింది అందుకని అంతా ఆయేటికి మానివేశేరు తిరువాత మళ్ళీ పోలాల అమావాస్యవచ్చింది ఆనాడు నోము నోచుకుందామని అనుకుంటే మళ్ళీ కడసారి కోడలు పిల్ల చచ్చిపోయినది ఈసారి సాగలేదు ఇల్లే ఆరేళ్లు కడసారి కోడలు చంటిపిల్ల చచ్చిపోవుటచేత ఆనోము సాగిందికాదు ఏడో యేడు వచ్చింది సరే యెత్నించేదాము. మళ్ళీ చావువస్తుంది మానివేతామని తిట్టుకొంటూ కోడళ్ళంతా మళ్లు గట్టుకొనిరి. ఏడోకోడలుపిల్ల చచ్చిపోయింది పోయినాసరే నామూలాన అందరినోములు పాడయి పోతున్నవని చచ్చిపోయినపిల్లలు గదిలోపెట్టి తాళమువేసి అందరు కోడండ్రతోపాటు యీ కోడలుకూడా వెళ్ళి పనిపాటలలో తోటివారికి సాయంచేసి ఒకరింట్లో తలంటి నీళ్ళుపోసుకొని ఒకరింట్లో యింతపిండి బెల్లము వడపప్పు తెచ్చుకొని తానుకూడా నోము నోచుకొనెను. తరువాత రాత్రిదాకా వుండి చీకటిపడ్డ తరువాత యింటికివచ్చి చచ్చిపోయిన పిల్లను బుజానవేసికొని

పోలేరమ్మగుడిపద్దకు వెళ్ళి ఆ పిల్ల నక్కడవుంచి యేడ్చుచుండెను. అమ్మ వారప్పుడు సంచారముచేసి గుళ్ళోకివస్తూ యీ చిన్నదానినిజూచి ఏం ఆలా యేడుస్తున్నావు. అని యడిగెను. అంటే ఆచిన్నది యివాళ యేడు స్తున్నానా ఏడేండ్లనుంచి యిలాపిల్లపుట్టా చావా పుట్టాచావా అందరిని యీ అమ్మవారికే అర్పిస్తున్నాను ఈయేడుకూడా నావ్రతఫలం అంతే అయింది అయితే పాపంనావల్ల నాతోడికోడండ్ర నోము పాడవుతుందని పగలల్లాదాచి యిప్పుడే చచ్చిన బిడ్డను తెచ్చేను అని బావురని యేడువగా పోలేరమ్మ కరుణించి నీపిల్లలకు మరేమీ భయములేదు నేనందరిని తీసి కొనివచ్చి యిస్తాను అక్షతలు ఆ చిన్నదానిచేతిలోపెట్టి యీఅక్షింతలు నీపిల్లలను పెట్టినచోట చల్లి పిలు పిలిస్తే వారే వస్తారనగానే ఆవిడె ఆ ప్రకారమే అక్షింతలుచల్లి పిలిచింది. అంతట నవ్వుకొంటూ యేడుగురు వచ్చేరు ఆమెకు పట్టరాని సంతోషమువచ్చి వారందరినీ వెంటబెట్టుకొని యింటికి వెళ్ళింది. ఈ యాశ్చర్యమేమిటి అని యింటిలోనివారు బైటివారు విరగబడ్డారు చూడడానికి అప్పుడు ఆవిడె వారందరితో పోలేరమ్మ మహాత్మ్యము తాను చేసినపని చెప్పింది. అనాట్నుంచి యిప్పటినుంచి అందరు అమావాస్యనాడు పోలేరమ్మకు పెట్టుకొని నోము నోచుకొని సంతానవంతు లగుచున్నారు. దీనికి ఉద్యాపనములేదు.

11 నిత్యశృంగారము నోముకథ.

ఒకవూళ్ళో రాజుభార్య మంత్రిభార్య యిద్దరు నిత్యశృంగారము నోము పట్టేరు మంత్రిభార్య అందరికీ బొట్టుపెట్టి తాంబూలము చేతి కిచ్చేది ఇలావుండగా మంత్రిభార్యకు సకలైశ్వర్యములు వచ్చినవి రాజభా ర్యకు దరిద్రము సంభవించింది. ఆవిడకు చాలా విచారముకలిగి ఓనాడు దేవుడుగుళ్ళోకిపోయి అక్కడ దుఃఖించుచున్నది. పార్వతీపరమేశ్వరులు ఆచాయల తిరుగుచున్నారు వారువృద్ధదంపతులవలె కానుపించి ఏమమ్మా ఎందుకేడుస్తావు అని అడిగెరు. ఆర్చేవారా, తీర్చేవారా మీకెందుకు నా గొడవన్నది అంటేవారు ఆర్చేవారము మేమే, తీర్చేవారము మేము అక్క రవస్తే యేమేలైనా చేసేవారమూ మేమే పరవాలేదు చెప్పమంటే మంత్రిభా ర్యానేను నోముపట్టేము. ఆమెకు భాగ్యమువచ్చించి నాకు దరిద్రమువ చ్చింది. అంటేవారన్నారుగదా నీవు నిర్లక్ష్యముగా నౌకరులచేత బొట్టుపె ట్టించి తాంబూలమిప్పించావు. మంత్రిభార్య భక్తిశ్రద్ధలతో తానే స్వయ ముగా యిచ్చింది అందుకని ఇలాజరిగింది. నీవుమళ్లీ ఈనోముపట్టి స్వయ

ము గానీవే యేటికేడాది కధచెప్పుకొని అక్షింతలువేసుకొని శ్రద్ధగా నోము నోస్తే కావలసినంతభాగ్యము వస్తుందిఅని చెప్పి వారు అంతర్ధానమైనది. ఈ వెడయీనోము శ్రద్ధగా జరిపి అక్షింతలువేసుకొని రోజు ఒక ముత్తయిదు నకు బొట్టుపెట్టి అద్దము దువ్వెన చూపించి యిలా యేటికేడాచేసి భాగ్యవంతురాలయింది.

ఉద్యాపనము.—ఒక ముత్తయిదువుకు తలంటినీళ్ళుపోసి చీరరవికె యిచ్చి భోజనంపెట్టి బొట్టుపెట్టి అద్దము, దువ్వెన కాటుకకాయ, కుంకంభరిణె, సవరము గంధపుచెక్క యిచ్చి ఉద్యాపనం చేసికోవలెను.

12 చద్దికూటి మంగళవారముల నోముకధ.

ఒక రాజుకూతురు బ్రాహ్మణునికూతురు చద్దికూటిమంగళవారముల నోముపట్టేరు రాజుకూతురు రోజూ ఏటికప్పుడే నోము నోచుకుందామనుచు చివరకు అలక్ష్యంగా ఉల్లంఘనచేసింది బ్రాహ్మణునికూతురు క్రిందటిరాత్రి వండివుంచుకొనిన అన్నము కూర చారు మూతపెట్టుకొని ప్రొద్దున్నే లేచి సంటిమీదస్నానంచేసి, అదిపెట్టుకొనితిని ముత్తయిదుకుపెట్టి యిలా వారంవారం జరిపింది. అలా యేటికేడాది అయినతరువాత ఉద్యాపనంచేసికొంది. సకలయిశ్వర్యాలువచ్చినవి. రాజుకూతురికి అష్టకష్టాలు సకల దరిద్రములువచ్చి చుట్టుకొన్నవి. ఆవేళ తీరనిదుఃఖముతో నుండగా పార్వతీపరమేశ్వరులు విప్రవేషముల కనుపించి యేమమ్మా యిలావున్నావు అంటే దరిద్రంతో బాధపడలేక యేడ్చుచున్నాననగా వారు దయవచ్చి అన్నారు గదా నీవు చద్దికూటి మంగళవారాలనోము పట్టి ఉల్లంఘనచేసేవు అందుకని యిలాగైయింది. ఇప్పుడు మళ్ళీ ఆనోముపట్టి యధావిధిగా ఉద్యాపనం చేసుకొంటే సకలైశ్వర్యములు వచ్చును అనిచెప్పి అంతర్ధానమైనారు అప్పుడావిడే అతిభక్తితో నోముపట్టియేడాది యధావిధిగా నోచుకునేసరికి దరిద్రములుపోయి సకలైశ్వరములు వచ్చినవి

ఉద్యాపనము — 13 ముత్తయిదువులకు తలంటి నీళ్ళుపోసి రాత్రివండియుంచిన అన్నము కూరలు పొద్దునసే భోజనముపెట్టి 13 మూకుళ్ళలో యీచద్దిపెట్టి 13 వాయనములు దక్షిణతాంబూలం యియ్యవలెను భక్త తప్పినను ఫలము తప్పదు వ్రతలోపమైనను కధలోపము కారాదు.

13 పండుతాంబూలాల నోముకధ.

రాజుభార్య మంత్రిభార్య పండుతాంబూలాల నోముపట్టేరు. మంత్రిభార్య ఏనాటితాంబూలము పండు అనాదు యిస్తూవుండేది. రాజుభార్య

ధనవంతురాలు గనుక అన్నీ యెప్పుడో ఒకమాటే యిస్తానని నిర్లక్ష్యము చేత ఉల్లంఘన చేసింది. మంత్రి భార్యకు చక్కని సంతానము కలిగింది. రాజు భార్యకు సంతానము కలుగలేదు. ఈ విచారముతో ఆవిడ అడవికి వెళ్ళి అక్కడ భగవంతుని ధ్యానిస్తు కూర్చుండగా ఆదారిని వెళ్ళుతూ పార్వతీ పరమేశ్వరులు వీరా చిన్నదానిని చూచి యెందుకిలావున్నావు అనిఅడిగితే మంత్రిభార్యకు సంతానంగలిగింది నాకుగలిగిందికాదు. అని అన్నది. అంటేవారన్నారుగదా మంత్రిభార్యనీవు పండుతాంబూలం నోముపట్టి తిరిగిదా. ఆవిడే యథావిధిగా నోమునోచుకొని ఉద్యాపనచేసింది నీవు నిర్లక్ష్యముచేత నోము నోచలేదు అందుకని యిలా అయింది. నీవిప్పుడింటికి వెళ్ళి సలక్షణముగా నోము నోచి ఉద్యాపన చేసితో అన్నీ కలుగుతవి అని చెప్పి వారు అంతర్ధాన మైనారు. అప్పుడా రాచకూతురు నోముపట్టి ఉద్యాపన చేసుకొని సంతాన వంతురాలైంది.

ఉద్యాపన — ఒక ముత్తయిదువునకు తలంటి నీళ్లుపోసి పిండివంటలతో భోజనముపెట్టి చీర రవికెయిచ్చి పాతికపండ్లకు తక్కువలేకుండా ఒక పళ్ళెములో ఆ పండ్లుబెట్టి ఆ ముత్తయిదువునకు దక్షిణ తాంబూలముతో వాయన మియ్యవలెను. ప్రతిలోభమైన కథ లోపంకాదు భక్తితప్పినా ఫలం తప్పదు.

14 కన్నెతులసినోము కథ.

ఒకాయనకు ప్రథమ భార్యవలన ఒక కూతురుండెను. ఆమె పోతే తిరిగీ రెండవ చిన్నదానిని వివాహాము చేసుకొనెను. సవతి వచ్చినప్పటి నుండి ఆపిల్లకు సవతిపోరెక్కువయై పడలేక చివరకా అమ్మాయి తాతగారింటికి వెళ్ళి సౌఖ్యపడుచుండెను. ఇలావుండగా నీసవతి మగనితో మన అమ్మాయిని తీసుకొనిరండని పోరుటకు మొదలుపెట్టితే ఆయన అన్నాడుగదా అది ఉన్నన్నాళ్లు తల దువ్వక నీళ్ళు పోయక నానాశ్రమలుపెట్టేవు అది యిప్పుడు సౌఖ్యపడుతూవున్నది. నేను యేమొగము పెట్టుకొని వెళ్ళి అడగను. అడిగినా పంపరు. కావలిస్తే నీవే వెళ్ళి తీసుకురమ్మంటే సరే అని ఆమె వెళ్ళి తాతగారితో "అమ్మాయిని పంపండి" అంటే ఆయన మా మనుమరాలికి పెండ్లి యీడు వచ్చింది. పెండ్లి చేయవలెనంటే మా పిల్లకు మేమే పెండ్లిచేసుకుంటాము పంపమంటే పంపేరు. ఆపిల్ల వచ్చిన తరువాత యీవిడ తన చంటిపిల్లను యీపిల్ల చేతికిచ్చి ఒక అరిసె ముక్కపెట్టి తాను వెళ్ళి గొడ్లో తులసెమ్మకు పూజ చేసుకొనేది ఈ పిల్ల ఆవిడ

రాగానే తాను దొడ్లోకి వెళ్ళి తులసి పూజచేసికొని యీఅరిసెముక్క నైవే
ద్యంపెట్టి వస్తూవుండేది. ఇలావుండగా తులసెమ్మకు దయవచ్చి అన్నదిగదా
నీవు బాల్యంలో కన్నె తులసినోము పట్టి ఉల్లంఘన చేసేవు. అందుకని మీ
అమ్మ చనిపోయింది అందుచే యీ చిక్కులు కలిగినవి ఇప్పుడు యథా
క్రమంగా నోమనో అనగా ఆ పిల్ల యేటి కేడాది భక్తి శ్రద్ధలతో నోము
నోమగా సవతి తల్లికి కూడా తల్లికుండే ప్రేమకలిగింది.

ఉద్యాపనము.—ఒక కన్నెపిల్లను పిలుచుకొని వచ్చి తలంటి నీళ్లు
పోసి పరికిణీ, రవికెలగుడ్డ యిచ్చి 13 జోడాలు అరిసెలు వాయనము
యియ్యవలెను ఇంకో 13 జోడాలు నైవేద్యం పెట్టవలెను. వ్రతలోపమై
నను కథ లోపంకారాదు భక్తి తప్పరాదు.

15 కాటుకగౌరి నోముకథ.

ఒక వూళ్లో ఒకచోట ఇరుగుగ్రుడ్డి పొరుగు గ్రుడ్డి ఇంట్లో యిల్లాలు
గ్రుడ్డి యింటి యజమాని గ్రుడ్డి యిలా వుండగా యేమాధనంతుడా యని
ఆ యిల్లాలు యేడుస్తుండగా పార్వతీ పరమేశ్వరులు ఆదారిని పోవుచూ
యీ గోడాలకించి ఆవిడె నడుగగా ఏమిచెప్పను, ఇరుగు పొరుగుయింట్లో
ఆయన, నేను అంతా గ్రుడ్డి అందుకని యేడుస్తున్నా ననగా ఆయన నవ్వి
ఫరవాలేదు నీవు కాటుకగౌరినోము పట్టి ఉల్లంఘన చేసేవు అందుకని యిలా
అయింది కాబట్టి యిప్పుడు మళ్ళీ ఆ నోము పట్టి ఏటి కేడాది భక్తితో
ప్రతిదినము ఒక ముత్తయిదువుకు కాటుక యిస్తివా నీ చిక్కులన్ని పోతవని
చెప్పి అంతర్ధానమైనారు. భక్తిశ్రద్ధలతో ఆలాగే చేయగా నేత్రములు వచ్చి
అంతా సుఖముగా నున్నారు.

ఉద్యాపనము.—నోముపట్టి యేడాది కథచెప్పుకొని అక్షింతలు
వేసుకొన్నతరువాత ఒక ముత్తయిదువును పిలిచి తలంటి నీళ్లుపోసి చీర
రవికెయిచ్చి ఒక కాటుక భరిణయిచ్చి దక్షిణతాంబూలము యియ్యవలెను.
కథ లోపముకారాదు వ్రతలోపంకారాదు.

16 బొమ్మల నోముకథ.

ఇదేసావిత్రి గౌరిదేవి కథ యని వాడుక.

సంక్రాంతి పండుగ వెళ్ళిన తరువాత ముక్కనుమనాడు
పార్వతీదేవి, పరమశివుణ్ణి అడిగిందిగదా. నాథా! భూలోకంమీద స్త్రీలు
అష్టయిశ్వర్యములు పొందేటటువంటి నోము ఏదైనా ఉంటేచెప్పండి ”
అనెను. శివుడన్నాడుగదా సరే యీపండుగను పేరంటాళ్ళంతా జేరియుం

టూరగమక పకే దివ్యమైన నోము చెపుతాను వినుమని చెప్పుచున్నాడు మూడుదొడ్ల పేడ పోగ చేసుకొని మూడు కడుళ్ళనూలు పోసుకొని పదిమంది పేరంటాండ్రను కూర్చుకొని యీవ్రతము చెయ్యాలి పావిత్రీగారి జేవిని నిలిపి పుట్టినరోజున పులగం నైవేద్యంపెట్టి భూచక్రం గోలింది. రెండవనాడు చలిమిడి నైవేద్యంపెట్టి చల్లని చంద్రుడు తోడబుట్టింది. మూడోనాడు మట్టిలు నైవేద్యంపెట్టి ముద్దులగురియూ చూపెటిగింది. నాలుగోరోజున నాన బియ్యం నైవేద్యంపెట్టి నాగస్వామి నిర్దాయింది. ఐదవరోజున పరమాన్నం నైవేద్యంబెట్టి గౌర బద్ధుడుతోడ బుట్టింది ఏడోనాడు అట్లు నైవేద్యంబెట్టి పట్టెపెళ్ళి అయింది. ఎనిదోదినమున బూరెలు నైవేద్యంబెట్టి భూమిఅంతా యేలింది. తొమ్మిదవనాడు పెరుగుపేన నెయ్యి నైవేద్యంబెట్టి పెతాళంయేలింది. కథలోపము కారాదు. వ్రతలోపము కారాదు. భక్తితప్పినా ఫలంతప్పదు.

ఉద్యాపనము.—9చేటలు తెచ్చి ప్రతిచేటలోను 9 బిళ్ళకుడుములు 9 లక్కతోళ్లు, 9 నల్లపూసల తోళ్లు, 9 అటలు, 9 పోకచెక్కలు, పెట్టి 9 ముత్తయిదుల కియ్యవలెను. ఈవాయనాలిచ్చి నమస్కరించి పంపవలెను.

17 బచ్చలగౌరి నోముకథ.

ఒక వూళ్ళో బ్రాహ్మణచిన్నది కాపురంజేస్తువుంటే ఆచిన్నదాని అన్నగారు చూడడానికి వచ్చేడట. అన్నాచెల్లెలు యిష్టాగోష్ఠి మాట్లాడుకున్నారు, ఆచిన్నది వంటచేస్తూ పులుసులోకి కరివేపాకు కావాలి అన్నయ్యా దొడ్లో కరివేపచెట్టున్నది కోసితీసుకొనిరా అంటే అన్నగారు దొడ్లోకివెళ్ళి కరివేపఆకు కోస్తుండగా పెద్దపాము కరచింది క్రిందపడిపోయినాడు. ఈచిన్నది పులుసు కాగింది ఇంకా అన్నయ్యరాలేదని పిలిచిపిలిచి విసిగి తుదకు తానేలేచి దొడ్లోకివచ్చేసరికి, అన్నపడియున్నాడు. ఇంకేముంది. ఏడుస్తూ కూర్చుంది. అవట్టున చుట్టపట్టలేవారంతా పోగయినారు. అప్పుడో ముసలమ్మవచ్చి పూలు, కాయతోనున్న బచ్చలచెట్టు తీసుకొనివచ్చి దీనికిపూజచేయి, నీఅన్న లేచివస్తాడనిచెప్పి దగ్గరవుండి చేయించింది, తరువాత అన్నను పిలిస్తే లేచివచ్చేడు. అమ్మసలిఅవెడ చూస్తేలేదు అపడే పార్వతి నీభక్తికిమెచ్చి ప్రత్యక్షమైనదని అంతా అన్నారు. అప్పటినుండి కడుపుచలువ తోడుచలువ, పుట్టింటచలువ, అయిదవతనము చలువ అని బచ్చలగౌరిపూజ అందరు చేస్తున్నారు. ఈపేలరాండ్ల అయిదోతనం గలుగుతుంది.

ఉద్యాపనము.—ఏడాదిపాట బచ్చలకూర తినకుండా వారంవారం

పూజచేస్తూ వెండిబచ్చలకాయ, బంగరపు బచ్చలకాయ చేయించి ఒకముత్తయిదును పిలిచి తలంటినీళ్ళుపోసి భోజనంపెట్టి బచ్చలికిపూజచేసి వెండిబచ్చలికాయ చీర రవికెయిచ్చి తాంబూలం దక్షిణయిచ్చి గౌరీదేవి పేరుచెప్పి ముత్తయిదువుకు వాయన మియ్యవలెను.

18 అట్లమీద ఆవపువ్వునోముకథ.

ఒకబ్రాహ్మణచిన్నది అట్లమీద ఆవపువ్వు నోముపట్టి అక్రమముచేయుగాండా ఉల్లంఘనచేసింది. అందుచేత విధవయై పుట్టినపిల్లలుపోయినారు. ఈదుఃఖము భరించలేక యింకసేనాళ్ళకుపెట్టుకుని యీ సంసారమని విరక్తిచేత నడవులపాలైపోయి అక్కడ దుఃఖించుచుండగా పార్వతీ పరమేశ్వరులు వృద్ధదంపతులవలెవచ్చి "ఏమమ్మా ఎందుకు దుఃఖించుచున్నావని అడుగగా నాకర్మమునాది మీదాంని మీకుపొందని వదలించితే నీమెకర్మమింకయూ గడువలేదని వారు వెడలిరి. ఆమెకు అప్రకారము రోదనమునే కాలముగడుపుచున్నది. మళ్ళీపార్వతీ పరమేశ్వరులు సంచారమునకు వచ్చినారు. తిరిగి ఆమెనా వెనుకటి ప్రకారమే అడుగగా నాగోలి మీకెందుకు పొమ్మన్నది. ఇదికాయింమెకు కర్మపరిపాకము కాలేదు మనకెందుకనివారు వెడలిపోయినారు. ఆవిడే అలాగేరోదనముచున్నది. అప్పుడు పార్వతీ పరమేశ్వరులు వృద్ధదంపతులవలె వచ్చినారు. ఈసారి ఏమమ్మా ఎందుకిలా దుఃఖించుచున్నావని యడుగగా" ఏడుపు,గాక నాకేముంది నాయనా తలమీదగొడుగు తల్లిపోయింది. పుట్టినబిడ్డలు బుగ్గయిపోయినారు. అంటే "చిన్నదానా నీవుమునుపు అట్లమీద ఆవపువ్వునోముపట్టి ఉల్లంఘన చేసినావు అందుకనియిలా అయింది. ఇప్పుడింటికివెళ్ళి యీ నోములు యథావిధిగాపట్టి కథచెప్పి అక్షింతలు వేసికొని ఏటేటాది నోచిన తరువాత ఉద్యాపన చేసుకొమ్మని చెప్పి అదృశ్యులైనారు. ఆమెఆప్రకారము చేసి సుఖపడ్డది.

ఉద్యాపనము — ఒకముత్తయిదువును రవికెలగుడ్డ దక్షిణతాంబూలం యిచ్చి 12 అట్లు, పూతకాపుతో సన్న ఆవకొమ్మ తెల్పి పేరునెయ్యి బెల్లముతో పెట్టి ఆముత్తయిదువకు వాయనమియ్యవలెను. కథలోపమైనా వ్రతలోపము కాదాను శక్తితప్పినా భక్తితప్పరాదు. సకలసౌఖ్యములు కలుగును.

19 కార్తికచలిమిడి నోముకథ.

ఒకవూళ్ళో రాజకూతురు మంత్రికూతురు కార్తీకపూర్ణిమనాడు కార్తీకచలిమిడినోముపట్టేరు. మంత్రికూతురు నోముపట్టినయేడు వారు

నము నీలాటిరేవున యిచ్చినది. నీలాటిరేవున వాయన మిచ్చినందుకై ఆమె డకు పరమేశ్వరుడు నిధినిక్షేపమనుగ్రహించేడు. రెండో సంవత్సరము వాయనము చెట్టుకొమ్మక్రింద యిచ్చినది. కొమ్మక్రింద యిచ్చినందుకు కొమ్మలేటి నుగులవంటి కొడుకులామెకు పరమేశ్వరుడనుగ్రహించేడు. మూడవయేడు వాయనము శివాలయములో యిచ్చినది. శివాలయములో నిచ్చినందుకు శివమైన ఐదోతనము పరమేశ్వరుడనుగ్రహించేడు. ఈలా యీపిన్నది నోము నోయగా రాజకూతురు గర్విష్టి నోముపట్టినది, నోచకుండా ఉల్లంఘించింది. అందువలన ఆమె పెనిమిటికి ఆరోగ్యము చెడ్డది. ఎప్పుడు తీసుకుంటూ నుండేవాడు. మంత్రికూతురు అష్టయిశ్వర్యములు అనుభవిస్తూ ఉండె నేమున్నా తానీవిధముగా దుఃఖము లనుభవిస్తూ ఉండడమున్నూ సహించలేక అడవికి వెళ్ళి అక్కడ యేడుస్తుండగా పార్వతీ పరమేశ్వరులు వనసంచారము చేయుచు ఈవెడ యేడుపువిని జాలినొంది పురాణదంపతులవలె అగుపించి ఏమమ్మా ఎందుకిలా దుఃఖిస్తావనగా ఆవెడ నాకర్మమిలాఉన్నది పెద్దలు మీకుమాత్రము తెలిసునుగదా అంటే అప్పుడు పార్వతీదేవి అన్నదిగదా ఈపిల్ల కార్తీకచలిమిడినోముపట్టి అది నెరవేర్చకుండా ఉల్లంఘన చేసింది. అందుకని యిలాఅయింది. మంత్రికూతురు పట్టి చక్కగా నెరవేర్చింది. అందుకని ఆలా వుందని చెప్పి "అమ్మాయి నీవు యింటికివెళ్ళి కార్తీకచలిమిడినోము పట్టి యధావిధిగా నుద్యాపన చేసుకొంటివి.నీకు సకలైశ్వర్యములును కలుగుతవి అనిచెప్పి వారు అంతర్ధానమయినది. ఆప్రకారముగా ఆమెవచ్చి ఆనోము నోచుకొని సకలైశ్వర్యములతో తులదూగుచుండెను. అప్పుడామె పట్టిననోము లోకమంతా పట్టేరు భక్తితప్పినా ఫలంతప్పదు.

ఉద్యాపనము.—మొదటిసంవత్సరము 5 మానికల బియ్యము 2 వ యేడు పదిమానికల బియ్యము చలిమిడి ముద్దలుచేసి నోముపట్టినయేడు 5 గురుముత్తయిదువులకు మరుచటియేడు 10 పదిమంది ముత్తయిదువులకు వాయనాలీయవలెను.

20 గుమ్మడిగౌరి నోముకథ.

ఒకవూళ్లో ఒక జ్యోతిషపండితునకు ఒక్కడేకొడుకు ఆకొడుకును అతిగారాబారాలా పెంచుచుండెను గాని అతడికి పెండ్లి అయినతరువాత గండమున్నదని ఆయనకు తెలుసునుగనుక లోలోన కుమిలిపోతుండేవారు. ఇలావుండగా ఒకరుపిల్ల నిస్తామని యింటికి వచ్చినారు. ఈయన అర్ధాంగీకారముగా నున్నప్పటి వారుపిల్లనిచ్చి పెండ్లిచేసేను పెండ్లాముకాపురానికి

వచ్చింది సరే ఆవిడతో పాటుగంపను కూడా వచ్చింది. దానితోపాటు కను మూతలు కూడా వచ్చి పిల్లవాని ప్రాణం తీసుకొని పోతున్నారు. అంటే వారన్నారుగదా పెండ్లి కాకముందైతే పిల్లవాడు మావాడు ఇప్పుడు పెండ్లాము వాడు. పెండ్లాము పుణ్యాన్ని బట్టిగాని వుంటుందని చెప్పిరి, ఆ మాటలాడిన్నది విని ఓహో వ్యవహారము మించివచ్చినదని అనుకొని మగని తీసికొని అడవిలోకి వెళ్ళింది అలా వెళ్ళుచుండగా పార్వతీపరమేశ్వరులు పురాణదంపతులవలె కనుపించి "అమ్మాయి ఎక్కడికి యిలా మగణ్ణి తీసుకొని వెడుతున్నావు" అనగా నామె ఓ పెద్దదిక్కువచ్చింది. నా పెనిమిటిని తీసుకొని పోవలెనని యమదూతలు వచ్చారు. నేనీలాగా పార్వతీదేవి నడిగి ఆయుందత్తతనం తెచ్చుకుందామని తొందరగా వెళ్ళుచున్నాను మీరూ వస్తున్నారుగదా ఆమహాయిల్లాలు ఎక్కడవుందో చెప్పుదురు అమ్మా అంటే పార్వతినవ్వి నేనోమాట చెప్పుతాను విను గుమ్మడిగౌరి నోముపట్టి పెద్ద ముత్తయిదువను నాకు వాయన మిచ్చుకుంటివా నీకీగండము కాస్తుంది అని చెప్పెను అయ్యో ఇక్కడి గుమ్మడిపండ్లు ఎక్కడ దొరుకుతవని చూడగా అక్కడేవున్నవి. అమట్టున ఆపండ్లు తెచ్చి మగని బొడ్డునవున్న రవికతీసి పసుపు కుంకుమ తాను పార్వతిపూజకై తెచ్చినవి యిచ్చి తాంబూలమిచ్చి దండము పెట్టితే ఆవిడే వాయనము పుచ్చుకొని నీకిక గండములేదన్నది. అమట్టున ఆవిడే యింటికి వెళ్ళింది మగనికి గండముగడిచింది. ఆనాడు ఆమె పట్టిన గుమ్మడిగౌరినోము అంతా పట్టేరు.

ఉద్యాపన.—ఈ నోముపట్టినవారు ఏడాదిపర్యంతము గుమ్మడి కాయ తినకూడదు. పెద్ద ముత్తైదునకు భోజనం బెట్టి రెి గుమ్మడిపండ్లు రవికెలగుడ్డ పసుపు కుంకుము తాంబూల దక్షిణ యిచ్చి గౌరిని తలంచి నమస్కరించవలెను.

21 పువ్వుల తాంబూలము నోముకథ.

ఒక పూర్వోరాజు కోకూతురున్నది. రంగ రంగ వైభవాల ఆవిడకు పెండ్లి చేసేరు మగనితో కాపురానికి పోయినప్పటినుండి యెడమొగము పెడమొగముతో నుండేవారు. ఎన్నాళ్ళున్నా మైత్రి కుదరలేదు. ఆవిడే చాలా విచారపడి అడవిలోబడి యేలాగుననైనా అగపించదా అనిపోతూవుండగా పార్వతీదేవి సంచారము చేయుచు వృద్ధురాలివలె కానుపించి అమ్మాయి నీకేమి కావలెను ఎందుకిలా అడివినిబడి తిరుగుచున్నావనగా అమ్మా నాకన్ని ఉన్నవిగాని నామగడు నాతో సరిగానుండడు. ఇక మగడొల్లని

దానికి సంతాన ముండదుగదా నాబ్రతుకువలన ఫలమేమని యేమీతోచక యీలా అడవినిబడి పోవుచున్నానని చెప్పెను. ఆమాటలు విని పార్వతి దయతో నన్నదికదా అమ్మాయి నేనో నోముచెప్తాను విను. ఒక్కయేడాదిపాటు ప్రతిదినము దినమునకు 5 పువ్వులచొప్పున తాంబూలములో పెట్టి ఒక మంచిముత్తయిదువు యిచ్చు చుండుము. తరువాత యేడాది కాగానే ఉద్యాపన చేయుము. నీమొగుడు నీతో యిష్టంగా వుంటాడు. నీకు సకల సంపత్తి కలుగుతుంది. అనిచెప్పి ఆవిడే అంతర్ధాన మయింది అప్పుడేపిల్ల యీ అమ్మాయే పార్వతీదేవి ప్రత్యక్షమైనదనిచెప్పి యింటికివచ్చి ఆనోమునోచి ఉద్యాపనముచేసికొన్నది. భర్తకువయిగదింబడి. పిల్లలు కలిగేవారు. సకలసౌఖ్యాలు అనుభవించేరు. ఆమె నోచిననోము లోకమంతా నోచేరు. శక్తితప్పినా భక్తి తప్పరాదు.

ఉద్యాపనము.—యేడాదిఅయినతర్వాత ఒక పళ్ళెమునిండా పువ్వులుపోసి ఒక బంగారుపువ్వుచేయించి రవికెలగుడ్డ పసుపుకుంకుమతో ఒక ముత్తయిదునకియ్యవలెను.

22 మాఘగౌరి నోముకథ.

అమావాస్య వెళ్ళిన మాఘశుద్ధపాడ్యమినాడీ నోముపట్టవలెను.

ఒకవూళ్ళో ఒక బ్రాహ్మణునికొక్కతె కొమార్తెగలదు. ఆకూతురికి పెండ్లిచేసేరు. కాని పాపము మొగడు చనిపోయినాడు. విధవరికము వచ్చినది. తల్లిదండ్రులకే పుత్రికావిషయమగుటవల్ల దుఃఖముపట్టలేక అంతాగలిసి యెక్కడికైనా వెళ్ళుదమని వెళ్ళుచున్నారు. అక్కడ ఒకనది కానపించినది. అక్కడ పునిస్త్రీలంతా ఒకచోట, విధవలంతాగూడి ఒకచోటవిదేవి పద్మాలుపెట్టికొని నోమునోసుకొనుచున్నారు వీరుకూడా అక్కడికి వెళ్ళి యిదేమిటని వారిని అడుగుచుండగా పార్వతీదేవి వృద్ధురాలు వేషముధరించి అచ్చటివారు చేసుకొనేనోము నేను చెప్తాను. మీ అమ్మాయిని యిలాపంపండి అనేవరకు వారు మహాభాగ్యాన పంపేరు. అమట్టున పార్వతీదేవి యీనీళ్ళలోనున్న యిసుక దోసెడుతీసి గట్టున పోయుమనగా ఆచిన్నది అప్రకారముగా తీసిపోసేవరకు ఆదోసెడు పసుపుఅయినది. తరువాత మళ్ళీ దోసెడు యిసుకదీసి గట్టునపోయుమనగా అప్రకారమునామె పోసేవరకు ఆదోసెడు కుంకుమఅయింది. మళ్ళీ యథాప్రకారముగా ఇంకోదోసెడు యిసుకతీసి పోయమనగా అదిదోసెడు కొబ్బరిఅయింది. మళ్ళీ ఇంకోదోసెడు తీయుమనగా యాప్రకారముగా తీసిపోసేసరికి అది బెల్లమయినది. అమ్మా యింకోసారి దోసెడు ఇసుక తీసిపోయుమనగా దోసెడుపోయగా

జిలకర్రిఅయినది నోముపట్టినయేడు పసుపు, రెండోయేడు కుంకుమ, మూడోయేడుకొబ్బరి, నాలుగోయేడు బెల్లము, అయిదోయేడు జీలకఱ్ఱ, ముత్తయిదువులకు ప్రతియేటా సేరుంబావుచొప్పున వాయనమియ్యవలెను

మాఘశుద్ధపాడ్యమి మొదలు అమావాస్యదాకా నీలాటిరేవున స్నానముచేసి పసుపుతో గౌరిజేసి 5 పద్మాలు పిండితోను, 5 పద్మాలు కుంకుముతోను పెట్టి గౌరినందుపైబెట్టి పూజచేసుకొని యిలా అయిదేండ్లు ప్రతిమాఘమాసము చేసికొని గౌరమ్మను నీళ్ళలోవిడిచిపెట్టవలెను అచిన్నది ఆప్రకారంచేస్తే మగడు వచ్చెను. సంతానముగలిగెను.

ఉద్యాపన.—ప్రతియేటా పసుపు, కుంకుమ, కొబ్బరి, బెల్లము, జీలకఱ్ఱ సేరుంబావుచొప్పున వాయన మియ్యవలెను

ఆనాడు పిల్లపట్టిననోము జగత్తంతా పట్టిరి. ఈనోము నోచినవారికి తరగని అయిదోతనము.

23 చెట్టునకడు పదమూడుపువ్వుల నోముకథ.

సాంబశివా! మహాదేవా! సింహద్వారముదాటి వచ్చితిని. దేవా మూటలో ముసుకువేయకుండా నోము నోచవచ్చితిని మహాదేవా అధమస్థానము అల్లుడింటికి వెళ్ళకుండా నోచి వచ్చితిని. మహాదేవా? ఒక పువ్వుపూజ చేస్తిని మహాదేవా ఉత్తముడైన బ్రాహ్మణ కడుపున బుట్టగోరితిని మహాదేవా! రెండు పూవులు పూజచేస్తిని సావిత్రివంటి సంతానము కలుగ వేడితిని మహాదేవా! మూడుపూవులు పూజచేస్తిని ముత్యాలగొడుగుల నీడ నడువనేర్చితిని మహాదేవా నాలుగుపువ్వులు పూజచేస్తిని నవధాన్యాలతో నాయిల్లు నిండనోస్తిని. మహాదేవా ఐదుపువ్వులుపూజ చేస్తిని ధరణివంటి తల్లితండ్రి గలుగవలెనని కోరితిని. మహాదేవా ఆరుపువ్వులుపూజ చేస్తిని ఆదిత్యునివంటి అత్తమామలు కావలెనని కోరితిని. మహాదేవా ఏడుపూవులపూజ చేస్తిని పేకపెక్రిముగ నాఘటము వెళ్ళానని కోరితిని. మహాదేవా! ఎనిమిదిపూవులు పూజచేస్తిని మహాదేవా ఎనమండుగురు కంసాలుల చేసిన నగలన్నీ ధరించ గోరితిని. మహాదేవా! తొమ్మిదిపువ్వుల పూజచేస్తిని తోయజగంధులు తోడుగా పుట్టాలని నోచితిని మహాదేవా! పది పువ్వులు పూజచేస్తిని పట్టపురాణిని కిష్టభార్యగా గోరితిని మహాదేవా పదకొండుపూవులు పూజచేసితిని పరస్త్రీని జూడని పురుషుడు కావాలెనని కోరితిని మహాదేవా! పన్నెండు పూవులుపూజచేసితిని బహుళ సంపదలు కావలెనంటిని. మహాశివ! పదమూడు పూవుల పూజచేస్తిని. పార్వతీదేవి

సాన్నిధ్యముగోరి వస్తిని. మెచ్చితిని అక్కా యిచ్చితినివరము మరియొకటి కోరవే మాహేశలింగము శివభక్తులారా! కోర నేమున్నది. మాన నేమున్నది. ఇష్టసంపదగా పార్వతీ పరమేశ్వరులవంటి యిద్దరుకూతుళ్ళను కోరితిని. మెచ్చితిని అక్కా యిచ్చితినివరము మరియొకటి కోరవే మాహేశలింగము శివభక్తురాలా! కోర నేమున్నది మాన నేమున్నదయ్యా. పదముగ్గురు పుత్రులను పడయ గోరితిని మురుపు చూపేకొడుకు ముద్దులు పెట్టేకొడుకు మువ్వలు గట్టేకొడుకు అమ్మా అన్నమనేకొడుకు తూర్పు ధృవమేలే కొడుకు పడమట భాగ్యంబట్టేకొడుకు ఉత్తరాన నూళ్లేలే కొడుకు కన్నెలకని కన్యాదానము చేసేకొడుకు గోవులను పెంచి గోదానము చేసేకొడుకు అతిథి అభ్యాగతులను ఆదరించే కొడుకు మెచ్చితిని అక్కా యిచ్చితిని వరము మరియొకటికోరు మాహేశలింగము శివభక్తులారా! కోర నేమున్నదయ్యా మాన నేమున్నదయ్యా సోమయాజులవారి సోమిదేవి పెద్దకూతురైన పుట్టి వేయక పండే వెయిపుట్ల నివారి వడ్లు, పదిపుట్ల ఆవాలు, అయిదుపుట్ల జీలకఱ్ఱ, పుట్టెడు పప్పు, సిద్దెలకొలది నెయ్యి, పెఱుగు ఆకు పోక సున్నడికా యుంటెనున్నము పదికపదాల పాలుఁదరక్కై కడవల పెరుగు చద్దికిరింద చెల్లే సంపదగోరితిని. మెచ్చితిన కా యిచ్చితిని వరము. మఱియొకటి కోరుము మహేశలింగని శివభక్తులారా! కోర నేమున్నది మాన నేమున్నదయ్యా. తల్లినిగన్నతల్లి తనతల్లి తాను మూడు తోటలలోని ముద్దు మల్లెపూలు ముడుచుకొని ఆరుతోటల పసపురాసుకొని మనమలను మునిమనముల చంకనెత్తుకొని పట్టె మంచముమీద పరుండగోరితిని మెచ్చితిన కా యిచ్చితిని వరము మరియొకటి గోరవే మహేశలింగని భక్తురాలా! కోర నేమున్నది మాన నేమున్నదయ్యా! అత్తగారత్తగారు అత్తగారు తాను మూడుతోటల ముఖ్యమల్లెపూలు ముడుచుకొని ఆరుతోటలు పసపుంచుకొని మునిమనమలను చంకనెత్తికొని పూలపాన్పు మీద పరుండగోరితిని. మెచ్చితిన కా! ఇచ్చితినివరము. మరియొకటి గోరవే మాహేశలింగని నిజభక్తురాలా కోర నేమున్నది మాన నేమున్నది. కోయకుండా చెట్టునపడిన పూవుల నోము పట్టిన పడతివచ్చినది. కడగండికాళ్ళు వేయండిగద్దె నందన వనములోకి వెళ్ళి సతిచరిత్ర మాడండి. ఎటువచ్చినదో నీలాంబరమున నిలిచియే వచ్చిందో కనకాంబరాన కదలియే వచ్చిందో తెల్లచీరతో వెలసి వచ్చిందో ఇనుపముక్క కాలుటపోటు లేకుండా ఉగ్గండపుగుగుల ఉదటులేకుండా ఎలా వచ్చిందో స్వర్గము తలుపులుతీసి పెట్టండి. అప్పుడు స్వర్గము తలుపుతీస్తే శివభక్తురాలు అక్కడకు వెళ్ళింది. ఆమె నోచిన నోము లోకమంతా నో

చేరు భక్తితప్పరాదు ఫలం తప్పబోదు అక్షింతలు తప్పినా తరగని ఆయిదవతనం.

ఉద్యాపనము — నోము పట్టింది మొదలు నిత్య మల్లెచెట్టునో మరి యొకటియో 13 పువ్వులతో గౌరీపూజ యేడాది చేయవలెను. రోజూ కథ చెప్పుకోవలెను 13 పద్మాలు 13 వత్తుల దీపము 13 ప్రదక్షిణాలు నిత్యము చేసికోవలెను.

ఏడాది అయినతర్వాత 13 దోసిళ్లబియ్యము, 13 బంగారపు పువ్వులు 13 కాసులు. శివాలయమునకు తీసికొనిపోయి శివలింగమునకు పూజచేసి బ్రాహ్మణున కీయవలెను.

24 తరగని ఆదివారముల నోముకథ.

ఒకవూళ్లో ఒక రాజుకూతురు మంత్రికూతురు తరగని ఆదివారము నోముపట్టేరు. మంత్రికూతురు యేటికేడాది ఆదివార మాదివారము తరిగి వండినకూర తినకుండా, తానుచెతితో తరగకుండా, ఒకళ్ళను కూరతరగమని చెప్పకుండా నోమునోచుకొని యేడాదిఅయినాక ఉద్యాపన చేసుకుంది. రాజుకూతురు ఎప్పద్యూ బద్ధకముచేత నిర్లక్ష్యముచేత తరిగినకూర తినుచు నోముఉల్లంఘున చేసింది. చివరకుమంత్రికూతురకు మంచిఅదృష్టము పట్టింది పిల్లలుకలిగేరు. రాజుకూతురిది చూచినసహింపలేక యేమిచేసిందంటే, ఒక వాడు మంత్రికూతురిని బిడ్డలను పిలిపించి వారందరితలలు తరిగించి ఒకపెట్టెలో పెట్టిపంపింది. ఈలోగాపార్వతీదేవిమంత్రికూతురుపిల్లలవంటివారినిసృష్టించి యింట్లోపెట్టింది. వారలకావిడె చద్దిఅన్నాలు పెడుతూవుంది. అప్పుడీపెట్టెవెళ్ళింది. తీసిచూడగా పిల్లలున్నారు వాళ్లనువీళ్లనుకూడా పెంచుకొంటూవుంది. రాజుకూతురు మంత్రికూతురు బిడ్డలునరిగేసేనుగదా యేమి జరిగింద అనిఅడిగితే పెట్టెతీసుకొని వెళ్ళినవళ్లు అమ్మా! పెట్టెమూతదీసే వరకు బిడ్డలు జీవించియేయున్నారు పైగా ఇంకాయింట్లో యిలాంటిపిల్లలే ఉన్నారనగా ఏమిద నీకీయదృష్టమని మరింతదుఃఖపడి యిక్కడుండనని అడివినిబడి యేడ్చుకుంటూ పోతూవుంటే పార్వతీదేవి వృద్ధురాలైన ముత్తెయిదువలె అగపించి ఏమమ్మా యిలా యేడుస్తునావంటే తాను మంత్రికూతురు నోముపట్టడముఆవిడె యిలాకావడము తనపిల్లలు పుట్టినవాళ్లంతా చచ్చిపోవడము చెప్పింది పార్వతిఅప్పుడు దయతో అన్నదిగదా నీవు తరగని ఆదివారాల నోముపట్టి నిర్లక్ష్యము చేసేవు అందుకని యిలాఅయింది. ఆవిడ భక్తిశ్రద్ధలతో నోచింది అందుకని తామర తంపరగావుంది. పోయి

నోము యథావిధిగా నోచుకొనుమని చెప్పి అదృశ్యురాలైనది. అప్పుడు రాచబిడ్డ యింటికివచ్చి నోము యథావిధిగా నోచుకొని సుఖపడ్డది.

ఉద్యాపనము.—ఏడాది ప్రతి ఆదివారము నోమునోచుకొని కథ చెప్పుకొని ఏడాది అయినాక 13 కొబ్బరికాయలు 13 కాసులు చీర రవిక పెట్టి ఒక ముత్తైదువునకు వాయన మియ్యవలెను. శక్తితప్పినా భక్తితప్ప రాదు. వ్రతం తప్పరాదు.

25 బాలాదివామురల నోముకథ.

ఒక వూళ్లో ఒక బ్రాహ్మణునకు ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు. కొమారునకు పెండ్లిఅయినది. కోడలు కాపురమునకు వచ్చినది. కుమార్తె చిన్నది ఇంకావుంటగా వారింటికి ప్రతినిత్యా ఉపాదానపు బ్రాహ్మణుడు వచ్చేవాడు వస్తే వదినె మరదలను యిద్దరు చెరి కుప్పెడు బియ్యము ఆయనకు పెట్టేవారు, ఆయన వదినను "సౌభాగ్యవతీభవా అనేవాడు మరదలిని" గంగాస్నానఫలసిద్ధిరస్తు" అనేవాడు ఇలా చాలాదినములు జరిగింది. ఓనాడాచిన్నదమ్మాయి "తండ్రితో నాన్నా రోజూ ఉపాదానము పెట్టగానే యీయనారంపు బ్రాహ్మణుడు వదినెనో లాగు దీవిస్తాడు కనుక్కోకుంటే ఒకనాడు ఆయన వచ్చేవేళ కింటనుండి ఆయుని దీవెనలువిని ఏమయ్యా ఈ చిన్నదానిని యిలా దీవించినావనగా నన్నేమి చేయమన్నారు. ఈయమ్మాయి క్రిందటిజన్మలో పసపు కుంకుమ దొంగిలిస్తూవుంటే మీరు దాచి ఊరుకున్నారు అందుకని యీ జన్మలో పసుపు కుంకుమ లేకుండా పుట్టింది బాల విధవరికమున్నది. అందుకని గంగాస్నాన ఫలసిద్ధిరస్తు అని దీవిస్తున్నానన్నాడు. అంటున తల్లీ దండ్రీ చాలా దుఃఖించి అయ్యో మాకొక్కటేపిల్ల యేమిచెయ్యాను. నాయనా యని ఆయన కాళ్ళమీద పడ్డారు. ఆయన అన్నారు గదా దైవవిధి తప్పించుట కేవలతరము. ఐనా ఒకవిధము చెపుతాను చేసి చూడండి. ఈయమ్మాయికి వివాహము చేసినారు కనుక, పెనిమిటి పోగానే అళకీరమింట్లోవుంచి, మీరు గంగాస్నానానికి పొండి అపిల్లకుదారిలో ఒక ముత్తైదువు పసుపుకుంకుమ చీరు చెంగునకట్టుకొని గంగాస్నానానికి వెడుతూవుంటుంది. ఆమెతో మీయమ్మాయిని వుండమనండి. ఆమె పసుపుకుంకుమ జారిపోతుంది. అదితీసి జాగ్రత్తచేసి ఆమెతో స్నానాలరేవుకుపోతే, అక్కడఆమెచూచుకొని, నాపసుపు కుంకుమ "పోయింది అంటున్నది. అనగానే కాకు దొరికిందని" చెప్పియియ్యండి ఇస్తేఈయ

య్యాయికికూడా పెట్టుతుంది. అంతా స్నానముచేసి వండి వచ్చేటప్పటికి పెనిమిటినుంట్లో తిరుగుతువుంటాడు. అనిచెప్పి వెళ్ళిపోయినాడు ఇలా ప్రతిఆదివారము ఒక యేడాదిపాటు శేవులోకివెళ్ళి ముత్తయిదువకు పసుపుకుంకుమ యియ్యాలి, శక్తితప్పినా భక్తితప్పరాదు అక్షతలువేసుకొన్నా ఎది వేలయేండ్ల అయిదవతనము

ఉద్యాపన.—కొరుంబావువాలు పరమాన్నమువండి అడుగుమట్టుపై మట్టుతీసి, మధ్యభాగముతీసి పళ్ళెములోనుంచి ఒక ముత్తయిదువను భోజనమునకుపిలిచి, చీర, రవికెయిచ్చి, ఆమెకీపరమాన్నము వడ్డించి, దక్షిణ తాంబూలమియ్యాలి. ఇది శుభప్రదమైన బాలవ్రతము.

26 ఫలాలగౌరిదేవికథ

అనగాఅనగా ఒక రాజు. ఆరాజుభార్య ఫలాలగౌరిదేవి నోముపట్టింది. ఒక బ్రాహ్మణునిభార్యకూడా పట్టింది. బ్రాహ్మణునిభార్య ముత్తైదువులకు మంచిపళ్ళు పదహారిచ్చేది. రాజుభార్య భాగ్యవశమువల్ల చచ్చుకాయ పుచ్చుకాయ పెట్టిచ్చేది. బ్రాహ్మణునిభార్య బిడ్డలుబాగావుండేవారు రాజుభార్యబిడ్డలు చనిపోయేవారు తెగుళ్ళతో పోయినారు. ఒకనాడు రాజుభార్య బ్రాహ్మణునిభార్యదగ్గరకు వచ్చి నీబిడ్డలు బాగుంటారు మేము నాబిడ్డలుచచ్చి పోవడమేమని అడిగిరు అడిగితేనీవు చచ్చుకాయ పుచ్చుకాయ పెట్టిచ్చావు నేనుమంచిపళ్ళు పెట్టినాను గనుక నాబిడ్డలు బాగున్నారు నీబిడ్డలుచచ్చారు. కాబట్టి యథావిధిగా ఫలాలగౌరిదేవినోముపట్టి పదహారుపళ్ళు వాయినమిచ్చి ఉద్యాపనచేసే నీబిడ్డలుకూడా బాగుంటారని చెప్పగా ఆసయథావిధిగా ఫలాలగౌరిదేవినోము పట్టి పదహారుపళ్ళునుంచివి వాయనమియ్యగా రాజుగారిభార్యబిడ్డలుకూడా బాగావుండేవారు కథలోభమైనా వ్రతలోభంగారాదు

27 చిలుకుముగ్గులకథ

తిలగతిలగయేమిబుట్టె నందిరాయునుడింట పెరగగా తిలగతిలగయేమిబుట్టె పందిబుట్టె పందిపరమేశ్వరుడింటపెరగగా తిలగతిలగయేమిబుట్టె దోమబుట్టెదోమ దొడ్లల్లో పెరగగా పన్నెండుకొమ్మల పన్నెండురెమ్మల తులసెమ్మబుట్టె. ఆతులసిని తేనిచిన్నవాడు కావలెనా ఆ ముదవతనములేని ఆపదికావలెనా, అయిదవతనములేని ఆడపడుచైతేమాయింటనన్నా పడియుండు, ఆయువులేని కుమారుడొందుకు అయిదువతనములేని కూతురెందుకని యమ్మని ఏడగగా పార్వతీ పరమేశ్వరులు భూమి పాలింపవచ్చారు. కుమార్తె కలిగింది. కుమా

త్రాగలిగితే ఏచిన్నవాని కిస్తానాయని చూస్తున్నాను. ఎవరికిచ్చి చేసినా వచ్చిన వాడుగదా యని పర్వతునికిచ్చి పెండ్లిచేసెను. అరాతికిచ్చి పెళ్ళి. చేస్తే అరాయికూడ బ్రద్దలై పోయెను. ఓపుణ్యాత్మురాలు చిలుకముగ్గుల నోముపట్టింది నోము పడితే నోచిననోము నాకు ధారాగతం చెయ్యవమ్మా అన్నది పార్వతీ పరమేశ్వరుల దగ్గరకు వెళ్ళి అడిగింది. నోచిననోము చేసుకున్న పెనిమిటి ధారాగతం చేస్తారా యెక్కడయినా కద్దా అంది అంతే అలాగాదు చేస్తేనేగాని వల్లగాదు. సరే పాపమనుకుని యేమి చేసింది చిందులుధారాగతం చేసింది. అప్పుడు పన్నెండేళ్ళ బాలకొమార్త అయింది. ఈచిందులు పడితేనే అయిదోతనం వచ్చింది. ఈ నోముపడితేయింతో ఫలముంది. ఉద్యాపనము-5 శేర్ల పిండి తెచ్చి చలిమిడిచేసి అరాదేళ్ళు చిలుకల్ద్రొక్కి బ్రాహ్మణునికొక ముద్ద కితో యిచ్చి తనపాలిముద్దలో పాలు నెయ్యిబోసి అందరికి పంచిపెట్టి అయిదుగురు ముత్తయిదువులకు అయిదుగురు బ్రాహ్మణులకు భోజనము పెట్టి యథావిధిగా అలా అయిదేళ్ళు నోము నోచుకొని అయిదోయేడు వచ్చేటప్పటికి పదిహేనుకుంపాలు పదిహేనువత్తులు పదిహేను కలశాలు పదిహేనువత్తులు దీపములు పదిహేను ముగ్గులు పెట్టుకొని ఉద్యాపన చేసింది కథలోపమయినా వ్రతలోపం కారాదు.

28 కరుళ్ళగౌరిదేవికథ.

అనగ అనగ ఒకబ్రాహ్మణుడు. ఆబ్రాహ్మణునకు అయిదుగురు కొడుకులు అయిదుగురు కొడుకులకు పెండ్లయినది. అయిదవ కోడలు కరుళ్ళగౌరిదేవి నోముపట్టినది. అంతాకూడా వేసివెయ్యకుండా భాగ్యముతోనున్నారు. ఉండిఅత్తసొమ్మొద్దు, మామసొమ్మొద్దు, పుత్రిసొమ్మొద్దు పురుషసొమ్మొద్దు నాసొమ్మే నాకిమ్మని సూర్యదేవుని ప్రార్థించి రోజు దండము పెట్టేది ఏడాదిన్ని పసపు మూసకొని కళ్ళోసుకొని ప్రతిరోజుదండము పెట్టేది. దండముపెట్టితే కొంతకాలమునకు అత్తగారికి, మామగారికి, బావగారికి, మరుదులకు, పెనిమిటికి అందరికి ఆచిన్నదానిమీద కోపంగావుండేది. పడుకొని విదర్బిబోవుచుండగా అకుంచము దీసుకపోయి అద్దాన్నపు అడవిలో పారవేసినారు. కొరవేయగా యెలాగ యేమిబుద్ధి అని అద్దాన్నపు అడవిలోనే నీళ్లుపోసికొని సూర్యదేవులకు నమస్కారము చేయుచుండగా చేలేదు వరహాలు వచ్చినవి. అవి పెట్టి పసపు, కుంకుమ, గిన్నె, ఉప్పు, మిరపకాయలు. బియ్యము, కట్టెలు మొదలయిన సామాగ్రియంతా అక్కడ నొక

గొల్లవాడుండగా వానిచేత అన్నీ తెప్పించుకొని అనాయాసముగా అలా జీవనం చేస్తూ వున్నది. అప్పుడు ఇంటిదగ్గర వీళ్ళకు అష్ట దరిద్రములు పట్టుకొని ఆయుద్వాన్నపు అడవిలోనికి కట్టెపుల్లలకు వచ్చిరి. ఈచిన్నది సూర్యభగవానులకు దండము బెట్టుచుండగా వారు మా తోటికోడలు యిలాగే దండము పెట్టేదని పుల్లలకు వచ్చిన తోడికోడండ్రంతా అనుకొనుచుండిరి. ఇక్కడ అడవిలో వున్నది మేడలు, మిద్దెలు బ్రహ్మాండముగా కట్టించి అతి దేశి పరదేశి వస్తే అన్నము లేదనకుండా అన్నము పెడుతూ వుండేది. అప్పుడు మాను అత్తగారు వచ్చి అమ్మా మాకింత అన్నము పెడతావా అని అడిగిరి అత్తగారు మానుగారన్నమాట ఆ చిన్నదానికి తెలిసినను, వీళ్ళకు తెలియదు. అప్పుడా చిన్నది మా అత్తగారు మామగారు మీలాగే వుండేవారు. మీదేవూరు మీరెవరని అడిగితే అప్పుడు మేము ఫలానా అని చెప్పిరి. పనిమిటిని వుండమనిచెప్పి ముగ్గురికి ఉపచారములు చేస్తూవుండేది.

ఉద్యాపనము.—పదమూడు కరుళ్ళు కంచములో పెట్టి క్రొత్తకంచముకొని చీర ఒక రవికెలగుడ్డ కరుళ్లుపెట్టి ఉద్యాపన చేసింది ఏడాది అయినతరువాత చీర, రవిక పదమూడుకరుళ్ళ క్రొత్త కంచములో బెట్టి ఉద్యాపన చేసికొనవలెను. కథ లోపమయినా వ్రతలోభంకారాదు.

29 వాయిలక్ష్మివారం కథ.

ఒక బ్రాహ్మణునికి అయిదుగురు కుమార్తెలు. ఒకకుమార్తెను ఏమియూ లేనివారికి మేనరికమిచ్చారు. అష్టదరిద్రునకిస్తే ఈ కూతురికి పిల్లలు పుట్టిరి. ఈపిల్లలు తాతా పందిళ్ళువేస్తాము తాతా పాకలు వేస్తామని తాతగారింటికివెళ్ళి అనగా మాకు పందిళ్ళువేసేవారున్నారు, పాకలు వేసేవాండ్రున్నారు మీరేమీ చేయనక్కర లేదనేవాడు. అంతట పోనీవాయనా మీకు వెళ్ళవద్దనిచెప్పి ఆచిన్నవాండ్రితండ్రి ముష్టియెత్తి వచ్చుచుండగా చూచి దరిద్రురాలి పెద్దన్నగారిభార్యా అయ్యో వీరుదరిద్రముగానున్నారు. వాయిలక్ష్మివారం నోమైనా పడదామని పొట్టుకడగనిబియ్యం సేరుంబావు, కడిగిన బియ్యం సేరుంబావు చాటలోబోసుకొని ఒక వెండివావిలికొమ్మ, ఒక పయిడివావిలికొమ్మ చేతబుచ్చుకొని బిందె చేతబుచ్చుకొని మంచినీళ్ళకువచ్చినట్టుగా బిందెలో నోకచీరపెట్టుకొని అత్తగారికి మామగారికి తెలియకుండావచ్చి ఆడబిడ్డవచ్చింది ఈముష్టికివెళ్ళిన దరిద్రురాలి మొగుడు ఎడమాట పెడమాటవేసుకొని చక్కావచ్చాడు, మగడు వచ్చేటప్పటికి అన్నగారిభార్యా యిచ్చిన బియ్యంబెట్టి దప్పళ పంటచేసింది. అంతటయే

మేయిూరోజున చప్పన వంటయినదని యడుగగా మాయన్నగారి పెళ్ళాము నాయిలక్ష్మివారంనోము ఉద్యాపనచేసుకుంది నేను వద్దుపొమ్మనగా బలవంతానయిచ్చిపోగా బాగుండదని పుచ్చుకొన్నాను. పుచ్చుకొన్నవేళమంచిదగుటచే మీరుకూడా చాలా మాటలుతెచ్చారు. మీపుణ్యము బాగున్నదనుకొన్నానన్నది. అంతట వాళ్ళకు కావలసినంత భాగ్యమువచ్చింది. భాగ్యంవచ్చినతరువాత పుట్టింటవాండ్రకు తెలిసి సవారీపంపించినారు. పంపిస్తే వస్తువులన్నితీసి పళ్ళెములో బెట్టి నన్నుజూచిపిలిచేరా నాపాలిటి లక్ష్మిదేవి నిజూచి పిలిచేరా అని ఏడువారాలవస్తువులు దానిమీదబెట్టి నగలకు నైవేద్యంబెట్టి పుట్టింటికివెళ్ళినది, నాయినం బుచ్చుకుంటేనే యింతభాగ్యంవచ్చింది. యీనోముపడితే యెంతభాగ్యమో అని ఆవిడకూడా నోముబట్టి ఉద్యాపన చేసికొన్నది. ఆవిడపట్టిననోము ఫూమల్లాపట్టారు. కథలోవమయినా ! వతలోపముకాదు. (ఉద్యాపన కథలోనేయున్నది.)

30 శుక్రవారపు నోముకథ.

శుక్రవారపు లక్ష్మిదేవమ్మ ప్రొద్దున్నలేచి యెవరికి సిరియున్నదో యెవరికి సంపదయున్నదో యెవరికిలేదో చూతామని పచ్చని అక్షింతలు పయిడిగిన్నె చేతబుచ్చుకొని పట్టుపీతాంబరం గట్టుకొని బయలుదేరేను ఒకయింటికి వచ్చింది పాచిళ్లు పాచివాకిళ్లు, ముడివడ్లు మునిఎంటగారుకుచు నోకయిల్లాలు గుంటలోబోసుకు వంచుచున్నది. ఛి యెంతపాపిష్టికొంపకొస్తినాయని మరల రెండవయింటికవెళ్లెను. రెండవ యింటావిడ పాచియింట్లో నలుగురుబిడ్డలను దగ్గరబెట్టుకొని కంచెడు పెరుగు అన్నముబెట్టుకొని తినుచుగూర్చుండెను ఛీ ఎంతపాపిష్టికొంపకొస్తినని మూడవ యింటికివెళ్ళెను మూడవయింటిలో నొక ఆవిడ పుట్టెడుగుడ్డలు ముందేసుకొని పాచివాకిలిలోగుట్టుకొనుచు కూర్చుండెను. ఛీ, యెంత పాపిష్టి కొంపకువచ్చితినని మరల నాల్గవయింటికివెళ్ళెను. నాలుగవ యింటావిడ పేలాలు బొక్కుచు పాచివాకిలిలో తలయీర్చుకొనుచున్నది ఛీ! యెంత పాపిష్టికొంపకువచ్చితినని అయిదవయింటికి వెళ్ళింది, అయిదవయింటావిడ నల్లగా అలుకొని తెల్లగా ముగ్గుబెట్టుకొని పచ్చగా పసుపురాసుకొని గుల్లగా బొట్టుపెట్టుకొని అల్లనేరేడు పండ్లవలె కుండలుకడుగుకొని, అరుగుమీద ప్రత్తివిప్పుకొనుచు గూర్చుండెను. శుక్రవారపు లక్ష్మిదేవమ్మ రెండుద్వారబంధములుబట్టి తొంగిచూచి నవ్వుచున్నది. నెడతాకెమిరా అమ్మశుక్రవారపులక్ష్మిదేవివచ్చితివనెను. లోపలికివెళ్ళి యెదురుగోడింట పీటవేయగా కూర్చుండెనుమడి

గట్టుకొని స్వయంపాకము చెయ్యి నమ్మా యన్నది. మాయాయన యాయువా రానికి వెళ్ళేరమ్మా చేస్తానని యామెకింటి కోమటింటికి వెళ్ళింది ఆకోమట్లక దివరకు కిట్టకుండానుండేది. ఏమమ్మా యేన్నడులేనిది యిలావచ్చారు సోమి దేవమ్మగారూ, అన మాయింటికి శుక్రవారపులక్ష్మీదేవివచ్చినదవ మీయింటి కిశుక్రవారపు లక్ష్మీదేవివచ్చింది, మాయింటికి మీరువచ్చితిరని సకలసామగ్రి తో స్వయంపాకమిచ్చిరి అక్కడనుండి కంచర వాళ్ళింటికి వెళ్ళగనే యేమ మ్మా సోమిదేవమ్మగారూ యిలావచ్చితిరన మాయింటికి శుక్రవారపులక్ష్మీదే విమ్మ వచ్చినదనగా మీయింటికి శుక్రవారపు లక్ష్మీదేవమ్మవచ్చినది, మాయింటికి మీరువచ్చితిరని పాత్రసామగ్రి యిచ్చిరి. అతర్వాలాయింత దచ్చి చప్పునస్నానముచేసి మడిగట్టుకొని స్వయంపాకముచేసినది మగనికొడుకు యాయువారమునకు వెడితే మానెకిచ్చేవారు అడ్డెడు, అడ్డెడిచ్చేవారు మంచెడు, మంచెడిచ్చేవారిరస, ఈ విూస్తరుగా ఇంటింటనిచ్చిరి ఇంటింటయాట కింటింట పెట్టుకొనుచు మొయ్యలేకుండావచ్చుచున్నారు ఎదురుగుండావెళ్ళి యీవేళమనయింటికి శుక్రవారపులక్ష్మీదేవమ్మ వచ్చినది చప్పునమడికట్టుకొ నిదేవతార్చన చేయండి యీటిలావక విప్రులను గాని ననగా చప్పన యా టలక్కడ బెట్టి స్నానము చేసి దేవతార్చనము చేసి భోజనములు చేసిరి. లక్ష్మీ దేవి భోజనముచేసి నేను వెడతానమ్మా అనగా ఈ వేళకుండుమనగా సరే యనెను. అంతటనొక గదిలో మంచము వేసి పక్క వేసిపరుండుమనెను. ఒక ప్రొద్దువేళలేచి అమ్మా, అమ్మ కడుపునొప్పి యున్నదమ్మా అన్నది అర్ధరా త్రితలుపుతీస్తే మాయామనకూకలు వేసెదరు. ఒకమూల కూర్చుండవమ్మా అనగా నొకమూల కూర్చుండెను. కొంతసేపటికి మరల కడుపునొప్పియు న్నదనగా రెండవమూల కూర్చుండుమనెను. కొంచెముసేపాగి మరల కడు పునొప్పియున్న దనగా మూడవ మూల కూర్చుండుమనెను. కొంచెముసే పుండి మరల నొప్పియున్నదనగా నాలుగవమూల కూర్చుండి నట్టింట కూ ర్చుండవమ్మా యన్నది. నాలుగుమూలల నట్టింట కూర్చుండి తెల్లవారగట్ల లేచిచెప్పకుండా పారిపోయినది ఉదయమున నేలేచి ముఖము గడుగుకొని యింటిచూచిన పెంటచేట. చీపురుతీసికొని యెత్తిపోయుటకు వచ్చెను. అంతట చూడగా నాలుగుమూలల నాలుగు బంగారు చరువులై యున్నవి, మిద్దెలు, మేడలు, ధనంతులు, లోగిళ్ళు తెల్లవారునప్పటికి సిద్ధముయినవి. తెల్లవారిన తరువాత వారిలోలివారందరు అమ్మా నీవేమినోముపట్టితివని యడుగగా అమ్మా నేను శుక్రవారపులక్ష్మీదేవి నోముపట్టితిని మాయింటికి శుక్రవారపు లక్ష్మీదేవివచ్చి భాగ్యమిచ్చినదనగా, ఎలాపట్టాలి ఏతీరున పట్టవలెననగా

ఏటికెదురయిన మాఘమాసమున పూర్ణిమముందర రథసప్తమినాడు విఘ్న-
ములుగాకుండా విఘ్నేశ్వరునకుండ్రాళ్ళుపోసి సరస్వతీదేవికి చలిమిడిచేసి ఆయత్తసూర్య భగవానునికిపాలుపొంగించిఅయిదేళ్లుకథచెప్పుకొనిఅక్షింతలు వేసుకొని, పట్టినయేడుగడపమీద, రెండవయేడు బిందెమీద, మూడవయేడు పానమీద నాలుగవయేడు నట్టింట, అయిదవయేడుఅద్దములో అయిదేండ్లు నోచుకొనేది

ఉద్యాపనము.—అయిదుగురు పేరంటాండ్రకు నల్లపూసలు, లక్కజోళ్ళు దక్షిణతాంబూలము అయిదురవికెలగుడ్డలు, తలకు చమురిచ్చి, పిండివంటలతో భోజనముపెట్టి ఉద్యాపనచేయవలెనని చెప్పినది. ఆమె నోచిననోము భూమిభూలోకమంతా నోచిరి భక్తితప్పినా ఫలంతప్పరాదు. కథలోపమయినా వ్రతలోపంకారాదు. నుడుగుదప్పినా ఫలందప్పరాదు. ఆయత్తభగవానుడాతండ్రీ నీకేనమస్కారము.

31 మూసుకార్తుల నోముకథ.

రాజభార్య ప్రధానిభార్య యిద్దరు మూడుకార్తులనోముపట్టిరి. రాజభార్య నాకేమి భాగ్యవంతురాలనని తడిసి గిడసనట్లు వత్తితడిపి దీపము వెలిగించేది. ప్రధాని భార్య యథావిధిగా మున్నూటఅరవయివత్తుల చేసి నిండా చమురుపోసి బాగా వత్తులుతడిపి ఆమె వెలిగించుచుండేది. ఒలికిన ఫలం మాకిచ్చి ఒలకని ఫలం నీవు పుచ్చుకొనుమని దండముపెట్టేది. ఆమెకు భాగ్యము సిరి సంపద గలిగినది. రాజభార్యకు యెడదరిద్రము పెడదరిద్రముగానున్నది. ఆవిడ పట్టినది నేను పట్టలేని ఆమెకు భాగ్యమేమి నాకీదరిద్రమేమి నేను శివునినడిగి చింతాకంత వరము తెచ్చుకొందునని బయలుదేరి కొంతదూరము వచ్చినతరువాత పొలములోను చెంగల్వ గడ్డిలో ఆవుదూడ మేయకుండా నిలచియుండి యెక్కడికి వెడతావమ్మా అని యడిగినది. శివునిఅడిగి చింతాకంత వరము తెచ్చుకోబోవు చున్నాననెను. నాదిగూడి ఒకమాట చెప్పవమ్మా అనెను. ఇక కొంచెము దూరముపోగా కోడుపెనాలు కాలుచున్నవి ఎక్కడికి వెడతావనగా శివుని అడిగి చింతాకంత వరము తెచ్చుకొనబోవుచున్నాననెను. నాది ఒకమాట చెప్పుమన్నవి ఇంకా కొంతదూరముపోయింది కోడు రోకళ్ళు ఆకాశమున వ్రేలాడుచున్నవి ఏక్కడికి పోవుచున్నావమ్మా అనగా శివునిఅడిగి చింతాకంత వరము తెచ్చుకుందుననగా నాది ఒకమాట చెప్పుమన్నవి. ఇంక కొంచెము దూరముపోగా దణ్ణెముకోకలు తగులబడుచున్నవి. ఎక్క-

డికి వెళ్లుదువమ్మా అనగా శివుని అడిగి చింతాకంత వరము దెచ్చుకొన బోవుచున్నాననగా మాది ఒకమాట చెప్పుమన్నవి కొంచెమవతలికి పోగా చెరువు లోనీరు పాలవలెనున్నవి అనీ రెవరుముట్టరు. ఎక్కడికి పోతావమ్మా అని అడుగగా శివుని అడిగి చింతాకంత వరము దెచ్చుకొందునన నాదీ ఒకమాట చెప్పుమనెను. ఇంకా కొంచెము దూరముబోగా ఒక చెట్టు నిండా పసుపు ముద్దలవలె వ్రేలాడు చున్నవి అవి యెవ్వరు కోసుకొనరు. ఎక్కడికిపోదువనగా శివుని అడిగి చింతాకాంతవరము దెచ్చుకొందునన మాదీఒకమాట చెప్పుమన్నవి. ఇంకా కొంతదూరము వెళ్ళగా చెట్టునిండా సువాసనగల పువ్వులుండెను ఎవ్వరు ముట్టుకొనరు. కోయరు ఎక్కడికి వెడతావమ్మాఅని యడుగగా శివునిఅడిగి చింతాకంతవరము దెచ్చుకొనబోవుచున్నాననగా మాదీఒకమాట చెప్పుమనెను ఇంకాకొంచెము అవతలికి వెళ్ళగా సోమయాజులవారి సోమిదేవమ్మ ఎక్కడికి వెడతావమ్మా అని యడుగగా శివునిఅడిగి చింతాకంతవరము దెచ్చుకొన బోవుచుంటేనన యీభాగ్యము మోక్షము లేకుండావున్నాను. నాదీఒకమాట చెప్పుమనెను. అడవిలోనికివెళ్లి అడవిలో తపస్సుచేయుచు గూర్చుండెను. పార్వతీపరమేశ్వరులు భూమా ర్గమునవచ్చి యీవిరమ్మాయిక్కడకూర్చుంటివని అడిగిరి. అడుస్తారా తీరుస్తారా మీకెందుకు వెళ్లుమన్నది. అర్చేవారము మేమే తీర్చేవారము మేమే చెప్పవమ్మాఅనగా బ్రాహ్మణుని పెళ్ళాము నోచింది నేనునోచితిని మూడుకారునోము, ఆమెకు సిరిసంపదయిత్తుకొన్నది నాకు దరిద్రంయిత్తుకొన్నది. అందుచె నిట్లు వచ్చితినిఅనగా ఆమె యథావిధిగా మున్నాటరవైపత్తులతో నిండాదమురుపోసి వెలిగించుచువచ్చినది నీవు భాగ్యవంతురాలను గదా అని నిర్లక్ష్యముగా ఉల్లంఘనచేసి యుద్యాపనచేసితివిగావు కాగా నీకిలాచ్చినది మరలపట్టి యుద్యాపనచెయ్యి నీకు సిరిసంపద వస్తుందనిచెప్పిరి. అవుదూడా మొలలోతు చెంగల్వగడ్డిలో నుంచున్నాయి నాదీఒక మాటచెప్పుమన్నానెను, అత్త కోడలు ఇదరుపోట్లాడి అవుకునీళ్లుపొయ్యమంటే పోసితినని కోడలన్నది. అప్పుడు అవును నీనోరుపడా పోసితివా యన్నది కోడలు నీజివ్వాదీను పోసుకేదాఅన్నది. అత్తకోడలుఅవుదూడైపుట్టినవి కొంచెము అక్షింతలు నీళ్ళుజల్లు మేస్తాయి అని చెప్పెను. దానిలో కోడు పెనాలు కాగుచున్నవి మావీ ఒకమాట చెప్పుమన్నవి. తోడికోడండ్రిద్దరు బయిటికిపోతే యేమిలాభము మనమే పుచ్చుకొందమని యెదురువాయి నాలుపుచ్చుకున్నారు వాళ్ళిద్దరుయెదురువాయి నాలు పుచ్చుకోవడమువలన కోడుపెనాలై యిద్దరు కాగుచున్నారు. కొంచెమింకా

నీళ్లుజల్లి వెళ్లుచునిరి. ఆకాశాన తోడకోళ్లు క్రేలాడుచున్నవి. మావీ ఒక మాటచెప్పుమన్నవి. దంచిదంచిరోకళ్లు పొన్నులు పైకిపెట్టకుండా నిలువవే ట్టుటచే అట్లు క్రేలాడుచున్నవి. కొంచెమక్షింతలు నీళ్ళు జల్లిపొమ్మనిరి. దణ్ణెముకోళన తెగలడుచున్నవి. మావీ ఒకమాట చెప్పుమన్నవనను. ఏదుత రాలనాటి ఆడుబడుచు అన్నముపెట్టమనగా పెట్టక పోవుటచేత ఉసూరు మని వెళ్ళిపోయింది. అందుచే దణ్ణెముకోళ్లు తెగులడుచున్నవి. అక్షింతలు నీళ్లు పయినిజల్లి వెళ్లునిరి. చెరువులో నీళ్లు నాదీ ఒకమాట చెప్పుమన్నవన చెర్వుత్రవ్వించి ప్రతిష్ఠ చేయించినవారుకారు. అందుచేత ఎవరు ముట్టుకొనరు రెండు దోసిళ్ళనీళ్లు పుడ్డునబోసి అక్షింతలు నీళ్ళుజల్లి పొమ్మనెను

చెట్టు నాదీ ఒకమాట చెప్పుమన్నదనగా ఒక బ్రాహ్మణునకు కడిపెడి చదువు వచ్చెను ఎవ్వరికి చెప్పేవాడుగాడు. అందుకీచెట్టు పళ్లెవరు ముట్టుకొనరు కొంచెమక్షింతలు నీళ్లు జల్లి పొమ్మనిరి. పువ్వులచెట్టు నాదీ యొకమాట చెప్పుమన్నదనగా ఎవళ్ళకు ఒక పుష్పమియ్యక పోవుటచే పువ్వుల చెట్టయి పుట్టనదికావున అక్షింతలు నీళ్ళు జల్లి పొమ్మనిరి. సోమయాజుల వారి సోమిదేవమ్మ నాదీయొకమాట చెప్పుమన్నది ఎసరులో బియ్యము బోసి యినుపగరిటె పుచ్చుకొని కళాయిదీసి అంచుమీద గొట్టినట్టయితే తాను మోయలేనన్న భాగ్యము తొలగిపోవునని చెప్పిరి. అలా చెప్పినట్లు అక్షింతలు నీళ్ళు జల్లుచు యింటికి వచ్చినది. మున్నూటఅరువైయెత్తులు వేసి యేటికొకటయిన మఘమాసము పూర్ణిమముందర రథసప్తమినాడు విఘ్నము గాకుండా విఘ్నేశ్వరున కుండ్రాళ్ళుపోసి సరస్వతీదేవికి చలిమిడి చేసి, ఆయత్తి సూర్య భగవానునికి పాలుపొంగించి యేడాది కథచెప్పుకొని అక్షింతలు వేసుకొని కార్తీకపూర్ణిమనాడు, సంక్రాంతినాడు, శివరాత్రి నాడు మున్నూటరువైవత్తులు మూడు కార్తీకములు వెలిగించి వెండివత్తి పయిడివత్తి చేయించి ఒకసవాసేరు నేయి, కంచుపళ్ళెములో పోసి యీ వత్తు అందులో వెలిగించి మానెడు సోలెడు బియ్యము మండపముబోసి ముక్కంటేశ్వరునికేయించి యుద్యాపన చేసుకవలెను. ఇంతటయింటికివచ్చి యట్లుచేసినది. ఆమె నోచిననోము భూమి భాగ్యమంతా నోచిరి. భక్తి తప్పరాదు. ఫలం తప్పబోదు. కథ గాని యిది వ్రతలోపంగారాదు. నుడుగుదప్పినా ఫలందప్పరదు. సౌభాగ్యమూలీ తండ్రే నీకే నమస్కారము.

32 చిత్రగుప్తుల నోముకథ.

ఒకప్రధానిపెళ్ళాము మున్నూటరువదినోములుపట్టి చిత్రగుప్తులనోముపట్టినది. రాజుపెళ్ళాము మున్నూటరువది నోములు నోచింది. ఇద్దరున్నూ కూడా స్వర్గమునకు వెళ్ళిపోయినారు. మున్నూటరువది నోములు నోచిన మరికేశ్వరం వచ్చినది యమద్వారము తీయుడన్నారు. చిత్రగుప్తులనోముపట్టిన శ్రీమహాలక్ష్మి వచ్చినది స్వర్గద్వారము తీయుడన్నారు. అదియేమమ్మా మున్నూటరువది నోములు నోచిననేను మున్నూటరువది నోములు నోచితిని దానికిస్వర్గమేమి ? నాకుయమద్వారమేమి ? అనిపోట్లాడెను. నీవుమున్నూటరువది నోములుపట్టి చిత్రగుప్తులనోము పట్టితివికావు అదిచిత్రగుప్తులనోమునోచినది. మరలవెళ్ళినీవు చిత్రగుప్తులనోముపట్టి ఉద్యాపనజేసి నీకూడా స్వర్గమువచ్చును. ఏటికొకరయిన మాఘమాసమున పూర్ణిమాముందర రథసప్తమినాడు, విఘ్నముగాకుండ విఘ్నేశ్వరున కుండ్రాళ్ళుపోసి సరస్వతికి చలిమిడిచేసి ఆయా తిథిగవారునకు పాలుపొంగించి కథాదికథ చెప్పి అక్షింతలువేసికొని చిత్రుని చేయించి వెండాకు పయిడిగింటము చేయించి ఉద్యాపనజేసిరమ్మన్నారు అపుడింటికి వచ్చినోమునోచి యుద్యాపనజేసి స్వర్గానికివెళ్ళినది. ఆమెనోచిననోము భూమి భూలోకమందరు నోచిరి భక్తిదప్పరాదు ఫలందప్పబోదు. కథలోపమయినా వ్రతలోపంగారాదు నుదురుదప్పినా ఫలందప్పరాదు. నారాయణమూర్తికి నీకేనమస్కారము.

33 అపదలేని అదివారముకథ.

ఒకావెడఇరుగు అపద పొరుగు అపద, తల్లి అపద తండ్రిఅపద, అత్తఅపద, మామ అపద, పురుషుడు అపద, పుత్రుడుఅపద, అపదలుపడలేక అడ్డాన్న పడవికి బోయి తలక్రిందుల తపస్సుచేయుచున్నది. పార్వతీపరమేశ్వరులు భూములు పాలింపవచ్చిరి. ఇలా కూర్చుంటివేమని యడిగిరి అరిచెదరా, తీరిచెదరా, మీకేమి పొమ్మన్నది. అర్చివారము మేమే తీర్చివారము మేమే చెప్పుమనగా ఇరుగు అపద, పొరుగు అపద తండ్రి అపద, తల్లి అపద, అత్త అపద, మామ అపద, పురుషుడు అపద, పుత్రుడుఅపద, అపదలు బడలేక యిలా వచ్చితిననగా ముసుపటి జన్మాన అపదలేని అదివారముల నోముపట్టి ఉల్లంఘన చేసినావు. మరలపట్టి ఉద్యాపన చేయుము అపదలుపోవును. అనగా నపుడింటికివచ్చి ఏటి కొదురయిన మాఘమాసమున పూర్ణిమ ముందర రథసప్తమినాడు విఘ్నం

గాకుండా విఘ్నేశ్వరునికి ఉండ్రాళ్లుపోసి సరస్వతీదేవికి చలిడిచేసి ఆయాత్త సూర్య భగవానునికి పాలు పొంగించి ఏడాది కథచెప్పి అక్షింతలువేసికొని మానెడుసోలెడు బియ్యము పరమాన్నము వండి అడుగు మాడు, పైపసుపు పోసతీసికొని బ్రాహ్మణునకు తలంటి నీళ్ళుపోసి గామా రుకట్టబెట్టి బ్రాహ్మణునకు వాయనమిచ్చుకొన్నది. ఆమెనోచిననోము భూమిభూలోకమంతా నోచిరి భక్తి తప్పరాదు ఫలందప్పబోదు కథలోప మయినా వ్రతములోపము కారాదు. మడుగుదప్పినా ఫలందప్పరాదు. నారాయణమూర్తీ నీకేనమస్కారము.

34 శోకములేని సోమవారముకథ

ఇరుగు శోకం, పొరుగు శోకం, అత్త శోకం, మామశోకం, తల్లి శోకం తండ్రిశోకం, పుత్రుడు శోకం, పురుషుడు శోకం, అనుభవించలేక అడవికిపోయి తపస్సు చేయుచున్నది. పార్వతీ పరమేశ్వరులు భూములు పాలింపవచ్చి యేమమ్మా అలాకూర్చున్నావని యడుగ అరుస్తా గా తీరుస్తా రా మీకేమి పోయ్యేనగా ఆర్చేవారము మేమే తీర్చేవారము మేమే చెప్ప వమ్మా అనిరి ఇరుగుశోకం. పొరుగు శోకం, అత్తశోకం, మామశోకం, తల్లి శోకం, తండ్రిశోకం, పుత్రుడు శోకం, పురుషుడు శోకం, అనుభవింప లేక వచ్చితిననగా మునుపటి జన్మాన శోకములేని సోమవారము నోము పట్టి ఉల్లంఘన చేసితివి. మరల పట్టి ఉద్యాపనచేయుమనగా యింటికివచ్చి ఏటికొకదురయిన మాఘమాసాన పూర్ణిమానాముందర రథసప్తమినాడు విఘ్నం గాకుండా విఘ్నేశ్వరునకు ఉండ్రాళ్ళుపోసి, సరస్వతికి చలిమిడిచేసి, ఆ యత్తభగవానునకు పాలు పొంగించి ఏడాది కథ చెప్పుకొని అక్షింతలు వేసికొని అయిదు మానికల బియ్యము పులగమువండి, అడుగుమాడు పై పసుపు తాను తీసుకొని ముత్తయిదువుకు తలంటి నీళ్ళుపోసి. చీర, రవిక, నల్లపూసలు, లక్కజోళ్ళు, దక్షిణతాంబూలమిచ్చి వాయనమిచ్చెను. ఆమె నోచిననోము భూలోకమందరు నోచిరి. భక్తిదప్పరాదు ఫలందప్పబోదు. కథలోపమయినా వ్రతలోపము కారాదు. మడుగుదప్పినా ఫలందప్పరాదు. నారాయణ భగవానుడా నీకే నమస్కారము.

35 శ్రీరామనామ రామాయణమ్.

బాలకాండము.

రఘువంశజ ఘన సీతారామా । రాక్షసకులవిధ్వంసక రామా
సురమునిగణ సంసేవిత రామా । త్రిభువనాతీత పరాత్పర రామా
నరవరరూపవిరాజిత రామా । కౌసల్యాప్రియనందన రామా
దశరథనందన రాఘవరామా । విశ్వామిత్ర మఖావన రామా
ఖలమారీచ విదారణ రామా । ఖండితదుర్గుణ తాటక రామా
శపితాహల్యా మోచక రామా । గౌతమ హృదయాకర్షణ రామా
శివధనుకార్ముక భంజక రామా । ధృతసీతాంక విరాజిత రామా
మిథిలాతోషణ కారణ రామా । నిర్జితదర్పిత భార్గవ రామా
భీకరశత్రు భయంకర రామా । శ్రీఘనరాఘవ భూషణ రామా
సీతాహృదయానందక రామా । రామరామ శ్రీరామా రామ
రామరామ భజ సీతారామ ।

అయోధ్యాకాండము.

మునివందిత చరణాంబుజ రామా । కాంతాశ్రిత గుణకల్పిత రామా
కైకేయీ వరవంచిత రామా । జనకాజ్ఞాపరిపాలక రామా
సీతాలక్ష్మణ శోభిత రామా । పరమప్రియ గుహపూజిత రామా
తాపసవేషధరాంచిత రామా । దండకాటవీసంచారణ రామా
దశరథనృపరచింతిత రామా । భారద్వాజానందన రామా
చిత్రకూటనగసుస్థిత రామా । భరతార్పితపదపాదుక రామా
అత్రిమునివృగానందన రామా । రామరామ శ్రీరామా రామ
రామరామ భజ సీతారామ ।

అరణ్యకాండము

ఘోరపాపభయనాశన రామా । దుష్టవిరాధ వినాశన రామా
భూరిబాహుబలవిక్రమ రామా । శరభంగాశ్రమసుస్థిత రామా
పుణ్యసుతీక్ష్ణనివసన రామా । మునిజనతోషణ కారణ రామా
కుంభజదత్తవరాయుధ రామా । గృధ్రాధిపసంపరిచిత రామా
పంచవటీతటవర్తన రామా । శూర్పణఖానాసిక హత రామా
బలఖరదూషణసూదన రామా । మాయాహరిణానుసరణ రామా
హతమారీచాసురవర రామా । హృతసీతాన్వేషణగత రామా

గృధ్రాధిపసంసూచితరామా । మత్తకబంధోన్మూలనరామా
శబరీదత్తఫలాశనరామా । పంపాలోకితపావనరామా
రామరామ శ్రీరామారామ । రామరామజయసీతారామా

కిష్కింధా కాండము

సీతాన్వేషణతత్పరరామా । హనుమత్సేవితపదయుగరామా
సుగ్రీవార్చితనిజకథరామా । సప్తమహీరుహనాశనరామా
ఏకాశుగహతశక్రిజరామా । రాజ్యాధిష్ఠితసూర్యజరామా
బలవానరముఖసేవితరామా । వానరదూతప్రేషకరామా
సీతాభూషణతోషితరామా । స్వవిజయసుబోధితవానరరామా
రామరామజయసీతారామా । రామరామజయసీతారామా

సుందర కాండము.

కపివరసంతతసేవితరామా । సీతాఘనమణిసంస్తుతరామా
సాగరలంఘనపటుభటరామా । లంకానగరీనాశనరామా
దూషితదుష్టదశాననరామా । భక్తహనూమద్ధ్యానితరామా
వరచూడామణిదర్శనరామా । ప్రాణాన్వేషణతత్పరరామా
విశ్రుతనిజవరనామకరామా । హనుమద్వచనాశ్వాసితరామా
రామరామ శ్రీరామరామ । రామరామ జయసీతారామ

యుద్ధకాండము.

కోదండోద్ధృతభుజబలరామా । జలనిధిగర్వనివారకరామా
వారధిబంధనకౌశలరామా । కపిజనసైన్యసమావృతరామా
శరణాగతసువిభీషణరామా । శోషితరాక్షసరంజితరామా
నిర్జితనాగాస్త్రాంచితరామా । రావణనిధనోపస్థితరామా
విదళితఘటకర్ణాసురరామా । సంహృతగర్వితరావణరామా
సీతాదర్శనకౌతుకరామా । ప్రాప్తపరీక్షావిభీషణరామా
సీతాశుచిపరిశోధితరామా । అఖిలసురాసురవందితరామా
దశరథదర్శనరంజితరామా । పుష్పకయానారోహణరామా
అచలసుతాహర్షప్రదరామా । సాకేతపురీభూషణరామా
అభిషేకోత్సవహర్షితరామా । సర్వలోకనుతసద్గుణరామా

సకలజంతుసంరక్షకరామా । కరుణాసాగరవిలసితరామా
భక్తత్రాణపరాయణరామా । భరతానుజసమ్మోదితరామ
కారణకారణదర్శనరామా శరణాగతరక్షణజయరామా
రామరామశ్రీరామారామ । రామరామజయసీతారామ.

(సందరాజు చలపతిరావు.)

శ్రీ వేంకటేశ్వర వ్రతకథ ఫలము.

శ్లో॥ కృతేతు నరసింహోఽభూ త్త్రేతాయాం రఘునందనః ।
ద్వాపరే వాసుదేవశ్చ కలౌ వేంకటనాయకః ॥

ఆదిత్యపురాణము

కృతయుగంబున నరసింహ మూర్తిగాను త్రేతాయుగంబున శ్రీరామమూర్తిగాను ద్వాపరయుగంబున కృష్ణమూర్తిగాను కలియుగంబున వేంకటేశ్వరుఁడుగాను భగవంతుడు వెలసెను

శ్లో॥ కృతే సేనాపతి స్కంద స్త్రేతాయాంతు కుమారకః ।
సుబ్రహ్మణ్యో ద్వాపరేతు కలౌ వేంకటనాయకః ॥

స్కాంద పురాణము.

కార్తికేయుండు కృతయుగంబున స్కంద రూపంబు గాను త్రేతాయుగంబున కుమారస్వామి రూపంబుగాను ద్వాపరయుగంబున సుబ్రహ్మణ్య రూపంబుగాను కలి యుగంబున వేంకటేశ్వరుఁడుగాను సేనాపతియై యవతరించెను.

శ్లో॥ కలౌ కుమారరూపేణ షణ్ముఖో భగవాన్ హరిః ।
దృశ్య ఏకముఖేనైవ వేంకటాచలనాయకః ॥

మార్కండేయ పురాణము.

విష్ణువు దేవలోకంబునఁ బూర్వకాలమం దారుముఖములుగల కుమారస్వామి రూపంబుగా నవతరించి యిప్పుడు కలియుగంబున భూలోకమందు వేంకటాచలమను పుణ్యక్షేత్రమునకుఁ బ్రభువయి నొక ముఖము గలవాడై వెలసెను.

శ్లో॥ శేషశైల శిరోరత్నం సమస్త సురసేవితమ్।
ఆవిర్భూతం శివస్థానే కోటికందర్ప సుందరమ్ ॥
లవలీ దేవసేనాఖ్య శ్రీభూసహచరం హరిమ్ ।
సుబ్రహ్మణ్యం సమాసేవ్యం కలిదోషనికృంతనమ్ ॥
సౌభాగ్యదాయకం విష్ణుం వేంకటేశం సమర్చయ ॥

వేంకటాచలమునకు చూడామణియైన వాఁడును సమస్తమైన దేవతలచేఁ సేవింపఁబడువాఁడును శివస్థలంబు నావిర్భవించిన వాఁడును అనేక మన్మథులతో సమానమైన సౌందర్యముగలవాఁడును లవంగీదేవసేన శ్రీదేవి భూదేవు లను స్త్రీలకు భర్తయైనవాఁడును భక్తులపాపములను హరించువాఁడును సుబ్రహ్మణ్య స్వరూపుఁడను అందఱిచే స్తోత్రము చేయఁబడఁదగినవాఁడును కలియుగంబున సంభవించెడు దోషములను బోగొట్టువాఁడును సమస్తైశ్వర్యముల నిచ్చువాఁడును విష్ణువునగు వేంకటేశ్వరుని బూజింపుము.

శ్లో॥ శనివారే సమభ్యర్చ్య వేంకటేశం విశేషతః।
షష్టివర్షసహస్రస్య ఫలమాప్నోతి మానవః ॥

వేంకటేశ్వరుని శనివారంబున పూజించిన మనుష్యుఁ డఱువదివేల వ్రతముల ఫలమును బొందుచున్నాఁడు.

శ్లో॥ సింహే రవౌ శనేర్వారే శేషాద్రిశిఖరోపరి ।
స్వామి పుష్కరిణీ తీరే పూజ్యః శ్రీ వేంకటేశ్వరః ॥

సూర్యుఁడు సింహరాశిగతుఁడగుచుండఁగా వచ్చిన శనివారంబున తిరుపతి పర్వత శిఖరంబున నుండు పుష్కరిణీ తీరమందు వెలసి యున్న వేంకటేశ్వరస్వామి పూజార్హుఁడు.

శ్లో॥ ఏకభక్తవ్రతం కుర్యాద్యస్తు శ్రీ వేంకటప్రియమ్ ।
ఏకవారాత్సమాప్నోతి షష్టిశత భవం ఫలమ్ ॥

తా॥ శనివారంబున వేంకటేశ్వరునికి ప్రీతికరమైన యేకభుక్తవ్రతమనఁగా నొకసారి భుజించుట నాచరింపవలెను. ఈ ప్రకారంబుగా నొకపర్యాయము వ్రతము చేసిన మనుష్యుఁడు అఱువదివందల వ్రతములవలన గలుగు ఫలమును బొందుచున్నాఁడు.

పూజావిధానము.

ఓం శేషశైల పతయేనమః ఓం శేషాయనమః
ఓం శేషిశేనమః ఓం శేషవిభూషణాయనమః

ఓం శేషశాయినే నమః ఓం కుమారాయ నమః
ఓం సుబ్రహ్మణ్యాయ నమః ఓం పరాయణాయ నమః
ఓం వేంకటాచలవాసాధాయ నమః ఓం వేంకటాయ నమః
ఓం కలితారకాయ నమః ఓం శివక్షేత్రప్రపన్నాయ నమః
ఓం శ్రీమతే నమః ఓం పుష్కరిణీతీర్థయే నమః
ఓం లోకేశ్వరాయ నమః ఓం ధనపతయే నమః
ఓం విష్ణవే నమః ఓం సర్వేశ్వరేశ్వరాయ నమః
ఓం కళ్యాణగుణపూర్ణాయ నమః ఓం కాంక్షితార్థ ప్రదాయకాయ నమః
ఓం లవలీదేవసేనాఖ్యాయ నమః ఓం శ్రీభూసమాచరాయ నమః
ఓం శ్రీవేంకటేశ్వరాయ నమః ఓం ప్రత్యక్షదేవతాయ నమః
ఓం మ్లేచ్ఛ రాజనుతో ద్వారరక్షితాంఘ్రి మండలాయ నమః
ఓం మహిమోదయ మూలాయ నమః ఓం దేవాయ నమః
ఓం పతితపావనాయ నమః ఓం నృసింహ సేవానిరతాయ నమః
ఓం నరాపద్వినివారకాయ నమః ఓం పురాణ పురుషాయ నమః
ఓం ఆరాధజనరక్షకాయ నమః

ద్వాంత్రింశన్నామార్చనసఖిర్నామభిర్భక్త్యా ప్రణవాద్యైర్నమోంతకైః । తద్వత్పురుష సూక్తేన పూజయేద్వేంకటేశ్వరమ్॥

ఇట్టి నామంబులచేతను ఆప్రకారంబుగనే పురుషసూక్తము చేతను వెంకటేశ్వరుని పూజింపవలయును.

శ్లో॥ బ్రాహ్మణం భోజయేద్భక్త్యా దద్యాచ్ఛ్రోత్రియదక్షిణాః ।
ఏకభుక్తం ప్రకుర్వీత హరిధ్యానపరాయణః॥

బ్రాహ్మణునకు ప్రశ్నిపేతముగా భక్తితో నన్నం బిడి దక్షిణల నొసంగి భగవ ధ్యాన మందాసక్తుడై యాదినంబున ఏకభుక్తము చేయవలయును.

శ్లో॥ కథాంశ్రుత్వాహరింస్మృత్వా సర్వపాపైః ప్రముచ్యతే ।
కలౌ సర్వాపద ప్రీత్యా సర్వేష్టార్థానవాప్నుయాత్॥

భగవంతునికథ విని హరిని స్మరించి సమస్త పాపములం బోగొట్టుకొని సర్వకష్టముల దాటి కలియుగంబున సర్వములైన యిష్టార్థములను భక్తుడు పొందుచున్నాడు.

శ్లో॥ వేంకటేశసమో దేవో న భూతో న భవిష్యతి ।
శనివారవ్రతే నైవ సుప్రసన్నో భవేన్నృణామ్॥

వేంకటేశ్వరునితో సమానమైన దేవుండు లేడు కలుగబోడు.

కావున నా దేవుఁడు శనివార వ్రతము చేతనే మనుష్యులకుఁ బ్రత్యక్షము కాఁగలఁడు.

శనివారంబునఁ బూజించి యొక పూట భుజించుటను గురించి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ భగవన్ భగవాన్ విష్ణుః కలావారాధ్యతే కథం।
కుత్రాస్తే కీదృశీతాత సర్వదేవమయీ కలా॥

నారదః

ఓభగవానుఁడా! భగవంతుఁడగు విష్ణువు కలియుగంబున నేరీతిఁబూజింపబడుచున్నాఁడు. సర్వదేవతాస్వరూపమైన యావిష్ణు సంబంధమగు కళ యెట్టి స్వరూపముతో నెచ్చటనున్నదో చెప్పుమని నారదుఁడు బ్రహ్మ నడిగెను.

శ్లో॥ శేషాద్రిశిఖరే వత్స వేంకటేశ్వరరూపిణీ।
కలౌ బ్రహ్మణ్యదేవస్య కలా విష్ణోర్విరాజతే॥

బ్రహ్మ చెప్పుచున్నాఁడు. కలియుగంబున కుమారస్వామి యొక్కయు విష్ణువు యొక్కయు కళ వేంకటేశ్వరుని స్వరూపముగలిగి తిరుపతి కొండయందు వెలసియున్నది

శ్లో॥ మాతాః ప్రతికలం మర్త్యాః సంకటైస్సంస్కృతానరాః।
వేంకటేశప్రసాదేన ముచ్యంతె నాఽత్రసంశయః॥

కలియుగంబున ప్రతి క్షణంబునఁ విశేష కష్టంబులచేఁ బీడింపబడుచున్న మనుష్యులు వెంకటేశ్వరుని యనుగ్రహముచే ముక్తిని బొందగలరు ఈ విషయమై సందేహములేదు.

శ్లో॥ కల్పవృక్షసమా యత్ర తరవో వేంకటాచలే।
చింతామణిశ్చ పాషాణః క్రిమిచ్చ దివిషత్సమః॥

ఆతిరుపతి కొండయందుండు వృక్షములన్నియు కల్పవృక్షములతో సమానమైనవి. అక్కడనుండుశిలలు చింతామణితో సమానమైనవి, అక్కడజనియించినపురుగైనను దేవలతతో సమానమైనది.

శ్లో॥ శ్రీవేంకటేశకృపయా దరిద్రోఽపి ధనీ భవేత్।
మూకో వాచాలతాం యాతి పంగురారోహతిస్వయమ్।
అంతర్వర్త్నిభవే ద్వంధ్యా రోగస్యా ద్దృఢకాయవాన్।
అంధః పశ్యతి దేవేశం లబ్ధ స్సర్వం ప్రనాస్యతి॥
సకృజ్జపేన సిద్ధ్యంతి సర్వే మంత్రా నసంశయః।
వర్తంతే దేవతా స్సర్వా స్సేవింతుం వేంకటేశ్వరమ్॥

వేంకటేశ్వరునియను గ్రహముచే దరిద్రుఁడు ధనవంతుఁడగును. మూగవాఁడు మాటలాడును. కుంటివాఁడు తనంతటనే కొండనెక్కును. గొడ్డురాలు గర్భిణీ యగును రోగములవాఁడు బలిష్ఠమైన దేహముగల వాఁడగును. గ్రుడ్డివాఁడు భగవంతునిజూడఁగలడు లోభివిశేషముగా ధర్మముచేయువాఁడగును. అయిననునొకసారి జపించిన సమస్తమంత్రములు సిద్ధినిఁ బొందగలవు సందేహములేదు సమస్తమైన దేవతలు వెంకటేశ్వరుని సేవించుటకు నక్కడ నదృశ్యులై యుండుదురు.

శ్లో॥ సేనానీ షణ్ముఖశ్చాఽపి విష్ణు ర్లక్ష్మీపతిస్స్వయమ్।
ఉమా శంభుం సమారాధ్య తత్ర వేంకట భూధరే ॥
సంగతా వేకభావేన సర్వభూతవరప్రదా ॥

ఆఱు ముఖములు గల కుమారస్వామియు లక్ష్మీదేవికిఁ బెనిమిటి యగువిష్ణువు లిద్దఱును సాంబమూర్తిని సేవించి సర్వభూతములకు వరముల నిచ్చువారలై కలసి యైక్యముఁజెంది తిరుపతికొండయందు వెలసియుందురు.

శ్లో॥ విష్ణు స్కందాత్మికామూర్తిః వెంకటేశ్వరరూపిణీ
సర్వదేవమయీశక్తిః పూజ్యతాం సర్వమానవైః ॥

విష్ణుకుమారస్వాముల సంబంధించిన వేంకటేశ్వర స్వరూపమై సర్వదేవతాస్వరూపమైనశక్తి అందఱచేఁ బూజింపఁబడదగినది.

శ్లో॥ యత్ర శైలే పురా శంభు స్తపస్త్వా ఽతిదుష్కరమ్।
నృసింహంతోషయామాస తావుభౌ తత్ర సంస్థితౌ ॥

పూర్వమందే పర్వతమున ఈశ్వరుని యంశా సంభూతుఁడగు కుమారస్వామి మిక్కుటమగు తపస్సుచేసి విష్ణువునుసంతోషపెట్టెనో నాకుమారస్వామియు విష్ణువు నిద్దఱును ఈపర్వతంబున వెలసియుండిరి.

శ్లో॥ యత్ర వ్యాధాశ్చ చోరాశ్చ పతితాః పామరా అపి।
తేసర్వే ముక్తిమాయాంతి వేంకటేశ్వరపూజయా॥

ఆపర్వతమందుండు కిరాతకులు, దొంగలు, వర్ణసంకరులు అజ్ఞానులు మొదలగుహీనులైనను భక్తితో వేంకటేశ్వరుని సేవించి పునరావృత్తిరహితమైన పదమును జెందుదురు.

శ్లో॥ వేంకటాచలనామేదం వింధ్యశైలశిరో మహత్।
సాష్టాంగంప్రణతః పూర్వం కుంభజాతు మహార్షయే ॥
అద్యాఽపి దృశ్యతే తద్వ దత్ర సంతి సురేశ్వరాః ॥

వెంకటాచల మనుపేరుగల గొప్పదియగు వింధ్యపర్వత శిఖరము పూర్వకాలంబున గొప్పమునీశ్వరుండైనయగస్త్యులవారికి సాష్టాంగముగా

నమస్కరించినట్టి స్ఫటికిని నగపడుచున్నది. ఇక్కడ దేవతలందఱు నివసించుచుందురు.

శ్లో॥ రాఘవశ్చ నృసింహశ్చ సర్వే దేవా మహర్షయః। నిధీనామపి సిద్ధానాం స్థాన మత్ర ప్రకీర్తితమ్ ॥

ఇక్కడ శ్రీరాముడు నృసింహమూర్తి సమస్తమైన దేవతలు మునీశ్వరులు వెలసి యుందురనియు, నవనిధులకు సిద్ధులకు నిదిస్థానమనియుఁ జెప్పఁబడియె.

శ్లో॥ కలిదోషవినాశార్థం భక్తసంరక్షణాయచ।
పామరాన్ పతితాదీంశ్చ ప్రపన్నాన్ శరణాగతాన్ ॥
ప్రత్యక్ష వరదానేన రక్షితుం భగవాన్ హరిః।
స్వామి పుష్కరిణీతీరే రమయా సహ మోదతే ॥

భగవంతుండును విష్ణురూపుఁడునగు వెంకటేశ్వరస్వామి కలివలనఁగలుగు దోషములను నశింపఁజేయుటకొఱకును తత్తీరమందు భక్తులను సంరక్షించుటకొఱకును సంకరులకును భక్తిగలవారికిని శరణు కోరినవారికిని ప్రత్యక్షముగా వరములిచ్చి రక్షించుటకును పుష్కరిణీతీరమందు లక్ష్మితోఁగూడ వెలసి యభినందించుచున్నాడు.

శ్లో॥ సర్వక్షేత్రేషు తీర్థేషు కలౌ ప్రాప్తే భవేత్కదా।
నథశేన్మహిమోచ్ఛ్రాయో నప్రత్యక్షఫలోదయః ॥

కలియుగంబున నన్ని క్షేత్రములయందు తీర్థములయందు నుండు కళతగ్గి మహిమకలవైయుండవు. ప్రత్యక్షమైన ఫలములను గలుగఁజేరవు.

శ్లో॥ సుబ్రహ్మణ్యో వేంకటాద్రి క్షేత్రయోరుభయోరపి।
కదాపినకలాహ్రాస స్సర్వదా వ్యాదృతోచ్ఛ్రయః ॥

సుబ్రహ్మణ్యము వేంకటాచల మనురెండు క్షేత్రములయందు నెప్పుడును కళతగ్గిపోక యెల్లప్పుడు మహిమాతిశయము కలవైయుండును.

శ్లో॥ సుబ్రహ్మణ్యే కుమారాఖ్యో విష్ణ్వాఖ్యో వేంకటాచలే।
శేష శ్శేషిః లాబ్రహ్మచైతన్యరూపిణః

సుబ్రహ్మణ్యక్షేత్రమందు కుమారస్వామియను పేరుగల యాదిశేషుని కళయు వెంకటాచలంబున విష్ణువుయను పేరుగల శేషశాయికళయు బ్రహ్మసంబంధమగు సమస్త చైతన్య స్వరూపముగా బ్రకాశించుచున్నవి.

శ్లో॥ శ్రీవెంకటేశరూపేణ కలౌ ప్రత్యక్షదర్శనః।
శ్రావణే శనివారేషు మహావిశేష ప్రసాదినీ ॥

అటువంటికలి కలియుగంబున వెంకటేశ్వరుని రూపముకలిగి విశేషముగా ఫలము నిచ్చుచున్నది. శానివారనివారములయందు మిక్కిలి యనుగ్రహముకలది యగుచున్నది.

శ్లో॥ సర్వదాఽపిశనేర్వారే భక్తేష్టార్థప్రదాయినీ॥

ఎప్పుడైనను శనివారంబున బూజించినభక్తులకు సమస్తకోరికల నిచ్చుచున్నది.

శ్లో॥ ఏకభుక్తేనయో భుక్త్వా శనివారే దృఢవ్రతః।
వేంకటేశం సమభ్యర్చ్య తోషయేద్విష్ణు మవ్యయమ్॥
సర్వేష్టార్థా నవాప్నోతి సత్యయేవ నసంశయః॥

ఏ మనుష్యుఁడు దృఢమైన వ్రతముతో భక్తితో వెంకటేశ్వరుని బూజించి యొకపూట భుజించి నాశనరహితుండైన విష్ణువును సంతోష పెట్టుచున్నాడో యాపురుషుఁడు సమస్తకోరికలను సత్యముగా నిశ్చయముగ బొందుచున్నాఁడు. సందేహములేదు.

శ్లో॥ సర్వదేవార్చనం కృత్వాతత్ఫలం లభతే నరః
ఏకేన శనివారేణ తత్ఫలం సర్వ మాప్నుయాత్।
ఇదం కలియుగే ముఖ్యం సత్యంసత్యం న సంశయం॥

మనుష్యుఁడు సమస్తదేవతల బూజించి ఏఫలమును బొందుచున్నాడో ఒక శనివారంబున వెంకటేశ్వరుని బూజించిన ఆఫలమునంతయుఁ బొందగలఁడు. ఈ వ్రతము కలియుగంబున ముఖ్యముగా ఫలమునిచ్చుచున్నది. ముమ్మాటికి సత్యము సందేహము లేదు.

ఈ కలియుగంబున సమస్త వర్ణములవారు శ్రీ వేంకటేశ్వరులను ప్రతి శనివారము పూజించుచున్నారు. ఆ పూజ యథావిధిగాచే చేసికొనుటకై యీ పూజావిధానము వ్రికార మాచరింపవలయును.

శ్రీ వేంకటేశ్వర పూజ, దీపారాధనము.

శ్లో॥ శుక్లాంబర ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ । ప్రసన్నవదనమ్ ధ్యాయేత్సర్వ విఘ్నోప శాంతయే॥.. ఆచమ్య ..సంగుణ...విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ గోత్రః నామధేయః శ్రీమతః... గోత్రస్య .. నామధేయస్య... మమధర్మపత్నీ సమేతస్య .. సకుటుంబస్య సబాంధవస్య క్షేమస్థైర్య విజయాఽభయ ఆరోగ్యైశ్వర్యాభి వృద్ధ్యర్థం ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం మనోభీష్ట సిద్ధ్యర్థం శ్రీ అలివేలు మంగాసమేత శ్రీ వేంకటేశ్వర ముద్దిశ్య... శ్రీ వేంకటేశ్వర ప్రీత్యర్థం శ్రీ అలివేలు మంగాసమేత శ్రీ వేంకటేశ్వర పూజాం కరిష్యే॥ ఆదౌ గణపతి పూజాంకరిష్యే (ముందుగా గణపతిని పూజించి) అథవిధి ప్రకారేణ గణపతి పూజాంచ కృత్వా (విధిప్రకారము గణపతిపూజచేసి) పునస్సంకల్ప్య॥... యథాశక్త్యాఽఖండ దీపారాధనం కరిష్యే॥ మం॥ ఉద్దీప్యస్వ జాతవేదోఽపఘ్నన్నిర్ ఋతింమమ । పశూంగ్శ్చ మహ్యమావహ జీవనంచ దిశోదిశ ॥ జోతిష్మంతం త్వా సాదయామి సర్వస్మైత్వాహా॥ ధ్యానం॥ శాంతాకారం... నాథమ్॥ శ్రీ గోవింద శ్రీగోవింద శ్రీగోవింద ఇతిప్రణమ్యపునః ఆచమ్య .. ... శ్రీ వేంకటేశ్వర పూజాం కరిష్యే॥ తదంగ కలశారాధనంకరిష్యే॥ శ్లో॥కలశస్యముఖే... సమాశ్రితా॥

ఆపోవాఇదగ్ం... రాపఠం॥ శ్లో॥ గంగేచయమునే .. కురు॥ అయాంతు మమదురిక్షయ కారకాః పూజా ద్రవ్యాణి దేవ మాత్మానంచ సంప్రోక్ష్య॥

ఈగణపతి పూజవిధానము రెండవ భాగమునందు సంపూర్ణముగానున్నది చూడవలెను.

తగపీఠార్చనంకుర్యాత్॥ 1 ఆధారశక్త్యైనమః 2 మూలప్రకృత్యైనమః 3 కూర్మాయనమః 4 కూర్మాయనమః 5 అనంతాయనమః 6 శేషాయనమః 7 గరుడాయనమః 8 పూర్వద్వారే ద్వారశ్రియైనమః 9 ధాత్రేనమః 10 విధాత్రేనమః 11 దక్షిణద్వారే ద్వారశ్రియైనమః 12 చండాయనమః 13 ప్రచండాయనమః 14 పశ్చిమద్వారే ద్వారశ్రియైనమః 15 జయాయనమః 16 విజయాయనమః 17 ఉత్తరద్వారే ద్వారశ్రియైనమః 18 బలాయనమః 19 ప్రబలాయనమః 20 విఘ్నశక్త్యైనమః 12మాయా

శక్త్యై నమః 22 గంగాయై నమః 23 యమునాయై నమః 24 దిగ్గజేభ్యో నమః 25 కేసరేభ్యో నమః 26 తన్మధ్యే శ్వేత ద్వీపాయ నమః 27 శ్వేతద్వీపమధ్యే వేదికాయై నమః 28 వేదికామధ్యే కల్ప వృక్షాయ నమః 29 కల్పవృక్షస్యాధస్తాద్రత్నసింహాసనాయ నమః 30 తన్మధ్యే శ్రీ వేంకటేశ్వరాయ నమః ॥

ధ్యానము.

ధ్యానమ్ ॥ శ్లో॥ శాన్తాకారం భుజగ శయనం పద్మనాభం సురేశం । విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం । లక్ష్మీకాన్తం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం । వందేవిష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం ॥ సహస్రశీర్షేత్యావాహనమ్॥ సహస్రశీర్షాపురుషః । సహస్రాక్షస్సహస్రపాత్ । సభూమిం విశ్వతో వృత్వా అత్యతిష్ఠ ద్దశాంగులమ్॥ శ్లో॥ జ్యోతిశ్శాన్తం సర్వలోకాంతరస్థం । ఓంకారాఖ్యం యోగిహృద్ధ్యానగమ్యం సాంగం శక్తిం సాయుధం భక్తసేవ్యం । సర్వాకారం విష్ణుమావాహయామి॥ శ్రీ అలివేలు మంగాసమేత శ్రీ వేంకటేశ్వర స్వామినే నమః ఆవాహనం సమర్పయామి ॥ పురుష ఏ వేత్యాసనమ్ ॥ పురుష ఏవేదగ్ం సర్వం యద్భూతం యచ్చ భవ్యం । ఉతామృతత్వ స్యేశానః । యదన్నేనాతిరోహతి॥ శ్లో॥ కల్పద్రుమూలే మణివేది మధ్యే సింహాసన స్వర్ణమయం సురత్నం । విచిత్రవస్త్రావృత మచ్యుత ప్రభో। గృహాణ లక్ష్మీ ధరణీసమన్విత॥ ఆసనం॥ ఏతావానస్యేతి పాద్యం ॥ ఏతావా నస్యమహిమా । అతో జ్యాయాగ్ శ్చ పూరుషః । పాదోఽస్య విశ్వాభూతాని । త్రిపాదస్యామృతం దివి॥ శ్లో॥ శ్రీకృష్ణ స్సర్వదేవానా మధిక స్సర్వకామదః । మయా నివేదితం తుభ్యం సంగృహాణ సుపాద్యకమ్॥ పాద్యం॥ త్రిపాదూర్ధ్వ ఇత్యర్ఘ్యమ్॥ త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః । పాదోఽస్యేహాభవాత్పునః । తతో విష్వఙ్వ్యక్రామత్ సాశనానశనే అభి॥ శ్లో॥ గంగాజలం సమానీతం సువర్ణ కలశేస్థితం । అర్ఘ్యం గృహాణ భగవాన్ కాలరూప నమోఽస్తుతే॥ అర్ఘ్యం॥ తస్మాద్విరాడిత్యాచమనమ్॥ తస్మాద్విరాడజాయత । విరాజో అధి పూరుషః । సంజాతో అత్యరిచ్యత । పశ్చాద్భూమి మథో పురః॥ శ్లో॥ జనార్దనాయ దేవాయ నమస్తే జగదాత్మనే । నిర్మలజ్ఞాన రూపాయ దత్తమాచమనీయకమ్॥ ఆచమనీయమ్॥ యత్పురుషేణేతి మధుపర్కం॥ యత్పురుషేణ హవిషా । దేవాయజ్ఞమతన్వత । వసన్తో అస్యాసీ దాజ్యమ్ । గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః॥ శ్లో॥ మధ్వాజ్యదధి సంయుక్తం స్వర్ణపాత్రే ప్రతిష్ఠితం । మధుపర్కం గృహాణ

త్వంలక్ష్మీకాంత నమోఽస్తుతే॥ మధుపర్కం। సప్తాస్యాసన్నితిస్నానమ్॥ సప్తాస్యాసన్పరిధయః। త్రిస్సప్త సమిధః కృతాః। దేవా యద్యజ్ఞం తన్వానాః అబధ్నన్పురుషం పశుమ్॥ శ్లో॥ తీర్థోత్కైః కాంచనకుంభసంస్థైస్సువాసితైర్దేవకృపారసార్ద్రైః। మయాఽర్పితం స్నానవిధిం గృహాణ పాదాబ్జనిష్ఠ్యూతనదీప్రవాహ॥ స్నానమ్॥ తం యజ్ఞమితి వస్త్రమ్॥ తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్। పురుషంజాత మగ్రతః। తేన దేవా అయజన్తసాధ్యాఋషయశ్చయే॥ శ్లో॥ స్వర్ణాంచలం స్వర్ణవిచిత్రశోభితం కౌశేయయుగ్మం పరికల్పితం మయా। దామోదర ప్రావరణం గృహాణ మాయాచలప్రాకృతదివ్యరూప॥ వస్త్రం॥ తస్మాద్యజ్ఞా దితి యజ్ఞోపవీతమ్॥ తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। సంభృతం పృషదాజ్యమ్॥ పశూగ్ స్తాగ్ శ్చక్రే వాయవ్యాన్। ఆరణ్యాన్ గ్రామాశ్చయే॥ శ్లో॥ సువర్ణతంతూద్భవ యజ్ఞసూత్రం ముక్తాఫలస్యూత మనేకరత్నమ్। గృహాణ తద్వత్ప్రతి ముత్తరీయం స్వకర్మసూత్రం ధరతే నమోఽస్తు॥ తస్మా ద్యజ్ఞా దితిగంధం॥ తస్మాద్యజ్ఞాత్సర్వహుతః ఋచస్సామాని జజ్ఞిరే। ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్। యజుస్తస్మాదజాయత॥ శ్లో॥ కస్తూరికాకర్దమచందనాని కాశ్మీరసంయోజితగంధసారైః। విలేపనం స్వీకురు దేవదేవ శ్రీదేవి వక్షోజవిలేపనాంగ గంధం॥ తస్మా దశ్వా ఇతిపుష్పమ్॥ తస్మాదశ్వా అజాయంత। యేకే చోభయాదతః। గావో హజజ్ఞిరే తస్మాత్ తస్మాజ్జాతా అజావయః। శ్లో॥ చామంతికావకుళచంపకపాటలాబ్జ పున్నాగజాతికరవీరరసాలపుష్పైః। బిల్వప్రవాళ తులసీదళ మల్లికాభిః త్వాంపూజయామి జగదీశ్వర వాసుదేవ॥ శ్లో॥ ఆరామపుష్పాణి మనోహరాణి జలాశయస్థాని సుపల్లవాని। సువర్ణపుష్పాణి మయార్పితాని గృహాణ శ్రీవత్సధర ప్రసీద॥ శ్లో॥ కంపైర్జాజికుసుమైశ్చంపకైర్వకుళైశ్శుభైః। శతపత్రైశ్చ కహ్లారై రర్చయే పురుషోత్తమ॥ పుష్పం॥ శ్లో॥ కేయూరకటకైశ్చైవ హస్తేచిత్రాంగుళీయకైః। మాణిక్యోల్లాసిముకుటంకుండలే హారశోభితమ్॥ శ్లో॥ బాహో నాయకరత్నంచనూపురా పాదపద్మయోః। అంగుళీముద్రికాశ్చైవ గృహ్యాంస్తా మస్మదర్పితా॥ ఆభరణం॥ శ్రీ వేంకటేశ్వరాఽష్టోత్తరశతనామావళి పూజాంకరిష్యే॥

శ్రీ వేంకటేశ్వరాకృతిని గోడపై చిత్రించిగాని, శ్రీ వేంకటేశ్వర ప్రతిమను పెట్టిగాని, అక్షతలతో గాని, పుష్పములతో గాని, ఈ క్రింది చెప్పబోవు నామములను చెప్పుచు పూజచేయవలయును. ప్రతినామమునకు మొదట ఓం అనియును చివరనమః అనియును చెప్పుచుండవలయును.

శ్రీ వేంకటేశ్వరాష్టోత్తరశతనామావళిః

ఓం శ్రీ వేంకటేశాయనమః
శ్రీనివాసాయ
లక్ష్మీపతయే
అనామయాయ
అమృతాంశాయ
జగద్వంద్యాయ
గోవిందాయ
శాశ్వతాయ
ప్రభవే
శేషాద్రినిలయాయ
దేవాయ
కేశవాయ
మధుసూదనాయ
అమృతాయ
మాధవాయ
కృష్ణాయ, శ్రీహరయే
జ్ఞానపంజరాయ
శ్రీవత్సవక్షసే
సర్వేశాయ
గోపాలాయ
పురుషోత్తమాయ
గోపీశ్వరాయ
పరంజ్యోతిషే
వైకుంఠపతయే
అవ్యయాయ
సుధాతనవే
యాదవేంద్రాయ
నిత్యయౌవనరూపవతే
చతుర్వేదాత్మకాయ
విష్ణవే అచ్యుతాయ
పద్మినీప్రియాయ
ధరాపతయే
సురపతయే, నిర్మలాయ
దేవపూజితాయ
చతుర్భుజాయ
చక్రధరాయ
ధాత్రిమ్నే
త్రిగుణాశ్రయాయ
నిర్వికల్పాయ
నిష్కళంకాయ
నిరాతంకాయ
నిరంజనాయనమః
నిరాభాసాయ
నిత్యతృప్తాయ
నిర్గుణాయ
నిరుపద్రవాయ
గదాధరాయ
శార్ఙ్గపాణయే
నందకినే
శంఖధారకాయ
అనేకమూర్తయే
అవ్యక్తాయ
కటిహస్తాయ
వరప్రదాయ
అనేకాత్మనే
దీనబంధవే
ఆర్తలోకాభయప్రదాయ
ఆకాశరాజవరదాయ
యోగిహృత్పద్మమందిరాయ
దామోదరాయ

జగత్పాలాయ, పాపఘ్నాయ	పీతాంబరధరాయ
భక్తవత్సలాయ, త్రివిక్రమాయ	అనఘాయనమః॥ వనమాలినే
శింశుమారాయ	పద్మనాభాయ
జటామకుటశోభితాయ	మృగయాసక్తమానసాయనమః
శంఖమధ్యోల్లసన్మంజులాయ	అశ్వారూఢాయ, ఖడ్గధారిణే
కింకిణ్యాఢ్యకరండకాయ	ధనార్జన సముత్సుకాయ
నీలమేఘశ్యామతనవే	ఘనసార లసన్మధ్యకస్తూరి
బిల్వపత్రార్చనప్రియాయ	లకోజ్వలాయ, సచ్చిదానందరూపాయ
జగద్వ్యాపినే, జగత్కర్త్రే	జగన్మంగళదాయకాయ
జగత్సాక్షిణే, జగత్పతయే	యజ్ఞరూపాయ
చింతితార్థప్రదాయ	యజ్ఞభోక్త్రే, చిన్మయాయ
జిష్ణవే, దాశార్హాయ	పరమేశ్వరాయ
దశరూపవతే, దేవకీనందనాయ	పరమార్థప్రదాయ, శాంతాయ
శౌరయే। హయగ్రీవాయ	శ్రీమతే, దోర్దండవిక్రమాయ
జనార్దనాయ	పరాత్పరాయ పరబ్రహ్మణే
కన్యాశ్రవణతారేజ్యాయ	శ్రీవిభవేనమః ✱ జగదీశ్వరాయనమః

యత్పురుష మితి ధూపం॥ యత్పురుషం వ్యదధుః। కతిధా వ్యకల్పయన్। ముఖం కిమస్య కౌ బాహూ। కావూరూ పాదా ఉచ్యేతే॥ శ్లో॥ శ్రీకుండలాఖ్యరసకుందదివ్య కర్పూరకాలాగరు చందనాని। ఖచోర కృష్ణాగరు దేవదారు మచీయుత స్సైనకపూతికాశ్చ। ధూపః॥ బ్రాహ్మణోஉస్య ముఖమాసీత్। బాహూ రాజన్యః కృతః। ఊరూ తదస్య యద్వైశ్యః। పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥ శ్లో॥ మార్తాండకోటిప్రతిభ వాసుదేవ। నివారిగోఘ్నేత్రయుక్తం। స్వమాయయాం ధీకృతసర్వలోక జ్ఞానప్రదీపం కురుతే నమోஉస్తు॥ దీపం॥ చంద్రమా మన సేతి నైవేద్యం॥ చంద్రమా మనసో జాతః। చక్షోః సూర్యో అజాయత। ముఖాదింద్రశ్చాగ్నిశ్చ। ప్రాణాద్వాయు రజాయత॥ ఓమ్ భూర్భువస్సువః... ॥ సత్యం త్వర్తేన పరిషించామి। అమృతమస్తు। అమృతోపస్తరణమసి॥ శ్లో॥ సౌవర్ణస్థాలిమధ్యే మణిగణఖచితే గోఘృతాక్తాన్ సుపక్వాన్ భక్ష్యాన్భోజ్యాంశ్చ లేహ్యానపరిమితరసాన్ చోష్యమన్నం నిధాయ। నానాశాకైరుపేతం దధిమధుసగుడక్షీరపానీయయుక్తం తాంబూలం చాపి కృష్ణ ప్రతిదినమహం మానసే కల్పయామి। ఓం ప్రాణాయ స్వాహా... ఓం సమానాయ స్వాహా॥ నాభ్యా ఆసీదితి తాంబూలమ్॥ నాభ్యా ఆసీదంతరిక్షం శ్రీకృష్ణా

ద్యౌ స్సమవర్తత । పద్భ్యాం భూమి ర్దిశశ్శ్రోత్రాత్ । తథాలోకాగ్ం అక
ల్పయన్॥ పూగీఫలై స్సకర్పూరై ర్నాగవల్లీదళై ర్యుతం । ముక్తాచూర్ణస
మాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్। తాంబూలం॥ వేదాహమేత
మితి నీరాజనమ్॥ వేదాహ మేతం పురుషం మహాంతం । ఆదిత్యవర్ణం తమ
సస్తుపారే । సర్వాణి రూపాణి విచిత్యధీరః । నామాని కృత్వాభివదన్ య
దాస్తే॥ సర్వప్రజాం మే గోపాయ । అమృత్వాయ జీవసే । జాతాం జనిష్య
మాణాంచ । అమృతే సత్యే ప్రతిష్ఠితాం । అథర్వపితుం మే గోపాయ । రస
మన్నమిహా యుషే । అదబ్ధా యోఽశీతతనో । అవిషం నః పితుం కృణు
శగ్గ్ సధ్యంపశూన్మే గోపాయ । ద్విపాదో యే చతుష్పదః అష్టాశఫాశ్చయ
ఇవాగ్నే । యేచైకశఫా అనుగాః । సప్రథ సభాం మే గోపాయ । యే చ
సభ్యాస్సభాసదః । తానింద్రియావతః కురు । సర్వమాయురుపాసతాం ।
అహే బుధ్నియ మంత్రం మే గోపాయ । యమృషయ స్త్రైవిదావిదుః ।
ఋచ స్సామాని యజూగ్ంషి । సా హి శ్రీరమృతా సతాం॥ మానోహి
గ్ంసీ ర్జాతవేదో గా మశ్వం పురుషం జగత్ । అబిభ్రదగ్న ఆగహి శ్రి
యామా పరిపాతయ । సామ్రాజం చ విరాజం చాభిశ్రీ ర్యాచ నో గృహే
లక్ష్మీ ర్రాష్ట్రస్య యాముఖే తయా మాసగ్ంసృజామసి॥ సంతత శ్రీరస్తు
సమస్తమంగళాని భవంతు॥ నిత్య శ్రీరస్తు । నిత్యమంగళాని భవంతు । ధాతా
పురస్తాదితి మంత్రపుష్పమ్॥ ధాతా పురస్తాద్య ముదాజహార । శక్రః
ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః । తమేవం విద్వా నమృత ఇహ భవతి ।
నాన్యః పంథా అయనాయ విద్యతే। సహస్రశీర్షం దేవం విశ్వాక్షం.....
అస్తుసదా శివోమ్॥ వెంకటేశ్వర.....నమః॥ సువర్ణ దివ్యమంత్రపుష్పం
సమర్పయామి॥ శ్లో। యానికాని చ పాపాని జన్మాంతరకృతానిచ ।
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే॥ పాపోఽహం పాప
కర్మాఽహం పాపాత్మా పాపసంభవః త్రాహి మాంకృపయా దేవశరణా
గతవత్సల॥ అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ । తస్మాత్కారు
ణ్యభావేన రక్షరక్ష జనార్దన॥ శ్రీ...॥నమః॥ ఆత్మప్రదక్షిణ...॥ ఛత్రం
సమర్పయామి । చామరం సమర్పయామి । గీతం సమర్పయామి ।
నృత్యం సమర్పయామి । నాట్యం సమర్పయామి । సమస్తరాజోపచారాన్
సమర్పయామి॥ శ్లో॥ యస్యస్మృత్యాచనామోక్త్యా తపఃపూజా క్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాంయాతి సద్యో వందేజనార్దనమ్ । మంత్రహీనం క్రి
యాహీనం భక్తిహీనం జనార్దన । యత్పూజితం మయాదేవ పరిపూర్ణంత
దస్తుతే॥ యథాస్థానముద్వాసయామి. (సంపూర్ణము)